# ఉపోద్ఘాతము.

## పదకవితాపితామహుని సంకీర్తన శృంగారము

ఈ సిద్ధాంత గ్రంథం ఒక అనుబంధం. నాలుగు అధ్యాయాలు శరీరంగా కల్గినది. అనుబంధములో పదకవితాపితామహుని జీవితం సంగ్రహింపబడినది.

### ప్రథమాధ్యాయం – దేశీయతా వక్రత

ఇందు శృంగార సంకీర్తనలు లక్షణ దృష్ట్యా సమన్వయింపబడినవి. తాళ్ళపాక చిన తిరుమలాచార్యులు చెప్పిన సంకీర్తన లక్షణాల దృష్ట్యా సమన్వయింపబడటమే ఈ అధ్యాయం ప్రథమ విభాగం.

ద్వితీయ విభాగంలో అన్నమాచార్య సంకీర్తనలలో ఉన్న దేశీయ వస్తువు విచారింపబడినది. ఆనాటి సాంఘిక పరిస్థితులు–ఆచార వ్యవహారాలు–పండుగలు–పబ్బాలు మొదలైనవన్నీ ప్రదర్శింపబడ్డాయి.

తృతీయ విభాగంలో సామెతలు–పలుకుబళ్ళు చర్చించబడ్డవి.

తాళ్ళపాక అన్నమాచార్యులు జానపదగేయ వాఙ్మయములో, భాషలో, వస్తువులో పరమేశ్వర శృంగార తత్త్వాన్ని కీర్తించాడు. కనుక ఈ దేశీయ వస్తువు విచారింపబడ్డది.

ఇందులో అన్నమాచార్యుల భాషా ప్రయోగ, దేశీయత, ఉపన్యస్తమైనది. కావ్యంలో శబ్దవిచారం రెండు రకాలుగా జరగాలి.

1. శబ్దగత దేశీయతా ముద్ర
2. శబ్దగత వక్రతా వైచిత్రి

ఈ రెండు రకాలుగా కావ్యశబ్దం విచారించాలి గనుక ఈ అధ్యాయంలో దేశీయత ముందుగా విచారింపబడినది.

## ద్వితీయాధ్యాయం – అలంకార వక్రత

ఈ అధ్యాయంలో అన్నమాచార్యుల సంకీర్తనలలో ఉన్న అలంకార వైచిత్రి చర్చింపబడ్డది. "రాజానక కుంతలాచార్యుని" మతము ననుసరించి కావ్యశబ్దం, వక్రోక్తి అన్నమాచార్యుని శబ్దం బాహ్యరూపంలో మాండలికమైనా అతని అభివ్యక్తి అంతా వక్రోక్తి సుందరమేనని నిరూపించటం కోసం ఈ అధ్యాయంలో కీర్తనలలో ఉన్న యతి, ప్రాస, శబ్దాలంకార స్వరూపమైన మాధుర్యం వివరింపబడ్డది. అలాగే అర్థాలంకార రూపం చర్చింపబడ్డది.

'దండి' అనుప్రాసాది శబ్దాలంకారముల వాగ్రసంగా, వస్తువైచిత్రిని, వస్తురసంగా విభాగం చేసాడు. ఆ దృష్టితో అన్నమాచార్యుల సంకీర్తనలు వాగ్రస విషయమైనదని నిరూపింపబడ్డది.

## తృతీయాధ్యాయం – ఆలంబన వక్రత

ప్రథమ విభాగం :– నాయికా–నాయకులు, రసానికి, ఆలంబన విభాగాలు గనుక అన్నమయ్య నాయకుని మూర్తి వర్ణన – అవతార వర్ణనల ద్వారా యెలా చిత్రించాడో వివరించడం యీ అధ్యాయ వుద్దేశ్యం.

ద్వితీయ విభాగం :– ఇందులో అష్టవిధ నాయికా స్వరూపం, స్వీయా, పరకీయా విభాగం ఉంది. లక్షణ దృష్ట్యా విచారింపబడి అన్నమాచార్యుల చేత ఈ నాయిక ఎలా చిత్రించబడిందో వివరించటం ఈ విభాగ ప్రయోజనం.

## చతుర్థాధ్యాయం – శృంగార వక్రత

మహాభక్తుడు – మహాకవి – అయిన అన్నమాచార్యుల శృంగార రస నిరూపణ ప్రబంధ ధోరణి కంటె విలక్షణమైనది, దివ్యమైనది. ఇది ఈ అధ్యాయంలో చర్చించబడ్డది.

ఒక మహాకావ్యాన్ని ఎలా పరిశీలించాలో ఆ దృష్టితోనే ఈ సంకీర్తనలు విమర్శింప బడ్డవి. ఇందుకని శృంగార సంకీర్తనల ప్రథమ సంపుటము (12వ సంపుటము) ఆధారంగా పై విషయం ఉపన్యసింప బడినది.

# కృతజ్ఞతాంజలి

నా ఈ పరిశోధనకు పర్యవేక్షకులై శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులమీద పరిశోధన చేయవలసిందిగా నాకు సూచించి అందుకు తగిన ప్రణాళికను రూపొందించి, అమూల్యమైన సలహాలను నొసంగుచు, అడుగడుగున ప్రతి క్షణము నన్ను ప్రోత్సహించుచు, నేను వ్రాసిన దానిని అత్యంతాదరముతో చదివి—చక్కటి సవరణలు చేసి తమ ఆశీస్సుల నొసంగిన మాన్య గురువర్యులు డాక్టర్ శ్రీ తుమ్మపూడి కోటీశ్వరరావు, M. A., PhD., గారికి నా వినయపూర్వక – భక్తిపూర్వక నమస్సులు.

నా పరిశోధక దశలో అనేక రకాలుగా సహాయము చేసిన నా సోదరుడు శ్రీ జి. గోవిందప్పగారికి నా కృతజ్ఞతలు.

గ్రంథసూచికలో నీయబడిన గ్రంథము, వ్యాసములు ఇంకను అనేక రచనలను చూడడానికి అనుమతించిన శ్రీ శ్రీపతినాయుడు (S. V. University Librarian, Tirupathi) గారికి, శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, తిరుపతి వారికి నా కృతజ్ఞతలు.

నేనడిగిన వెంటనే కాదనకుండా "అన్నమాచార్య శృంగార సంకీర్తనము" లపై ఒక అవగాహన గల్గించి ప్రోత్సహించిన శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారికి, శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు గారికి నా నమస్కారములు.

తాళ్ళపాక కవుల సాహిత్యాన్ని తెలుగు సాహిత్య ప్రియులకు అందించటానికి విశేషంగా కృషిచేసి, భావి పరిశోధకులకు మార్గదర్శకులైన కీ॥ శే॥ వేటూరి ప్రభాకర శాస్త్రి గారికి నా భక్తిపూర్వక ప్రణామములు.

అనేక విషయాలు తెలుసుకొనటానికి ఉపయోగపడిన గ్రంథము "తాళ్ళపాక కవుల కృతులు – వివిధ సాహితీ ప్రక్రియలు" రచయిత అయిన శ్రీ వేటూరి ఆనందమూర్తి గారికి నా నమోవాకములు.

పరిశోధన చేయుటకు అవకాశమిచ్చి నా యీ పరిశోధన వ్యాసమునకు డాక్టరేట్ పట్టము నొసంగిన శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయము వారికి నా అభివందనములు.

ఈ గ్రంథము ముద్రించుటకు ఆర్థిక సాహాయ్యమొనరించిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ S. లక్ష్మి నారాయణ, I. A. S. గారికి, ఎడిటర్ శ్రీ K. సుబ్బారావు, M. A., గారికి నా కృతజ్ఞతలు.

ఈ గ్రంథమును ముద్రించిన శ్రీ తిరుమల ప్రింటర్స్ యజమాని, అచ్చుకూర్పరులు దీనినింత యందముగా ముద్రించి నా ధన్యవాదములకు పాత్రులైరి.

ఇందేదైనా ముద్రణా దోషములున్నచో క్షమించమని కోరుచున్నాను

ఇట్లు,

జి. రమేష్‌కుమార్

# విషయసూచిక


పుట సంఖ్య

I దేశీయతా వక్రత

1. సంకీర్తన లక్ష్య లక్షణము 1–36

2. సాంఘిక జీవనము 37–72

3. సామెతలు—పలుకుబళ్ళు 73–86

II అలంకార వక్రత 87–141

III ఆలంబన వక్రత 142–280

IV శృంగార వక్రత 281–302

అనుబంధము

అన్నమాచార్య జీవిత చరిత్ర సంగ్రహము 303–318

"ఏమొకొ చిగురుటధరమున యెడనెడఁ గస్తూరి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా

కలికి చకోరాక్షికిఁ గడకన్నులు గెంపై తోఁచిన
చెలువంచిప్పుడిదేమో చింతింపరె చెలులు
నలువునఁ బ్రాణేశ్వరుపై నాఁటిన యాకొన చూపులు
నిలువునఁ బెరుకఁగ నంటిన నెత్తురు గాదు గదా

పడఁతికి చనుఁగన మెఱుఁగులు పైపైఁ బయ్యెద వెలుపల
కడు మించిన విధమేమో కనుఁగొనరే చెలులు
ఉడుగని వేడుకతోఁ బ్రియుఁ డొత్తిన నఖ శశి రేఖలు
వెడలఁగ వేసవికాలపు వెన్నెల గాదు గదా

ముద్దియ చెక్కుల కెలఁకుల ముత్యపు జల్లుల చేర్పుల
వొద్దికలాగు లివేమో వూహింపరె చెలులు
గద్దరి తిరువేంకటపతి కామిని వదనాంబుజమున
అద్దిన సురతపుఁజెమటల అందము గాదు గదా"

(12—82)

# దేశీయతా వక్రత

## సంకీర్తన లక్ష్య లక్షణములు

# సంకీర్తన లక్షణ గ్రంథ సారాంశము

## ఉపోద్ఘాతము. లక్ష్య లక్షణ సమన్వయము:-

సంకీర్తన లక్షణ గ్రంథమును సంస్కృతమున తాళ్ళపాక అన్నమాచార్యులు రచించెను. 'భరతాదులు' పద లక్షణములను తమ గ్రంథములలో వివరించినారు. తదనుసారముగా వీరి లక్షణములకు లక్ష్యము లుగా అన్నమయ్య వేలకొలది సంకీర్తనలను వ్రాసినాడు. అన్నమయ్య 1. వేంకటేశ్వరునిపై చెప్పిన పదము తుదిపదమయినది. సంకీర్తన పరిశుద్ధి గావించుటకు 'సంకీర్తన లక్షణ గ్రంథమును' సంపూర్ణ వివరములతో రచించెను. కాని నేడిది అలభ్యము. అయినను ఈతని కుమారుడగు 'పెదతిరుమలా'చార్యుడు 2. పై గ్రంథమునకు ఒక లఘువ్యాఖ్యము వ్రాసినట్లు గలదు. ఇదియు నేడు అలభ్యము. అన్నమయ్య మనుమడగు 3. 'చిన తిరుమలా'చార్యులు సరళ సుభోదకమగురీతిలో సంస్కృతమునగల లక్షణ గ్రంథమును తెనుగున అనువాదముచెసెను. ఇదియే ప్రస్తుతము ఆధార గ్రంథము. ఈ ఆధారముననుసరించి 12వ సంపుటమునగల కీర్తనలను.

---

1 'తిరువేంకటాద్రిపతిపై దొరకొనిచెప్పంగఁ బదము తుదిపదమయ్యెన్'

(సం.ల. 2వ పద్యము)

2 పరమామ్నాయ సమానమై వెలయు మత్పైతామహీగ్రంథమున్
వరచాటూర్తి మదీయపుణ్యజనక వ్యాఖ్యాతమున్ వేడ్కదా
చరణాంభోరుహముల్ మదిందలంచి సచ్ఛాస్త్రజ్ఞులింపొందఁగా
వరుసం జెప్పెదఁ బద్యరూపమునఁ దద్వాక్యానుసారంబునన్

(సం.ల. 17)

3 అలరుఁ దాళ్ళపాక యన్నమార్యా సుతుండు
తిరుమలార్య డఖిల దేశికుండు
తత్పుత్రాగ్రజుండ ధరలోనఁ జినతిమ్మ
యాహ్వయుండ దండ్రియనుమతమున

(సం.ల. 16)

పరిశోధించుట ప్రస్తుతాంశము. అది లక్ష్యలక్షణ సమన్వయము చేయుటపై విషయమంతయు

"భరతాదుల గ్రంధముల
విరచించిన లక్షణములు వేంకట భూమీ
ధర వర కీర్తన లక్ష్యము
లు రుపద కవితాపితామహుండేర్పఱచెన్" (సం.ల. 13)

అట్టి అన్నమాచార్యుడానతిచ్చిన పద
లక్ష్య లక్షణముల లాగు దెలసి
పలుక నేర్చినేని బాలుండు ప్రోడయా
దత్ప్రబంధ మమృతధారబోలి" (సం.ల. 14)

అని చెప్పుకొన్నాడు.

'అన్నమయ్య' సంకీర్తన పరిశుద్ధి గావించినాడని యిట్లీ పద్యమున తెలుపుచున్నాడు.

"ధరలో తాళము పాక యన్నయ గురూత్తంసుండు సంకీర్తనా
పరిశుద్ధిన్ మును జేయబూని తగనుత్పాదించె దల్లక్షణం
బరుదై మించిన సంస్కృతంబునఁ గవీంద్రానందసంధాయియై
పరిపూర్ణాఖిల శాస్త్రసమ్మతముగా భావజ్ఞుతానౌనన్" (సం.ల. 15)

సంకీర్తనములు ఎటువంటి ప్రత్యేకతయోగ్యతలు కలగినవి అనగా

"పావనములు హరిభక్తి వి
భావనములు సర్వమంత్ర పరమరహస్యో
ద్భావనములు గాయకనిక
రావనములు .... (సం.ల. 3)

"రంజనములు, దుర్గుణభంజనములు – సుజ్ఞాన ధనాంజనముగా".
(సం.ల. 4)

మరియు

"బహుదేశీ విహారంబులు–విభుధ నికర సంపూర్ణ సుధాహారంబులు"
(సం.ల. 5)

మరియు

"వాణి వీణా నాదంబులు–వేదములు పౌరాణిక వాదంబులు గలిగినట్టివి"
(సం.ల. 6)

"లక్షణములు పదకవితా
రక్షణములు వివిధకుకవిరాజీవ మద స
మ్మోక్షణములు (సం.ల. 7)

మరియు పాపములు పొగొట్టునట్టి ప్రత్యేకత గలిగిన వీ సంకీర్తనలు అని 'చిన్నన్న' తన గ్రంధమున తెలిపెను. కాని ముఖ్యముగా సంకీర్తనవిశేషమిది

"శ్రుతులై. శాస్త్రములై. పురాణకథలై సుజ్ఞాన సారంబులై
యతిలోకాగమవీధులై వివిధమంత్రార్థంబులై నీతులై
కృతులై వేంకటశైల వల్లభరతిక్రీడారహస్యంబులై
నుతులై తాళ్ళపాకయన్నయ వచోనూత్నక్రియల్ చెన్నగున్."
(సం.ల. 12వ పద్యము)

మూలానుసారముగా చక్కని శైలిలో పద్యరచన గావించుచు చిన్నన పద కవితా సంప్రదాయమును – భాషానియమమును – పద విశేషములను– పదము – వాని లక్షణ భేదములను చక్కగా వివరించినాడు.

పదము : 1 పదముయొక్క భాషానియమము ఎట్టిదనగా పదము సంస్కృతమందుగాని, ప్రాకృతమందుగాని, లేక దేశభాషలందుగాని ఉండ వలయును. పద్యమునందున్న 'యతి ప్రాసల' వలె సంకీర్తనములలోకూడ 'యతి ప్రాసలు' ఉండును. అని భరతాది మునులు తెలిపిరి.

1 పదము సంస్కృతమున బ్రాకృతమున దేశభాషనైనఁ బెసఁగఁబలుక
వలయు బ్రాసములును యతులు బద్యభంగినెచెల్లు ననిరి భరతదత్తిళాది
మునులు (సం.ల. 23వ పద్యము)

12వ సంపుటమున అన్నమాచార్యుడు పై భాషానియమునకు లక్ష్యములు చూపినాడు. సంస్కృతముల 9 కీర్తనలు అదే సంపుటమున గలవు.

"రాధామాధవ రతి చరిత మితి
బోధావహం శ్రుతి భూషణమ్"—పల్లవి (12వ సంపుటము-116కీర్తన)

కనుక పై లక్షణమునకిది లక్ష్యమే అగుచున్నది. పల్లవి తరువాత చతుష్పాదాకృతిలో చరణములు సాగినవి అట్లే "దేశభాష తెలుగు" గనుక అన్నమాచార్య విరచిత కీర్తనలన్నియు అందమైన జాతీయములు గల నానుదులున్న సామాన్య భాషలోనున్నవి.

పదభేదములు :— వర్ణ్య విషయమునుబట్టి శృంగార పదములని, వైరాగ్య పదములని రెండు రకములు.

శృంగార పదములు:— శృంగార పదములందు భాషపాత్రోచితమై ఉండవలయును. అనగా పురుషులు సంస్కృతమున, స్త్రీలు ప్రాకృతమున నీచకాదులు దేశభాషలందు దండవలెనట. అప్పుడది నాటక పణితి యగును. శృంగార పదాలు గ్రామ్యోక్తులందుండుసని యనుటబట్టి అన్నమాచార్యుల శృంగార సంకీర్తనములందు భాష వ్యావహారికమగుట చూడనగును.

"పదములు శృంగార వధూ
మృదు మధుర మనోజ్ఞ వాక్యమిశ్రమములై నన్
విదితార్థ గ్రామ్యోక్తులు
పదిలముగా బొంక మెఱిగి పలుకఁగఁ జెల్లున్" (సం.ల. 56)

"వల్లవనారీ మ్లేచ్ఛా
ద్యుల్లాస మనోజ్ఞ బంధురోక్తులచవియై
చెల్లును గ్రామ్యములైనను
హల్లీసక ముఖ్యనాటికాధిక పణితిన్" (సం.ల. 58)

పాత్రోచితభాష:— 12వ సంపుటమునగల శృంగార సంకీర్తనములలో పాత్రోచితభాష కన్పించును. శృంగారము, నాయికా నాయకుల సంభాషణా త్మకముగ, సంయోగ – వియోగ శృంగారములతోబాటు విప్రలంభశృంగా రము పుష్టిగా గలదు.

పాత్రోచితభాష అనగా నాయిక వ్యావహారికమున పాడిన పాటలును నాయకుడు సంస్కృతమున పాడిన పాటలును చూచిన పాత్రోచితభాష కన్పించును.

ఉదాహరణమునకు

"చెడ్డచెడ్డ మనసులు చెంచువారము అల
దొడ్డివాడ పోవయ్య ధూళి కాళ్ళరాక" పల్లవి

"ఏటిదానవవై తేనేమి మెవ్వాతేనేనై తినేమి
అటదాని నన్ను నీకు నడుగనేలా
మూఁట మాఁటలనె కడు మోవనాడవద్దు వేట
వేఁటకాఁడ పోవయ్య వెంటవెంట రాక" (12–58)

అని నాయిక అయిన చెంచెత అనుచున్నది వ్యావహారికభాషలో. పాత్రోచితముగా అట్లే నాయకుడు సంస్కృతమున పాడిన పాటలు గలవు. 12వ సంపుటములో

"సఖలం హే సఖి జానామితత్
ప్రకట విలాసం పరమంధధసే"
అలక మృగ మదమయ యమషీ కలనో
జ్వలతాం హేసఖి జానామి
లలితం తవ పల్లవిత మనసి ని
శ్చలతర మేఘశ్యామఁం ధధసే"

శృంగార పదాలలో గ్రామ్యభాషగల ఉదాహరణములు (12–83)

"చిమ్మకువే గోళ్ళంత జీరలయ్యాని
చిమ్ముఁ జెమటల నిన్ను జిక్కించె నతఁడు

కులికి నవ్వకువే కొప్పువీడిని బెట్టు
పలుకకువే మోవి బయలయ్యీని
వులికి పడకువే వొళ్ళు నొచ్చీని ని
న్నేలయించి తలపుల నింతసేసే నతడు (12-83)

పై ఉదాహరణమున చక్కని గ్రామ్యభాష గలదు. అట్లే సంయోగ వియోగ శృంగారములుగల కీర్తనలు ఈ సంపుటములో అనేకముగానున్నవి. వియోగమునకు ఉదాహరణము.

విరహమొ సంభోగంబుల వేడుక శృంగారమొ యిది
సరసిజముఖిగని ప్రాణము జల్లనఁ గలఁగెడినే
కుటిలాలకిమైఁ బూసిన కుంకుమ గంధపు రసములు
చిటిపొటి చెమటలఁ జెనఁగొని చిప్పిలి రాలఁగను
విటిరాధుని యలరమ్ములు వీఁపున వెడలఁగ నాఁటిన
తొట తొట దొరిగిన నెత్తురుతోఁ దులదూఁగెడినే (12-79)

అట్లే సంయోగమునకు ఉదాహరణ ఈ కీర్తనము.
"ఏమొకొ చిగురు టధరమున మెడనెడఁ గస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదు గదా పల్లవి (12-82)

నాయికా నాయకుల సంభాషణలు :- నాయకుడు బాలుడైన చిలిపి కృష్ణుడు. నాయిక గోపిక. వీరిద్దరి సరస సంభాషణలు ఈ క్రింద కీర్తన.

"నిక్కమటే యీ మాట నిజమనేవు
నిక్కముగాక బొంకనేర్తునా బాలుడా" పల్లవి

కంటివటే వెన్నదియ్యగా గొల్లెతా ని
న్నంటి మా వెన్న, నోయనంటియేగాక
ఇంటినే వచ్చితివటే గొల్లెతా - మా
యింటికిక నీకు రానేలయ్యా బాలుడా (12వ సంపు. 105)

మిగిలిన రెండు చరణములు ఈ విధముగనే సాగినవి. అట్టివే 111వ కీర్తన 300వ కీర్తనలు. (12వ సంపుటములో)

వైరాగ్య పదములు :- వైరాగ్య పదములనే ఆధ్యాత్మిక పదములు అందురు. ఇందు అగ్రామ్య రమ్య విష్ణు చరితోదారములై గంభీర పద శ్రేణితో అలరును ప్రయోజన మేమనగా ఆధ్యాత్మికములెట్లు శృంగార సంకీర్తనలతో విభేదము నందియున్నవో చూపుట మాత్రమే యిచట ప్రయోజనము. ఆధ్యాత్మిక లక్షణము.

1. వస్తువు విష్ణు చరిత్ర 2. శబ్దము వైరాగ్య వృద్ధికరమైన గంబీర పదశ్రేణి. వస్తువు దేహము. ఆత్మ ఈశ్వరుల వివేకోత్సాహములు కలిగించుట, లోకధర్మము, వేదధర్మము, అధర్మము వాని స్వరూప వివేకోదయము ప్రయోజమునగా గలది.

దేహాత్మ ఈశ్వరులు. ఈ త్రివిధ, వస్తు విచారణ శ్రీ వైష్ణవ మత విషయము. దీనిని చెప్పక విష్ణు కథ, అతడే లోకేశ్వరుడు, లోకనాయకుడు గాన, ఆ కథ నుండి లోకమునకు ధర్మాధర్మ స్వరూపము తెలియుచున్నది. దీనిచే వైరాగ్యోదయమగుచున్నది.

ఇధి ఆధ్యాత్మిక కీర్తన విషయము

"వైరాగ్య వృద్ధి కరగం
భీర పదశ్రేణిపొసగఁ బెనుపుచు నగ్రా
మ్యా రమ్యవిష్ణుచరితో
దారములైయున్నఁజాలు ధరణిన్వోలయున్" (సం.ల. 61)

"దేహాత్మేశ వివేకో
త్సాహంబును లోక వేద ధర్మాధర్మా
ద్యూహాపోహంబులఁగల
యా హరి సంకీర్తనంబులధ్యాత్మంబుల్" (సం.ల. 61)

అన్నమాచార్యులు రచించిన ఆధ్యాత్మిక సంకీర్తనములన్నియు పై

లక్షణములకు ఉదహరణములే. ఆధ్యాత్మిక పదమ వేద మంత్ర రహస్యము లతోను గలవు. (12 వ సంపుటమున) పై విశేషములతోబాటు 'దశావతార వర్ణనలు' 'మూర్తి వర్ణనలు' గలవు ఇన్నియు రమ్య విష్ణు చరిత్ర ఉదాహరణములు. పై విశేషమంతయు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునిపై చిత్రించబడినది. కాని ఈ వర్ణనాదులన్నియు శృంగార విభావాదులుతప్ప శాంత రస విభావాదులుకావు. వైరాగ్య సంకీర్తనల విషయమిచట ప్రసక్తముకాదు.

"నీవు దురగము మీఁద నేర్పు మెరయ
నేవేలు రూపములు వెదచల్లినపుడు" పల్లవి

పదిలముగ నిరువంక పసిఁడి పింజల యంప
పొదుల తరకసము పొరపులు నెరపఁగ
గదయు, శంఖంబుఁ జక్రము ధనుః ఖడ్గములు
పదివేల సూర్యబింబములైనపుడు (12-210 కీర్తన)

మిగిలిన రెండు చరణములయందు విష్ణు చరిత్రమే వర్ణింపబడినది. కాని చివరికి నాయకుడు 'శృంగారిగా' చిత్రింపబడుటయే నిది ఆధ్యాత్మిక సంకీర్తన కాకుండపోయినది.

## పదలక్షణములు – వానిభేదములు

పదము పదకవితకు సంబంధించినది.

"పదమగును సుప్తిఙ్జతము
పదమవయవమవయమియును బదమునఁబరగును (సం.ల. 24)

ఇందు 'అవయవము' 'అవయవి' అను రెంటిలో 'అవయవము' ప్రస్తుతము. 'అవయవము' చతుష్పాదమగును. అదియే వృత్తము, ధాతువు; అను సంజ్ఞలతోడ పరగుననియు 'అన్నమాచార్యుడు' భరతశాస్త్ర పద్ధతిలో

చెప్పెను. దానిని 'చిన్నన్న' విశదముగా వివరించెను.
అందు 'అవయవ' పదంబెట్టిదన

"వివిధ చతుష్పాదంబగు
నది వృత్తంబది యధాతువవయవసంజ్ఞం
బది యవయని యన్నయార్యుడు
పదిలముగా భరతశాస్త్ర పద్ధతిబలికెన్" (సం.ల. 24)

ఈ వృత్తమునకు 'ధాతు' సంజ్ఞలెట్లయ్యెననగా

"వాతము బిత్తముంగఫము వర్ణిత సర్వశరీరధారణా
హేతువులయ్యెఁగావున మహింజెలువొందెను ధాతుసంజ్ఞ నీ
రీతినె వృత్తముల్ పదశరీర సముద్భవ కారణంబులై
ధాతుసమాఖ్యలందె భరత ప్రముఖాఖిలమౌనిసమ్మతిన్"

(సం.ల. 26వ పద్యము)

కావున పదశరీర సముద్భవమునకు వృత్తము, ధాతువు, అవయవము, అను సంజ్ఞలే హేతువులు.

భరతుడు చెప్పినట్లుగాక, ఇతర గ్రంధాలలో చెప్పినట్లుగా పదములక్షణ భేదములనుబట్టి "వృత్తము, నిబంధపదము. చూర్ణపదము లేక అనిబంధ పదము, అని మూడు విధములు.

"తానే యిన్నిటికిని మూలమైన భరత
మందు బంచ రశౌధ్యాయమందు విమల
వృత్తచూర్ణ నిబంధక వివిధనామ
భవ్యలక్షణములకు నాస్పదము పదము" (సం.ల. 19వ పద్యము)

మరియు

"బంధురవృత్త పదంబు ని
బంధపదము చూర్ణ పదము భరతాగమ సం
బంధంబునఁ బదవిజ్ఞా
నాంధులకును డాళ్ళపాకయన్నయ దెలిపెన్" (సం.ల. 29వ పద్యము)

వృత్తము, నిబంధపదము, చూర్ణ పదము లేక అనిబంధ పదమని మూడు భేధములు గలిగినది పదము. అని 'అన్నమాచార్యుడు' భరతపద్ధతికి అనుగుణముగా తెలిపెను.

ఇందులో 'వృత్త పదము' భరతుని అభిప్రాయము ననుసరించి సంస్కృత చ్ఛందమున ప్రసిద్ధములగు 26 ఛందః ప్రక్రియలచే రూపొందింప బడినదే పదము.

"[illegible]ములై షడ్వింశ
చ్ఛందోగణయుక్త వృత్త జాతుల పదముల్. (సం.ల. 30)

మరల వృత్తమున మూడు భేదములున్నవి.

1. విషమము 2. సమము 3. అర్ధసమము

వృత్త జాతియెల్ల విషమంబు సమమును
నర్ధసమమును, నాఁగ నతిశయిల్లు" (సం.ల, 31)

విషమ లక్షణ:—

"నందులోన విషమమనునది నాలుగు
పాదములును వేఱెభంగిఁజెల్లు" (సం.ల. 31)

అనగా చరణమునందలి నాలుగు పాదములు నాలుగు రీతులుగానుండును.

(మాత్రాగుణ బద్ధముగా) (12వ సంపుటమున గల) శృంగార సంకీర్తనములన్నియు విషమలక్షణములు గలిగినవే ఇందు 'విషమ'

లక్షణములు పుష్కలముగా గలవు. 'విషమ' లక్షణములులేని చరణములు చాలా అరుదు. (380) మూడువందల యనభై కీర్తనలుగల ఈసంపుటములో (320) మూడువందల ఇరవై కీర్తనలు పరిశీలించగా తేలిన విషయము పై సారాంశము.

ఉదా!

| | | |
|---|---|---|
| అరుదుగ మును నరకాసురుడు | 13 | మాత్రలు |
| సిరులతోఁ జెరలు దెచ్చిన సతుల | 15 | ,, |
| పరువపు వయసులఁ బదారువేలను | 16 | ,, |
| సొరిదిఁ బెండ్లాడిన సుముఖునికి | 14 | ,, గలవు |

(12 vol: 18వ కీర్తన)

పై చరణమున నాల్గు పాదములు నాల్గురీతులలో సాగినవి. పాద మాత్రలు భిన్నము.

ఉదా:

| | | |
|---|---|---|
| వెగటున్నఁ దోటల వెన్నెలగాసీ | 16 | మాత్రలు |
| బిగిఁ గలువ కొలఁకులుచ్ఛగను | 13 | ,, |
| అగపడి అటుపలెనై న్నాఁ జెలినీ | 16 | ,, |
| మొగమునఁ గోవము ముచ్చటలాయ | 15 | ,, |

(12వ సంపుట 44)

ఇందు నాల్గుపాదాలు మాత్రబద్ధముగా భిన్నము. కావున విషమము.

ఉదా:

| | | |
|---|---|---|
| పాయక యాతఁడూ నేను బవ్వలించే యింట వంకఁ | 25 | మాత్రలు |
| బోయిపోయి కడు జిన్నబోతినోయమ్మా | 19 | ,, |
| తోయపుగుబ్బల చన్నుదోయి మీద వాఁడొత్తిన | 23 | ,, |
| పాయపు జంద్రులజూచి భ్రమసితినమ్మా | 20 | ,, |

(12వ సం: 46వ కీర్తన)

ఇచటకూడ విషమ లక్షణములు గలవు.

ఉదా:

| | | |
|---|---|---|
| "కూడిన సౌఖ్యములందు కొదలేని వాని నా | 22 | మాత్రలు |
| వేడుక మతి దలఁచి వెరగాయ నమ్మా | 17 | ,, |
| యీడులేని తిరువేంకటేశుఁడిదె నా తోడ | 21 | ,, |
| నాడినట్టే నా చిత్తమలరించె నమ్మా | 19 | ,, |

(12వ సం. – 46వ కీర్తన)

ఉదా:

| | | |
|---|---|---|
| "ఈతఁడు కొంగలివెన్న యీతఁడు నా కంటె భిన్న | 24 | మాత్రలు |
| నేతఁ బాలఁనోలలాడే నిన్న మొన్న | 18 | ,, |
| పాతకపు రాకాసి పల్లెలు చూరలుగొన్న | 21 | ,, |
| యేతరిపై యేనేరమి మాకేఁటి కిఁక నెన్న | 19 | ,, |

(12వ సం. 48వ కీర్తన)

ఉదా:

| | | |
|---|---|---|
| కూరిమి నీతఁడు దొల్లి కొనగానఁనే తల్లి | 21 | మాత్రలు |
| మారి పిళ్ళాడించెనే మారుదల్లి | 17 | ,, |
| ఆరు మూరునేసి విద్యలందరికిఁ బాదఁజల్లి | 23 | ,, |
| పారితెంచి వోలలాడెఁ బాలవెల్లి | 18 | ,, |

(12వ సం. 48)

ఇట్లు విషమ లక్షణములు గలిగి ఉన్నవి పై ఉదాహరణములు.

సమము – లక్షణము

"నాలుగు పాదంబులు నొక
చాలున వర్తించునదియ సమవృత్తం చా
లీలన్ సమపదమును దా
ళాలంకృత సామ్యపాదమైచెన్నొందున్ (సం,ల. 32వ పద్యము)

ఇందు నాలుగు పాదములు సమానముగా నుండును. అదియే సమవృత్తము. నాలుగు పాదములు ఒక్కరీతిగా వర్తిల్లును. 12వ సంపుటమున సమవృత్తలక్షణములు కలవు. వాటిని క్రమముగా యిట్లుదాహరించవచ్చును.

ఉదా:

| | |
|---|---|
| "కన్నుల కాంక్షలనెడి కళవళములు దీరె | 19 మాత్రలు |
| సన్నపునవ్వులనెడి చనవగ్గిలించెను | 19 ,, |
| అన్నువంపు మరపు నీకంత నింత గంసెనే | 21 ,, |
| దిన్నియును తిరువేంకటేశ్వరుని మన్ననలు" | 21 ,, |

ఇందు 1,2 పాదములు సమానము

3,4 పాదములు సమానము. కావున సమలక్షణము అనవచ్చును.

ఉదా:

| | |
|---|---|
| "కంటివటే వెన్నదియ్యగా గొల్లెతా ని | 21 మాత్రలు |
| విన్నంటి మామా వెన్నవోయ నంటిమిగాక | 21 ,, |
| ఇంటికి నే వచ్చితి నటే గొల్లెతా మా | 21 ,, |
| యింటికిఁక నీకు రాలేనయ్య బాలుడా." | 21 ,, |

(12వ సం. 105 కీర్తన)

ఇందు నాలుగుచరణములు సమానముగానున్నవి. కావున ఇది సమము

ఉదా:

| | |
|---|---|
| "పొలఁతికి మరునికి వెరవ పులియో యెలువో | 18 మాత్రలు |
| వులుకుఁ దుమ్మిదమోఁత వురుమో మెరుపో | 18 ,, |
| తిలకింప చందనము తేలో పాపో | 18 ,, |
| మెలమిఁ గోవిల కూఁత యేదో పోదో | 18 ,, |

(12వ సం. 193 కీర్తన)

ఇందును నాలుగు పాదములు సమానముగా నున్నవి.

ఉదా:

| | | |
|---|---|---|
| "మలయు నీ నాభిహోమపు గుండమునను | 18 | మాత్రలు |
| నెలకొన్న విరహాగ్ని నిండాబోసి | 18 | ,, |
| పొలయు నీ నిట్టూరుపులు విసరుచును | 17 | ,, |
| వొలుకుఁ జెమటల నాహుతి వోసె నతఁడు | 17 | ,, |

(12వ సం. 283వ కీర్తన)

ఇందు 1,2 పాదములు 3,4 పాదములు సమానము. కావున ఇది సమలక్షణము గలిగినది.

వృత్తపదములలో మూడవభేదము. అర్థసమము.

అర్థ సమ లక్షణము:-

"విషమ పాదంబు నొకరీతి వెలయుచుండ
సమచరణములు వేరొక్క చందమైన
నర్థ సమ వృత్తమనఁ జెల్లు నిట్టిపదము
అర్థ సమ పదమని యన్నమార్యుఁడనియె" (సం.ల. 33)

ఇందు చరణము చతుష్పాదాకృతి గలది. చరణమునందు విషమ పాదము లొకరీతిన సమపాదము లొకరీతిన వర్తిల్లును. అర్థ సమలక్షణములు కొకొల్లలు.

ఉదా:

| | | |
|---|---|---|
| రేపు మాపు గోరఁదమ్మి రేకులనే లేఖవ్రాసి | 16 | మాత్రలు |
| రూపు నీకుఁజెప్పిపంప రుకుమిణి నా | 17 | ,, |
| తీపుల నిన్ను గూఢి తిరువేంకటేశ విరిఁ | 16 | ,, |
| గైపునేయఁగాని అంతకంటెఁ బోనేను" | 16 | ,, |

(12వ సం. 43)

పై ఉదాహరణమున 1,2 పాదములు విషమము. 3,4 పాదములు సమము. కావున నిది 'అర్థసమము'.

ఉదా:

| | | |
|---|---|---|
| ఇనుమడించె నీచేఁత లింకనేలా నీ | 19 | మాత్రలు |
| కనుమాయలన్నియుఁ గంటిమిగా | 15 | ,, |
| యెనసి వేంకటపతి యికనేలా నన్ను | 18 | ,, |
| బను పరచితి విట్టె పదివేలు వచ్చెను | 18 | ,, |

(12వ సం 47)

ఇందును 1,2 పాదములు విషమము. 3,4 పాదములు సమము. కావున నిది అర్ధసమము.

ఉదా:

| | | |
|---|---|---|
| ముచ్చువలె నిప్పుడుండె మూఁడులోకములు నిండె | 22 | మాత్రలు |
| రచ్చ నేసేఁ జూడరే రాతిగుండె | 17 | ,, |
| తచ్చితచ్చి వింటినారి దనుజులనెల్లాఁ జెండె | 22 | ,, |
| వచ్చిదేర వేంకటాద్రి పానుపుగాఁ బండె | 22 | ,, |

(12వ సం. 48వ కీర్తన.)

అంత్య ప్రాసముతోబాటు అర్ధ సమ లక్షణము ప్రయోగింపబడినది.

కాని 2వ పాదమున 5 మాత్రలు దగ్గుటచే విషమ మనవలెను.

పదలక్షణ భేదములలో రెండవది 'నిబంధపదము'.

నిబంధపదము — లక్షణము:—

నిబంధపదమున అయిదు అంగములు గలవు. అవి యతి, ప్రాస. మాత్రా, మార్గదేశీ తాళము, ముద్ర అనునవి.

మఱి నిబంధనామ పదంబెట్టిదన

"యతులుం, ప్రాసములుం బవంబులును మాత్రానీకముల్ తాళసం
గతులుంగల్గి నిబంధనామపదమాఖ్యాతార్థ సంయుక్త స
త్కృతిమై తాళ్ళపాక యన్నయగురూక్తిన్ లోకవిఖ్యాతమై
జితమాధ్విన్ కసితా సుధారస రుచి స్ఫీతంబునై చెన్నగున్"

(సం.ల. 34వ పద్యము)

నిబంధపదమున మొదటి అంగమగు 'యతి' 12వ సంపుటమునగల శృంగార సంకీర్తనలలో విధిగా పాటించినాడు. అన్నమయ్య ఏ కీర్తనను స్పృచించిన అందు యతి లక్షణము తప్పదు.

యతి లక్షణము:—

"పాదములు నాలుగింటికి
పాదుల నడుముల సవర్ణమగునని యతులా
పాద ద్వితీయవర్ణము
పాదుగ నొక్కటియచెల్లుఁ బ్రాసంబనగన్"

(సం.ల. 35వ పద్యము)

ఈ క్రింది ఉదాహరణము పరిశీలించినచో చరణములన్నియు సీస పద్యరీతిలో సాగినట్లు స్పష్టమగును.

"మగువ పూదుప్పులనైన మనుఁగా చలిగాలి
నిగుడుగా జగమెల్ల నిండ దనరూపు
అతివ వదనము వాడ నలరి చందురుడైన
బ్రతుకుగా నొక కాంత బయలు మెరసి
సతి యెలుఁగు రాయ విరసప్పుఁ బికావలియైన
తతిఁ జెలఁగుగా నేఁడు తమకెదురులేక
తెలపవే నలిచెదర తేఁటి మొత్తములైన
మెలయుఁగా నొక కొంత మేలుగలిగి
బఱగి యలసతతోడ నువిద కనుమోడ్పుగా
తరుణిదేహము నాటీ దర్పకుని శరమైన
పరిమళము నిండుగా బహువిధమున
కరిగ మన నిపుడు వేంకటవిభుఁడు కౌగిటను
కరుణించలతలైన గాంచుగా తెలివి

(12వ సం- 12వ కీర్తన)

అటులనే ఈ క్రింది ఉదాహరణమునుకూడ 'సీస' పద్యమువలె సవరించుకొన్నచో సరిపోవును.

"తరుణీ నీ యలుక కెంతటి దింతినీ వేళఁ
గరుణించెగదర వేంకటశైలనాథా
ఒకమారు సంసారమెల్ల బొమ్మని తలఁచు
ఒకమారు విధిసేత లూహించి పొగడు
నొకమారు హర్షమున నొంది మేమఱచు
నిన్నుజూచి వొకమారు నిలువెల్లఁ బులకించు
తన్నుఁ జూచి నొకమారు తలపోసి నగును
కన్నుదెరచి నినుఁజూచి కడు సిగ్గు పడి నిలిచి
యిన్నియునుఁ దలపోసి యింతలో మఱచు

(12వ సంపు. 70వ కీర్తన)

ప్రాస–నియమము 12వ సంపుటములో విధిగా పాటింప బడినది. ఎక్కడను ప్రాస నియమము తప్పలేదు.

"పాద ద్వితీయ వర్ణము
పాదుగ నొక్కటియుచెల్లు బ్రాసంబనగన్" (సం. ల. 35వ పద్యము)

అన్నమాచార్యుని (12వ సంపుటమున గల) సంకీర్తనలన్నియు ప్రాసకు ఉదాహరణములే. కావున ఒక ఉదాహరణము చూచిన చాలు.

"చెఁగుచు గుంపెనలు సేయకురా నీ
సిలుగు మాటల నిన్నుఁ జిక్కింతునోరి
చలివలపులు మాపై జల్లకురా యీ
కులుకుగోళ్ళ నిన్ను గుంపితునోరి" (12వ సంపుటం 10వ కీర్తనము)

ఇందు 'ల – లు – లి – లు' లతో ప్రాసవిన్యాసము.

బిందు ప్రాసము :–

"జంకెన చూపులఁ చాటకురా నే
నింక నిన్నుఁబోనియ్య నెంతైన నోరి
లంకెల నీ పొందులు దలఁచకురా తిరు
వేంకటేశ నా నేరుపు వెచ్చింతునోరి" (12వ సంపుటం 10వ కీర్తన)

కొన్ని చోట్ల యతులు పోయినవి.

ఉదా : "ఏడునిలువుల పైఁడిమేడఁమీద నుండినిన్నుఁ
జూడ వేడుకైన మించుఁజూపు లాఁడి" (12–63–1)

ప్రాసయతి :– యతికి మారుగా ప్రాస యతి వాడబడినది. కొన్ని చోట్ల యతులు పదమధ్యాక్షరముపై బడి తిక్కనాదుల మార్గమును తలపింపజేయును.

ఉదా ; "ఎలుకయును మఱపుగా నేటికో వొకనాడు" (12–64)

ఇక్కడ స్పష్టముగా 'యతి' పద ప్రారంభాక్షరమున నుండగా రెండవ పాదమున

"కెలిలి తను నొవ్వఁ బలికిన వాడట"

ఇక్కడ పదమధ్యమున యత్యక్షరము దాగినది.

మాత్రాగణములు – లక్షణము

"మాత్ర యొకటి లఘువనఁదగు
మాత్రాద్వయమైన గురుసమాహ్వయమయ్యెనన్
మాత్రాత్రయయుపుతంబగు
మాత్రార్థము ద్రుతము భరతమతమునఁజెలగున్"
(సం. ల. 36వ పద్యము)

కావున ఒక మాత్ర 'లఘువు' ద్విమాత్రలు 'గురువు' త్రిమాత్రలు ప్లుతము'. అర్ధమాత్ర ద్రుతము లని 'భరతాదులు' చెప్పిరి. అనగా అంతయు పద్యరచనా రీతియేగదా! అన్నమాచార్యుని కీర్తనలన్నియు మాత్రాగణలక్షణములు కలవు. అందునే లక్ష్యములు చూపుటకు తగదుగాని ఒకటి రెండు ఉదాహరణములు.

పి్రయము లింపులు బిరుదు కెక్కిన
నయము మీలో నాటినను
జయమై వేంకటాచలరమణుండ
పి్రయురాలు మీంలో బెరసెను

(12వ సం. 30వ కీర్తన)

ఇందు ఏకమాత్ర, ద్విమాత్ర, అర్ధ మాత్రలు గలవు. అనగా లఘువు, గురువు అర్థ మాత్రను, అర్థాను స్వారములు గలవు. గనుక మాత్రాగుణములు పుష్కలముగా కలవు.

చనవులిచ్చినం జదురులెచ్చిన
కొనచూపులు లోంగొచ్చినను
అనుగు మొహములచ్చినం దెచ్చిన
వినికి మనికి వెచ్చినను

(12వ సం. 30–2వ చరణము)

ఇందున ఏకమాత్ర, ద్వి మాత్ర అర్ధ మాత్రలు గలవు.

<u>మార్గదేశీ తాళములు:–</u> అన్నమయ్య కీర్తనము అన్నియు ఉదాహరణములే అని | శ్రీ వేటూరి ఆనందమూర్తిగారు తెలిపిరి.

పూని తాళక్రియాల సన్మానమునకు
దాళ శబ్దయి వర్తించు ధరణినదియు
దేశియును మార్గమును నాంగం దేజరిల్లు
ధన్య భరతాది బహుసంప్రదాయలీల

(సం. ల. 37వ పద్యము)

అని 'భరతాదులు' సూచించిరి. అందునా పై లక్షణములు సంగీత సంబంధి. కావున ఉదాహరణములు అవసరమనిపించదు. ఇక నిబంధ పదములలోని అంగములలో చివరిది 'ముద్ర'.

---

| తాళపాక కవుల కృతులు – వివిధ సాహితీ ప్రక్రియలు by వేటూరి ఆనందమూర్తి పుట 448 చూడుము

ముద్ర :- ఈ ముద్ర లక్షణము 'అన్నమాచార్యుని' సంకీర్తనములలో కన్పించును. అదియు పల్లవి గలసి మూడు చరణము లుండుటు సంకీర్తన లక్షణము. అందు మూడవ (3) చరణమున, మూడవ (3) పాదమున 'వేంకటేశ్వర' నామముతో ముద్ర గలదు. సామాన్యముగా మూడవ చరణములో ఒకటవ (1) పాదములో గాని, మూడవ (3) పాదమునగాని, 'వేంకటేశ్వర' ముద్ర యుండును. 'దాశరథి కరుణాపయోనిధి' అను ముద్రవలె నున్నది ఇందు. ఈ ముద్ర వేంకటేశ్వర నామాంకితము గాక ఇవి దేవతా నామములపై గూడాగలదు

ఉదా : అందగాడ "తిరువెంకటాద్రీశ" పెక్కెండ్ల
విందవై నీ వొకతెపై వెచ్చదనమున్నదా (12-1)

ఉదా : ఈ వలజవులు నీకు నీవే వెంకటపతి
సవరని కెమ్మోవి చవికంటెనా (12-2)

12వ సంపుటమున ముద్ర త్రివిధనామములతో కూడ కన్పించును.

"గోవిందరాజులు" (12-14)
"పండురంగ విఠలరాయ" (12-219)
"కోనేటిరాయ" (12-156)
"కోనేటితిమ్మ" (12-235)

(ఈ విధముగా) మొదలగు పేరతో గలదు.

నిబంధ పదము — అవయవములు

[1] నిబంధ పదమున ఐదు (5) అంగముల తరువాత అవయవములు ఐదు (5) గలవు. అవియే ఉద్గ్రాహము, మేళాపము, ధ్రువము, అంతరము, ఆభోగము. ఇవి సంగీత సంబంధి గావున వీటి వివరణము అప్రస్తుతము.

1. తాళ్ళపాక కవుల కృతులు - వివిధ సాహితి ప్రక్రియలు—పుట 450
by వేటూరి ఆనందమూర్తి
సంకీర్తన లక్షణము 41వ పద్యము - పల్లవన్నచొ శిఖాపదముగల్గి

ఇక నిబంధపథమున 'పదము' అనబడు నాలుగు పాదములు గల చరణము ఒక్కటిగాని, అంతకు మించిన సంఖ్యలో ఉండును. ప్రతి పదమునకు కనీసము మూడు (3) చరణము లుండుట సామాన్య లక్షణము. అట్టి చరణముల అర్థము వదలక అన్నింటికి ఏక వాక్యతను జేయుచు గుదిగ్రుచ్చినట్లు తగునై పదము తుదిలోను లేక మొదటిలో నుండునట్టిది పల్లవి.

పదము—లక్షణము :—

పదముల యర్థము బల్లవి
వదలక యన్నిటికి నేక వాక్యత జేయన్
గుదిగ్రుచ్చినట్లు తగులై
పదము తుదిన్ మరియు మరియు బల్లవి యలరున్
(సం. ల. 39వ పద్యము)

అట్టి పల్లవి 2పద సమాన పాద యుగ్మము కలది. మరియు ఏక పాదము కలది 'శిఖా' పదము అని 'మునులు' చెప్పిరి.

నిబంధ పద సంప్రదాయమున పల్లవి యుండిన 'శిఖా' పద ముండదు. 'శిఖా' పదముండిన 'పల్లవి' యుండదని 'భరతాది' మునులు చెప్పిరి. మరియు సంగీత చూడామణి యందు సంగీత చంద్రకర్త తెలిపెను.

పల్లవి — శిఖా పదము — లక్షణము:—
"పల్లవంబున్నచో శిఖాపదము గల్గి
దదియు గల్గిన బల్లవమందు నుండ
దనుచు జూడామణి గ్రంథమందుఁజెప్పె
ననుచు సంగీత చంద్రిక యతఁడు పల్కె
(సం. ల 41వ పద్యము)

12వ సంపుటమున గల శృంగార సంకీర్తనల్లో 'పల్లవి' లేని 'కీర్తన' గానరాదు. అయినను శిఖాపదమున గల్గిన కీర్తన కానరాదు గాని శిఖాపదము పల్లవి కలసిన కీర్తనలు గలవు.

(చూడుము 40-41 పద్యములు — సంకీర్తన లక్షణము

పల్లవి : అనగా పదసమానమున పాద యుగ్మము గలది.

ఉదా : "బండిదొక్కె బాముసెక్కె బసులెల్లదక్కె
అండజిక్కె గోపిక లందరికి దక్కె" — పల్లవి (12-48)

ఇందు పాదఖండాంతగత ప్రాసమును జూపును, పదసమాన పాదయుగ్మ మానము గలదిగా నున్నది.

ఉదా : "గంధము పూసే వేలే కమ్మని మేన యీ
గంధము నీ మేని తావికంటె నెక్కుడా" పల్లవి (12-2)
ఈ విధముగా సాగినవి ఈ సంపుటములో.

శిఖాపదము :– పల్లవి + శిఖాపదము గల కీర్తనలు గలవు గాని ఈ సంపుటము కేవలము 'శిఖా' పదము గలిగిన కీర్తన మాత్రము గానరాదు.

ఉదా : "లంజకాడ వౌదువురా — శిఖాపదము
లంజకాడ వౌదువు నీలాగు లెల్లఁ గానవచ్చె
ముంజేత బెట్టిన సొమ్ముల కద్దమేలరా" (12–84)

ఉదా : "లేతమాయలు నీకు నింతేఁసి
పూఁత సిగ్గులే భూమిలో వారికి
యీఁత వలపు చిత్తములోన నెవ్వరికైన దెలుసునే (12–85)

భేదము :- పల్లవి + శిఖాపదము + మరొక పాదము గలిగిన ఉదాహరణము గలదు.

"చల్లనైన కాయుగదో చందమామ నీ
వెల్లగా చిరువేంకటేశు నెదుర
మొల్లమిగా నమృతంపు వెలిగొల్పుచు లోక
మెల్లనిను గొనియాడగాను" (12–228)

1. "ప్రాయశః పదరచనా సంప్రదాయమున నీ శిఖా పల్లవి పాదములే పల్లవి, అనుపల్లవి రూపములు పొంది యుండవచ్చునని శ్రీ డా॥ అనందమూర్తిగారి అభిప్రాయము.

అవాంతరములు : ఇట్టి పల్లవి - శిఖా పదములతో గూడిన పద సంప్రదాయమును అనుసరించి నాలుగు విధములగు అవాంతరములు గలవు. అవి క్రమముగా 1) చతుర్ధాతుక 2) త్రిధాతుక 3) ద్విధాతుక 4) ఏకధాతుక పదములు.

1) చతుర్ధాతుక నిబంధపదము :- ఇందు ఉద్గ్రాహము, మేళాపకము ధ్రువములును, ఆభోగయుక్తమును, అగు పల్లవి యుండును. అంతరి యుండదు.

2) త్రిధాతుక నిబంధ పదము :- ఇందు ఉద్గ్రాహము, ధ్రువాభోగములు పల్లవి యుండును. మేళాపము అంతరియు వర్జితములు.

3) ద్విధాతుక నిబంధ పదము: ఇందు ఉద్గ్రాహము తప్ప మిగిలినవి యుండవు. ఇందు ముద్రతో గూడిన ఆభోగము కూడ ఉండదు. ముద్ర ధ్రువము నందే యుండును.

|| 4) ఏకధాతుక నిబంధ పదము :- యీ జగమున కనిపించదు. దీనినే నాట్యశాలలో 'మొగవరి' అని పిలుచుట గలదు. సంకీర్తన లక్షణ గ్రంధమున 42 నుంచి 45వ పద్యము వరకు అవాంతర పదముల వివరణ గలదు.

---

1. తాళ్ళపాక కవులు కృతులు — వివిధ సాహితీ ప్రక్రియలు
వేటూరి అనందమూర్తి - పుట 449
2. తాళ్ళపాక కవుల కృతులు - వివిధ సాహితీ ప్రక్రియలు- పుట 447

తాళ్ళపాకవారి పదరచనలలో నిబంధ పదములే ప్రధానములు. అనిబంధ పదములకు పెదతిరుమలాచార్యుని 'వేంకటేశ్వర వచనములు' ఉదాహరింపవచ్చును.

అని ఆనందమూర్తిగారు తెలిపిరి. కావున "నరహరి సింహగిరి" వచనములు రచించిన కృష్ణమాచార్యునిచే కల్పించబడినది. చూర్ణపదము. కావున వివరణ యిందు అప్రస్తుతము

'మొగవరి లక్షణము :-

తగనేక ధాతుపదమీ
జగమున నేలేదు. నాట్యశాలల దేశిన్
మొగవరియని పాడుదురది
యుగముం బల్లవియుఁ గూడియుండు జవియై (సం.ల. 45)

1. "చతుర్ధాతుక, త్రిధాతుక పదములకు తాళ్ళపాకవారి కీర్తనము లన్నియు ఉదాహరణములుగా పేర్కొనవచ్చుననీ డా॥ ఆనందమూర్తి గారి అభిప్రాయము" (చూడుము పుట 452)

పదలక్షణములలో మూడవ భేదము చూర్ణపదము లేక అనిబంధ పదము అని అందురు.

లక్షణము :- ఇది అనిర్యుక్త నామభాసితమై తాళబంధచ్ఛందో విరహితమై, చూర్ణాంఖ్యంబై బరగును. ఈ చూర్ణపదమే ఛందోగణముల నియతిలేక తాళ ప్రమాణమున మాత్రమే ఒప్పి 'తాళగ్రంధి' యని పేర్కొనబడుచున్నది.

"ధరగ్రృష్టాచార్యాదిక
పరికల్పితపదము తాళబంధచ్ఛందో
విరహితమై చూర్ణాఖ్యం
బరగున నిర్యుక్తనామ భాసితమగుచున్ (సం. ల. 54.

"ఛందోగుణముల నియతిం
బొందక తాళప్రమాణమునఁగడు జెలువై
కొందరిచెందచ్చూర్ణం
బందముగా తాళగంధియన బొగడొందున్" (సం. ల. 55)

---

1. అనుచు ధీధాతుకములు వారి రచనలో నరుదుగ నున్నట్లున్నవి. అని వివరించుచు ఇకనేక ధాతు పదము లరుదనియు, నాట్యశాలలందు చూడబడు 'మొగసరి ఇట్టి రచన కాదగుననియు తాళ్ళపాక వారే పేర్కొనిరి అని ఆనందమూర్తిగారు తెలిపిరి. తాళ్ళపాక కవుల కృతులు వివిధ సాహితీ ప్రక్రియలు - పుట 452

## వృత్తములు - జాతులు

వృత్తములు నాలుగు పాదముల తోడను, జాతులు రెండు పాదములతోడను ద్విపాదాకృతిన వర్ధిల్లు చుండును. ఇట్టి కీర్తనములలో దరువులు, జక్కుల రేకులు, గొబ్బిళ్లు భాసుర వాక్యములు, చందమామ పదములు పేర్కొనదగినవి.

ఆ విధముగనే 12వ సంపుటమున అన్నమయ్య వృత్త జాతి భేదములను సంకీర్తనలలో కూడా కన్పించును. వృత్తములు వంటివి అధికము. జాతులు అరుదుగా కన్పించును.

### వృత్తము – జాతి – లక్షణము :–

పరుగున్ వృత్తముజాతియంతయుఁ జతుష్పాద ద్విపాదాకృతి
వరసంకీర్తనముల్ తదాకృతులనే వర్తించుమానంబుతో
దరువుల్ జక్కులరేకులేల లునునిద్దంబైన గొబ్బిళ్ళు భా
సుర వాక్యంబులుఁ జందమామ పదముల్ శోభిల్లునందంబులై'

(సం. ల. 50)

వృత్తమున కుదాహరణము – చందమామ పదము

"చల్లనైన కాయగదో చందమామానీ
వెల్లగాఁ దిరువేంకటేశు నెదుర
మొల్లమిగ నమృతంపు వెల్లిగొల్పుచు లోక
మెల్లనినుఁగొనియాడఁగాను" (12-228)

తక్కిన మూడు చరణములు సుదీర్ఘములుగా సాగినది.

జాతి:- 'ద్వి' పాదాకృతిలో చెలఁగు కీర్తనములు గలవు.

(12వ సంపుటమునందు)

"నే నెందువోయె తానెందు వోయీ
రానీలే – రానీలే – రానీలే – పల్లవి (12 - 276)

చరణము : మీ నైన నాఁటి తన మిడుకెల్ల దిగవలె
కానీలే - కానీలే - కానీలే

ఈ విధముగా ద్విపాదాకృతిలో 11 చరణములు గలవు. ఈ కీర్తనములో అట్టి ద్విపాద జాతికీర్తన (12 - 36) కూడా ఉదాహరించ దగినదే.

వృత్త, జాతి, భేదములతో గల సంకీర్తనములలో దరువులు జక్కుల రేకులు గొబ్బిళ్ళు భాసుర వాక్యము చందమామా పదము, మొదలగునవి ఉన్నవి. దరువు వాక్యము అర్థ చంద్రిక పదము ఏల పాట గొబ్బిళ్ళ చందమామ పదము పాదయుగళముతో బరగును.

దరువు - లక్షణము :-

ద్రుతమధ్యమానములు, చిత్రవర్ణనము, తాళము కలిగియుండి పాడిన పదవాక్యములతోడ పొసంగి ద్వి చతుష్పాదాకృతిలో వర్ధిల్లునది దరువు పదము.

ఉదా : "కూరి మెరిఁగి కైకోవు - నీ
భేదములే నెరపేవు
రంతులే సేసిటురావు
యెంతైనాఁజన నీవు
చెంతెలే కడుఁదలఁచేవు
ఇంతలోనే రవమ్యేవు" (12–310–1)

పై ఉదాహరణములో చతుష్పాదాకృతిని, బరిగి, ద్రుతమానమును చిత్ర వర్ణనమును తాళమును గల దరువును బోలిన రచన యనవచ్చును. తరువాత కాలపు యక్షగానము లందిట్టి 'దరువు'లనేకములుగా కాననగునని అని డా॥ ఆనందమూర్తిగారన్నారు. (చూ డాపు వారి గ్రంథము తాళ్ళపాక కవుల కృతులు - వివిధ సాహితి ప్రక్రియలు - పుట 454)

---

1. మహిమ మీఱంగ ధ్రుతమధ్యమానములును
జిత్రవర్ణంబుఁ దాళంబుఁ జెన్నుమీఱ
మునుపఁబాడిన పదవాక్యములఁ బొసంగి
ధరణి ద్విచతుష్పదాకృతి దరువు చెలఁగు (సం.ల. 63)

ఊసుర వాక్యము :— "తానాంచితమై, విలంబమానమై తాళవిర హితమై పదార్థంబు చెంది కేవల ద్విచతుష్పదాకృతినిఁ జెలఁగును" (వివరణకు సం. ల. 62వ పద్యము చూడుము.)

ఈ వాక్య రచన లాగ 12వ సంపుటమున కన్పించదు. "తాళ విరహితము, విలంబమానము, పదార్థంబుచెంది" ఇదంతయు సంగీత సంబంధి. ద్విచతుష్పాదముల రచన గలదు. గాని పై లక్షణముగల కీర్తన 12వ సంపుటము గానరాదు.

అర్ధచంద్రిక పదము :— ఉద్గ్రాహము – ధ్రువము—అభోగము సగమే పలికి పల్లవము సంధించి తానప్రదాస కాంచితమైనది అర్ధచంద్రిక పదమని' సంకీర్తనాచార్యుడు తెలిపెను. ఇందు (12వ సంపుటమున) ఈ పదములు కన్పించవు కాని ఆనందమూర్తిగారుదాహరించిన ఉదాహ రణములలో అంత్యాను ప్రాసమును, చతుష్పాదాకృతిని గలిగినవి. తానప్రదాన కాంచితమైనది ఈ ఉదాహరణము.

"అతిశోభుతే యం రాధా
సతత విలాస వశారాధా" (14–48)

(చూడుము—తాళ్ళపాక కవుల కృతులు—వివిధ సాహితీ
ప్రక్రియలు పుట 445 నుంచి 448)

చరణము చతుష్పాదాకృతిలో కలదు. అట్లయినచో అంత్యాను ప్రాసమును, చతుష్పాదాకృతిలో కలదు. అట్లయినచో అంత్యాను ప్రాసముతో+చతుష్పాదాకృతితో నొప్పెడి కీర్తనలు చాలా గలవు.

ఉదా. దొరకెగా పూజ కందువపూజ నీ
విరహపు తనుతావి విరవాది పూజ పల్లవి

"కలికి ని కనుచూపు కలువరేకుల పూజ
లలన నీ నగవు మొల్లల పూజ
తలపోత చింత చిత్తపుఁ గమలపు పూజ
చలివేడి పూర్పు నీ సంపంగి పూజ (12–95)

ఇందు అంత్యానుప్రాసము, ద్విచతుష్ పాదా కృతి గలదు.

ఏలపాట :— 1. నాయకాహ్వాన పూర్వకమై, మ్లేచ్ఛ పరిభావతో రాగమిళితమై నాయిక సంబుద్ధి మధ్యమాసమగుచు పదమున వర్ధిల్లును అని లక్షణము.

శ్రీ ఆనందమూర్తిగారు తమ సిద్ధాంత వ్యాసమున తాళ్ళపాక వారి ఏల పదములను 'దేసాళము' అని పేర్కొనినారు. తాళ్ళపాకవారి యేలలో రమ్యములైన ఏలలు 25 మాత్రమే లభించినవి. శార్ఙ్గదేవుడు 'ఏల' లక్షణములను వివరించుచు 16 పదములుండుననెను. (చూడుము పుట 456 తాళ్ళపాక కవుల కృతులు వివిధసాహిత్య ప్రక్రియలు)

12వ సంపుటమున దేసాళ రాగముతో మూడు (3) కీర్తనలు గలవు. అవే 12—73,98,179 కాని ఈ కీర్తనములలో పై లక్షణములు ఇమడవు.

దేసాళ రాగం

ఇంత మమ్మిట్లానెలయించకురా నీ
పంతము లన్నియు బారబట్టింతునోరి — పల్లవి
అతిరాజసపు మాటలాడకురా యే
కతమైన నాచేతఁ గడునోత్తువోరి
ఇతరులవలె నన్ను నెంచకురా నీ
మతిచొచ్చి నీ మేను మఱపింతునోరి — (12—10)

ఇందు నాయక సంబుద్ధి మధ్యకలదు. నాయిక నాయకునితో సరస భాషణ సాగించుచున్నది. చక్కని వ్యావహారిక భాషా పదాలున్నాయి. నాయకుని చేష్టలు నాయిక ద్వారా వర్ణింపబడినవి. ఇది ఏల పాటనవచ్చును.

---

1. నాయకాహ్వాన పూర్వమై నయముగలిగి
మ్లేచ్ఛ పరిభాషఁదగి రాగమిలితమైన
యేలపాటపదంబు నానిలఁ చెలంగు
మహితనాయక సంబుద్ధి మధ్యమగుచు — (సం. ల. 65)

"మచ్చికల మొగసిరి మందులాడ నీ
కిచ్చిన దేహమిది యెట్టయినఁ జేయరా" పల్లవి

"ఓడక యెక్కడనైన నుండి నీవు
వేడుకతో మా యింటికి విచ్చేయగాను
వాడు మోము జూచి నవ్వువచ్చు గాని కోప
మేడదెచ్చుకొన్నరాదు యెట్లయినాఁ జేయరా" (12–76)

ఇది నాయకాహ్వాన పూర్వకము, నాయక సంబుద్ధి మధ్యమానము గలది. నాయిక యిష్టమగు రీతిలో ఉచిత రీతిలో భాషించుట గలదు.

"కొనచూపులనెవింత కోరికలు దైవార
పెనగొన్న తమకములఁ బెనగుటున్నడురా" (12–133)

ఇందు నాయిక కోరికలు ఉచిత రీతిలో నాయకునితో సంభాషించుట గలదు. కాని ఏలలక్షణములు గల కీర్తనలు కొన్ని మాత్రమే గలవు. (12వ సంపుటములో)

గొబ్బిళ్ళ పదములు :– సంకీర్తన లక్షణ గ్రంథమున గొబ్బిళ్ళ పదమునకు వివరణ కన్పించదు. ఈ విషయములో ఆనందమూర్తి గారి అభిప్రాయమిదే. మరియు డా॥ విద్యావతిగారు 1 తమ సిద్ధాంత గ్రంథమున గొబ్బి గోపి శబ్దభవమని, గొబ్బి నృత్యము గోపికల 'రాసక్రీడ' వంటిదని గొందఱి పండితుల తలంపు. ఇది ఉత్తర హిందూ దేశమున రాజస్థానాది ప్రదేశములలో ప్రచారముననున్న 'గర్బ' నృత్యము వంటి దనియు, 'గర్బ' శబ్దభావమే 'గొబ్బి' యనియు గొందఱి తలంపు. ఆ రెండింట నేదైనను నది స్త్రీ ప్రాయమైన మండలాకార నృత్యమే తదనుకూలమైన గీత ప్రబంధ విశేషమే ఈ 'గొబ్బి' పదము. అని వివరించిరి.

ఈ గొబ్బి పదములు క్రీ. శ. 15వ శతాబ్దము నాటికే ఆంధ్రదేశమున ప్రచారమున నుండిన పనులకు తాళ్ళపాక యన్నమాచార్యులు రచించిన,

1 తాళ్ళపాక కవుల సాహితీ సేవ – పుట – డా॥ విద్యావతి

'గొబ్బి' పదమే తార్కాణము. 12వ సంపుటమున 'గొబ్బి' పదము గల కీర్తన గలదు.

ఉదా. కొలనిదో పరికి గొబ్బిళ్ళో యదు
కులము స్వామికిని గొబ్బిళ్ళో — పల్లవి

కొండ గొడుగుగా గోవులఁగాచిన
కొండొక శిశువునకు గొబ్బిళ్ళో
దుండగపు దైత్యుల కెల్లను తల
గుండు గండనికి గొబ్బిళ్ళో (12–98)

మిగిలిన (2) రెండు చరణములు ఈ విధముగనే గలదు. ఈ విధముగనే దేశీగానములాంటి మరొక కీర్తనము గలదు.

నెయ్యములల్లో నేరేళ్ళో
వొయ్యాన వూరెడి వువ్విళ్ళో పల్లవి (12–179)

చందమామ పదములు—లక్షణము

I విప్రలంభమున, నాయకుడేనియు. కాంతయేనియు పాదపాదమున 'జందురుని' పేర్కొనుచు రెండు లేక నాలుగుపాదాలతో నుండు పదమే చందమామ పదము.

"దుస్తరవిప్రలంభమున దూడికతోడ మొఱంగి చంద్రవి
న్యస్తభరస్వభావమున నాయకుఁడేనియుఁ గాంతయేనియున్
విస్తర పాదవాదముల వేడుకఁ జందురుఁ బేరుకొన్నచో
బ్రస్తుతి కెక్కుఁ దత్పదముభాసురమై ద్విచతుష్పదాకృతిన్"

(సం.ల. 64వ పద్యము)

12వ సంపుటమున 'చందమామ' పదముగల కీర్తనములు రెండు గలవు.

ఉదా.

"చల్లనైన కాయగదో చందమామ నీ
మొల్లమిగా తిరువేంకటేశునెదుర
మొల్లమిగా నమృతంబు వెల్లిగొలుపుచు లోక
మెల్ల నిను గొనియాడఁగను" (12–228)

ఉదా.

"ఉండపద్దా యిటువంటి వొడికాలను చను
గొండలపై నుదయించె గొండొక చందురుండు"
మింటిమీఁది చందురుఁడు యేదినిపై కలువల
నంటి సేసెనట యేఁటి నాటకము లే
కంటి చూపు కలువల కల కోరికచే బైడి
వంటి మేని జవరాలి వదన చందురుఁడు (12వ సం. 279)

మిగిలిన రెండు చరణముల చివరి పాదములలో 'చందమామ' పదమును పేర్కొనటము గలదు.

## పద విశేషము

పద విశేషమునుగూర్చి అన్నమాచార్యుడు ఈ విధముగా వివరించెను.

'జయదేవుని' గీత గోవిందము నందలి 'అష్టపది' రచనవలె ఎనిమిది చరణములు, ఒక పల్లవి సంకీర్తనము లందుండుట కనిపించును.

లక్షణము :—

"ఘనతమీరంగ జయజయదేవ కవివరేణ్యుఁ
డందమైనట్టిగీత గోవిందమందు
సంచితాష్టపదులు పల్కె నట్లపదము
పరగు నెనిమిదిపదములు పల్లవియును"
(సం. ల. 46వ పద్యము)

ఉదా.

"అహో సురత విహారోయం
సహజ పరాజయ శంకానాస్తి" —పల్లవి

1వ చరణము "యమునానుకూలే సుమలతాగృహే
విమల సైకత వివిధస్థలే
రమణీ రమణౌ రమతస్తయోః
ప్రమదస్య పరాత్పరం నాస్తి"

ఈ విధముగా ఒక పల్లవి, 3 చరణములు గలవు. (1+7)

3వ చరణము "పరిమళ భరిత ప్రచుర సుశీతల
పరమృదు వాయౌ వాతిసతి
తిరువేంకటగిరి దేవ రాధయో
స్సరసరతి సుఖ శాంతి ర్నాస్తి" (12–78)

అట్టిదే ఈ కీర్తన కూడా

ఇందు ఒక పల్లవి (&7) ఏడు చరణములు గలవు. ఒక చరణము తక్కువున్నను వస్తువురచన నందును 'అష్టపదిని' బోలినదే.

ఉదా.

"సీతక పడుసు దోసిటి పాలముగేడు
బాతి పడిన నగపడునటే వీడు" పల్లవి

1వ చరణము

"మూడుగాళ్ళ పెద్దముసలి సవులుగొన్న
పాడి మేకల పాలపాశము
వేడి బుట్టిన తల్లి పేకటి రాయై కన్న
వాడు వీడు శిన్నవాడటె వీడు"

7వ చరణము

"రవ్వల సేతల రాకాశినాయని
కొవ్విన మదము తెకొల్లుగొని
యివ్వల దిరువేంకటేశుడై యున్నాడు
గువ్వేక నీను జట్టి గొనేగదె వీడు" (12.378)

కొన్నిచోట్ల పల్లవి + 11 చరణములు గలవు.

ఉదా.

"దశ విధాచరణం తన్నభవతి
దశ విధావస్థారతేత్ర		పల్లవి

ఈ పల్లవితోపాటు 11 చరణములున్నవి. అనగా అష్టపదికి 8 చరణములు.

పై ఉదాహరణమునకు 3 చరణములు ఎక్కువగా నున్నవి. కాన దీనిని అష్టపదికి భిన్నము అనవచ్చును లేదా అష్టపది లాంటిది అని చెప్పవచ్చును.

పద విశ్లేషణమునందు రెండవది పదమాలిక

పదమాలిక లక్షణము :—

అందమైన పల్లవితో గలిసి, అర్థ చాతురితో బహువిధముల పద మాలిక సీసమాలిక రీతిగా వర్తిల్లును.

"రహిగలపల్లవిఁ బెనగొని
సహజోజ్వలలీల నర్థచాతురిగూడన్
బహువిధములఁ పదమాలిక
మహిలో జెన్నొందు సీసమాలిక రీతిన్"

(సం.ల. 47వ పద్యము)

(12వ సంపుటమున) 'అన్నమయ్య' 'పదమాలిక' రచన ప్రయోగించిన కీర్తనలు గలవు. ఈ ఉదాహరణమున (1) ఒక పల్లవి + 13 చరణములు గలిగి చతుష్పాదాకృతిలో సాగినది.

ఉదా.

రాధా మాధవ రతి చరితమితి
బోధావహం శ్రుతి భూషణ్ణం		పల్లవి
గహనే ద్వావపి గత్వా గత్వా
రహసిరతిం ప్రేరయతి సతి

1వ చరణము

విహర తస్తదా విలసం తౌ
విహతగృహశౌ వివశౌవౌ

13వ చరణము

ఏవం విచరన్ హేలా విముఖ
శ్రీ వేంకటగిరి దేవోయం
పావనరాధా పరిరంభ సుఖ
శ్రీ వైభవ సుస్థిరో భవతి (12–166)

అట్టిదే 12–374 కీర్తనముకూడ

దశవిధాచరణం తన్నభవతి
దశవిధా వస్తారం తేత్ర

ఒక పల్లవి 13 చరణములున్నవి (12–374)

శరభ పాదము

**వివరణ – అష్టపది** కన్న భిన్నము. ఇందు (8) ఎనిమిది పాదములుగల చరణములుండును. దీనినే శరభ పాదమందురు.

**లక్షణము:**

"ధర నెనిమిది పాదంబుల
బరగినపదమదియ శరభపాదపదందా
వరమీమాంసక సముచిత
పరిభాషలయందు నట్లపఱగుటవలనన్"

(సం. ల. 48వ పద్యము)

---

**చూడుము – అనందమూర్తిగారి సిద్ధాంతవ్యాసము**
పదమాలిక – లక్షణమును వివరించుచు 1 పల్లవి
చతుష్పాద పదములు బదునైదు **15 అని** వివరించారు.

**అట్లే ఈ ఉదాహరణములలో 1** పల్లవి 13 చరణములు గలవు. కావున పదమాలిక అనవచ్చును.

ఈ ఉదాహరణమున పల్లవి (4) నాలుగు పాదములతో గలదు. చరణమునకు (8) ఎనిమిది పాదములు గలవు. కావున దీనిని శరభ పాదమనవచ్చును.

(1) పొందైన హితులు నాప్తులు రసికులును గవులు
(2) నందముగనును మాటలాడనేర్చిన ఘనులు
(3) చిందులకు నాడేటి సీమంతి నీమణులు
(4) చెలఁగి యిరుగడ గొలువగాను
(5) వంది మాగధులుగ్గై వాణింపఁదనదివ్య
(6) మందిరోపాంత ఘనమార్గమునుగొనేటి
(7) ముందటను ముదమంద ప్రయణములతో
(8) నిందిలాపతి మెరయఁగాను (12–228)

ఇది ఒక చరణము – ఎనిమిది (8) పాదములుగల ఒక చరణము. తక్కిన రెండు చరణములు ఎనిమిది పాదములు గలిగిన శరభపాద మనవచ్చును. ఎనిమిది పాదములందును ఏక ప్రాస కల్గుటచే ఎనిమిది పాదములు 1–చరణముగా గ్రహింపబడ్డది.

పదసందులు :– "భావిత లౌకిక పావనగతి ఆంధ్ర భాషయందు గల సంధులు త్రైవిక్రమాది భాషా భావజ్ఞులు పల్కునట్టి పద్ధతి జెల్లును (సం. ల. 67వ పద్యము అనియు దేశీపదములను గూర్చియు స్మరించి చివరగా "కుపద కవితానిరసనము" తెల్పెను అన్నమాచార్యుడు.

ముగింపు :– ఈ విధముగా సంకీర్తన లక్షణములను గురించి "భరతాది మునులు" నిర్వచించిరి. వారి గ్రంథములలో ఆ విధముగనే వారి స్థానములలోనే తన స్థానమును నిలుపుకొని సంస్కృతమున సంకీర్తన లక్షణ గ్రంథమునువ్రాసి సంకీర్తనాచార్యుడైనాడు అన్నమయ్య అంధ్రునికి అదృష్టమున్నది గనుకనే 'అన్నమాచార్యుని లక్షణ గ్రంథ మును' మూలానుసారముగా అతని మనుమడు 'చిన తిరుమలా చార్యులు' సుభోధకమగు రేతిలో జాన తెనుగున అనువాదము చేసెను.

చేసేను. ఇతని గ్రంథము మనకు లభ్యమగుట మన పూర్వజన్మకృత విశేషమే! లక్షగ్రంథ కర్తల స్థానములలో సమస్థానమును పదకవితా పితామహుడేర్పరచు కొన్నారు. తెలుగువారి అభిమాన పాత్రుడైనాడు. సంకీర్తన లక్షణ గ్రంథము అనువాదము చేసి చిన తిరుమలాచార్యుడు. ఈతని అనువాద గ్రంథము ననుసరించి ఈ 12వ సంపుటము పరిశీలించి లక్ష్య లక్షణ సమన్వయము చేయబడినది.

# దేశీయతా వక్రత

## II సాంఘిక జీవనము

## సంకీర్తనలు II – సాంఘిక జీవనము

అన్నమాచార్యులు తన సంకీర్తనములలో ఆంధ్రజనుల ఆచారవ్యవహారములు, ఆంధ్రుల సాంఘిక జీవనమును ప్రతిబింబించిన విధానము పరిశీలించదగినది.

వివాహము :– భారతీయ సాంఘిక జీవనమున 'గృహస్థాశ్రమము' వివాహము ప్రధానాంశము. ఈ విషయము ప్రథమముగా పరిశీలించ దగును. వివాహ సమయమునందు పెండ్లికుమార్తె ధరించిన ఆభరణములు అలంకారములను బట్టి నాటికాలమున (I) నామె ధరించు నాభరణము లిట్లున్నవి. కంకణము, ఉంగరము, బిరుదు పెండెము, సూనకపు ముత్యాలబిళ్ళ వీటి నాధారముగా ఆ రోజులలో తెలుగువారి ఆడపడుచులు పెళ్ళిసమయమున పై ఆభరణములు విశేషముగా ధరించుచుండిరి. అంతేగాక అందె, కుందనపు ముత్యాల కుచ్చులు, కంచుటుంగరము, కంచుమట్టెలు, పిరుముండ్లు, కదరుబిల్లలు, గురిగింజలు కేయూర కంకణము, కంటములు, వేపెనార, ఆలపట్టమును కలవు. (12వ సంపుటమున) ఈ ఆభరణాలు నేటికిని తెలుగువారి వివాహ సమయాలలో పెళ్ళికుమార్తె ధరించును. కావున నేటికిని ఈ ఆభరణాలు వాడుకలో గలవు.

<u>పెండ్లి వేడుకలు :–</u> (II) శృంగార సంకీర్తనములలో పెళ్ళికుమార్తె చేష్ట, అతి సహజముగా వర్ణింప బడినవి. ఆమె చేష్టలు నేటి తెలుగువారి వివాహమునందుగల పెళ్ళికుమార్తె చేష్టలే, పెండ్లికుమార్తె, పెండ్లికుమారుని చూచుట, కాలుత్రొక్కుట, పెండ్లికుమార్తె తలంబ్రాలు ధరించిన పెండ్లికూతురు, పేరమరలి నవ్వుట, పేరటాండ్ల నడుమ పెండ్లికూతురుని, పెండ్లకుమారుడు పేరు అడుగుటలో ఆమె సిగ్గుపడుట, సిగలో పూవులు ధరించి తలవంచుట మొదలగు చేష్టలు ఇవి పెండ్లినాటి వధువు ముచ్చట్లు – అందాలు, వీనితో మన ఇండ్లలో పెండ్లినాటి పందిళ్ళు – అందలి సందడులు మనస్సులో సన్నాయి పాడుచున్నవి.

---

(I) పెండ్లికుమార్తె ధరించు ఆభరణ విశేషములు 12వ సంపుటమున 157, 185, 189 కీర్తనల్లో గలవు.

వకీర్తన 103, 121, 156, 221, 227, 30 వ కీర్తనల్లోగలవు.

(II) 12వ సంపుటమున 157, 185, 187 కీర్తనలందు పెండ్లికుమార్తె చేష్టలు గలవు.

వివాహ వేదిక :— (I) కీర్తనల్లో వివాహ వేదికకు ఒక ప్రత్యేకత గలదు. ఇందు వివాహ వేదిక పాదరిండ్ల చవికెగాను, పూదేనె తోటలో భ్రమరముల ఝుంకారములతోను, నాలుగు స్తంభములుగల పలుకు లింటి పచ్చతోరణములతో నున్నది. ఆ విధముగనే వివాహవేదికను ముగ్గులతోను అలంకరించుట గలదు. ఇందు వధువు అలమేలి మంగ, వరుడు శ్రీ వెంకటేశ్వరుడు. విరి వివాహ వేదిక పై విధముగా నున్నది ఇది చాల సహజ చిత్రం. కాని ఇట్టి వేదికలు కొంతవరకు తెలుగు వారి వివాహ వేదికలకు సంభంధమున్నది. నాలుగు స్తంభములుగల మంటపము నందు పచ్చ తోరణములతోను, మామిడి ఆకులతోను. అరటి బోదెలతోను, చుట్టూకట్టుట అందు వధూవరుల స్థానములు తూర్పుదిశగా వుండుట వేదికను రంగుల తోడను ముగ్గుల అలంక రించుట. పలువురు చుట్టాలు, ఆప్తుల హితుల సమక్షమున వరుడు, వధువు మెడలో తాలిగట్టుట, ఈ వేడుకలు ఆచారాలను, ఈ విధముగా అన్నమాచార్యులు తెలుగునాడును చక్కగా చిత్రించినాడు.

పేరటాండ్లు :— (II) అన్నమాచార్యుని కీర్తనలో పెరటాండ్రు కనిపించు పేరటాండ్రు, పెండ్లి పెద్దలు, భ్రమరములు, వాటి యొక్క ఝుంకారములు, కోయిలలు, చిలుకలు, పాటలు పాడుట, బ్రాహ్మణ మంత్రములు చదువుట. ఇది దేవుని పెండ్లిఅయినను మన నట్టింట్లలోని వేడుకలే. కవిభావము అదే. కావున పై విధముగా వర్ణించినాడు.

నేటి ఆంధ్రుల వివాహములందు ముత్తైదువులు, మంగళకరముగా పాటలు పాడుట వధూవరులచే సంభాషింపజేయుట వారికి నలుగులు పెట్టుట, పూబంతులాట లాడించుట, ఒకరి పేర్లు ఒకరితో చెప్పించుట వారు నవ్వుట, పై వన్నియు ఆంధ్రుల ఆచార వ్యవహారములు. కాని అన్నమాచార్యుని కీర్తనల్లో వధూవరుల సమూహములో చిలుకలు కోయిలలు, పాటలు పాడుట, భ్రమర ఝుంకారములు బ్రాహ్మణ మంత్రములుగా నుండుట, చాల రమణీయ భావన.

---

(I) సోలుచును పేరంటపు శుకపికంచులు మిమ్ము బాలుపడి నలుగడలఁ బాడఁగాను.

(II) చూడుము — 12-157 కీర్తన (12—157)

అన్నమాచార్యులు చిత్రించిన పెళ్ళికుమార్తె అలంకరణ, ఆభరణ విశేషాలు, చేష్టలు పేరంటాండ్రు ఇతరములు తెలుగువారి సాంఘిక జీవనమే.

అన్నమాచార్యుని కీర్తనములలో తెలుగువారి జీవనాల విధానము వారి కుటుంబము నందలి అత్తాకోడళ్ళ సంవాదము; వదిన మరది అల్లుళ్ళ సంభాషణములు మొదలగునవి. ఈయన అత్తాకోడళ్ళ సంవాదము తెలుగింటికి గుర్తు.

"రావే కోడల రట్టడి కోడల"

పోవే పోవే అత్తయ్య పొందులు నీతోఁ జాలును॥ పల్లవి (12-313)

ఇందు పోవే అత్తయ్య; రావే రట్టడి కోడల అను సంభాషణముతో నడచి వారు ఒకరిపై ఒకరు నిందవేసుకొనుట, చివరగా భగవంతుని చేరుటకై ప్రార్థించుట గలదు. ఈ ముగింపుపై లోకవ్యవహారమునకు కవి ఇచ్చిన చక్కని మలుపు లోకమును భగవన్ముఖము చేయుట ప్రయత్నము.

ఈ విధముగనే మరొకచోట నాయకుడు శ్రీ కృష్ణుడు "అత్తా-వదిన" అని నాయికలను పిలుచుట వారు ఈతనిని ఊరికి పొత్తులల్లుడని, వాడ మరదని సంభాషించుట గలదు.

"వదినెంటాఁ బిలిచేవు వద్దుసుమ్మీ యెవ్వరోయి
వదినెలు నీకు వాడవారిమరిది (1)
అత్తనంటా బిలిచేవు అక్కడ నిక్కడ నీకు
అత్తలెవ్వరోయి వూరఁబొత్తులల్లుఁడా॥ (2) (12-323)

కాని ఇందలి అంతరార్థము శ్రీ కృష్ణునికి వ్రేపల్లెలో గోపికలకు గల సంబంధము ఆయనే భర్త, వారే భార్యలు. ఈ భావము చెప్పుట జరిగినది కాని యిందుపల్లీయుల మనస్తత్వము గోచరమగును. ఈ సంభాషణ యంతయు జానపదుల మనస్తత్వమునకు మరింత దగ్గరగా నున్నట్టిది. అనగా ఈ భావము (కవి) ఆంధ్రుల సమాజ జీవితమునకు దగ్గరగా నున్నది.

పెండ్లి వేడుకలు :- కీర్తనలలో పెండ్లి వేడుకలను బట్టి ఆనాటికే ఈ పెండ్లివేడుకలు గలవని తెలియును. భార్యా భర్తలు కుంకుమలు "ఒకరిపై నొకరు చల్లుకొనుట, ఇది నాటినుండి నేటివరకు వైవాహిక మంగళాక చరణములే. సాంఘిక జీవనానికి ఆధారము శృంగార జీవితమునకు ఆదేయము ఇందు నాయకుడు ఆడు వసంతాలాట.

అదిగదె వసంతంబు లాడీఁగూడి
కదలుఁ గనుఁ గవల చక్కని సతులతో
వెదకి పై కుంకుమలు వేసీరాసి
పుదుటు చనుదోయిపై నొదిగి వొదిగి (12-14)

ఇందు ముఖ్యాంశమేమనగా అన్నమాచార్యుని కాలమున వసంతపు వేడుకలున్నవి, అందున కుంకుమ చల్లుకొనుట గలదు. కావున ఈ ఉత్సవ వేడుకలు వివాహము నొక అంశము.

ఆహార పదార్థ విశేషములు :- అన్నమాచార్యుని కీర్తనములలో (12వ సంపుటమునందు ) ఆహార పదార్థ విశేషములు గలవు. అవి నెయ్యి, సైంధపుగుడుములు, వడలు, పప్పులు పన్నీటి పానకములు కర్పూరము. మిరియాలు, మొదలగునవి. ఇవి ఆనాటి తినుబండారములు. ఇట్టి ఆహార విశేషమును (I) తాళ్ళపాక చిన్నన్న అష్టమహిషి కళ్యాణమునందు సాత్రాజితి పరిణయములో విందుభోజన వర్ణనలలో తెలియజేయుచు అప్పడము, సూపములు, శాకాపాకములు, రాజాన్నములు, కమ్మని నేతులు, జీరక, కొత్తుమీరి, మిరియములు, పరమాన్నములును, రసాపళ్ళు అంబళ్ళు, సొంటి, లవయుక్తమైన చల్లని మజ్జిగయును, ఎడనీరు, కుడినీరును, మొదలగునవి వర్ణించినాడు. ఇందలి ఆహారవిశేషాలు పై రీతిగా అన్నమాచార్యుని కీర్తనల్లో గలవు. కావున ఆనాటికే ఈ ఆహార విశేషాలు వాడుకలోగలవని తెలియుచున్నది.

---

(I) చూడుము. తాళ్ళపాక వారి పదకవితులు భాషా ప్రయోగ విశేషములు పుట – 527 నుండి 528

(II) చూడుము. 12 – 14వ కీర్తన "దప్పిదేరంగ సైంధ గుడుములును వడలుఁ బప్పులును బన్నీటి పానకములును"

పండుగలు – నోములు – పూజలు :- సంఘములో గల జనుల జీవిత ప్రతిబింబమే వాఙ్మయము. అన్నమాచార్యుడు ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని కీర్తనలను రచించినాడు. అనాటి వాఙ్మయమును ఆధారముగా ఈ కీర్తనలలోగల సాంఘిక ఆచారములను పరిశీలించవచ్చును. అనాటి శాసనములును, కీర్తనములును మనకు దోహదకారులుగా నుండును. కావున ఆకాలమునాటి సాంఘిక, మత, రాజకీయ పరిస్థితులలో పెండ్లిపాటలు, సాంఘికాచారములును, విశ్వాసములు, ఆటలు, పాటలు, పండుగలు, పబ్బములు గనిపించుచున్నవి.

పండుగలు :– (I) 'పబ్బములు, మానవజాతి జీవమునకు తొణికిసలాడు చైతన్య విలాసములు. అనుభవ విశేషములు. అవి నవోత్సాహ దీపికలు. ప్రకృతి పరిణామ సూచికలు. అవి మన జాతి బ్రతుకునకు బలమునకు మూలకందములు. మతమునకు, హితమునకు బట్టుగొమ్మలు, ఒక్కమాటలో అవి మన సంస్కృతి సర్వస్వములు: సంప్రదాయ పోషకములు అని ఆనందమూర్తిగారు తమ సిద్ధాంత గ్రంథమున తెలిపిరి.

భారతీయుల పండుగలు అనేకములుగా గలవు. వాటిలో "శ్రీరామ నవమి" "శ్రీకృష్ణాష్టమీ" మొదలగునవి గలవు. తెలుగువారికి ముఖ్యము. ఈ పండుగలు వైయక్తికములు కాక సామూహికోత్సవములుగా కూడ జరుగును. కృష్ణాష్టమి రోజున ఉట్లపండుగ జరుగును. ఉట్లగొట్టువేడుక 15వ శతాబ్దమునకు పూర్వమే ఉండినట్లు కన్పించును. ఈ వేడుకను తమిళమున 'ఉరిమడి' అందురు. క్రి. శ. 1545వ సంవత్సరమున తాళ్ళపాక పెదతిరుమలాచార్యులు తిరుమలలో వేయించిన శాసనమునుబట్టి కృష్ణాష్టమి, జయంతుత్సవములు, ఉట్లవేడుకలను గూర్చియు వివరణగలదు. క్రి. శ. 1547 సంవత్సరములో చినతిరుమలాచార్యుడు 'ఉరిమిడి' వినోదములను గూర్చియు వివరణగలదు. తమిళమున ఉరి అనగా ఉట్టి అడి అనగా కొట్టు అని గలదు. (శబ్దరత్నాకరము) ఉరియడి వివరణనుగూర్చి విశదముగా (II) శ్రీ ఆనందమూర్తిగారు చర్చించియున్నారు. (చూడుము తాళ్ళపాక పదకవితలు)

(I) చూడుము. తాళ్ళపాక కవుల పదకవితలు – భాషావిశేషములు పుట 506

(II) ,, ,, పుట 513 నుంచి 525

భాషావిశేషములు :— (పుట 513 నుంచి 525 వరకు.) క్రీ. శ. 1485—91 ప్రాంతమునకు కొన్ని సంవత్సరములకు పూర్వము ఈ 'ఉరి యుడి, వేడుకలు జరుగుచుండెడివని తెలియుచున్నది. ఈపండుగ ఇంత ఉన్నత స్థితికి వచ్చుటకు తాళ్ళపాకవారే ముఖ్యులు. అని చెప్ప వచ్చును. నేటికి తిరుమల—తిరుపతి ప్రాంతములో రెండురోజులు ఈ పండుగ జరుపుకొందురు. (1) శ్రీ కృష్ణజన్మాష్టమిరోజు రాత్రి వీధు అలో ఉట్లుకట్టించి మరుసటిరోజు ప్రజలచేత కొట్టించుట ఆచారముగా నున్నది. స్వామివారి సమక్షముననే వీధులలో గట్టియుంచిన యుట్లను అందుకు నియక్తులైనవారు కొట్టి, కోలాహలము చేసెడివారు. ఆ యుట్లు గొట్టుటకు ముందు వారేర్పాటుచేసిన కైంకర్యములు, ఆవేడుకలు దర్శిం చెడి స్వామికి జరిగెడివి. పిదప 'మట్లు' కొట్టుట. ఉట్లు కట్టుటకు 'ఉరియడి' మంటపమును ప్రత్యేకముగా నిర్మించెడివారు. ఉట్లు వ్రేలా డదీయుటకు పొడుగుపాటి స్తంభములుండెడివి. వానిని పట్టునూలు బట్టలతోడను, పూలతోడను, పండ్లతోను, కొబ్బరికాయలతోను పేర్చి యలంకరించెడివారు. దాని నాధారముగా గొని ఉట్లను పంచామృత కల శమును గిలకలతో వ్రేలాడదీయుదురు. ఆ కలశమును చేతులు చాచియు గడలతో గొట్టియు, నందుకొనుటకు ప్రయత్నించుచు కొట్టజాలినవారికి కలశామృతము లభించెడిది. అట్టి యుట్లు అనేకములు. పంచామృ తపు టుట్లు, వెన్నపుట్టి, బొరుగుపుట్టి, అటుకలపుట్టి, పాలపుట్టి, నేతిపుట్టి పెరుగుపుట్టి, చక్కెరపుట్టి, మరియు లెక్కలేనన్ని. వానినెల్ల ఒక దాని తర్వాత నొకటిగా కొట్టి కైవసము చేసుకొనుట యొక వేడుక.) (చూడుము వివరములకు తా. ప. చా. ప్ర. పుట 522)

ఈ సంపుటములో 12 ఉట్ల పండుగనుగూర్చి మనోజ్ఞముగా కన్నులకు గట్టినట్లు సహజముగా చిత్రించినాడు అన్నమయ్య.

పలుమరు వుట్ల పండుగను
చిలుకు చితుక్కని చిందగను      పల్లవి

---

(1) చూడుము తాళ్ళపాక కవుల – భాషావిశేషములు పుట 522

ఊళ్ళ వీధుల పుట్లు కృష్ణుడు
తాళ్ళు – దెగిపడఁ దన్నుచును
పెళ్ళు కఱిళ్ళు పెఱిళ్ళు చిఱిల్లని
పెళ్ళుగ మ్రోసె పెనురవము

బంగారు బిందెలఁ బాలుఁ బెరుగులు
ముంగిట నెగయుచు మోఁదగఁను
కంగు కళింగు కఱింగు కణింగని
రంగు మీరు పెనురవములై
నిగ్గుగ వేంకట నిలయుఁ డుట్టి పా
లగ్గలక బగుల నడవఁగను
భగ్గు భగిల్లని పరమామృతములు
గుగ్గిలి పదనుగఁ గురియుగను (12–57)

నోములు – పూజలు – వ్రతాలు :–

స్త్రీల వ్రతాలు నోములు, పూజలు గురించిన కీర్తనలు గలవు. స్త్రీలు తమ సౌభాగ్యమును నిలుపుకొనుటకై వ్రతాలు నోములు పూజలు చేయుదురు. ఇది అనాటి హైందవ సంస్కృతి. ఈ సంస్కృతి ఆచార వ్యవహారములు నేటికిని చెక్కుచెదరక యున్నవి. అన్నమయ్య చూపిన నోముల కీర్తన యిదీ.

"భామనోచిన నోముఫలము సఫలముగాను
కామతాపంబునకు కాండవము నోమే" పల్లవి
"కొమ్మ చలిమందులకు గొంతిదామెరనోమె
కమ్మఁదా వులకు మునుగౌరీ నోమె
నెమ్మదిని కన్నీట నిండు గొలఁకులు నోమె
ముమ్మడించిన వగల ముచ్చింత నోమె" (12–127)

ఈ కీర్తనంతయు నోములను గూర్చి చెప్పబడినది.

ఆనాటి స్త్రీలు ఇట్టి నోములు నోచుకొన్నారని తెలియుచున్నది. అవే కాండవము నోము, గొంతిదామెర నోము, గౌరినోము, నిండుగొలఁకులనోము, ముచ్చింత నోము, చిటిబొట్లు నోము, మొలక నోము, మొనదాగేలు నోము, నినుపులు నోము మొదలగునవి

పూజలు :— ఆనాటి స్త్రీలు ఇట్టి పూజలు చేయుచుందురని తెలియుచున్నది,

దొరకెగా పూజ కందువపూజ నీ
విరహపు తనుతావి విరవాది పూజ పల్లవి
కలికి నీ కనుచూపు కలువరేకుల పూజ
లలన నీ నగవు మొల్లల పూజ
తలపోత చింత చిత్తంపు గమలపు పూజ
చలివేడి వూర్పునీ సంపంగి పూజ (12–95)

ఈ ఉదాహరణ కీర్తనమున అంతయు పూజా విధానమును గూర్చి చెప్పబడినది. ఆనాటికే ఇట్టి పూజా పద్ధతులు గలవు. అవే కందువపూజ, విరవాడిపూజ, కమలరేకులపూజ, మొల్లలపూజ, గమలపుపూజ, సంపంగిపూజ, కరపల్లవపుపూజ, జాజనలపూజ, దొంతర పూవులపూజ, మల్లెమొగ్గలపూజ, చిఱుగేదఁగుపూజ, పూవుగుత్తులపూజ, అంకెన పువ్వుపూజలు గలవు. ఇందు అనేక రకములైన పూవులచే చేయు పూజలు పేర్కొనబడినవి.

ఆటలు :— అన్నమాచార్య కీర్తనములలో భక్తులు, పామరులు ఆడి పాడుకొనుటకు వీలగు బృందగానములు గలవు. వాని తత్త్వము సులభముగా గ్రహించి బృందముగా పదిమంది కలసి పాడుకొనుటకు అనువగు చాఁగుభళాలు — చిందులు కోలాటపు పాటలు అభినయ నృత్యగేయములు గలవు.

చిందులాట :— భక్తులు పామరులు పాడుకొనుటయేగాక చిఱుతలచే చేతులు పైకెత్తి శరీరము వంచి, అడుగులు మార్చుచు వలయాకారముగా అనేక రీతుల ఆడుచుండుట లోకమున గలదు. అనగా గతి భేదము గలిగి అభినయమునకు అనుకూలముగా గలుగు కీర్తనములనే చిందులు అను ఆటగలదు. పాల్కురికి సోమనాథుడు వేడుకతో

చిందులాటంగ మచ్చి కోణంగి యాటల గునిసెడి వారని తెల్పినాడు. చిందుల వెన్నెల సమయమున కాంతలు అభినయానుకూలముగా ఆడుచు తిరుగుచు పాడునట్టి పాటయే చిందులపాట అని తెలియుచున్నది.

పై పాట లక్షణములు ఈ క్రింది ఉదాహరణమున కన్పించును.

ఉదా: "పొందైన హితులు నాప్తులు రసికులును గవులు
నందమగు నునుమాటలాడ నేర్చిన ఘనులు
చిందులకు వాడేటి సీమంతినీ మణులు
చెలంగి యిరుగడఁ గొలువఁగాను (12–228)

ఉదా; ఈ అలిమేలిమంగ అభినయ నృత్యముగల కీర్తనములో గూడ చిందులాట ప్రసక్తి గలదు.

అలరులు గురియగ నాడెనదే
అలకలఁ గులుకుల నలమేల్ మంగ పల్లవి

చిందుల పాటల శిరిపోల యాటల
అందెల మోతల నాడెనదే
కందువ తిరువేంకటపతి మెచ్చగ
అందపు తిరుపుల నలమేల్ మంగ (12–24)

కావున (I) చిందుల పాటలు స్త్రీల పాటలే.

చాంగు భళాలు:— "పాల్కూరికి సోమన" చిందులాటతోబాటు చాఁగు బళా కోలాటములు మొదలగువానిని తెలిపినాడు. వీనిని సోమన 'ఆనందపదములు' అని తెలిపినాడు. లయ విన్యాసము గలిగినవి ఈ పాటలు. ఈ సంపుటమున చాగుభళా అను పదము పాదాంతమున ప్రయోగింపబడినది. (II) 'చాఁగుభళా' అనగా 'నూత' పదము– పరాకు– హెచ్చరిక అను అర్థము తోచునని ఆనందమూర్తిగారు తెలిపిరి.

(I) వివరములకు చూడుము అనందమూర్తిగారి సిద్ధాంత గ్రంథము తాళ్ళపాక పద కవితలు — భాషా ప్రయోగ విశేషములు— పుట 354

(II) " " పుట 355

ఉదా:

చక్క్రని తల్లికి చాఁగుబళా తన
చక్కెరమోవికి చాఁగుబళా
జందెపు ముత్యపు సరుల హారములు
చందన గంధికి చాఁగుబళా
విందయి వేంకటవిభుఁ బెనఁచిన తన
సందివండలకు చాఁగుబళా
కులికేటి మురిపెపుఁ గుమ్మరింపుఁ దన
సళుపుఁ జూపులకు చాఁగుబళా
పలుకుల సొలపులఁ బతితోఁ గసరెటి
చలముల యలుకకు చాఁగుబళా (12-107)

నాటకశాల :— అన్నమాచార్యుని కాలమునాటికే 'తెరనాటకము' లుండెడివి. ఆ రోజులలో తెరనాటకములు ఆడుటను విజయనగరమున ప్రత్యేకముగా నాటకశాలలుండెడివి. శ్రీ కృష్ణదేవరాయలు, సాళువ నరసింహరాయలు లలితకళల ప్రదర్శనముకై నాటకశాలలు నిర్మించినట్లు లోకవిధితమే. ఈక్రింది కీర్తనలో నాటకశాల ప్రసక్తి గలదు.

ఉదా:

జట్టిగొనెర నిన్ను జవరాలు
చిట్టంటు చేఁతల జెలఁగితివపుడు
వాలుకచూపులు వాఁడగ నాటక
సాలలోన నిను జవరాలు
చాలుగ మురియుచు సరుగనఁ జివుక్కు
కాలఁ జిమ్మినను కలఁగితివపుడు (12—326)

---

(1) చూడుము తాళ్ళపాక పదకవిలు — భాషా ప్రయోగ విశేషములు పుట 355

ఉదా: పడఁతి నాట్యశ్రాంతిఁ బవళించి తొల్లి నీ
తొడలపై నీవు తల దువ్వఁగాను
కడలేని యటువంటి కళలు దలఁచే కదా
విడవని వియోగమున వేఁగీనిపుడు (12–380)

ఇందలి నాయిక నాట్యముచేసి అలసిపోయినది. విశ్రాంతి తీసుకొనుచున్నది. ఆ నాటకశాలలోని నాట్యభంగిమలను శృంగార పరముగా ఇట అన్నమయ్య వర్ణించినాడు.

ఆర్థిక వ్యవస్థ :— అనాటి కాలములో గల ఆర్థిక వ్యవస్థ, నాణ్యములు చలామణి పద్ధతి మొదలగు వివరములు పరిశీలించినపుడు 'విజయనగర' కాలమునాటి ద్రవ్యపు చలామణిని, చారిత్రకాధారములతో పోల్చిచూచిన చాలును. అకాలమునాటి నాణెములనుగూర్చి శ్రీ ఆర్. పంచముఖిగారు తన వ్యాసమున "The coinage of Vijayanagara Dynasties (Vijayanagar Sex Centenary Comme. mmoration

vol. P. 101 నందు విశదముగా వివరించినాడు.

అకాలమునాటి బంగారు నాణెములు ఇన్ని రకములుగా ఉండెడివి. గద్యాణము, పాస్, రేఖపాస్, నార్వణం, అపరంజిరూక, రూక, పగోడ, సోర్ణా టంకములుగా ఉండెడివి. అటులనే తాళ్ళపాక పెదతిరుమలాచార్యుని, చినతిరుమలాచార్యుని రచనములలో బంగారు నాణెముల గూర్చి ప్రశంస చేయుట గలదు. అనాటి బంగారునాణెములకు రూక మాడ రవ్వలు అను పేర్లుండెవి. తిరుమల తిరుపతి దేవస్థానములందు గల శాసనములలోగూడ ఈ నాణెముల ప్రశంస గలదు. మరియు వరహాలు, దొడ్డ వరహాలు, గట్టి వరహాలు, లేక శుద్ధ వరహాలు అని మూడు రకములు బంగారు నాణెములు గలవు. కాలాంతరమున మార్పుచెంది మాడ మాడై ప్రతాప 'ప్రతాప మాడై' అను పేర్లతో వ్యవహారముండెడివి. ఇంకను విజయనగరరాజుల నాణెముల గురించియు తాళ్ళపాక వాఙ్మయమును పరిశీలించినచో అప్పటి నాణెముల చలామణి తెలియును.

అరోజులలో నాణెములు ముద్రించుటకు 'ముద్రశాల' ఉండెడిది.

బంగారు నాణెములమీద ముద్రించిన నాణెములనే 'టంకశాలవాటు' అనియు 'సొర్ణాటంకము' అని వ్యవహారములో ఉండెడివి.

ఈ క్రింది ఉదాహరణములో స్వర్ణాటంకమును నాట్య ప్రశంస గలదు.

ఉదా: చూడరమ్మ యిటువంటి సుదతులా లేదెందు
యేడనైన నిటువంటి యింతులు పుట్టుదురా
ముదితనడపులలోని మురిపెమే వెయిసేసు
కొదమగుబ్బలతీరు కోటివేలు సేసు
సుదతిబిత్తరి చూపు సొన్నాటంకాలే సేసు
అదరబింబముతీరు అరువేలు సేసు (12-304)

ఈ విధముగా 'అన్నమాచార్య' నాయిక నడక - గుబ్బలతీరు-చూపు అధర బింబముల తీరు, మొదలగు వాటిని ద్రవ్య విశేషముతో పోల్చి నారు. నాటి నాణెముల ద్రవ్య విశేషాదుల సంబంధించినది పై విషయము 'సొర్ణాటంకము' అనునది ఆకాలమునాటి బంగారు నాణెము స్వర్ణాటంక అన్న శబ్దమే సొన్నాటంక మని వ్యవహారమున మార్పొంది నదీ కావున ఆ కాలమునాటి ఆర్థిక వ్యవస్థ ద్రవ్య చలామణి పై ఉదాహరణములో కన్పించును.

## అలంకరణ—ఆభరణ విశేషములు

నాగరక స్త్రీ ధరించు ఆభరణములు.

| | |
|---|---|
| ముత్యాల కొంగు | (12-74-1) |
| చమాళిగలు | (12-93) |
| నుంపురము | (12-103) |
| వెండికుప్పె | (12-103) |
| నెమలీకలు | (12-121) |
| పింఛెపుకన్ను | (12-121) |
| పాదపుగజ్జెలు | (12-218) |

మాణికాల పోగులు (12–225)
మొలసూళ్ళు (12–258)
మణిహారములు (12–277)
సంకుటుంగరము (12–279)
సన్నపు మణుల కట్టెసవరము (12–302)
మాణికపుటుంగరము (12–302)
చిరు ఘంటలు (12–302)

గొల్లవాండ్రు ధరించు ఆభరణములు:–

గోపికలు ధరించు అభరణములు అతిసహజముగా చిత్రించినాడు అన్నమాచార్య ఈ కీర్తనములో

గొల్లెతలకేలరా గోవజవ్వాది నీకు
చెల్లుఁగాక యెటువలెఁ జేసినా నన్ను పల్లవి

కట్టినది అంచులతొగరుఁ జీర సందిఁ
బెట్టినది మొలవంక పెద్దగాజు
మెట్టిన (ది?) కంచుమట్టెల మించుమోఁత చేతఁ
బట్టినది చల్లవాడె పట్టకురా నన్నును
మాసినది తురుము చెమరుకంపు నే
వేసినది వెండికుప్పె వెంట్రుకదండ
వోసికొట్లు గొట్టి కంచుటుంగరాల చేయి
తోసేవు నీ చెల్లెతోడు తియ్యకురా నన్నును (12–103)

అంచుల తొగరుఁ జీర, సందిఁ బెట్టిన మొలవంక పెద్దగాజు కంచు మట్టెలు వెండికుప్పె కంచుటుంగరాలు ధరించినది గోపిక, మాసిన తురుముతో చెమరు కంపుతో నున్నది. ఇట్టి ఆభరణ అలంకారములను అన్నమాచార్యులు చిత్రించినారు.

## అనాగరక స్త్రీ (చెంచెత) యొక్క ఆభరణ విశేషములు

ఆనాటి అటవిక స్త్రీ చెంచెత, ఈమె ఆభరణ విశేషాదులను, అంగాంగ అలంకరణలను రమ్యముగా చిత్రించినాడు అన్నమయ్య. ఆనాటి అటవిక జీవనములో స్త్రీ ధరించు అభరణవిశేషాదులివి.

చెంపల యేరు ముండ్ల చెంచువారము నీకు
నింపుగాని మా పొందులేలయ్యా

కమ్మనిమామయి పూఁత గచరుఁబిల్లుల గబ్బు
యెమ్మెల మా పట్టుచీర యేపెనార
సొమ్ములుఁ బెంచపుకన్నుఁ జూపులయుమ్ములనె
వొమ్మదు నీ పొందు నాకు నొల్లమయ్యా

కొప్పుగేదఁగులు మాకు కొన నమలీకలు
గొప్పముత్యాలివి మాకు గురిగింజలు
కప్పురంబు మాకేటి గడ్డల తెల్లని మన్ను
వొప్పదు మాకేల యిచ్చేవొల్లము నేమయ్యా

కుంకుమ మా కిపుడు జేగురుఁదొడి నుదుటికి
బింకపుఁ డిప్పె మా ప్రియములు
కంకిగాఁగ నెలయిటి కౌఁగిటఁ గూడితి నన్ను
వేంకటవిభుఁడ యిుఁక వీడవయ్యా. (12–121)

చెంపలయేరుముండ్లు, యేపనారచీర, నెమలీకలు, గురిగింజలు ముత్యాల హారములు మొదలగునవి 'చెంచెత' ధరించినట్లు చెప్పబడినది.

ఆభరణాలు – అలంకారములు:– ఈ సంపుటములో పరిశీలించి క్రమముగా చెప్పుట జరిగినది.

| | |
|---|---|
| అంచె | (12–24) |
| కుందనపు ముత్యాల కుచ్చులు | (12–73) |
| కంచుటుంగరాలు | (12–103) |
| కంచుమట్టెలు | (12–103) |
| ఏరుముండ్లు | (12–121) |
| గదతు బిల్లలు | (12–121) |
| గురిగింజలు | (12–121) |
| కేయూర కంకణములు | (12–156) |
| కంటమాల | (12–183) |
| ఏపనార | (12–221+121) |
| అలవట్టము | (12–227) |
| గజ్జలు | (12–302) |
| ముత్యాల పథకాల హారము | (12–84) |
| ముత్తెపు సరము | (12–63) |
| పసిడి మట్టెలు | (12–201) |
| పాదపు గజ్జెలు (12–218) | మొదలగునవి. |

<u>గృహము గృహమునగల ఉపకరణములు:—</u>

| | |
|---|---|
| మంగలము | (12–4) |
| చప్పర మంచము | (12–16) |
| దోమతెర మంచము | (12–41) |
| తూగుటూయల మంచము | (12–68) |
| ము[illegible]ల గద్దియ | (12–68) |
| ముత్యాలకొంగు | (12–74) |
| కంచము | (12–154) |
| కడవ | (12–154) |

కూటకుండ (12–54)
బంగారు పెట్టె మంచము (12–184)
పెండెము (12–83)
పువ్వుల చప్పరము (12–205)
ఖడ్గము – గద – చక్రము (12–209)
బానలు (12–225)

పుష్పములు – వృక్షములు

మంకెన పూవు (12–95)
సేమంతి (12–104)
వాసంతికలు (12–176)
కెందామర (12–176)
పున్నాగ తరువు (12–176)
బొండుమల్లెలు (12–231)
దిరిశనపు పువ్వు (12–367)
పొగడ పువ్వు (12–367)

చారిత్రక విశేషములు:– అన్నమాచార్య చారిత్రిక విషయము లను కీర్తనల్లో వర్ణించినాడు. చారిత్రక నామములు గలవు ఈ కీర్త నములో.

"సొంపుల నీ వదపు సోమశిల కనుమ
యింపులెల్లఁ జేకొనఁగ నిల్లు నీపతికి" పల్లవి
"కలికి నీపిఱుఁదనే గద్దెరాతికనుమ"
"ఇదివో నీ కెమ్మోవి యెఱ్ఱశిల కనుమ"
"కాంత నీ చిత్తమే దొంగలసాని కనుమ"
"పంతపు నీ గుబ్బలే గుబ్బలికొండ కనుమ" (12–115)

ఈ కనుమలనుగూర్చి 12వ సంపుటము పీఠికలో ఇట్లు తెలిపిరి (గౌరిపెద్దీ రామసుబ్బశర్మగారు) "దొంగలసాని కనుమ – ఇది సిద్ధవటం తాలూకా ఓబుళం దగ్గఱ ఉన్నది. సోమశిల కనుమ – ఇది నేడు శుద్ధరాతి కనుమ అని వ్యవహారం. తాళ్ళపాక సమీపంలో గలదు. ఎఱ్ఱశిల కనుమ పోలి అప్పరాజు పేట సమీపంలో కడియాలపల్లె కనుమ అని వ్యవహారంలో నున్నది. గుబ్బలికొండ కనుమ– లంజె కనుమ అని నేడు వ్యవహారము. మంతనాల కనుమ– ఇది నడిగడ్డ దగ్గఱ వుంది. 'తేబాకుకు' సమీపం 'నాగేళ్ళకనుమ' అని నేడు వ్యవహారం.

ఈ కనుమల విశేషమేమిటంటే ప్రతి కనుమ దగ్గఱ ఏ వైపుననో ఒక వైపున చెన్నకేశవస్వామి వారి ఆలయం వుంది. ఈ కనుమలు షట్చక్రాకృతిలో నున్నవని షట్కోణాంతర్గములని పెద్దలంటారు.

ఇందు నాయక వదనమును, పిఱుదులను, కౌమ్మానిని, చిత్తమును, గుబ్బలను అయా కనుమలతో శృంగార పూర్వకముగా వర్ణించుట విశేషము.

వంటకాలు:–

కుడుములు, వడలు, పన్నీటి పానకములు, పప్పాలు (12–14)
పసిచల్ల (12–197)
పచ్చితేనే (12–197)
అప్పాలు (12–197)
పేరిన తేనే, వెదురు బియ్యం (12–224)
వెన్నెల జున్నులు, మీగడలు, పులివాయి పెరుగు (12–225)
జున్నులు (12–252)

వాద్యాలు:–

తుత్తురు కొమ్ము (12–96)
పాంచజన్యము, వీణ, దుందుభి, పిల్లగోవి (12–116)
శంఖము (12–209)

---

(1) చూ. 12వ సంపుటము పీఠిక పుట 39–40.
మైనంపాటి సుబ్రహ్మణ్యంగారి లేఖ – సారాంశము

వివాహ సంబంధమైనవి:—

"కలువ దండలు వేయుట, కాలుదొక్కు, పాలకూడు, గుడుచు
సేసలు చల్లు" (12–120)
"పచ్చతోరణాలు, అయిరాణి, తెరమరుగు, పూజగుండలు,
"ముంగిటముగ్గులు" (12–188)
"ముత్యపు తలంబ్రాలు" (12–189)
"పోడువోడుచు" (12–191)

సుగంధ విశేషములు:—

జవ్వాది — తట్టు పునుగు (12–37)
మృగనాభి (12–90)
కప్పురము — పన్నీరు (12–91)
కస్తూరి, జవ్వాది (12–142)
మృగనాదము (12–164)
పచ్చకప్పురము (12–168)

నోములు — పండుగలు:— ఉట్లు పండుగ (12–57)

కొండవనోము, గొంతిదామెర నోము, గౌరినోము, చిట్లు బొట్లు నోము నిండుకొలకుల నోము, నినువుల నోము, ముచ్చింత నోము, మొలకల నోము మోనదాగేలునోము, వీధి వెలుగునోము, వెన్నెల మించునోము (12-127)

నవరత్నాలు:— కెంపులు, మాణిక్యాలు, వజ్రాలు (12–207)

బేరాలు:— చద్ది వలపు బేరాలు, చల్లు వలపు బేరాలు, జంపువలపు బేరాలు. (12–145)

## (I) దేశకవితలో సాంఘిక జీవనము – దేశిగానము

(I) తాళ్ళపాక కవుల సంగీత రచనలనుగూర్చి శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు అన్నమాచార్య చరిత్ర పీఠికలో వ్రాయుచు "జాజరలు, చందమామ, కోవెల, చిలుక, తుమ్మెద, పదములు లాలి, సువ్వి, గొబ్బి, ఉయ్యాల, లాలి, జోజో, జేజే, జయజయ, విజయీభవ, శోభన మంగళ, వైభోగములు, మేలుకొలుపులు, నలుగులు, దంపుళ్ళు, కొట్నాలు, కూగూగూలు, గుజ్జెన గూళ్ళు, చందమామ గుటకలు, నివాళులు, అరతులు, మంగళారతులు, జయమంగళాలు, అల్లోనేరెళ్ళు, చాంగుబళాలు బళబళాలు, సానముఖాలు, అవధానములు, తందాననలు, వెన్నెలలు చిత్తమాన సంబుద్ధి మొదలగు మధుర కవితా రచనా విశేషము లీకీర్తనలలో చాలగలవు అని తెలిపినారు.

(II) అన్నమాచార్యుల కాలమునాటికే మార్గదేశీ భేదాలు సంకీర్తన రచనల్లో చోటుచేసుకొన్నవి. కావున సంకీర్తన రక్షణ గ్రంథములో కూడా చెప్పి ఉన్నది పూర్వమున తెలుగువారి దేశీగానమును గూర్చి "బృహద్దేశి – సంగీత చూడామణి. అభిలషితా చింతామణి, సంగీత రత్నాకరము మున్నగు ప్రాచీన లక్షణ గ్రంథములందు ఎన్నో ప్రశంసలు ఉన్నవి. ఆ గానమునకు సంబంధించిన కొన్నికొన్ని గేయఫణితులకు లక్షణ నిర్వచనములు చేయబడినవి. ఆంధ్రమున 'వన్నెచోడుని' 'కుమారసంభవము' పాల్కురికి సోమనాథుని 'బ స వ పు రా ణ ము' మరియు పండితారాధ్య చరిత్ర' గల 'ద్విపద' లలోను అయా గేయ రీతులను గురించి వివరములు కన్పించును. ఆ గేయరచనా పద్ధతులకు వాని లక్షణములకు అన్నమాచార్య కీర్తనములకు కొంత సమన్వయము కుదురుచున్నది. ఈ విషయమంతయు 15వ శతాబ్దకాలము

(I) అన్నమాచార్య చరిత్ర పుట 79

(II) నానా విధ దేశంబుల
నానా కవి బుద్ధి వర్ణనా రచనలచే
మానిత తాన రాగముతో నలరున్ 'దేశిపదము'

నాటికే చూడవచ్చును. (I) "గేయరచనా భేదములు" "ఏలపదము లని" ఇందు దేశైలలు మాత్రమే నలుబది భేదములు గలవని తెలియు చున్నది. అందుచే ఆనందమూర్తిగారు దీనినిబట్టిచూడగా మన 'గేయ' ప్రబంధములన్నింటికి ప్రాచీనకాలమున ఏలలనెడి పేరుకూడ పర్యాయ ముగా జెల్లుబడి యగుచుండునని తెలిపెను.

ఈ 'ఏల' పాటనుగూర్చి క్రీ. శ. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు 'ఏల పాట' అన్న శీర్షికలో ఏలపాటలంటే నానా రసాలతో, నానా రాగాలతో నానా ఫణితులతో, పాడి చమత్కారపు పాడిపాటలన్నమాట. మరీన్ని ఆరంభ కాలంలో ఏలలనే పేరుతో పేర్కొనబడుతూ వచ్చిన చమత్కా రపు పాటలే తర్వాత 'జోలలనీ' సువ్వాలలనీ, ఓలలనీ ఇంకా యేమో అని విభాగములతో పేర్కొనబడుతు వచ్చినవి. క్రీ. శ. నాల్గవ శతాబ్దిలోని దనదగిన మతంగుని బృహద్దేశిలో, ఆంధ్ర ద్రావిడ కర్ణాటాది భాషల ఏలలు పేర్కొనబడినవి. తరువాత సంగీత గ్రంథాలు, సంగీత చూడామణి, సంగీత రత్నాకరములు వగైరాలలోగూడ 'ఏలల' భేదములు విరివిగా పేర్కొన్నవి. 'సంగీత చూడామణి గ్రంథములో తెలుగువారి ఏలలు చాల మనోజ్ఞముగా నుండునని ప్రశంసయున్నది' అని తెలిపెను. (III) మరల ఏనుగు లక్ష్మణకవిచే రచింపబడిన 'అప్పారావోయి – ఒప్పాలకుప్ప వోయీ' అను ఏలపదముగా వాడినారని, అందులోనే 'లాలి' పాటలతో నిన్ను వోలపాటపాడెను. అనుటనుబట్టి ప్రభాకరశాస్త్రిగారు జోలపాటగా తెలపిరి. అని ఆనందమూర్తిగారు 'పరిశోధన' పత్రికలో పై పాట చిన్నన్న చెప్పిన 'ఏల' పద లక్షణమునకు సరిపోవునని తెలిపిరి.

(Vi) ఏలలు గేయరచనా ప్రభేదములనెడి దృష్టితోనేకావచ్చు పాల్కురికి సోమనాథుడు 'శ్రీ బసవపురాణంబు' నేలలు వెట్టంగ సంపు సాంపారి శైలిచే గ్రాలుచుఁ జదివెడివారు' అని పేర్కొనియున్నారు.

---

(I) చూడుము తాళ్ళపాక కవుల పదకవితలు – భాషాప్రయోగము పుట 314

(II) " " " " 314

(III) " ఆంధ్రపత్రిక – 11–6–44

(Iv) " " " 317

(V) " " " 316

(1) ఈ ఏలలు చాల వైవిధ్యముగలవి గనుకనే 'శ్రీ చిలుకలపూడి వేంకటేశ్వరశర్మగారు' 'భారతీయ ప్రాచీన సంగీతగేయ ఫణితులు' అను వ్యాసమునందు మొత్తముమీద ఏలలన్నియు 356 విధములుగా నున్న వని తెలుపుతు 'పురంధర దాసులవారి పదములు, అన్నమాచార్య పద ములు, ఈ ఏల లక్షణములు గలవై, మూడు చరణములమాత్రమే గల వనియు తెలిపిరి. 'కావున అన్నమాచార్యుని కీర్తనములన్నియు దేశీ ప్రభేదములే అని 'ఆనందమూర్తి' గారి భావన.

అన్నమాచార్యుని కీర్తనములన్నియు వైష్ణవ భక్తి పదములుగా గలవు. మరియు రాగ తాళ వైవిధ్యము కలదు. గేయ రీతులలోకూడ వైవి ధ్యముగలదు. అన్నమాచార్యుని కీర్తనములలో త్ర్యస్రగతి, చతురస్ర గతి, ఖండగతి ద్విత్ర్యస్రగతి, మిశ్రగతి, ద్విచతురస్రగతులు గల సంగీత విషయాదులు గలవు. కనుక ఇచట సాహిత్య సంబంధి అయిన దేశీ గానమునుగూర్చి చర్చింపబడును. కేవలము కవితా సంబంధి విషయము మాత్రమే ఇట అవసరము.

ఇదంతయు ఛందో విశేషదృష్టి. ఈ ఛందము పద– పద్యభేద ముచే ద్వివిధము. అన్నమయ్య పద కవితను చేపట్టుటలో రహస్య మిది. జానపద కవితా రీతి యగుట అది జనులలోనికి చొచ్చుకొని పోయి హరి హృదయములలో భక్తిభావము నాటుట కన్నది స్పష్ట విష యమే. ఇందుచే పద కవితా ప్రయోజనమిది. ఇది దేశీయశైలి. కాని అన్నమయ్య కవితా భావన యంతయు ప్రౌఢ మగుటచే నది 'మార్గశైలి' యనవలయును.

శృంగార రసమే అష్టవిధ నాయికా – నాయికా భేదములద్వారా నిరు పింపబడుట – వక్రోక్తి – ప్రౌఢోక్తులు, ప్రయోగించుటచే అలంకా రిక మార్గము

(చూడుము నాయికా నాయికా శృంగార వక్రతాధ్యాయములు)

ఇట్లొక సమన్వయము భావ్యమగుచున్నది.

---

(1) ప్రాచీన గేయఫణితులు–ఆంధ్రపత్రిక–దినపత్రిక–8–11–64

దేశీగానములో వనితలు పాడుకొను పాటలు:— అన్నమాచార్య కీర్తనములలో పాడుకొను పాటలుగా చెప్పుకోదగ్గవి యివి. పెండ్లిపాటలు, మంగళాలు, గొబ్బిళ్ళు, సువ్వి సువ్వాలలు పల్లాండు మేలుకొలుపు పవళింపు పాటలు మొదలగునవి.

పెండ్లి విషయముగల పాటలు:— ఈ సంపుటమున పెండ్లి విషయముగల పాటలు గలవు. ఇందు నాయికా నాయకులు దివ్యులు. వీరి పరివారము దివ్యులే. మరియు లౌకిక వినోదముకూడనుండును.

పిడికిటి తలఁబాల పెండ్లికూతురు కొంత
పెడమరలి నవ్వీనె పెండ్లికూఁతురు పల్లవి

పేరుకల జవరాలె పెండ్లికూఁతురు పెద్ద
పేరుల ముత్యాల మేడ పెండ్లికూఁతురు
పేరంటాండ్ల నడిమి పెండ్లికూతురు విభుఁ
బేరు కుచ్చ సిగ్గుపడీఁ బెండ్లికూఁతురు (12–186)

చెలులు, పెండ్లికుమార్తె, పెండ్లికుమారుని మీద సహజసుందరముగా పాడిన కీర్తన ఇది. పెండ్లికుమార్తెను పెండ్లికొడుకు పేరు అడుగగా సిగ్గుపడిన విషయము వర్ణింపబడినది. అట్లే పెండ్లికుమారుని అడినట్లు గలదు పైకీర్తన వర్ణనలో.

పెట్టని కోటిందరికిఁ బెండ్లికొడుకు బొమ్మఁ
బెట్టె ననురులకెల్లఁ బెడ్లికొడుకు
పెల్లగించి భూమెత్తీఁ బెండ్లీకొడుకు వాఁడె
పిల్లఁగోవి రాగాల పెండ్లీకొడుకు (12–185)

ఇందు నాయకుని పెండ్లికొడుకుగా చిత్రించటము జరిగినది.

ఇక వైవాహిక విషయములలో ముత్తైదువలు 'శోభనములు' పాడుచు పెండ్లియందు కోలాహలముచేయు విషయములు ఈ కీర్తనందు చక్కగా వర్ణించినాడు అన్నమయ్య.

శోభనమే శోభనమే
వైభవముల పావనమూర్తి కి పల్లవి
అరుదుగమును నరకాసురుఁడు
సిరులఁతో జెదలు దెచ్చిన సతుల
పరవపు వయసుల బదారువేలను
సారిది బెండ్లాడిన సుముఖునికి శోభనమే శోభనమే (12–18)

ఇందు చరణాంతమున శోభనమే శోభనమే అని సాగినది. చతురస్ర గతిలోగలదు. నేటికిని భక్తులు 'తిరుమలలో' ఈ పాటను పాడుచుందురు. వివాహములందు ముత్తైదువలు 'సొక్కుచు పాడరమ్మ శోభనపాటలు' అని హెచ్చరించుకొందురు. ఇందు నాయకుడు 'భగవంతుఁడు' శ్రీ వేంకటేశ్వరుడు, పెండ్లి కూతురు రుక్మిణీ వనితామణి.

సువ్వి పాటలు;— సువ్వి సువ్వాలలు ప్రధానముగా దంపుళ్ళ పాటలే. ఇవే రోఁకటి పాటలు. వడ్లుదంచునపుడు శ్రమపనయార్థము అనుకొను 'ఇస్' అను ధ్వన్యానుకరణ శబ్దమే పోటువేయు నూపులో సువ్వి సువ్వి మేర్పడినట్లున్నది. ఈ ధ్వన్యాను కరణ శబ్ద మాత్రగా గల పాటలే సువ్వి పాటలు.

కుమార సంభవమున శబర కామినులు 'పటికపు రోల ముత్యోదురు బ్రాలొగిఁ బోయుచు గౌరుకొమ్మ రోఁకట గొనిదంచు రసోత్కటముగఁ బాడినట్లు వర్ణించియున్నాడు' అటులనే పాల్కురికి సోమనాథుడు రోఁకటి పాటలట్లు వేదములని, వాని అవశ్యకతని పలుకుబడుల్లాగా ప్రయోగించినాడు.

శైవులు రోకటి పాటను శైవపరముగా, వైష్ణవులు వైష్ణవపరముగా వర్ణించినాడు అన్నమాచార్య సువ్విపాటలను దంపుళ్ళ పాటలను ఖండ గతిలో రచించినాడు.

---

(1) చూడుము తాళ్ళపాక పదకవితలు – భాషా విశేషాలు–పుట 341

సువ్వి సువ్వి సువ్వని
సుదతులు దంచెదరోలాల పల్లవి

వనితల మనసులు కుందెన చేసిటు
వలపులు తగ నించో లాల
కనుసన్నలనెడు రోకండ్లను
కన్నెలు దంచెదరోలాల (12–353)

ఈ దంపుళ్ళ పదమును గైకొని మహాకవి భగవంతునిపై నాయికల మనోభావములే దంపబడుచున్నట్లు చెప్పుట అతి లోక రమణీయమైన భావనకు గుర్తు. ఇక్కడ 'కుందెన' అనగా చెక్కతో చేసిన కుదురు. రోకళ్ళు – కనుసన్నలు. ఇట్లే ఈ కీర్తనంతయు నడచినది. మరొక కవి యైనచో స్త్రీలు దంచుకొనుచు వేడుకగా కృష్ణునిపై పాటలు పాడుకొనుచున్నట్లు వ్రాసెడివాడు. ఒక్క అన్నమయ్యమాత్రమే ఇట్లు వ్రాయగలడు. ఇంకను విశద వివరణ ఆనందమూర్తిగారు తెలిపినారు. ఇట్లే '361' వ కీర్తన సువ్వి పాటయే.

గొబ్బిళ్ళ పాటలు:– పూర్వపు గేయ రచనములలో ఇది ముఖ్యమైనది. పాల్కురికి సోమన ఈ పాటను పేర్కొనుచు చుట్టును చప్పట్లుపెట్టుచు గునిసి గునిసి ఆటాడునట్లు వర్ణించినాడు. మార్గశిరమాసమున స్త్రీలు బాలికలు గుమ్మాలముందు గుంపులుచుట్టి వలయాకారముగా తిరిద చప్పట్లు చరచుచు నీ గొబ్బి పాటలను పాడుదురు. అట్టి గొబ్బి పగిమును అన్నమాచార్యులు సహజసుందరముగా వర్ణించినాడు. ఈపాటయందు.

కొలని దోపరికి గొబ్బిళ్ళో యదు
కులము స్వామికిని గొబ్బిళ్ళో పల్లవి

---

ఇది స్థూలదృష్టికి తకతక అను చతురస్రగతిలో సాగునట్లు తోచునుగాని వాస్తవమున కిది ఘల్లాఘల్లామని కంకాణ రసమాలి ఫల్లవా పాణిలాల కోలాల ఆ . . . అని ఖండగతిలో పాడవలసినదే. చూడుము తాళ్ళపాక కవుల పదకవితలు భాషా ప్రయోగ విశేషములు– పుట–342

కొండ గొడుగుగా గోవులఁ గాచిన
కొండుక శిశువుకు గొబ్బిళ్ళో
దుండగంపు దైత్యులకెల్లను తల
గుండు గండనికి గొబ్బిళ్ళో (12–98)

చతురస్ర గతిలో ఈపాట తాళ లయానుకూలముగా సాగిన అందమైన రచన గొబ్బి, గొబ్బిళ్ళో, గొబ్బియళ్ళో అను పదమును బట్టి ఏర్పడినది. గొబ్బియలు గొబ్బిళ్ళు అను పదములు 'గోపికలు' అను పదమునుంచి ఏర్పడినదని కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారి అభిప్రాయము. రాసక్రీడ గొబ్బిళ్ళ నృత్యము అనియు తెలిపిరి.

(చూడుము అన్నమాచార్య చరిత్రపీఠిక)

కాని విమర్శకులిట అనుచున్నారు. 'గొండ్లి' యనబడు కుండలాకార నృత్యము, సంప్రదాయమునుండి గచ్ఛ – గబ్బ – గొబ్బి – అనువిధమున రూపాంతరముపొందిన నృత్యరచన అని అందురు.

గొబ్బిళ్ళ పదములాంటిదే ఈ కీర్తనములుకూడా.

గోళ్ళు మీఁటుచునుండెఁ గొన్నాళ్ళు గొల్ల
వీళ్ళ పాలారగించె వీఁడు కొన్నాళ్ళు
కోడెకాఁడై తిరిగెఁ గొన్నాళ్ళు తాఁ
గోడెల నావులఁ గాచెఁ గొన్నాళ్ళు
కోడెల వల్లె తాడై గొల్లెతలా తాఁ
గూడి పైకొన నుండెఁ గోరి కొన్నాళ్ళు (12–94)

పొదలిన వీడెపు బుక్కిళ్ళో తమ
చొదుకుల చెమటల చొక్కిళ్ళో పల్లవి

అముకొనిన యధరామృత వేళల
మోము మోముల మొక్కిళ్ళో
కామినుల మకరికా పత్రమ్ముల
చీమక దొంతర చెక్కిళ్ళో (12–31)

అల్లోనేరెళ్ళు పాట:— స్త్రీలు పాడుకొను పాటలల్లో ఈ అల్లోనేరెళ్ళు పాట చాల ప్రసిద్ధమైనది. అల్లోనేరెళ్ళో అనే కీర్తన 'నీకే వచ్చు సువాలన్ ధవళ మింతీ అల్లోనేరెళ్ళు 'గౌరీ కళ్యాణమని' 'పాంచాలి పరిణయము' నందు గలదు.

వెయ్యములల్లోనేరేళ్ళో
వొయ్యన వూరెడి వువ్విళ్ళో పల్లవి

పలచని చెమటల బాహుమూలముల
చెలమలలోనాఁ జెలువములే
ధళధళమను ముత్యపుఁ జెఱఁగు సురటి
దులిపేటి నీళ్ళతుంపిళ్ళో
గుటకలలోనా గుక్కిళ్ళో
గుటికఁ గులినుపగుగ్గిళ్ళో (12-179)

ఈ పాటను స్త్రీలు రాత్రిపూట వెన్నెల సమయమున పాడుకొందురు.

జాజర పాటలు:— ఈ సంపుటమున 'జాజర' పాటలు గలవు. 'వాచన సోమన' 'వసంత విలాసములో' 'జాజర' శుద్ధ ప్రయోగాలు చేసినారని లక్షణకారులు తెలుపు తాళచౌపదములను కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు 'ఉత్తరహరి వంశ పీఠికలో తెలిపినారు.

వీణాగానము వెన్నెల తేట
రాణమీరగ రమణుల పాట
ప్రాణమైన పిన్నబ్రాహ్మణుడు వీట
జాణలు మెత్తురు జాజర పాట (వసంతవిలాసము)

పై పద్యములో 'జాజర' పాట ప్రశక్తి గలదు.

---

( ) ఉత్తర హరి వంశ పీఠిక — కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రి పై పద్యము వసంత విలాసములోనిది అని అభిమతము.

శ్రీనాథుడు కూడ 'జాజర' పాటనుగూర్చి తన భీమఖండమున తెలిపినాడు. "జాదర జాదరంచు మృధుచర్చరీ గీతులు వారుణీ రసాస్వాద మదాతి రేకమునఁ జంద్రిక గాయఁగ దక్షవాటిలో వీధుల వీధులం గనక వీణలు మీటుచుఁ బాడి రంగనల్"

భీమఖండము (5–102)

కావున వెన్నెల రాత్రులందుస్త్రీలు వీణలు వాయించుచు పాడెడి పాట జాజర పాట. అని తెలియుచున్నది. ప్రాచీన సంగీత లక్షణకారులు 'చర్చరి' అను దేశీగాన రచనమునకు లక్షణములు తెలిపిరి. ఆ చర్చరీ అను పదము జాజర పదమునకు సమానము. పై 'తుల్య' పదమునే వేటూరి ప్రభాకరశాస్త్రిగారు సమర్థించినారు.

అన్నమయ్య రచించిన ఈ 'జాజర' పాట చాల రమణీయముగా నున్నది.

"జగడపుఁ జనవుల జాజర
సగినల మంచపు జాజర పల్లవి

మొల్లలు దురుముల ముడిచిన బరుపున
మొల్లపు సరసపు మురిపెమున
జల్లనఁ బుప్పొడి జారఁగఁ బతిపై
చల్లేరతివలు జాజర
సారెకుఁ జల్లేరు జాజర
సంకుమదంబుల జాజర (12–274)

పాదమునకు పదారు మాత్రలుండి, అనేక పాదములుండి, ప్రాస సంయుతమై హిందోళ రాగము ప్రసిద్ధమై వసంతోత్సవ గేయము అనునట్లు పై జాజర పాట చర్చరీ గీతమే! పాదాంతముల యందు "జాజర పదము" ప్రయోగించుటచే 'జాజర' పాటయినది.

అట్టిదే ఈ క్రింది పాటకూడా

చాలుఁ జాలు నీ జాజర నన్ను
జాలిఁ బరచే నీ జాజర పల్లవి (12-332)

ఈ క్రింది ఉదాహరణమున వసంతోత్సవ విశేషము జాజర పాటలో కన్పించును.

"రాఁడదే చూతఁడిదే రసికుఁడుగు కెలవాడి
కౌగిటి రమణి తోడి కనకగిరి వాని" పల్లవి

అడిగదే వసంతంబులాడీఁ గూడి
కదలుఁగనుఁగవల చక్కని సతులతో
వెదకి పై కుంకుమలు వేసీ రాసి
వుదుటు చనుదోయిపై నొదిగి వొదిగి" (12-14)

'జాజర' పాటను పరిశీలించి చూడగా 'వసంతోత్సవము' లందు స్త్రీలు వేడుకతో పుష్పాదిగంధ పొడులను, సంకుమదపు పరిమళ పరికతములను తన ప్రియమున మేనిపై చిమ్మగా చల్లుచు ఆడుకొను నప్పటి పాటలే" (I) ఆనందమూర్తిగారు తెలిపిరి. (II) ఆచార్య బి. రామరాజుగారు తెలంగాణమున 'కామిని' పున్నమ సందర్భమున 'జాజరయాట' యాడుట పరిపాటి యగుట చేతను, తాళ్ళపాక వారి పదములందు బాజర పాడునప్పుడేదో చల్లుకొనుట వర్ణింపబడుటచేత పుష్పాది ముగ్గువాని పాడి జాజర యనియు, దానిని చల్లుకొనుచు యాడునట్టి యాట బాజర యాట యనియు తెలిపిరి.

కావున స్త్రీలు వెన్నెలలో వీణాగానము చేయుచు పాడుపాటలే, జాజర పల్లవిని, పదముగా ఉండు పాటలే 'జాజరపాట' అని తెలియుచున్నది.

చల్లలమ్మ పాటలు:- వ్యక్తి సంబంధమైన పాటలివి. ఈ సంపుటమున ఇట్టి కీర్తనములు గలవు. ఇది 'గోపికల' వృత్తికి సంబంధించినది.

మూలమూల నమ్మేడుఁజల్ల ఇవె
రేయుఁ బగలుఁ గొసరే చల్ల పల్లవి

(I) చూడుము. తాళ్ళపాక కవుల పదకవితలు — భాషా ప్రయోగము పుట 348

(II) చూడుము. జానపద గేయ సాహిత్యము పుట 799

పిక్కటిల్లు చన్నుల గుబ్బెత వొకతి కడుఁ
జక్కనిది చిలికిన చల్ల
అక్కనఁ జెమటగార నమ్మని యిది
యెక్కడఁ బుట్టదు గొనరే చల్ల
... మీ
వెడయ కిపుడు గొనరే చల్ల
...
యింకానమ్మఁ గొనరే చల్ల

ఇట్టి కీర్తనలే ఇవి కూడ. 12–271 271–2 12:229 వ పద్యము

ఈ విధముగా ఈ సంపుటములో వనితలు పాడుకొను పదములు సువ్వి– సువ్వి, పెండ్లి పదములు, గొబ్బిళ్ళు, జాజరల, చల్లలమ్మ పదములు మొదలగునివి. ఆకాలమునాటి సాంఘిక జీవనమునకు ప్రతిబింబములుగా నిలిచున్నవి. సామూహిక గానముగా అనాటి స్త్రీలు పాడుకొను వారని తెలియుచున్నది. అన్నామాచార్యుని కలమునుంచి జారిన సంకీర్తనల రాశిలో సాంఘిక జీవన విషయములు నిలువుటద్ద ములై నిలిచినవి. కవి ఆత్మీయత, కావ్యములో కావ్యాత్మలాగా, అన్న మయ్య తన సమీపకాల సాంఘిక జీవనమును కన్నులకు కట్టినట్లు వర్ణించినాడు తన కీర్తనలందు. ఇది అతని రచనా ప్రత్యేకత.

అట్లే 'సంబుద్ధి గానములు' 'సంవాద గానములు' 'బాల పదములు' 'పల్లాండు పదములు' 'పవళింపు' 'మేలుకొలుపు' లాంటి దేశీగానములో గలవు. (ఈ సంపుటములో)

సంబుద్ధి పాటలు:— ఉదాహరణమునకు 'చందమామ' పదము కన్పించు చున్నది.

ఉండవద్దా యిటువంటి వొడికాలను చను
గొండలపై నుదయించెఁ గొంటుక చందురుండు — పల్లవి

మింటిమీఁది చందురుఁడు మేదినిపై కలువల
నంటు నెసెనట యేఁటి నాటకములే

కంటి చూపు కలువల కలకకోరిచెఁ బైడి
వంటిమేని జవరాలి వదన చంద్రుఁడు (12–279)

సంవాద గానము:– అన్నమాచార్యుని కీర్తనములలో సంవాదగానములు గలవు. ఇవి సమిష్టిగా పాడుట గలదు ఈ సంపుటములో వైష్ణవ మత పదముగా ఆలోచించినచో 'జీవాత్మ–పరమాత్మల' నడుమ సాగు సంవాదమే సంవాదగానము. భక్తి శృంగారములు గల సంవాద గానములును, నాయికా నాయకావస్థలను చెలులు సంవాద రూపములో తెలుపుటయు, అత్తాకోడళ్ళ చమత్కార సంవాదమును, భావమరదళ్ళ ఛలోక్తుల నాయికా, సంవాదములును గోపి గోపకుల సంవాదములు, చెంచువాండ్ల సంవాదములును మొదలగునవి గలవు.

నాయికా సంభోగ, శృంగారానంతరము చిత్రించు సంవాద పదము

ఉదా. ఏమొకొ చిగురులధరమున యెడనెడఁ గస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా పల్లవి

కలికి చకోరాక్షికిఁ గడకన్నులు గెంపై తోఁచిన
చెలువంబిప్పుడిదేమో చింతింపరె చెలులు
నలువునఁ బెరుకఁగ నంటిన నెత్తురు గాదు గదా (12–82)

ఇచట నాయిక యొక్క శృంగారావస్థను చెలులు ఇద్దరు సంవాద రూపమున తెలుపుచున్నారు.

స్త్రీ సంవాదములలో మరొక్కటి 'అత్తా కోడళ్ళ సంవాదము'

రావే కోడల రట్టడి కోడల
పోవే పోవే అత్తయ్యా, పొందులు నీతోఁ జాలును
— పల్లవు (12–313)

ఇట 'జార' స్వభావముగల అత్తాకోడళ్ళు ఒకరి నొకరు నిందించుకొనుచున్నారు. ఇక గోపికా – గోపకుల సంవాదము ఈ క్రింది ఉదాహరణము.

వద్దే గొల్లెత వదలకువే – నీ –
ముద్దు ముద్దు మాటలకు మొక్కేమయ్యా పల్లవి

యేలే యేలే యేలే గొల్లెత
నాలాగెఱఁగవా నన్ను నేఁచేవు
చాలుఁజాలు నీకుఁజాలు నీరచనలు
పొలపు బొంకులు పోవయ్యా (12-61)

ఇట గోపీ – గోపక సంవాదము గలదు.

ఈ విధముగా అన్నమాచార్యుడు అనేకముగా, అనేక రీతులలో కీర్తనలు రచించి దేశీయగాన రచనా విధానమునకు వన్నె తెచ్చినాడు. దేశీమార్గ సంగీత పద్ధతులకు చక్కని సమన్వయము చూపినాడు.

పవళింపు – మేలుకొలుపు పాటలు

"లేఁత చిగురిదె పవ్వళించవయ్య కానికె
బాఁతిగాఁ గమ్మనితావిఁ బాయక మీఁదైనది" పల్లవి (12-35)

ఇలాంటి "పవళింపు పాట" మరొకటి గలదు.

ఇదె మొగంబిదె యద్దమిఁక నేఁటికే మిగులఁ
బదరేవు చెలివద్ద బవళించి నీవు పల్లవి

పెట్టినది నాయకుని బిరుదు పెనుఁబెండెంబు
కట్టినది యతని మెడ కంటమాల
యెట్టు బొంకెదవె చెలి యిందాఁక బంగారు
పట్టెమంచముమీఁద బవళించి నీవు
పక్కనే యిందాఁకఁ బవళించి నీవు
పచ్చలోవరి లోనఁ బవళించి నీవు (12-184)

చెలి నాయిక విషయమును తెలుపుచున్నది. నాయిక పవళించుచున్నది.

మేలుకొలుపు పాట:— ఈ పాటను కూడా అన్నమాచార్యుడు రచించినాడు. ఈ సంపుటముతో గలదు.

భారపుటార్పులతోఁ బవళించిని వీఁడె
కూరిమిసతులు మేలుకొలుపరమ్మా పల్లవి
వేగినంతకునిఁ కేఁడు వెలఁదులతోడి రతి
భోగించి వచ్చి నిద్రవోయీని
సోగకనురెప్పలు మూసుక యిప్పుడెంతేసి
జాగరపుఁ బతితోడ చరచరమ్మా (12–338)

అని చెలులు "వేంకటపతికి" తెలుపుచున్నారు. నాయకుడు 'సతులతో' గలసి అలసిపోయినాడు సతులతో ఆనందించుచున్నాడు, దప్పికతో నున్నాడు. శయనించుచున్నాడు అని చెలులు నాయకుని మేలుకొలుపుచున్నారు. దేశీగానములో భాగమే పై పాట. అట్లే

పల్లాండు పాట:— పల్లాండు – పల్లాండు అని పాదాంతమున గల దేశీ పాట యిది. 'మంగళము' పాట వలె పల్లాండు పాట కూడా అట్టిదే. 'పల్లాండు – శుభము' అని భావము. ('పల్లాండు' మాట విష్ణుచిత్తుడన్న ఆళ్వారు చెప్పిన దివ్య ప్రబంధములోనిది)

ఉదా. పుట్టున కోరికలెల్లఁ గొల్ల వట్టి నీ
పట్టపు దేవికి నీకుఁ బల్లాండు పల్లాండే పల్లవి
పచ్చల సంధి దండలు బాహుపురులు మెరయ
నెచ్చెలిపై మేను సోక నిలుచుండి
పచ్చని విలుకాని తల్లి బంగారు దోసిట నీ పై
బచ్చకర్పూరము చల్లీ బల్లాండు పల్లాండె (12–188)

ఇట్లే మిగిలిన రెండు చరణముల పాదాంతమున 'పల్లాండు' శబ్దము గలదు. ఇందు చెలులు నాయికా నాయకులకు 'శుభము' గలుగు అను అర్థముతో పలుకుచున్నారు. నాయకుని శృంగార క్రీడను తెలుపుచున్నారు. లక్ష్మి నాయకునిపై పచ్చకర్పూరము చల్లినది. నాయకుడు

నాయిక శరీము దాకి నిలుచున్నాడు. ఇట్టి వారి శృంగార చేష్టలను తెలుపుచు శుభము – శుభము అని పలుకుచున్నారు. దీనిని స్త్రీల పాటలలో చేర్చవచ్చును.

దేశికవితలో బాలగేయములు – దేశి గానములలో బాలునిపై పాడు పాటలు గలవు. అని 12వ సంపుటమున కోకొల్లలు. ఇందు నాయకుని బాలునిగా ఊహించి నాయికలు పాడు కీర్తనములు గలవు. ఈ క్రింది ఉదాహరణము ఉయ్యాలపాట.

"ఉయ్యాలా బాలునూఁచెదరు కడు –
నొయ్య నొయ్య నొయ్యనుచు" పల్లవి

బాలయవ్వనులు పసిఁడివుయ్యాల
బాలునివద్దఁ బాడేరు
లాలి లాలి లాలి లాలెమ్మ యెల్ల
లాలి లాలి లాలి లాలనుచు" (12–246)

ఇందు భగవంతుని 'శిశువుగా' భావించు భక్తి విశేషము, వత్సల భక్తి ఈ దృష్టితో పెరియాళ్వారు కృష్ణునిపై దివ్య ప్రబంధము వ్రాసెను. ఉయ్యాలలో గల బాలుని ఊపుచు 'లాలి–లాలి' అనుచు పాడుచు న్నారు. పై చరణము నందు గల స్త్రీలు పిమ్మట పసిబిడ్డలకు ఉగ్గు పెట్టు నప్పటి పాటగలదు. ఈ సంపుటము నందు.

ఉగ్గుపాట:–

"ఉగ్గు పెట్టరే వోయమ్మా చె
య్యొగ్గీనిదె శిశువోయమ్మా" పల్లవి

కడుపులోని లోకమ్ములు గదలీ
నొడలూఁచకురే వోయమ్మా
తొడికెడి సరుగనఁ దొలఁగఁదీయరే
వుడికెడి పాలివి వోయమ్మా (12–97)

ఈ కీర్తన చతురస్ర గతిలో సాగినది. సంప్రదాయానుగతముగా నున్నది.

ఉగ్గుపెట్టిన తరువాత పసిబిడ్డలకు చేతులను కుడి ఎడమలకు వంచి "జీర్ణం—జీర్ణం" అని పాడి పొట్టను నిమిరి జబ్బలు పైకెత్తి, ఒడిలో కూర్చుండబెట్టుకొందురు లేదా ఊయలలోనికి చేర్తురు. అన్నమాచార్యు లీ 'ఉగ్గు' పాటలో పైన చూపిన చేష్టలను సహజముగా వర్ణించినాడు.

పసివాడిని లాలించునపుడు, ఆడించునపుడు ఇంటి యందలి పెద్దలు ఆడించుట సహజము. అట్టి పాట ఈ క్రింది ఉదాహరణమున.

"అబ్బురంపు శిశువు ఆకుమీఁది శిశువు
దొబ్బుడు రొల శిశువు త్ప్రావి త్ప్రా త్ప్రా" పల్లవి

పుట్టు శంఖుచక్రములఁ బుట్టిన యాశిశువు
పుట్టక తొల్లే మారుపుట్టువైన శిశువు
వొట్టుక పాలువెన్నలు నోలలాడు శిశువు
తొట్టెలలోని శిశువు త్ప్రావి త్ప్రావి (12–220)

ఇట్లే పద్య చరణాంతమున త్ప్రావి అని గలదు. చందమామ రావే— జాబిల్లి రావే అను బాల గేయములాగా ఉన్నది. త్ప్రావి అను పదము పునరుక్తి వలన చమత్కార జల్పము పసిబిడ్డలను ఆకర్షించుచున్నట్లు నున్నది. 'తెనాలి రామకృష్ణుని' 'త్ప్రావ్వటబాబా' అను పదము ఇక్కడ గుర్తుకు తెచ్చుకొనవచ్చును. అట్లే దోబూచి పదముకూడా. 'దోబూచి' అనునది బాలక్రీడా విశేషము. దోబూచి అను మకుటమును అన్నమా చార్య ఈ కీర్తనలో రచించినాడు.

"బండి విరిచి పిన్నపాపలతో నాడి
దుండగీఁడు వచ్చె దోబూచి" పల్లవి

పెరుగు వెన్నలఁ బ్రియమున నే
మరు మచ్చిలించు మాయకాఁడు
వెరవున్నాఁ దన విథము దాఁచుకొని
దొరదొంగ వచ్చె దోబూచి
తొడుకు దొంగ వచ్చె దోబూచి

తొల్లిటిదొంగ వచ్చె దోబూచి (12–227)

సహజముగా ఇండ్లలో తల్లులు తమకళ్ళకు చేతులు అడ్డము పెట్టుకొని 'దోబూచి' యనుచు తొందరగా తెరచి బిడ్డలను విస్మయ పర చుచుందురు. దాగుడు మూత లాటనే అన్నమయ్య దోబూచి ఆటగా రచించి ఉండవచ్చును,

ఈ విధముగా అన్నమాచార్యులు దేశీగానములో 'బాలగేయములు రచించెను. విశేషమే మనగా ఈ కీర్తనములలో నాయకుడు పసిబిడ్డ. నాయికలు నాయకుని పసిబిడ్డడుగా ఊహించి అతనికి సేవలు చేయు టయు, భాగవత చ్ఛాయలతో గోపికలు 'బాలకృష్ణుని' పసిబిడ్డడుగా చూచి, అతనికి సేవలు చేయుట ఇట్టి విశేషమును బాలగేయము లందు అన్నమా చార్య పొందుపరచి పై కీర్తనములను రచించెను.

దేశీగానములో జానపద చ్ఛాయలు:–

"జిగురువంటివాఁడె శినకాటి చింత
శిగురమ్మఁబోఁనీడె శీన కాటి" పల్లవి
సేఁతి కుత్తికవాఁడు సెపకుండ దాచిన
పాఁత పెద్ద విల్లు బలుపున
నాఁతి కొరకు వచ్చి నడిమికి విఱిశిన
శేఁతలాఁడుగదె శినకాటి (12–367)

ఇందు జానపదుల వ్యావహారికము అంశముగా పోషింపబడినది. జిగురు వంటి వాడనగా పట్టుకొని వదలనివాడు. 'చింతశిగురమ' బోఁనీడె' అనుటలో పల్లెసీమలందు గల వాతావరణము కన్నులకు గట్టినట్లు చెప్ప బడినది. ఇందు జానపదుల ప్రణయ విషయము గలదు. మరియు 'రామావతార' విషయము 'శివధనుర్భంగ' విషయము చెప్పబడినది. అట్టిదే ఈ క్రింది కీర్తన కూడ.

సీతక పడుసు దోసిటి పాల మగఁడు
బాతి పడిన నగపడునబె పీఁడు పల్లవి

"కొండలంత సనుగుబ్బల రాకాశి
మిండెత గవిశి పై మింగ రాఁగా
గుండె పగలనొక్క కోలనె సరగన
సెండివేసినట్టి సిసువటె వీఁడు" (12–378)

ఈ కీర్తనము నందు 'కృష్ణావతారము' 'రామావతారము' స్మరింపబడినవి. భాష జానపదము మృధుమధుర మనోజ్ఞముగా పాడుకొనుట గలదు. అట్టి కీర్తనే ఈ కీర్తన కూడ.

"శిఖుత నవ్వులవాడు శిన్నెకా వీఁడు
వెఱవెఱఁగడు సూడవే సిన్నెకా" పల్లవి (12–182)

ఇందును అవతారవర్ణనతో బాటు అభినయమగు రీతిలో పల్లీయుల భాషలో రచింపబడినది. గ్రామ్య పదాలతో పాత్రౌచిత్యముతో సాగిన రచనలివి. అట్టిదే ఈ కీర్తన కూడ.

ఈ సంపుటమున ఈ విధముగా దేశికవిత గలదు. ఈ దేశీగానములోనే సాంఘిక జీవనము ఆచార వ్యవహారములు, వింతపదములు మొదలగునవి గలవు. వాటిని విభజించు తీరులో ఒకే క్రమముగా చేయుట గలదీ యధ్యాయములో. మొదట దేశీగానము ఏల – అను దేశీ కవితా ప్రభేదము అని నిర్ధారించి తరువాత పండుగలు, నోములు, పూజలు, ఆర్థిక వ్యవస్థ, నాటకశాల, స్త్రీలు పాడుకొను పాటలు బృంద గానములు, బాలగానములు, ఇతరములు వివరించబడినది.

.........

# దేశీయతా వక్రత

## III సామెతలు - పలుకుబళ్ళు

III సామెతలు — పలుకుబళ్ళు — పదప్రయోగములు

'సామెత' అను శబ్దము 'సామ్యత' అను సంస్కృత శబ్దము నుండి పుట్టియుండవచ్చును. (I) సామ్యత శబ్దము వ్యాకరణ దుష్టమయినను లోకము దానిని స్వీకరించినది. ఒక అర్థమును చెప్పుటకు మారుగ అనంతలోక సిద్ధి కలిగిన తత్సాదృశ్యమును చెప్పుటయే 'సామెత' యొక్క పరమార్థము. అని గౌరిపెద్ది రామసుబ్బశర్మగారి అభిప్రాయము. మరియు (II) "సంఘజీవియగు మానవుడు ఎడతెగని యీ యనంత యాత్రలో తనకు గల దనుభవ సర్వస్వమును, గడించిన విజ్ఞానమును పొందిన కష్టసుఖములను, లోకపురీతిని, చిన్ని మాటల యందు కుదించి మరల సంఘమునకే విడిచినాడు. తాదృశానుభూతి యెవరికి కలిగినను ఆ సామెతలు మరల నా చోట వెడలి, నాణెము లట్లు ఒకరి నుండి మరియొకరికి సంక్రమించుచు చలామణి యగు చున్నవి. ...కొందరి మతమున కవిత్వమున కారంభ దశలోకోక్తి స్వరూపము. మరికొందరి అభిప్రాయమున కవితాకళకు పతాకస్థాయి సామెత. ఎవరి యభిప్రాయ మెట్లున్నను ఆకారమున స్వల్పమైన పరమాణువు వలె 'సామెత' కున్న శక్తి మాత్రనంతము డాక్టరు 'ఛాంపియన్' పండితుడు సామెత నిట్లు నిర్వచించి యున్నాడు.

*"A proverb is a racial aphorism, which has been or still is in common use, conveying advice or counsel invariably comonflaged figuratively disguised in metaphor or allegory."

కనుకనే సామెతలు వడిసెల గుండ్లవలె రివ్వుమని వచ్చి హృదయమునకు సూటిగా తాకును.

---

I 12వ సంపుటము — పీఠిక — పుట

II డా. బి. రామరాజు — తెలుగు జానపద గేయ సాహిత్యము పుట 695

* సామెత ఒక జాతి యొక్క సూక్తి. అది తరతరముల సామాన్యుల వాడుకలో నున్నది. అది నేటికిని వాడుకలో నుండవచ్చును. ఉపదేశము అలంకారికముగా గాని, సాంకేతికముగా గాని సూక్తిలో పొదుగబడి యుండును.

కావున 'సామెత' అనగా లోకజ్ఞులైన కవుల కవితా వాహినిలో సామెతలు అప్రయత్నముగా దొరలు చుండును. కవులు తమ లోకాను భవమును తమ కీర్తనలలో రంగరించి ఆ కవితామృతమును మనకు అందించుదురు. దూరమున నున్న చంద్రుని మనకు దగ్గర చేయు అద్దము వలె విశాలమైన లోకావర్తమును కవుల కవితా దర్పణములో మనము చూడ గలుగుటకు సామెతలు – జాతీయములుపయోగపడును.

సామెతలు :–

"ఊరులేని పొలిమేర – పేరు పెంపులేని బ్రతుకు
గారవంబు లేని ప్రియము కదియ నేటికి" (12–55)

'ఆధారములేని వార్త' అను అర్థమున' ఊరులేని పొలిమేర' అవి వాడబడినట్లున్నదని 'గౌరిపెద్ది రామసుబ్బశర్మగారి' అభిప్రాయము. పొలిమేర ఉన్నప్పుడర్థవంత మగును. కాని లేనపుడేమున్నది. గృహములేని ముంగిలి యుండునా? కాని ప్రియము గారములేక ప్రదర్శించుట లోకరీతి. అది వ్యర్థమని తాత్పర్యము.

"ఉంతరాని విరహవేదన వుండని సురతసుఖమేల
యెండలేని నాటి నీడ యేమిసేయనే
దండిగలుగు తమకమనెడి దండలేని తాలిమేల
రెండు నొకటి గాని రచన ప్రియములేటికే"

"మెచ్చులేనిచోట మంచిమేలు గలిగినేమి సెలవు
మచ్చికలేనిచోట మంచిమాటలేటికే
పెచ్చుపెరుగలేనిచోట ప్రియముగలిగి యేమిఫలము
ఇచ్చలేనినాటి సొబగులేమి సేయునే. (12–55)

"బొంకులేని చెలిమిగాని పొందులేల మనసులోన
శంకలేక కదియలేని చనవులేటికే
కొంకుగొసరు లేని మంచికూటమలర నిట్లఁగూడి (12–55)
వేంకటాద్రివిభుఁడు లేని వేడుకేటికే"

1 12వ సంపుటము – పీఠిక – పుట 32

ఈ కీర్తన యంతయు సామెతలే: ఈ సామెత లన్నియు రెండు వీరుద్ధాంశముల మేలు కలయిక లోకమనియు నట్టిదే జీవిత సౌందర్యమనియు కవి భావన: "ఎండ లేనపుడు నీడతో నేమి పని. ఎండలో నుండి వచ్చినప్పుడే నీడలో సౌఖ్యము. 'రుచి' తెలియును. కష్ట మనుభవించినపుడుగాని సుఖ రుచి తెలియదు. ఇది లోక రీతి: దీనిని చెప్పుటకై కవి 'సామెత' లు కల్పించినాడు.

"కలగన్న చోటికిని గంప మెత్తిన యట్లు" (12–64)

కలలో గనపడిన స్థలమునకు గంపతో సంసార మెత్తుకొనిపోవుటయని యర్థము.

అసంభావ్యమైన దానికి ఆశపడుట యని భావము.

కొమ్మ చూడవే కొలిమి గూటిలో
నమ్మెడి సూదులె యటె వీడు (12–124)

సూదులుత్పన్నమగు స్థలము ననె కొలిమిగూటిలో సూదులమ్మ బోవుట "పనిలేని పని యని" భావము.

నాతిలో చూడవే నవ్వుచు మీలకు
నీతలు గరపీనిదె వీడు (12–124)

జన్మసిద్ధ విద్యలు గలిగిన వానికి అభ్యాసముతో నేర్పబూనుట 'వ్యర్థ ప్రయాసయని' 'మీలకీతలు గరపుట' యనుట కర్థము.

అల్లనె చూడవె అడవి మృగములకుఁ
బల్లము వేసీఁ బైవీఁడు (12–124)

అడవి మృగములకు పల్లము వేయుట అనగా గుర్రముపై 'జీను' వేయుట 'తెలివి తక్కువ పనియని' భావము.

వద్దువోలా నీవు గడువచ్చి తడవాయ నేరు
నిద్దరపుచ్చేవు నేము నీ కొలఁది వారమా (12–149)

1 నిత్య ప్రవాహశీలియగు ఏటిని కొంతసేపు నిదురింప జేయుట స్తంభింపజేయుట

---

1 సుప్తసింధువు – అని రామకృష్ణుడు తపోనిశ్చలమైన 'గోపిక' కుపమానముగా చెప్పుట దినిని బట్టియే కావచ్చు: ఏంకిపాటలలో 'యేరునెమరేసింది' వంటి ప్రయోగాలిట్టివే.

అసాధ్యమని భావము. అనగా ఎల్లప్పుడు జాగ్రత్తగా వున్న వానిని మోసపుచ్చుటకు వీలుపడదని తాత్పర్యము.

ఉదా. కాకల నడుము చిక్కగదె గోరుచుట్టుపై
రోకటి పోటాయనమ్మరో తరుణి (12–238)

గోరుచుట్టే తీవ్రమైన నొప్పి గలిగించు చుండును. దానిపై రోకటి పోటు పడినచో- ఆ నొప్పి వర్ణనాతీతము. నాయిక విరహమును మన్మథ బాధను సామెత రూపములో కవి చిత్రించినాడు.

బొమ్మెర పోయెడి నవ్వులఁ బూఁటకూటి మీఁద
దమ్మపుమియ్యఁగాదా తరుణి (12–238)

శ్రమించి సంపాదించు కొన్న వస్తువును 'అనుభవ దూరము' చేసుకొనుట యని భావము. 'పూటకూడు భోజనశాలకు పోయి డబ్బిచ్చి అన్నముపై దమ్మనూయుట' వంటిది. అని తాత్పర్యము.

అదిది బంగారమునకు నపురూపమగు మణి
దొరికినట్లాయఁగాదో తరుణి (12–238)

ఇట్లు సామెతలు అనేకము గలవు. ఈ సంపుటములో.

పలుకుబళ్ళు – సూక్తులు:–

మతికంటె వెలిసున్న మంట (మాట) మేలు
చతురులౌటకంటె జడులౌట మేలు పల్లవి

ఇంటిలోననె వుండి హితవరులై యుండు
కంటెఁ బగయై యుండు కసరు మేలు
అంటుకొని మరఁడొంటి అతివసేఁపుటకంటె
పుంటినొవ్వుల విరుల పోట్లె మేలు
తల్లివలెఁ దానుండి తాపమవుటకంటె
అల్లంతనుండి కీడౌట మేలు
వెల్లిగొని నిట్టూర్పు వేఁడి చల్లెడికంటె
పల్లదపు చలిగాలి బాదలే మేలు

అలయించి దొరకెడి అమృతపానము కంటె
అలమి పైకొనెడీఁ జేఁదైన మేలు
కలయిక కలయు వేంకటశైలపతికంటె
తలపోఁత వేదనల తమకమేమేలు (12-42)

ఇట సంయోగము కంటె వియోగమే మేలని నాయిక చెప్పుచున్నది. వియోగము కేవలము దుఃఖాత్మకము కాని సంయోగము క్షణిక మగుటచే సుఖము లేకుండ పోవుచున్నది. హితుడైన వాడు శత్రువగుట కంటె శత్రువే మేలు. ఇంటిలోని శత్రువు కంటె బయటి శత్రువే మేలు. ఈ భావదృష్ట్యా ఈ సూక్తులు పలుకుబళ్లైనవి. అట్టి కీర్తనే ఈ క్రింది ఉదాహరణము.

పతిఁ గలసి మేనెల్ల పరవశంబగుకంటె
హితవిరహమున నెదిరి నెఱఁగుటే మేలు

పరపీడ గావించి బతుకు బతకుటకంటె
పరహితము చేయునాపదలె మేలు
సిరుల నడిమికి భయముసేయు చనఁగవకంటె
తరుణి నీ నెన్నడిమిదైన్యమే మేలు

కాంత నితరుల కింథ గరువించుకంటె మతిఁ
జింతఁగందుచు నలయు సిలుగె మేలు
కుంతలంబుల కిందఁ గులుకుఁ జూపులకంటె
చెంతలను నీతురము చెదరుటే మేలు

తొడరి సరివారి వొత్తుడుకు నోర్చుటకంటె
గొడవతో వాఁడి గైకొనుటె మేలు
పడఁతి నీ వేంకటపనిరతి నలముకంటె
కెడపి కొనగోళ్ళ సోఁకించుటే మేలు (12-212)

ఇందుకూడ నాయిక విరహము వర్ణించబడినది. సూక్తులు పలుకు బళ్ళుగా మారినవి.

జాతీయములు:— (1) ఇది Idiam అను ఆంగ్ల పదమున కనువాదము. జాతికి సంబంధించినవిగా జాతీయమును చెప్పవచ్చు. తెలుగు, అరవ, కన్నడ జాతివారు వారి వారి అనుభవములను బట్టి ఆ యా భాషా మర్యాదలను బట్టి ఒక విశిష్టార్థమునందు కొన్ని పదములను వాడుచుందురు. అవి వాక్యములే గావు పదములే. కాని అవి కొన్ని పదములు అధ్యాహారముతో ఒక సమగ్ర వాక్యార్థమును స్ఫురింపజేయుచుండును. ఆ పదములు ఆ విశిష్టార్థములతో ఆ జాతివారికి సుప్రసిద్ధములగుటచే దాని యర్థము చెప్పువారికి, విను వారికి సుగ్రాహముగా నుండును. ఉదాహరణకు "సంతసరకు" అనగా గుంపుగూడిన పది మందిలో ఏ తల మాసిన వానిని మోసగించి విక్రయించు వస్తువు అని యర్థము. ఇది ఆంధ్రదేశమున సుప్రసిద్ధము. ఇట్టి వన్నియు 'జాతీయములే' యని గౌరిపెద్ది వారి అభిప్రాయము.

కావున జాతికి సంబంధించినది జాతీయము కావచ్చును. ఆ జాతి వారి అనుభవమును బట్టి, ఆ యా భాషా మర్యాదలను బట్టి ప్రత్యేకార్థములో పదములు వాడుట ఆ పదములే జాతీయములు, పలుకుబళ్ళు, నానుడులుగా చెప్పవచ్చును. ఈ దృష్టితో అన్నమయ్య జాతీయములను పరిశీలింపబడుచున్నవి.

ఉదా. కట్టువదలిన క్రేపు:— నాయకుని చూపులు తాడూడ్చుకొన్న క్రేపట, అనగా విచ్చలవిడిగా పరుగులెత్తు చూపు, పలుమందిపై పడుచున్నది.

జిగురు చుట్టిన కండె:— అతని పలుకు నవ్వుతో మేళవించుట జిగురు చుట్టిన కండె, ఇది పక్షి వేట సాధనము, పక్షి దానికి తగులుకొని బంధింపబడుచున్నది. ఇట 'పక్షి' నాయిక.

తెరువు పెసరు:— దారిలో పెసరు చేను ప్రతి బాటసారి దానిని దుంచుకొనుచు బోవును. దాని రుచే వేరు. కావున జీవిత సాదర్శ్య నిదానముగా నున్నదీ మాట. అట్టిదట వాని 'మోవి'.

సంత తగరు:— సంతలో గొర్రె భయపడి మనుషులపై దూకును. సభయమైన నాయకుని వాంఛ యిట్టిదట. అట్లే మిగిలిన జాతీయములు కూడ భావించవచ్చును.

1 చూడుము 12వ సంపుట పీఠిక పుట 33

ఉదా. ఒడలిపై నీ చెమట వూరు వాడెడు చెలమ
జడియు నీ తమ కంబు సంత తగదు (12–75)

ఈ కీర్తన యందు అన్నియు జాతీయములు గలవు. సంత తగరు (1) కట్టువదలిన క్రొపు (2) జిగురుచుట్టిన కఱడె (3) తెరవు పెసరు (4) బిట్ట పయిటి యీూఁత (5) తంగేటి జున్ను (6) చెరకు పండిన పండు (7) ; జాజూలు ప్రసాదము. (8). (12–75)

ఉదా. యేఁకటదీర నీకు నెందరు గలరని
ఓఁకల పులుసు కలువలఁ బుచ్చవలెనా (12–1)

అనగా ఓకలందలి పుల్లని నీరు (వైద్యపునీరు) కలుగుల నుండి పారించవలెనా? అనగా నక్కరలేదు. దానికి కాలువలు త్రవ్వ నక్కరలేదు. అల్లె కాకతో నీవు తిరిగెదవు. ఎందరున్నారని? ఇంత మంది దగ్గరకు పోనేల? అని నాయిక నాయకునితో అనుచున్నది.

ఉదా. సంగతెఱగవు చీ జాణనందనువు
మంగలాన జాజులు వేమారు వేఁచేవు (12–4)

'జాజులు' 'సిగ' లో దాల్చదగ్గవి. 'వాసన' చూడ దగ్గవి. కాని 'మంగలమున' వేయదగ్గవి కావు. కాని యిచట నాయకుడు నాయికను బాధించుచున్నాడు. దాను 'జాజిపువ్వు' ఎట్లుపయోగించుకొనవలెనో తెలియదు. పైగా సతతు 'నేను జాణను' అనుచున్నాడు. 'వట్టి వెఱ్ఱి గొల్లడని' భావము.

"కాలిన పుండ్లలోన నుప్పులు చల్లు" (12–33)
"గతజల సేతుకరణ మిదానీం" (12–39)
"ముంజేతఁ బెట్టిన సొమ్ముల కద్దమేలరా" (12–84)
"కోమలి నీ తమ్ములమే కొంగుభత్యము" (12–206)
"వట్టిమాఁకుల నిగురు వెట్టినట" (12–151)
"ముల్ల ముంటగాని పోదు" (12–161)

"యిల్లులేని ముంగిలి" (12–196)

"యూతలేని చల్లులాట" (12·195)

ఆనగా అందములేని పని వ్యర్థమని భావము.

"పళ్ళెములో కూడు" (12–206)

అనగా తినుటకు యోగ్యమైనది, భోగార్థమైనది.

"పెట్టరాని జీతము" (12–206)

అనగా వెలయించ రానిది.

"తెరచి రాజును – తెరచి రాజన్నట్టు" (12–224)

అనగా చదరంగమున రాజును బంధింపబోవుచు ఆ మాట చెప్పుట

"మంచు కుంచాన గొలుచు" (12–260)

అనగా అసాధ్యమగు దానిని సాధ్యమగునట్లు చేయుట

"మోఁత నీటిలోని యీఁత" (12–275)

అనగా జలపాత మందలి యీఁత

"బంగారునకు నవపురూమగు మణి" (12–238)

"వాకిట తంగేటి జున్ను" (12–253)

"మూఁతి మీద తత్తి కోత" (12–275)

"మంచునీరు కుంచాల పోయు" (12–275)

"కుడ్యక్షాళనమ్" (12–324)

"జుత్తు పాపవలెనగు" (12–28)

"చీమలు మైపాఁకినట్లు" (12–324)

"ఎవ్వరి కే వూరు" (12–1)

"చద్దికి వేడికి" (12–5)

"ఉప్పవడము" అనగా అవభోగము, మేలుకొనుట (12–14)

("పద బంధ పారిజాతమున కూడి")

"కెలవాడి" (12–14)

"సప్పుసార్తై పోవు" **flatness - dull** (12–15)

"కవ కవ" (12–15)

"పాలయాట" (12–24)

"వెడ యలుక" (12–25)

"నింగి యొాచిన చేతలు" (12–26)

"అంగడి పడు" (12–26)

"అనవెట్టు" (12–27)

"ముంగిట వేయు" (12–28)

"దొమ్ముల( బెబ్బు" (12–29)

"బిరుదు కెక్కు" (12–30)

"జాలిఁ చెట్టు" (12–33)

"గాలిఁ బోవు" (12–34)

"జగడించు" (12–36)

"పన్నీటి పాట్లము" (12–37)

"పుంటి నొవ్వులు" (12–42)

"తలకిందదాయగు" (12–44)

"పదివేలు వచ్చు" (12–47)

"వెట్టి కూటమి" (12–50)

"సద చేయు" (12–50)

"తొప్పఁతోఁగు" (12–52)

"పేరు పెంపు" (12–55)

"గుగ్గిలిపదను" (12–57)

"హరుసము" హర్షము (12–59)

"కండగట్టుకొను" (12–62)

"పచ్చి చేయు" (12–62)

"కాకు సేయు" (12–62)

| | | |
|---|---|---|
| "చదురాలు" | నేర్పరి | (12–77) |
| "చెఱకు పండిన పంట" | | (12-75) |
| "పచ్చి సేతులు" | | (12–78) |
| "ముంజేతి కంకణము" | | (12–84) |
| "సందరము" | | (12–100) |
| "వోయికె" | | (12–102) |
| "బొమ్మరపడుచు" | | (12–122) |
| "అర విరి బాగులు" | | (12–125) |
| "అద్దపు జెక్కులు" | | (12–125) |
| "వెట్టు పెట్టు" | | (12-14) |
| "సంతవలపు బేరాలు" | | (12–145) |
| "కంపు" | సుగంధము | (12–151) |
| "కంగనాచు" | కలగు | |
| "గొరుపడము" | కంబళి నల్లనయినది | (12–152) |
| "అంగడి" | | (12–154) |
| "కాంక దేర్చు" | | (12-161) |
| "కాలు దవ్వు" | | (12–161) |
| "శిన్నెక" | | (12–167) |
| "ఇండెపట్టు" | | (12–172) |
| "తంగు" | | (12–175) |
| "పెట్టని కోట" | | (12–185) |
| "పల్లాండు" | | (12–187) |
| "అరవిరి" | | (12–190) |
| "కూరాకుంజేయు" | | (12–193) |
| "పూత మాటలు" | | (12–195) |
| "నెత్తి మీంది చిచ్చు" | | (12–198) |

| | |
|---|---|
| "చిముడఁ బెట్టి" | (12-202) |
| "లంకెఁ బెట్టు" | (12–204) |
| "కాలిసన్న" | (12–217) |
| "పాదికెత్తు" | (12–218) |
| "ఉమ్మగింత" | (12–220) |
| "పేరిన తేనె" | (12–224) |
| "ఇల్లటము" | (12–224) |
| "గీజరు జేతలు" | (12–242) |
| "పచ్చిసేయు" | (12–242) |
| "తెఱచి రాజును" | (12–243) |
| "చల్లు జూపులు" | (12–245) |
| "ఉసురుగొను" | (12–260) |
| "పడదీరు" | (12–264) |
| "బలదూరు" | (12 266) |
| "ఎసరెత్తు" | (12–270) |
| "కన్నుల నీళ్ళు గక్కు" | (12–270) |
| "వెచ్చపు వలపు" | (12–277) |
| "నీడ వెట్టు" | (12–280) |
| "దవనాగ్ని" | (12–284) |
| "చెఱఁగుమాయు" | (12–285) |
| "కాఁతాళించు" | (12–293) |
| "గొడ్డేరు తెచ్చు" | (12–312) |
| "జన్నెపట్టు" | (12–315) |
| "తూకులు వత్తులు" | (12–322) |
| "చిట్టంటు చేఁతలు" | (12–325) |

"కొయ్యతనము" (12–327)

"చలిగొను" (12–331)

"దప్పిదేరు" (12–335)

"కాకరి చేతలు" (12–341)

"వాకిట తంగేటి జున్ను" (12–353)

జంట పదములు:—

"ఈఁతో మోఁతో" (12–340)

""కాయో పండో, నుయ్యో కొండో (12–340

"ఉమ్మలు సొమ్మలు" (12–99)

"ఉడుకో మిడుకో" (12–112)

"బావో మెఱుపో" (12–129)

"ఉపచరమో ఉపతాపమో" (12–129)

"ఎండలు నీడలు" (12–172)

"ఎచ్చు కుందు" (12–191)

"ఉరుమో మెరుమో" (12–192)

"ఏదో పోదో" (12–192)

"ఉడుకో మిడుకో" (12–190)

"ఈతలు మోతలు" (12–194)

"అడుగులకు మడుగులు" (12–212)

"అయ్యలు పాదాలు" (12–212)

"ఇందు నందు" (12–230)

"అటో పాటో" [12–96)

"ఎండలు నీడలు" (12–172)

"కపటమో నిజమో" (12–129)

"కరుణయో కోపమో" (12–129)

| | |
|---|---|
| "కూరిమో గయ్యాళితనమో" | (12–124) |
| "కోపమో శాంతమో" | (12–215) |
| "చనవో చలమో" | (12–129) |
| "చీటికి మాటికి" | (12–162) |
| "జంకో లంకో" | (12–129) |
| "తక్కువలు నెక్కువలు" | (12–239) |
| "దవ్వు చేరువలు" | (12–158) |
| "నయమో ప్రియమో" | (12–129) |
| "పంచదారో తేనో" | (12–192) |
| "పండు ఫలము" | (12–149) |
| "పాపము పుణ్యము" | (12–215) |
| "పులియో యెలువో" | (12–192) |
| "పొగయో పగయో" | (12–192) |
| "మదమో ముదమో" | (12–129) |

అసలు భాసలు;–

| | |
|---|---|
| "చందమామ పాదమాన" | (12–171) |
| "పంచ సాయకుని పుష్పబాణమాస" | (12–171) |
| "వెన్నెలలవేంకటాద్రి విభుని తేనవ్వులాస" | (12–171) |
| "రమణుల పాదమాస" | (12–341) |

వింత పదములు:– ఈ సంపుటమున పైరీతిగా కొన్ని వింత పదములు కన్పించును. ఈ కీర్తనములలో కొన్ని కీర్తనలు విశిష్టముగా కలవు. వీనిలో అన్నమయ్య ఊహించిన గతి భావించిన స్వరకల్పన పద్ధతికి కొంత కష్టముగా నున్నది. అందుచే అన్నమయ్య క్రొత్త స్వర కల్పనము చేసిరేమో ! అనిపించును.

ఉదా. "ఎవ్వడో వీఁడేల తంగి వచ్చి
నవ్వీ నవ్వీ నాతోసే
పచ్చిపాతే పచ్చిపాతే
పచ్చిపాతే తోడంటుబాతే
వచ్చి వచ్చి వాడ వాడలఁ
జొచ్చియారగించెఁ జూడరే" (12–176)

ఈ కీర్తనము నందలి ప్రయోగ వైచిత్రి అమ్రేడిత రూపమును, యతుల విసరుపాటును గతి చమత్కృతినే తెలుపుచున్నది. ఈ విధముగా వింతపదములను కూడ తన కీర్తనలలో చిత్రించినాడు.

(—)

# అలంకార వక్రత

I ఛందో

II శబ్ద

III అర్థాలంకారముల రూప నిరూపణ

'ఛందోలంకారములు'

(ప్రాస – భేదములు)

ఆంధ్రఛ్ఛందో లాక్షణికులు ప్రాసాక్షర విన్యాస వైచిత్రి భేదములు కొన్నింటిని గుర్తించి యున్నారు. ఛ్ఛాందసికుడైన 'మల్లయరేచన' 'కవిజనాశ్రయ' మునందు ఆరు ప్రాస భేదములను పేర్కొనినాడు. అవి క్రమముగా 1) సుకర ప్రాసము 2) దుష్కర ప్రాసము 3) ద్వి ప్రాసము 4) త్రిప్రాసము 5) అంత్యప్రాసము 6) అనుప్రాసము

కాని 'అప్పకవి' 'చతుష్ ప్రాసము' జేర్చి సప్తప్రాసములని చేర్చెను.

సుకర ప్రాసమనగా 'రేచన' అభిప్రాయము.

'ప్రాసంబు సులభాక్షరంబైన సుకరంబు
దుర్లభంబైనను దుష్కరము'

ప్రాసస్థానమున సులభాక్షరము గలది సుకర ప్రాస మనియు ఉచ్చారణలో దుష్కరము లయిన యక్షరములను 'దుష్కర' ప్రాసము అందురు.

ఉదా. సుకర ప్రాసమునకు అసంయుక్తము, అద్విరుక్తము, అబిందు పూర్వకము అల్పప్రాణమునై సుఖముగా నుచ్ఛరింప దగిన యక్షరము సుకర ప్రాసము అని అందురు.

'పరమోపకార ధరణీ
సురవర సురభూజ సుగుణ సుందర' అని రేచన అభిప్రాయము మరియు 'అప్పకవి' అభిప్రాయము ఇట్లు గలదు. ఏ 'యక్షరము ఉచ్చారణమున వక్తకు, శ్రవణమున శ్రోతకు ప్రయోగమున కవికి సుఖకరమో ఆ యక్షరము గల ప్రాసము సుకర ప్రాసము. అక్షరములయొక్క సుకరత్వమున తారాతమ్యము రసాదివ్యంజనమున అట్టి అక్షరముల ప్రయోజనము అన్నమాచార్యుల కీర్తనమున పరిశీలించ వచ్చును.

ఈ సంపుటమున గల కీర్తనములలో సుకకర ప్రాసము కన్పించును.

ఉదా. ఒక మారు సంసార మొల్లఁ బొమ్మని తలఁచు
(1) ఒక మారు విధి సేఁతలూహించి పొగడు
ఒక మారు తనుఁ జూచి వూఁతకే తలవూఁచు
నొక మారు హర్షమున నొందియేమఱచు

(12–70–1)

(2) కలువరేకులు నీకుఁ గానుక యిచ్చినదట
చెలఁగి నీ వెందో విచ్చేయఁగాను
అలమి కన్నులనె నీ వందు కొంటివని యాకే
పిలిచీ నంటాఁ బిలిచేరు పోవయ్యా

(12–102–1)

(3) మాసినది తురుము చెమరు కంపు నే
వేసినది వెండికుప్పె వెంట్రుక దండ
వోసికొట్లు గొట్టి కంచుటుంగరాల చేయి
తీసేవు నీ చెల్లెతోడు తియ్యకురా నన్నును

(12–103–1)

పై చరణము లందు ఉచ్చారణ సౌలభ్యము గలదు. 'సుకర ప్రాస' ఇ లక్షణములు గలవు. ఈ 12 వ సంపుటములో గల ఏ కీర్తనలో నైనను సుకరప్రాస విన్యాసముండును.

దుష్కర ప్రాసము:—

సామాన్యముగా ఇతని కవితలో దుష్కర ప్రాసలేదు. ఉండుటకు వీల్లేదు. భావములు వీర శృంగార సంబంధము కనుక శబ్దము యతి ప్రాస సుకరముగానే పడుట జరుగును. ఇది మహాకవి మార్గము కాబట్టి కఠిన భావము లేనిచోట కఠినాక్షరము గాని ప్రాసగాని యుండదు. ఈయనలో లేదు. ద్విత్వప్రాసమున్నది అది ట్ట, జ్జ, ల్ల, న్న, వ్వ మొదలగునవి. ఇందులో ట్ట కఠినాక్షరమే అయినను అన్నమయ్య ప్రాసపై ఊనిక పెట్టనందున కాఠిన్యము ధ్వనించుటలేదు.

అనగా

పెట్టిక కట్టుక మౌళిం
బుట్టిన క్రియ ధీధితులు నభో భాగంబున్
ముట్టి వెలుంగఁగ నింద్రుని
పట్టి కిరీటంబు వొలిచెఁ బ్రస్ఫురితంబై"
(విరాట పర్వము– 4 167వ పద్యము)

ఇట్టి చోట్ల ద్విత్వ 'ట' కార పాఠుష్యము ధ్వనించినట్లు అన్నమయ్యలో ధ్వనించదు. కనుక కవి ద్విత్వ ప్రాసము వాడినను కాఠిన్యముండదు. ఇతనిలో ఎక్కువగా 'సుకర' బిందు యతి ప్రాసలే కన్పించును. అవి శృంగార భావలాలిత్యమునకు పోషకాలు కనుక.

ఉదా.

"సంపదగ లాపెఁ గూడి సరసములాడుచు
కంపులే పూసేవు కానియ్యరా
వెంపర లాడుచు నీ వెంట నొకతె లాఁగా
కంపించకు వేంకటేశ కానియ్యరా (12–51–3)

"బంగారు మెఱుఁగు చాయ పడఁతినొకతెగూడి
కంగనాడేవు నాతో కానియ్యరా
అంగన నొకతె వెనక మర దాఁచుకొని చొ
క్కంగఁ జేసి ముద్దాడేవు కానియ్యరా (12–51–2)

దుర్లభాక్షరమునే దుష్కర ప్రాసయందురు. సంభాషణలో కష్ట మయిన అక్షరమునే దుష్కరము అందురు. ఇవి చాలా అరుదుగా గలవు ఈ సంపుటమునందు. ఇట్టి ప్రాసవిన్యాసము 'మధుర పద కవిత' లందుండదు. అన్నమయ్యలో ద్విత్వాక్షర ప్రాసమాత్రము ఉన్నది.

ఉదా.

"దుష్కృత గిరి వజ్రాయుధ
పుష్కర సదనాధి నాథ బుధమత ధవరో
చిష్కేశా హర యనన్
దుష్కరమని దీనిఁ బల్కుదురు ప్రాసజ్ఞల్"
(అ. క. ము 3–383)

అనగా స్థానకరణ ప్రయత్నాదుల యందు విషమములయిన వర్ణములు సంయోగములు విసర్గ పూర్వములు "దుష్కర ప్రాసాక్షరములు" అని భావము. మరియు భాషయందు కొలదిగా దొరకనివి, సంభాషణముల దుఃఖకరములయినవి. ఉదా. ఙ్ఘ, ఙ్క్ష, గ్మ, ధ్మ, ష్మ ష మొదలగునవి.

ఇట్టి ప్రాస విన్యాసము మధుర పద కవిత లందుండదు. అన్నమయ్య కీర్తనలలో ద్వితాక్షర ప్రాస మాత్రమున్నది.

ఉదా. కట్టినది అంచుల తొగరుఁ జీర సందిఁ
బెట్టినది మొలవంక పెద్ద గాజు
మెట్టిన కంచుమట్టెల మించుమోఁత చేతఁ
బట్టినది చల్లచాడె పట్టకురా నన్నును (12–103–1)

కొమ్మలాల మరుకోట కొమ్మలాల వో
యమ్మలాల తొలరె నా యక్కలాల
తమ్మిరేకుఁ గన్నుల యాతనిఁ బాసి నే
నుమ్మల సొమ్మల చేత నుండలేనిఁకను (12–99-1)

గుజ్జు రూపము ధరించెఁ గొన్నాళ్ళు
గుజ్జనగూళ్ళారగించెఁ గొన్నాళ్ళు
గుజ్జుబాలకిఁ దగిలెఁ గొన్నాళ్ళు తా
బొజ్జనె లోకము నించె పొందుగఁ గొన్నాళ్ళు (12–94–2)

ద్విప్రాసము:— ద్వి, త్రి, చతుష్ ప్రాసములందు గూడ ప్రాసము నందువలె వ్యంజనమునకే ప్రాధాన్యము, స్వర సామ్యము గూడా ఉండవచ్చును. మఱి ద్విప్రాసంబనిన రెండక్షరములు ప్రాసంబిడి చెప్పసది అని రేచన లక్షణము చెప్పెను. అనగా పద్యమునందలి నాలుగు పాదములందు ఆ లక్షణము ఉండవలెను. కాని రెండు పాదము లందును మూడు పాదము లందున్నను సౌంధర్యమును సిద్ధించును.

కావున ద్విప్రాసము సౌంధర్య హేతువే!

ఉదా. "అజరామర పదకర పవ
భజనా! సంసార జలధి పారీణస్తో
త్వజనా! స్వమూర్తి వైదిక
యజనా! పాశ్చాత్యనాడి కార్థ్రవ్యజనా!
(భారతము–అశ్వ IV–287)

ఇందు ద్విప్రాసము మూడు పాదములందే యున్నది. అయినను పద్యము శ్రావ్యతరముగా నున్నది. అన్నమాచార్య కీర్తనములందు 'ద్వి' ప్రాసము నాలుగు పాదములందుఁ కన్పించక పాద భేదములతో కన్పించును. అనగా 1, 2, 3, పాదములందు, 2, 3 పాదములందు 1, 2 పాదములందు, 1, 3 పాదములందు, 1, 4పాదములందు, 2–3, 2–4 పాదములందు ద్విప్రాసము కన్పించును.

1, 2, 3 పాదములకు ఉదాహరణము.

"బంగారు వెట్టే వేలే పడఁతి నీ మేయినిండా
బంగారు నీ తనుకాంతి ప్రతివచ్చీనా
ఉంగరాలేఁటికినే వొడికపు వేళ్ళ
వెంగలి మణులు నీ వేలిగోరఁ బోలునా (12–2)

అట్టివే ఈ క్రిందివి కూడ

242 – 1వ చరణము, 306–2, 292–2, 294–1 మొదలగునవి

1–2 పాదములలో ద్విప్రాసము

ఇంత మమ్మిట్లానెలయించకురా నీఁ
(1) పంతములన్నియుఁ బారఁ బట్టింతునోరి (12–10) పల్లవి
(2) "ఎవ్వరు గలరీతనికిఁక సేవిటికిని వెరపకు మన
నెవ్వరు గలరాత్మరక్ష యేప్రొద్దునుఁ జేయును 12–239 (పల్లవి)

(3) అద్దము సూచేవేలే అప్పటిప్పటికిని
అద్దము నీ మోము కంటె నపురూపము (12-2- 1వ చరణము)

అట్టివే ఈ క్రింది సంఖ్యలో గలవి

255 పల్లవి, 12–4–3 వ చరణము, 103–3, 133–3, 137–1 139–3, 142–1, 142–2, 154–1, 162–3, 177–2, 201–1, 206–2, 207 2 212–2, 216 Pallavi 218–3, 244 Pallavi, 267–2, 271–1, 310–1, 350 Pallavi 1–2–3 Charanamulu, 354–1–2 357–1–2 Stanza, 362–3, 366–3, 372–1 etc.

1–3 పాదములందు ద్విప్రాసము.

భారపు నీ గుబ్బల సంపద చూపలసి
వోరగా నొరగు మీఁద నొరగేవు
తోరపు నీ కన్నుల మేతుతే చూపవలసి
సారెకు చూపులఁ బగడాటే వాతనిని (12–248–1)

అట్టివే ఈ చరణము 296–2

1–4 పావములందు ద్విప్రాసము

అపుర బాలకిసునరాయఁడ నీవు సంటిపాలు
నపులంటా నెత్తురెల్ల సప్పరించఁగా
కవకవ నవ్వి నవ్వి కన్నులు దేలగిలఁగ
సవరన్ని యాటదెల్ల సప్పసారై పొవును (12-15-1 చరణము)

అట్టివే ఈ చరణములు 18–1, 256 1, 260–1, 359–3 మొదలగునవి.

2–3 పాదములందు ద్విప్రాసము.

వేసాల వేంకటగిరివిభుఁడా నేఁడోరి నీ
నేసిన మన్ననలిట్టె చిత్తగించరా
వాసన కస్తూరిమేని వన్నెకాఁడ నీ
యాసల మేకుతే దక్కెనద్దిరా వోరి (12–11–3 చరణము)

అట్టివే ఈ చరణములుకూడా

12—155 2, 3, 178—3, 180—2, 181—1, 231—1, 235—1, 277—1,278—2, 3, 306—1, 309—2, 337—1 382—1 మొదలగునవి.

2—4 పాదములందు

నాఁతిరో చూడవే నవ్వుచు మీలకు
నీఁతలు గరిపీనిదె వీఁడు
కాఁతాళంబునఁ గనలెడి నాపై
చేఁతలు సేసీఁ జెలఁగుచుఁ దాను (12—124—2వ చరణము)

అట్టివే ఈ చరణములు

126—1, 137—2, 185—1, 196—2, 199—2, 226—3, 278—1, 279—2, 296—1, 358—3 మొదలగునవి.

3—4 పాదములందు

గొంచెత యెవ్వతోకాని కొదలేని తమకి తా
నంటఁగాక నిన్నుఁగూడె నదిరి పాటునను
వెంటనే తెచ్చితివోరి వెతగెంపునీరు కోక
నంటినది నీవు మమ్ము నంటక తొలఁగరా
(12—249వ చరణము)

అట్టివే ఈ చరణములు

153—8, 159—1, 171—1, 173—1, 177—1, 183—1, 219—2, 285—1, 306—3, 329—2, 331—1, 368—2 మొదలగునవి.

## త్రిప్రాసము

లక్షణము:— ప్రాసాక్షరములతో కలసి రెండక్షరము లుండుట. అనగా మూడక్షరములు పద్యపాదములందావృత మగుట. ఇందు వ్యంజనము ప్రధానము. స్వరదోషమున్నను నష్టములేదు.

త్రిప్రాసము నాలుగు పాదములందు కన్పించును. మరియు భేదములు గలవు.

నాలుగు పాదములందు త్రిప్రాసము గలదు ఈ క్రింది చరణమున

ఒక మారు సంసారమెల్లఁ బొమ్మని తలఁచు
ఒక మారు విధిసేఁతలూహించి పొగడు
ఒకమారు తనుఁజూచి వూరకే తలవూఁచు
నొకమారు హర్షమున నొంది మేమఱచు (12–70–1)

కట్టినది అంచులతొగరుఁ జీర సంధిఁ
బెట్టినది మొలవంక పెద్దగాజు
మెట్టినది కంచుమట్టెల మించుమోఁత చేత
బట్టినది చల్లవాడె పట్టకురా నన్నును (12–103–1)

భేదములు. -

ఏపున నెక్కడికైనా నేగేవు దాఁగేవు నీ
కోపాన నాతోనైనా మేకులు సేసేవు
వైపున నీ వెందుండై నావచ్చుననే నంతలో
నోపిక నపుడునీ కూడిగాలు సేతునా

నీడలేని మాఁకు నిక్కపుటెండల
తాడులేని కట్టుఁదగులున
గోడలేని పెద్దకోరిక చిత్తారు
వాడుచు లోలోనె వ్రాసీఁ దరుణి (12–204–2)

అట్టిదే ఈ చరణము కూడా 12–257–3

1, 2 పాదములందు

ఇదిగాక సౌభాగ్య మిదిగాక తపము మఱి
యిదిగాక వైభవంబిఁక నొకటి కలదా (12–17 పల్లవి)

నిన్నుఁ జూచి నొకమారు నిలువెల్లఁ బులకించు
తన్నుఁ జూచి వొకమారు తలపోసి నగును
కన్ను దెరచి నినుజూచి కడు సిగ్గుపడి నిలిచి
యిన్నియునుఁ దలపోసి యింతలో మఱచు (12–70–2)

ఈ క్రింది చరణములు అట్టివే

**230 – పల్లవి 260 – పల్లవి 284 – పల్లవి మొదలగునవి.**

**99–1, 103–2, 184–2,3, 185–3, 193–2, 197–2, 297–1, 301–1,3 322–1,3, 367–3** మొదలగునవి.

**3–4** పాదములందు

అలయు సొలయు నతివ లోలోనే
చెలిపై నొరగు చెక్కు నొక్కు
పులకించు నించు వోఁతి చెమట
చిలికించు గోరఁ జిత్తగించు (12-20-1)

అట్టివే ఈ కీర్తనములు కూడా **97–1, 19 1–3** మొదలగునవి.

**2, 3** పాదములందు

భీతితో నీ వాడేటి తబ్బిబ్బు మాటలేదవిరా
రాతిరేడ నుండితి వెరవక చెప్పరా
యేతరీఁడ తిరువేంకటేశ నన్ను నేలితివి
యేతులతో వలపించ నెంత కలికివిరా (12–222–3)

అట్టివే ఈ చరణములు కూడా **257–1, 370–2** మొదలగునవి

**2, 4** పాదములందు

పేయలఁ బిలుచుకూఁత పిల్లఁగోవి బలుమోఁత
సేయరాని గొల్లెతల సిగ్గులచేఁత
అయొడలఁ దలపోఁత యమున లోపలి ఘాఁత
వేయరాని మోపులాయ విట్ఠలరాయ (12–96–2)

ఉ చరణములు అట్టివే. 226–3, 240–1, 275–1 మొదలగునవి.

1, 4 పాదములందు

కప్పురమే యంపేవు కటకటా అందుతోనే
అప్పుడైనా నిమ్మపండు నంపవైతివి
కప్పుర గంధికి నీ కరుణ లేకుండుటే
కప్పురము నిమ్మ పండుఁ గాదా నీ యలుక
పాదముల దాటించు పసిఁడి మట్టెల మోఁత
వేదముల మీరినట్లు వెదచల్లీనే (12–334–3)

అట్టిదే ఈ చరణము 275–1 మొదలగునవి.

1–3 పాదములందు

ఆఁపరాని తమకాన నాసచేసేఁ గాక యింత
మాఁపు దాఁకా నీ తోడి మాటలేలరా
దాఁపరాని మదనముద్రలు మేసనవె నీకు
సేఁపుచు భ్రమలఁ బెట్టి యెవ్వతె నేసినవో (12–29–1)

అట్టిదే ఈ చరణము 323–2 మొదలగునవి.

చతుష్ప్రాసము

పాద చతుష్టయమున ప్రాసాక్షరము మొదలు మూడేసి అక్షరములు ఉండుట. వ్యంజన ప్రాధాన్యము, స్వర దోషమున్నను నష్టము లేదు.

నీలమేఘము చాయని మేనుగాని పెద్ద
నీలమేఘమే పోనెలఁత కొప్పు
జాలి చొరలించేవు సతివి నీవు నీ
తాలి కట్టె లెదురా తరుణికి నిపుడు

పై చరణమున 1-2 పాదములందు చతుష్ప్రాస లక్షణము గలదు.

## పంచప్రాసము

రేచన, సుకర, దుష్కర ద్వి త్రి ప్రాసము అనుప్రాసము అంత్య ప్రాసము అని ప్రాస భేదములు జెప్పెను. 'అప్పకవి' పై వాటితోబాటు చతుష్ప్రాసమును జేర్చి సప్త ప్రాసములుగా చెప్పెను. కాని అన్నమాచార్యులుపై వాటితోబాటు పంచ, షట్ప్రాసములను తన కీర్తనములందు ప్రయోగించినాడు.

బయలీఁదించేవే గొల్లపడుచా — నీవె
బయలీఁదించేవు లోపలనే కన్నులను (12–197) పల్లవి

ఇది ఏక శబ్దావృత్తి చేత సంఘటితమైనది.

కోవిల పలుకుదాడి కోపగించి వెంటరాఁగా
ఁ తావుల చిగురుమోయి దాఁగినట్టు
మోవి సూది వాటులై మొనసి కానవచ్చిని
మావుల చిగురులోని మాణికాల పిల్లలు (12–231–2)

అట్టిదే ఈ చరణము 12–362–2 వ చరణమున 1, 2 పాదములు.

## షట్ప్రాసము

ప్రాస మొదలు 'ఐదు' అక్షరములు గలది.

లంజకాఁడ వౌదువురా
లంజకాఁడవౌదువు నీ లాగులెల్లఁ గానవచ్చె
ముంజేతఁ బెట్టిన సొమ్ములకద్దమేలరా (12–84) పల్లవి

మెచ్చె నొక రాగంబు మీఁద మీఁద కడు
నిచ్చె నొక రాగంబు యింతులకునెల్ల పల్లవి

చేసెనొకరాగంబు చెలియెదుటఁ గన్నులనె
మూసెనొకరాగంబు ముదిత మతినె
పూసెనొక రాగంబు పాలిఁతిపులకలమేన
వ్రాసె నొక రాగంబు వనిఁత నిసుఁబాసి (363–1

అట్టివే ఈ చరణ సంఖ్యలు

**12–334** పల్లవి **363–2–1, 363–3–1 2, 3** పాదములు మొదలగునవి.

యతి ప్రాసల ప్రయోగము;–

యతి, ప్రాస, వాక్య గతముగ యత్యాక్షరము ప్రాసాక్షరము రెంటిని కలిపి యతి స్థానము పాదమధ్యమున ప్రయోగించుట, దీని చేత వాక్యమున 'నాదమాధుర్యము సుసంగత మగును'

అన్నమయ్య కీర్తనలలో యతి ప్రాసల సమన్వయ విన్యాసము గలదు.

"తలకొన్న యతనిపై తలఁపే పరమంటా" (12–6) పల్లవి
"ఏటికి విచ్చేసితివో యెట్టుబెలసు మాతో" (12–7) పల్లవి
"దేవులమ్మ విలిచీని దేవుని రమ్మనరే" (12–0–1 పద్యము)
"కన్నుల మొక్కీఁ గానుకలంపీ (12–100–1)
నెన్నటికెన్నఁడిదే మితఁడు"
"నలవాటు లేక నే నలుగుచుండుదురాల్లె (12–21–1 పద్యము)
"చంద మపుడొకలాగు చందమవునటరా" (12–21–2)

ఈ విధముగా అన్నమాచార్య యతిప్రాసలు రెంటిని ప్రయోగించినాడు.

ఈ క్రింది సంఖ్యలలో యతి ప్రాసానుగుణములు కన్పించును.

| | | | |
|---|---|---|---|
| **12–20–2** | వ చరణము | 3 | పాదము |
| **12–20–** | " | 4 | పాదము |
| **12– 3** | వ చరణము | 3 | పాదము |
| **12–21–1** | వ చరణము | 2 | పాదము |
| **12– 2** | " | 4 | " |
| **12– 3** | " | 2 | " |
| **12–24** | పల్లవి | | |

| | | | |
|---|---|---|---|
| 12–25–1 | చరణము | 2 | పాదము |
| 12– 2 | ,, | 3 | ,, |
| 12–27–2 | ,, | 1 | ,, |
| 12– 3 | ,, | 2 | ,, |
| 12–28–1 | ,, | 2 | ,, |
| 12–29–2 | ,, | 4 | ,, |
| 12–30 | పల్లవి | 2 | |

ముగింపు:– ఈ ప్రయత్నమంతయు అన్నమయ్య రచనలోని వాగ్రస నిరూపణార్థమే. పదకవితా మాధుర్యమే మార్గమున సంఘటితమయినదో చూచుటకే ఈ వివరణము వ్రాయబడినది. వస్తురసము శృంగార రసము. ఇది అర్థము. పైది వాక్కు. ఈ వాగ్వస్తు రసము శృంగారము. శబ్ద అర్థ గత మాధుర్యమే శృంగారమని 'దండి' అభిప్రాయము కాక సర్వాలంకారికులును శృంగారము మాధుర్య గుణ ప్రతిష్ఠిత మనియే భావించిరి. ఆ వస్తు రసము వేరే అధ్యాయమున ప్రస్తావిత మగును.

—

## సంస్కృతాలంకారికుల దృష్టి:— శబ్దాలంకారములు

**కావ్యమనగా శబ్దార్థ సాహిత్యము**

"శబ్దార్థౌ సహితౌ కావ్యం" (కావ్యాలంకారము 1–16)

అని భామహుని మతము. కావ్యమున అర్థమెంత ప్రధానమో దానిని వ్యక్తీకరించు శబ్దము నంతే శబ్ద మర్థమునకు ద్వారము, శబ్ద ద్వారమున పాఠకుడర్థమును సమీపించుచున్నాడు. లేక కవి హృదయమైన రస భావములు శబ్దముద్వారా అభివ్యక్తము లగుచున్నవి. కనుక శబ్దము అర్థమంత ప్రధానము.

ఇదే కాళిదాసన్నది శబ్దార్థములు ఉమాశివులు అని కనుక శబ్దము రూపము. అర్థము హృదయము. మనస్సు ఈ దృష్టితో శబ్దాలంకారములు శబ్దము నలంకరించునవిగా అలంకారికులు భావించిరి.

భరతుడు యమకాలంకార భేదములను పదింటిని చూపెను. భామహుడు ఆ యమకముతో బాటు క్రొత్తగా అనుప్రాసాలంకారము జేర్చెను. అది అనేక భేదములు పొంది ఎనిమిది (8) శబ్దాలంకారములైనవి. అయినను ప్రధానముగా ఈ క్రింది విధముగా ఐదు (5) అలంకారములు అనుప్రాసాభేదములుగా ఆమోదము పొందినవి.

(1) వృత్త్యానుప్రాసము or శ్రుత్యానుప్రాసము
(2) ఛేకాను ప్రాసము
(3) లాటాను ప్రాసము
(4) అంత్యాను ప్రాసము
(5) యమకము మొదలగునవి.

'మధురమ్ రసవద్ వాచి వస్తున్యపిరసస్థితిః' అని దండి వివరించెను. అనగా మాధుర్యము రసవత్తరము. అది వాక్కు నందు వస్తువు నందుండును. కావున అనుప్రాస రసావహముకాగా అది వాగ్రసమని అభిప్రాయము.

"మధురం రసవత్ వాచి"
వస్తున్యపి రస స్థితిః
యేన మాద్యంతి ధీమంతః
మధుసేవ మధువ్రతాః (కావ్యాదర్పనము దండి 1—51)

అని దండి వివరించెను.

అనగా మాధుర్యము రసవత్తరము. అది వాక్కు వస్తువులో నుండును. కావున వాక్కున నన్రుప్రాస రసావహకాగా అదే వాగ్రసమని అభిప్రాయము అనుప్రాసమనగా వర్ణావృత్తి అది పాదములందు పదములందుంత వచ్చును. కావున అనుప్రాసము మాధుర్య లక్షణము అని తెలిపెను.

విశ్వనాథుడుః అభిప్రాయమున 'స్వరము వేరయినను శబ్దము సమముగా నుండుట అనుప్రాసమని' ఆంధ్రసాహిత్య దర్పణమున తెలిపెను. (చూ. సా. ద. 10—2)

ముమ్మటుడుః "వర్ణసామ్యమను ప్రాసః ఛేకః వృత్తిగతో ద్విధా" అనియు " స్వరవైసాదృశ్యేపి వ్యంజన సదృశత్వం వర్ణసామ్యం రసాద్యనుగతః ప్రకృష్టోన్యాసః అనుప్రాసః" అని తెలిపెను. అనగా ఎచ్చట సహృదయంగమముగా వర్ణవిన్యాసముండునో అచట అనుప్రాసాలంకార ముండునని భావింపదగును.

జయకీర్తి క్రీ. శ. 11వ శతాబ్దము వాడు. ఇతడు తన ఛందోను శాసనమున ప్రతిపాదము నందును వచ్చు పాద ద్వితీయ వర్ణనము అను ప్రాస అని ప్రాస లక్షణములను విశదముగా తెలిపెను. సంస్కృతాలంకారికులు అనుప్రాసమునకు వ్యంజనసామ్యమే ముఖ్యమనియు స్వర సామ్యము లేకున్నను దోషములేదని వారి అభిప్రాయము.

ఆంధ్రులదృష్టి:— 'అప్పకవి తన అప్పకవీయము' న
"ప్రాసములకెల్లఁ దుల్యాక్షరంబులైనఁ
జాలుఁ స్వరభేదమైన దోషంబులేదు"

(అప్పకవీయము3—289)

అని వివరించిరి. అనగా అనుప్రాసమునకు వ్యంజనసామ్యము ముఖ్యమని సంస్కృతాలంకారికుల దృష్టి. 'అప్పకవి' అభిమతమున అక్షర మనగా వ్యంజనమని తెలియుచున్నది. ఈ అనుప్రాసము పద్యము నందు 'గేయ' లక్షణము నాపాదించును.

శబ్దానుప్రాసము ఛందోనుప్రాసము

ఛందస్సంబంధి అనుప్రాసము:— రేచన తన సంజ్ఞాధికారము చెప్పిన లక్షణమిది.

"మఱి యనుప్రాసంబన్నది ప్రాసాక్షరంబు పెక్కెడల నిడి చెప్పనది" (సంజ్ఞాధికారము) అనగా ప్రాసమునందే అక్షరముండునో ఆ యక్షరమునే పద్యమున పెక్కెడల నిడి జెప్పినచో అనుప్రాసాలంకార మేర్పడును. ఇది కేవలము చ్ఛందస్సంబంధా లంకారము.

శబ్దాలంకారమైన అనుప్రాసము:— ఏదో ఒక అక్షరమును పద్యమున పెక్కెడల నిడి చెప్పినచో నేర్పడు అనుప్రాసము శబ్దాలంకారము. అట్టిది గద్యమున ఇతరములందుండ వచ్చును.

అంత్యానుప్రాసము:— దీనిని గూర్చి 'సాహిత్య దర్పణమున' చెప్పినది. పద పాదాంతాక్షరలు స్వర – వ్యంజన సాదృశములు కలిగి ప్రయోగింపబడుట.

వృత్త్యనుప్రాసము:—

"ఒక్క వర్ణంబు కడతాఁక నుద్ధరింపఁ
బరగు జృంభణ వృత్త్యను ప్రాసమయ్యె"
(కావ్యాలంకార సంగ్రహము 75)

అని అలంకార సర్వస్వమున చెప్పబడినది. అనగా ఒక్క వర్ణమునే చివరిదాక ఉండును. అనగా అనేక పర్యాయములు ఆ వృత్తి చేసినచో వృత్త్యనుప్రాసమగును.

ప్రతాపరుద్రీయము నందు

"ఏక ద్వి ప్రభృతీ నాంతు వ్యంజనానాం యథాభవేతే
పునరుక్తి రసానామ వృత్త్యనుప్రాసంఇష్యతే"

అనగా ఒకటి రెండు మూడు నాలుగు మొదలయిన వ్యంజనములను అనేకమార్లు ఆ వృత్తి సేయుట వృత్త్యనుప్రాసము అని భావము. కావున ఒక హల్లుగాని అనేకమగు హల్లులు పలుమార్లు ఆ వృత్తి చెందిన వృత్త్యనుప్రాసమగును. ఇట్టివి 'అన్నమాచార్యుల' శృంగార సంకీర్తనములలో నిలిచి వర్ణ సౌందర్యమును పెంచుచున్నది.

'వృత్తి' యనగా రసవ్యాపారము. తదుచిత వర్ణముల కూర్పు వృత్త్యనుప్రాస.

ఉదా. "అలరులు గురియఁగ నాడెనదే
అలకలఁ గులుకుల నలమేల్ మంగ" పల్లవి
మట్టపు మలుపుల మట్టెల కెలపుల
తట్టెడి నడపుల దాఁటెనదే
పెట్టిన వజ్రపు పెండెపు తళుకులు
అట్టిట్టు చిమ్ముచు నలమేల్ మంగ (12–24–2)

ఇందు నాయిక 'అలమేల్ మంగ' యొక్క నాట్యము వ్యక్తమగుచున్నది. అది వృత్త్యనుప్రాసచే పోషింపబడుట గమనించ దగినది.'ల' కారావృత్తి గలదు. పై ఉదాహరణములో.

"చిందుల పాటల శిరి పాలయూటల
అందెల మోఁతల నాడెనదే
కందువ తిరువేంకటపతి మెచ్చఁగ
అందపు తిరుపుల నలమేల్ మంగ (12–24–1)

ఇందును 'ల' కారావృతిచే వృత్త్యనుప్రాసమగుచున్నది.

అలు, కల, గులు, కల, నల, మేల్, మంగ అను పాదములందు 'ల' కార ప్రయోగముచే నాయిక నాట్యాభినయము కన్నుల ముందు కన్పించుచున్నట్లున్నది. ఆమె కాలియందలి గజ్జెల రవములు ఆమె యొక్క నడక అతి రమణీయముగా చిత్రించబడినది. ఇచ్చట అన్నమాచార్యులు అక్షర రమ్యత సాధించెను.

"కన్నుల కాంక్ష లనెడి కళవళములు దీరె" (12–25–3)

'క' కారావృత్తిచే నాయిక యొక్క విరహబాధ వ్యక్తమగుచున్నది. నాయిక మన్మథ స్థితి ధ్వనించుచున్నది. 'క' కారావృత్తిచే.

"కయ్యపు గౌగిటఁ గలికి రచనలను
నెయ్యపు బులకల నికిళ్ళో
ముయ్యని మోహపు ముచ్చట మురిపెపు
తొయ్యలి పాదపుఁ దొక్కుళ్ళు

ఇది 'మ' కారావృత్తి గలదు.

ఛేకానుప్రాసము:—

"ఛేకో వ్యంజన సంఘస్య శకృత్యామ్యమనే కథా" అని సాహిత్య దర్పణకారుడు తెల్పెను. అనగా స్వరూపము తోడను, క్రమముగాను వ్యంజన సముదాయము ఒక్కసారి మాత్రమే ఆవృత్తి చేయుట అని భావము.

"సంఖ్యా నియమా ఛే కామప్రాస":

అని అలంకార సర్వస్వము తెలుపుచున్నది.

"ఛదేదవ్యవ ధాసేన ద్వయోర్వ్యంజన యుగ్మయో రావృత్తిః" అని ప్రతాపరుద్రీయమున గలదు.

ఒకటిగాని, వ్యంజనములకు సదృశమై యనేకములను వ్యంజనములకు దగ్గఱగా ఒకసారి అనువర్తించునపుడు ఛేకానుప్రాసము అందురు. అని సాహిత్య సౌందర్యదర్పనములో చెప్పబడినది.

(చూ. సా .సా. పుట 394)

ఛేకుడనగా విదగ్దుడు. విధగ్దులగువారు వ్యవహరించు తీరు అనుప్రాసము. ఛేకానుప్రాసము. ఛేకానుప్రాసమనగా అవ్యవధానముగా రెండు, రెండక్షరములు నౌతపుట, ఇచట రెండక్షరములనిన రెండు వ్యంజనములని అర్థము. పద్యమున రెండేసి హల్లుల జంటను అనేకమార్లు ఆవృతి యగుట ఛేకానుప్రాసము అందురు. ఈ రెండేసి హల్లుల జంటలో అచ్చుల సాదృశ్య నియమము లేదు. ఇదియును అనుషంగికము. కావున భిన్న అలంకారికుల అభిప్రాయము ఇట్లున్నది. రెండేసి హల్లుల జతలు పద్యమున అనేకమార్లు ప్రయోగించిన అది ఛేకానుప్రాసమగును.

"ఇంచు కంత నేరసువ్వా నేఁచిన రెప్పలవెంట
నించి నించి కన్నులతో నీళ్ళుగారీని
యెంచరాని నీ కన్నులెదుట నాఁడుండగాను
యెంచిన నిదుర నీకు నేల వచ్చనే"

ఇందు నించి నించి అక్షరావృత్తిచే ఛేకానుప్రాస (12-34-1) అయినది.

"అడబాలసతి బోనమారగించు మటంచు
బడిబడిని కడు విన్నపము సేయుగా" (12-23-1)

బడి-బడి అని రెండుమార్లు అవృత మైనది.

"మీలో మీలో మేలే పెంచిన
తాలిమి కూటమిఁ దలఁచినను" (12-30 పల్లవి)

ACC NO. 31100

లాటాను ప్రాసము:-

30.200

"శబ్దార్థయోః పౌనరుక్త్యం యత్ర తాత్పర్య భేదవత్
సకావ్య తాత్పర్య విదాం లాటానుప్రాస ఇష్యతే"
(సరసభూపాలీయము- 4 అధ్యాయము)

అనగా శబ్దార్థము యొక్క పౌనర్యుక్తమున్నను తాత్పర్య భేదమున్నచో నదీ లాటానుప్రాసము అని భావము.

783.029145
RAM

"తలఁపఁ బునరుక్తి యయ్యుఁ దాత్పర్య భేద
మెనయు నియమంబు లాటమౌ"

V-12

(కావ్యాలంకార సంగ్రహము పుట 550)

లాటాను ప్రాసము 'లాట' దేశ జనుల కిష్టమగుటచేత 'లాటాను' ప్రాస మందురు. కావున శబ్దార్థములు సమాన మయిన తాత్పర్యమునందు మాత్రము పూర్వపదముకన్న ఉత్తర పద భావము భిన్నముగలది.

"ఘనత నృసింహుఁ జూడఁ గల కన్నులు కన్నులు వా
జనువునసేపు సూపఁగల చన్నులు చన్నులు"
(కావ్యాలంకారము-)

కన్నులు, కన్నులు, చన్నులు, చన్నులు శబ్దార్థములు సమానము. కావునరుక్తిచే తాత్పర్యము భిన్నము. ఎట్లనగా నృసింహుని చూడగల కన్నులు, శ్రేష్ఠమైన కన్నులు చన్నులు శ్రేష్ఠములైన చన్నులు. ఈ విధముగా తాత్పర్యముచే పూర్వపదముకన్న ఉత్తర పదము భిన్నము. కావున ఇది లాటానుప్రాసమగును.

"చెప్పకు చెప్పకు నాకు సిగ్గయ్యానిక నేల
నొప్పి సేసె నాతఁడింత నొచ్చితి నేను" (12–33–2)

ఇందు చెప్పకు, చెప్పకు శబ్దార్థములు సమానము. కాని పునురుక్తి ఉన్నది. పూర్వపదము కన్న ఉత్తర పదము భిన్నము. తాత్పర్య భేదము గలదు. మొదటి మాటకన్న రెండవ మాట 'చెప్పకు' అన్నదా నికి 'విసుగు' అని అర్థము చెప్పకొన్నచో లాటాను ప్రాసమగును.

అట్టిదే ఈ క్రింది కీర్తనము.

"చాలుఁ జాలు వేల నాఁడే చవిగొన్న కూరలకు
మేలుఁ గీడుఁ గొనియాడ మీఁద మీఁదను
జాలిఁ బెట్టి వేంకటేశ్వరుఁడు నన్నిదె రతి
నోలలాడించెను చూడరో పొందులు" (12–33–3)

'చాలు' మొదటి చోట కంటె రెండవచోట 'చాలు' అయన తోడి పొందు నకు 'నాయిక' విసుగెత్తినదని తాత్పర్యము. 'భరింపరాని' లక్షణము నర్థము చెప్పకోవచ్చును.

అనుప్రాసము:— రెండు రకములు ఛందస్సంబంధి అనుప్రాసము

"పాదాక్షర మాత్రా నియ
మోదిత పిండోథ పాదవత్ పర్యంస్యాత్
పాద ద్వితీయ వర్ణః
పాదం పాదం యదీతిసో అనుప్రాసః"
(ఛందోనుశాసనము 1—125)

శబ్దాలంకారానుప్రాసము.

ఛందస్సంబంధి అనుప్రాసము:— అనగా ప్రాసాక్షరము నందేక్షరముండునో, ఆ యక్షరము పద్యమున పెక్కెడలనిడి చెప్పినచో ఛందస్సంబంధి అనుప్రాసము అందురు

ఉదా. "అమ్మ, విలువఁగనుంపె నాతని రమ్మనరే
దిమ్మరియై వీధులవెంట దిరిగీవని
కమ్మరగమ్మర నేలకలహ మిద్దరితో
దుమ్ములుగాఁ గస్తూరి మేను ధూళిచెమేషులు
(12—8—1)

ఇందు 'మ్మ' కార ప్రయోగము ఛందస్సంబంధిగా గలదు.

ఉదా. "అదిగదె వసంతంబులాడెఁ గూడి
కదలఁగనుఁగవల చక్కని సతులతో
వెదకి పై కుంకుమలు వేసి రాసి
పుదుటుచనుదోయిపై నొత్తిగి వొడిగి

ఇందుప్రాస సహితము 'ద' కార ప్రయోగము గలదు.

శబ్దాలంకారానుప్రాసము:—

(1) ఏదో ఒక అక్షరము పద్యమున పెక్కెడల నిడి చెప్పినచో నది శబ్దాలంకారానుప్రాసమగును.

"ఒద్దికగా కక్కడనే వుంటేఁ దానుండుఁ గాక
ముద్దుమోము వంచి నీకు మొక్కనేఁటికే
చద్దికి వేఁడికి మంచి చక్కనిసతుల మోవి
పొద్దు వొద్దుకొరగించే భోగి యాఁతడు (12—5—1)

ఇందు 'క' కారావృతి గలదు. వ్యంజన సామ్యము గలదు.

"తలకొన్న యతనిపై తలఁపే పరమంటా
చెలియ చెక్కిటనున్న చెయి దియ్యదు
వలనైన యతఁడు దేవతలకొడయఁడంటా
కలికి రేయిఁబగలు కనుమూయ్యదిప్పుడు

---

(1) ఛందః శిల్పము— పుట 187

ఇందు 'త' కార వృత్తి గలదు. కావున శబ్దాలంకారానుప్రాస మగును.

(1) అంత్యప్రాసము:—

పదము అంతమున ఒకే మాదిరిగా అక్షరములుండుగ అంత్య ప్రాసమందురు. ఇది శబ్దాలంకార లక్షణము. 'అప్పకవి' అభిప్రాయము ప్రకారము పదాంతమున సదృశవర్ణావృత్తి గలది.

"బండి దొక్కఁ బాముసెక్కఁ బనులెల్లఁ దక్క
అండఁ జిక్కఁ గోపికలందరికి మొక్క" (12-48)

చాలా సులువైన రీతిలో; పామరుని సైతము అర్థమగు రీతిలో ఇందు రచన సాగినది. బాలకృష్ణుని క్రీడలు అగు రాక్షససంహారము— కాళియ మర్ధనము, గోపికల అండనిలుచుట మొదలగునవి అంత్యప్రాస రచనలో చెప్పుట ఇది విశేషము.

"గదరఁ గస్తూరిమన్ను కమ్మని మైపూఁత
చెదరిన పట్టునార చీరపాఁత
పదిలమైన పండు ఫలము మామేఁత
ఇదివో నే మెవ్వరికి నేలయ్య రోఁత (12-150-1)

పాదాంతమున సదృశవర్ణా వృత్తి గలదు.

"అడవి లేఁత చిగురదివో చూపరపు
వెడ వెడ నగవే మావింత వొరపు
యెడయక తిరువేంకటేశ మాపై వేసపు
గొడవకూటమి నిన్నుఁ గూడిన మైమరపు

అంత్య ప్రాసము పై చరణములో నగలదు.

"కొండల తిమ్మనిఁ జూచి లోలో కుటిల కుడుప నేఁటికే
కొండుక వయసు వారికింత గుట్టున సడవ నేఁటికే
యెంతయు నీడయు నిపుడె కంటిమె మ్మెఁ దొరల నేఁటికే
కొండంతమేలు సేసిన వారిని కొఁతిమెలెన్న నేఁటికే (12-85-3)

---

(1) ఛందఃశిల్పము— పుట 187

అంత్య ప్రాసము గలదు పై చరణమున.

భేదములు:—

పాదఖండాంతగత అంత్యప్రాసము

లక్షణములు:—

"పాదలు రాఘవ దాస కదనజ మోల్లాస
కదియు నంత్య ప్రాస మిది సువాస"
(లక్షణసార సంగ్రహము 1—65)

చిత్రకవి పెద్దన అంత్యప్రాసము 'సీస' గీతాదుల యందుండ వచ్చు నని, బాదాంతములందే గాక పాదాంతములందే కాక పాదఖండాంత ములందు నుండవచ్చును. అని తెలియుచున్నది ఈ 12వ సంపుట మున పాదఖండాగత అంత్య ప్రాసము గలదు. పదమధ్యమైత్రి గలదు బాదాంతములందేగాక పాదమధ్యములందు ప్రాసగలదు.

మగువ కన్నుల మొక్కు మట్టెల పాదపు దొక్కు
నిగుడు వాతెరనొక్కు నీకె కాక
అగడునెరుల చిక్కు, అరచేతిపై నొక్కు
వగలగుక్కను మిక్కు వనెగా నాకు

తొయ్యలిం గూడినరట్టు తుదచెమటల మెట్టు
నెయ్యపు మాటల గుట్టు నీకె కాక
పయ్యెద జారినట్టు ఖాతంపు నొసలిపట్టు
కయ్యపుటలుక తిట్టు గలగెగా నాకు (12—27—1, 2)

అంత్యప్రాసముతో బాటు పాదఖండాతగతప్రాసము గలదు.

"మించుమట్టెల గిలుకు మెరఁగు గుబ్బల కులుకు
పంచుఁ జూపుల చిలుకు పసివాడఁ బలుకు
మంచుఁ జెమటల తళుకు మనసులోపలి యళుకు
అంచటధరపుబెళుకు అలమేఁటి జళుకు (12—302—1)

ఈ కీర్తనమంతయు పాదఖండాంతత అంత్య ప్రాసమే గలదు.

2వ భేదములు:— 1, 3 పాదములు సమానము

తెల్లని పులుగుపైఁ దిరుగ మరిగినట్టి
తెల్లని సతిపాలిదేవర తండ్రి
తెల్లని పరపుపైఁ దేలిపొరలఁ బెట్టు
తెల్లని కన్నుల తెలివైన వాడు

ఇందు 1—3 పాదములందు పాదఖండగత అంత్య ప్రాసము గలదు.

ఈ విధముగా అంత్యప్రాసభేదములు అనేకములుగా గలవు ఈ సంపుటము నందు. వానిని సంఖ్యారూపములో చూడవచ్చును.

| కీర్తనము | సంఖ్య | చరణము | పాదములు |
|---|---|---|---|
| 12 | 107 | 1,2,3 | 2,4 |
| ,, | 129 | 1 | 1,2 |
| | | 2 | 1,2,3 |
| | | 3 | 1,2 |
| ,, | 133 | 3 | 1,2 |
| ,, | 137 | 3 | 1,2 |
| ,, | 147 | 1 | 3,4 |
| ,, | 156 | 1 | 1,2 |
| ,, | 156 | 3 | 1,2 |
| ,, | 168 | 3 | 3,4 |
| ,, | 175 | 1,2,3 | 2,4 |
| ,, | 176 | 1 | 1,2 |
| ,, | 179 | Pallavi | |
| ,, | 182 | 1,2,3 | 2,4 |
| ,, | 185 | 1,2,3 | 2,4 |
| ,, | 189 | 1,2,3 | 2,4 |
| | 191 | 1,2,3 | 2,4 |
| ,, | 195 | 3 | 1,4 |
| ,, | 212 | 1 | 1,3 |
| ,, | | | 2,4 |
| ,, | 223 | 3 | 1,2,3 |
| ,, | 231 | 1,2,3 | 2,4 |
| ,, | 235 | 1,2 | 1,2,4 |
| ,, | 236 | 2 | 1,2,3 |
| ,, | 246 | 1 | 1,3,4 |
| ,, | 260 | 1,2,3 | 2,4 |

| | | | |
|---|---|---|---|
| 12 | 272 | 1 | 1,2,3,4 |
| „ | | 2 | 1,2,3,4 |
| „ | 274 | Pallavi | |
| „ | 276 | 1,14 | 2 |
| „ | 291 | 1 | 1,2,3,4 |
| | | 2 | 1,2,3,4 |
| | | 3 | 1,2,4 |
| 12 | 296 | 1,2,3 | 2,4,1 |
| „ | 302 | 1,2,3 | 1,2,3,4 |
| | | 2 | 1,3 |
| „ | 305 | 1,2 | 1,3 |
| „ | 306 | 2,3 | 2,4 |
| „ | 316 | 1 | 2:3 |
| „ | 320 | 1 | 2,3 |
| | | 2 | 1,2,3 |
| „ | 321 | Pallavi | |
| | | 1 | 1,2 |
| | | 2 | 1,2,4 |
| | | 3 | 1,2,4 |
| „ | 324 | 1,2,3 | 1,2,3 |
| „ | 325 | 1 | 2,3 |
| | | 2 | 1,2,3 |
| | | 3 | |
| „ | 329 | 1 | 1,3 |
| | | 2 | 2,4 |
| „ | 340 | 1 | 1,2,3 |
| | | 2 | |
| | | 3 | |
| „ | 345 | 1 | 1,2,3 |
| | | 2,3 | 2,4 |
| „ | 347 | 1,2,3 | 2,4 |
| „ | 352 | 1 | 1,2 |
| „ | 353 | 1,2,3,4 | 2,4 |
| „ | 360 | Pallavi | |
| | | 2 | 2,4 |
| | | 3 | |
| „ | 370 | 1,2 | 1,3 |
| „ | 375 | 1,2,3 | 1,3,4 |

## III అర్థాలంకారములు

తాళ్ళపాక కవుల రచనా విశేషమును పరిశీలించు సందర్భమున వారి రచనా చమత్కారములను కూడా గుర్తింపవలసినవి, కొన్ని గలవు. (I) వారు భావ ప్రకటనమున బరిపుష్టిని సంపాదించుటకై యలంకార మార్గముననుసరించినారు. అందువారు పూర్వ కవుల కవితా సంప్రదాయములను సమయములను బాటించుచు, తరువాత కవులకు మార్గదర్శకులగునట్లుగా దమకు గల ప్రకృతి పరిశీలనా శక్తిని వైష్ణవ మతాభినివేశమును భావ సౌలభ్యముగా పసందుగా ప్రకటించుకొన్నారు. వారి యాలంకారికోక్తులు కొన్ని లోకోక్తులుగా కూడా రూఢమైపోయినవి." అని శ్రీ వేటూరి ఆనందమూర్తిగారి అభిప్రాయము.

తరువాత 'తాళ్ళపాక వాఙ్మయ పరిశోధకుడైన 'గౌరిపెద్ది రామసుబ్బశర్మగారి' అభిప్రాయము ఇట్లు గలదు. అన్నమాచార్య కీర్తనములలో (II) "అర్థాలంకారము లేని కీర్తనమే లేదనవచ్చును. సాదృశ్య ధర్మమనుస్తంభముపై అలంకార శాస్త్ర సౌధ మంతయు నిలిచి యున్నది. ఆ సాదృశ్యమును ఈతడు వాడుకొన్నంత విరివిగా మరెవ్వరు వాడలేదన్నచో అతిశయోక్తి కాదు ! మరియు (III) "అన్నమాచార్య" రచనలో రసవదలంకార ప్రేయోలంకారములు ప్రథమ స్థానమును అలంకరించినను తక్కిన అలంకారములు కూడా యథావకాశముగా స్థానము కల్పించుకొన్నవి."

పిమ్మట (IV) డా. విజ్ఞానవతిగారి అభిప్రాయమిది. "తెలుగున వేలసంఖ్యలో రచించిన తాళ్ళపాక కవుల కవిత్వమందు అలంకారములు అడుగడుగున కన్పట్టును. మనోహరలంకారములకు ఆలవాలమైన వారి శైలి మిక్కిలి హృదయంగమము..." తాళ్ళపాక కవులు ఏ అలంకారము ప్రయోగించినను దానిని మనస్సునకు హత్తుకొను నట్లు

(I) తాళ్ళపాక పద కవితలు— భాషా ప్రయోగములు— పుట 39
(II) 1'వ సంపుటము— పీఠిక— పుట 34
(III) 29వ సంపుటము— పీఠిక— పుట 32
(IV) తాళ్ళపాక కవుల సాహిత్య సేవ— పుట 103 పుట

తీర్చిదిద్దుదురు. మనస్సున హత్తుకొనుటకు సర్వసాధారణముగా వారు వర్ణ్యావర్ణ్యములు మాలికలను గూర్చిరి. ఒక్కొక్కసారి సమగ్రత ఉట్టిపడునట్లుగా ఒక్కొక్క విషయమును సర్వాంగ సుందరముగా వివరించుచు పోలికలను చూపించుచు మనస్సులను చూరగొనిరి.

కావున 'అన్నమాచార్య' కీర్తనములలో అర్థాలంకారములు ఎక్కువగా గలవు. అందు భావ ప్రకటనము ఊహకొలది పటు. ప్రకృతి పరిశీలనా శక్తి వైష్ణవ మతాభి నివేశనము భావానికి అనుగుణముగా నుండును. అందుకే 'ఆనందవర్ధనుడు'.

II 'అలంకారాన్తరాణిహి నిరూప్యమాణ దుర్ఘటనాన్యపి రసమావహిత చేతసః ప్రతిభా నవతః కవేః అహం పూర్వకమాపరాపతన్తి' అన్నాడు. సాదృశ్యధర్మములను అన్నమయ్య వాడుకొన్నంత ఇంకొకరు వాడలేదు. అర్థాలంకారములలో ముఖ్యముగా ప్రయోగించిన అలంకారములు ఇవి. (12వసంపుటములోనివి) "ఉపమా – రూపక – అపహ్నుతి, స్మరణ – అతిశయోక్తి, ప్రేయోలంకార, ఉత్ప్రేక్ష – భ్రాంతి సందేహ, అర్థాంతరన్యాస – దీపక – పరికరాలంకారములు" మొదలగునవి.

అన్నమయ్య అభిమానించిన అలంకారములలో మొదటిది 'ఉపమాలంకారము' ఈ అలంకారమును, సమగ్రముగా, సమర్థవంతముగా అనుభవ పూర్వకముగా వైష్ణవ మతాభినివేశముగా వర్ణించినాడు. 'కాళిదాసు ఉపమా ప్రసిద్ధుడు' 'ఉపమాలంకారమే' సర్వాలంకార బీజభూతమని వామనాచార్యుల అభిప్రాయము. పదకవితా పితామహుడు పై యిరువురిని గౌరవించి తన కీర్తనల్లో సాదృశ్య ధర్మములలోగల ఉపమాలంకారములను వాడినాడు.

"ఉపమైకా శైలూషి సంప్రాప్త చిత్ర భూమికాభేదాన్
రంజయతి కావ్యరంగే నృత్యంతీ తద్విదాం చేతః" (చిత్రమిమాంస)

అని అప్పయ్య దీక్షితులు తెలిపిరి.

---

(I) కావ్యాదర్పనము– 2–14
(II) ధ్వన్యాలోకము– పుట 222– ఆనందవర్ధనుడు

యథా కథం చిత్సాదృశ్యం యత్రోద్భూతం
ప్రతీయతే ఉపమానామసా (52 వ 2—14)

అని భామహుని లక్షణము. మరి 'చన్ద్రాలోకమున' ఇట్లు ఉపమాలంకా రమును సమగ్రముగా చెప్పబడినది.

"ఉపమా యత్ర సాదృశ్య లక్ష్మీ రుల్ల సతిద్వయోః" (చ-లో- 11)

ఈ సంపుటములో ఉపమాలంకారములు అనేకముగా గలవు.

"పుప్పొడి వెన్నెల పాళ్ళు పాలఁతికి వెన్నెల బాయిలు
నిప్పులఁ దోగిన యట్లే నిలువునఁ గాఁగెడిని" (12—88—1-3,4)

పుప్పొడి వెన్నెల పాళ్ళు — వెన్నెల బయలు, ఆమెకు నిప్పుకుంపటివలె నున్నదని తాత్పర్యము. నిప్పుల దోగినట్లు — అని వాక్యము చేత ఉపమ అట్లు ఉపమావాచకము. విరహము నీ అలంకారమున వక్రముగా స్ఫురింపచేయుచున్నది.

"అతివ జన్మము సఫలమై పరమయోగివలె
నితర మోహాపేక్షలిన్నియును విడిచె" పల్లవి (12—17)

ఇందు ఉపమా ఉపమేయ ఉపమా వాచకములు మూడును కలిగి యున్నందున నిది సంపూర్ణముగా ఉపమాలంకారమైనది.

'రూపకాలంకారము'

(1) "విషయ్యభేద తాద్రూప్య రంజనం విషయస్యయత్
రూపకం తత్త్రి ధాధిక్య న్యూనత్వానుభయోక్తిభిః"

అని 'కువలయానందకారుని' నిర్వచనము. ఉపమేయమునకు ఉపమానముతోడి అభేదముగాని, తాద్రూప్యముగాని వర్ణించినచో అది రూపకాలంకారమగును. మరి 'భరతుని' నిర్వచనమిది.

(1) సుబోధ చంద్ర పంత్ టీకతో కూడిన మోతీలాల్ బనారసీ దాస ప్రచురణ 1971 పుట 106

"స్వవికల్పేన రచితం తుల్యావయవ లక్షణమ్
కించి త్సాదృశ్య సంపన్నం యద్రూపకం రూపకంతుతత్"
(నాట్యశాస్త్రము)

అనగా దేని రూపము తుల్యావయవ లక్షణము. కించిత్ సాదృశ్య లక్షణము, సంపన్నము, రెండు విధములుగా స్వవికల్పముచే న రచిత మగునో అది రూపకాలంకారమని అందురు. ఈ క్రింది ఉదాహరణమున రూపకలంకార సొగసు అనన్యము.

"కలికి నీ కనుచూపు కలువరేకుల పూజ
లలన నీ నగవు మొల్లల పూజ" (12 సం. 95–1,3,4 చ.)

చూపు కలువ రేకులు, నవ్వు మొల్ల పువ్వు కనుక అవేపూజా విశేషములైనవి. రూపక మిక్కడ వక్రసుందరముగా నున్నది. పోలిక వరకు సామాన్యమేకాని వానిని పూజా విశేషాలుగా చిత్రించుట అసామాన్యము

"కడగంటి నీ చూపు కట్టు వదలిన క్రేపు
వడి నిన్నుఁ గరఁగింప వశమా నాకు" (12–75–1,3,4)

'కడగంటి చూపు కట్టువదలిన క్రేపు'— వంటి ఉపమాన వాచకముచేగా లేనందున చూపు క్రేపు కనుక రూపకము చూపును క్రేపుగా పోల్చుట మాత్రము. కన్ను గిత్త కన్నులతో ఆవు కన్నులతో పోల్చుట, వాటి సంఘమందు, పల్లీ వాతావరణమున నున్నది. ఇక్కడ 'కృష్ణుడు' గోవు రెండు పరస్పరాశ్రితములైన విషయములు పరస్పర సంబంధ విషయము గనుక ఉపమానము ఉపమేయము రెండు నొకటేయైనవి. ఒకదాని మీద మరొకటి అరోపితమై యున్నది.

కట్టుదప్పిన క్రేపును పట్టుకొనుట కష్టము. చెంగానాలు పెట్టుకొని పర్వులు పెట్టుట దాని లక్షణము. ఇతని చూపుచపలము. ఒకచోట నిలువక పరుగులు పెట్టునని అర్థము. అందరిపై వ్యాపించునని తాత్పర్యము.

"సొంపుల నీ వదనపు సోమశిల కనుమ
యింపులెల్లఁ జేకొనఁగ నిల్లు నీపతికి (12–115 పల్లవి)

ఇందు నాయిక అందమును, అంగాలను, కనుమలతో పోల్చుటము జరిగినది. మోము సోమశిత కనుమతోను పిఱుదులు 'గద్దెరాతి' కనుమతోను పోల్చుట జరిగినది. ఈ విధమైన పోలికచే అన్నమయ్య రూపకాలంకారమును చిత్రణముచే నాటి విశేషాలను వివరించినాడు.

"కోమలి కొప్పునఁ జెరివిన క్రొవ్విరులాత్మజు శరములు
వేమరుఁ బొదిగొన నాఁటిన విధమున నొప్పెడిని
కామిసి పూసిన కస్తురి కంతుని బాణారుణమే
యీమైఁ బైపైఁ బేరిన యిటువలె నొప్పెడిని"
(12 సం. 122 కీ. 2వ చరణము)

ఇందు నాయిక ఉపమేయము. మన్మథుడు ఉపమానము. 'సిగలో' పూవులు ధరించిన అవి మన్మథ పూ బాణమునకు భేదము లేనట్లు చెప్పబడినది. అట్లే చెలి పూసు కొన్న కస్తూరి, మన్మథ బాణము యొక్క ఎఱ్ఱదనముతో భేదము లేనట్లు చెప్పబడినది.

ఇచట చెలి ధరించిన పూలు పూసుకొన్న కస్తూరి, చెలియొక్క ప్రేమానురాగమును నాయకునిపై గల ప్రేమానురాగమును వ్యంజింప జేయుచున్నది.

పరిణామాలంకారము:— లక్షణము "పరిణామః క్రియార్థశ్చేద్విషయీ విషయుత్మనా" (చ—లో. 4)

"చింతచేత నిదె చెలియ నుదిటిపై
చెంతలఁ జెదరిన చిరునెరులు
కాంత కన్నులను గండమీలకును
కంతుఁడు వేసిన గాలములే" (12—174—1)

కాంత కన్నులకు గండు మీలకు పోలిక. కన్నులే గండుమీలు వాటికై వేసిన 'కంతుని' గాలములు ఆమె కురులు గాలము కురులు రెండును వక్రములే. ఇక్కడ కన్నులు గండుమీలలుగా భావించి కంతుడు గాలము వేయుటచేత పరిణామాలంకారమని చెప్పకోవచ్చు.

రూపకాతిశయోక్తి:—

"రూపకాతిశయోక్తి స్స్యాన్ని గీర్యాధ్యవసానతః
పశ్య నీలోత్పల ద్వంద్వాన్నిస్సరన్తి శితాశ్శారాః" (చంద్రాలోకము)

అనగా అవర్ణ్యము యొక్క ధర్మమును నారోపణము చేయుటచేత వర్ణ్యమును మాఱు పుచ్చినచో అది రూపకాతిశయోక్తి అగును.

"అతఁడు వొచ్చిన వేళ నలరు యడవి
సతి నీదుమురిపెంపు జవ్వనపుటడవి
గురుకుచముగిరుల నెక్కువయైన యడవి
తరుణంపు బాహులతల యడవి
పురిగొన్న వాలుఁజూపుల తేట యడవి
గరిమతోఁ దనుతావి కప్పురపుటడవి" (12–153–1)

ఇందు ఉపమానము అడవి యౌవన సౌభాగ్యముతో నున్న నాయిక ఉపమేయము. నాయిక అందమును అడవి యందలి సౌందర్యములను సహజ సుందరముగా చిత్రించినాడు కవి. అడవి యందలి విశేషాలు చెప్పి నాయిక అవయవ సౌభాగ్యమును మరుగు పరచినాడు కవి. నాయిక ప్రవేశించిన వేళ అడవి అలరారుచున్నది. అట్లే సతిమరిపెపు జవ్వనపు టడవిలో నాయకుడు ప్రవేశించినపుడు ఆమె పరవశించి పోవు చున్నది. కాని 'అడవి' అనెడి ఉపమానములు మాత్రమే యౌవన సౌభాగ్యముతో ప్రకాశించు నాయిక అందము మరుగు పరచుట విశేషము నాయిక అవయవ శరీర సౌందర్యమును ఆ యా ఉపమానములతో, అడవిలోని సొగసులతో పోల్చి వర్ణించుట జరిగినది.

అర్థాంతరన్యాసము:—

"ఉక్తిరర్థాన్తర న్యాస స్స్యాత్సామాన్య విశేషయోః
హనూమా నబ్ధి మతర ద్దుష్కర కింఁ మహాత్మనామ్" (చ.లో)

అనగా 'సామాన్య' విషయమును చెప్పుట అర్థాంతరన్యాసము.

(1) "మమ్మటుడు" సాధర్మ్యముతేగాని, వైధర్మ్యముచేగాని, విశేషముచే సామాన్యమును, లేక సామాన్యమును విశేషముచే సమర్థించుటయే అర్థాంతరన్యాసమని చెప్పెను.

ఇందు అర్థాంతరన్యాసము సహజముగా నున్నది.
"దైవకృత మెవ్వరికిఁ దప్పింపరాదనుచు
భావించి జనులాడుపలుకు నిజమాయ" (12–134 పల్లవి)

కందునకుఁ బెడఁబాసి చందురుఁడింతి ముఖ
చందురుడైన నదీ అందును గలిగె
కందువగు చెలినొసలి కస్తూరి తిలకమను
కందు ముఖచంద్రునకుఁ గడునందమాయ

జలజములు శశిచేతనులికి యీ కాంతకుచ
జలజంబులైన నది సరుసనే కలిగె
తీగె బహుజలములకుఁ దెమలి కామినిమేనుఁ
దీగె యయ్యెన నదియుఁ దిరుగ మరి కలిగె
(12–134-1,2,3)

చరణములు

ఇందులో దైవకృతము విశేషము. సామాన్య విషయము. జనులచే తప్పింప రానిది. దీనిచేత ఒక విశేష విషయము సమర్థింప బడుచున్నది. కావున దైవఘటనమువలన చంద్రుడు మన్మథునికి భయపడి చెలి ముఖ చందురుడుగాను, జలజములు చంద్రునికి వెరచి, కాంత కుచ జలజములు – తీగ బాహు జలజములకు భయపడి 'కామిని' మేను తీగ భాసించినదన్నది విశేష విషయము. చంద్రాదులు అన్ని పాట్లు పడినను సహజత్వము కోల్పోలేదు. కనుక నిది అర్థాంతరన్యాసము.

---

(1) "సామాన్యం వావిశేషో వా తదన్యేన సమర్థ్యతే
యత్రసోర్థాంతరన్యాసః సాధర్మ్యేన ణేతరేణచ" (మమ్మటుడు)

సందేహాలంకారము:—

"స్యాత్ స్మృతి భ్రాన్తి సన్దేహై స్తదఙ్కాలఙ్కృతిత్రయమ్
పఙ్కజం పశ్యతః కాన్తాముఖం మే గాహతే మనః" (చంద్రాలోకము)

అనగా అనిశ్చయ జ్ఞానము సందేహము. సందేహము వలన ఏర్పడు అలంకారము సందేహాలంకారము. వర్ణ్యావర్ణ్యముల సాధారణ ధర్మ మును మాత్రమే దర్శించి విశేష ధర్మమును దర్శింపక పోవుటచేత పుట్టిన అనిశ్చయమునే సందేహము అందురు.

విరహమొ సంభోగంబుల వేడుక శృంగారమొ యిది
సరసిజముఖిఁగని ప్రాణము జల్లఁన గలగెడివే" (12–79 పల్లవి)

ఇక్కడ విరహ శృంగారమో, లేక వేడుక శృంగారమో తెలియనంతగా గుర్తులున్నవి. ఆ గుర్తుల వర్ణన ఈ కీర్తన సంభోగ విప్రలంభములందే దియో సందేహము. కనుక నిది సందేహాలంకారము.

"అతపంబుసతి వీడెనువధరింపుమటంచు
అదరి కప్పురపుఁ బలుకందీయఁగా
కడకంటఁ జూడదిదె కాఁతాళమో మరపో
పడఁతి యిప్పుడు నీ పాదంబులాన" (12–23–2)

ఇందు నాయిక విరహముతో నాయకుని గూర్చి తలపోయుచున్నప్పుడు నాయకుడు ఈ సపర్యలుచేయుట, అతడు పరాకుగా నుండుటవలన సందే హముతో నాయిక సతమత మగుచున్నది. ఇచటి 'కడకంట చూడదిదే కాతాళమో— మరపో" అనుట వలనను, 'మరచుట' అను పదము వలన గమనించక పోవుట జరిగినది. అటులనే కాతాళము వలన నాయిక చూడకపోవుట సంభవించుచు, విరహముతో వేగుచున్న నాయిక నాయకుని కడకంట ప్రియమార చూపుల కొరకు పై విధముగా సందేహ పూర్వకముగా చెప్పటము జరిగినది.

"నాకుఁ జెప్పరె వలపు నలుపో తెలుపో
మాకి పోవగరాదు నుయ్యో కొంతో" (12–193 పల్లవి)

"పొలఁతి మరునికి వెరవ పులియో యెలుపో
వులుకఁదుమ్మిద మోఁత వురుమో మెరుమో
తిలకింపఁ జందనము తేలో పామో
యెలమిఁ గోవిలకూఁత యేదోపాచో (12–193–2)

ఇందు నాయిక తన అనురాగమును సంగతమైన అన్య పదార్థము యొక్క గుణమును గ్రహింప కుండ చెప్పినది. నాయిక తన కాంతునిపై గల వలపును "నలుపో తెలుపో" చెప్పమనుచు త్రోసిపావగరాదు. మయ్యో, కొండో అని చెలులతో ప్రశ్నించుచున్నది. అనగా నాయకునిపె నాయిక చాలాకాలమునుంచి వలపును పెంచుకొన్నది. కాని అది నలుపో తెలుపో చెప్పమని వేడుకొనుచున్నది. మనస్సు పూర్తిగా నాయకుని ప్రేమించిన నాయిక ప్రేమ "కాయా పండా" అన్నట్లు నలుపా తెలుపా అనుటలో సందేహము ధ్వనించుచున్నది. కావున నిది సందేహాలంకారము.

అసంభవలంకారము:—

"అసంభవోర్థ నిష్పత్తే రసంభావ్యత్వ వర్ణనమ్,
కోవేద గోపశిశుక శ్శైలముత్పాటయేదితి" (చంద్రాలోకము)

ఒక విషయముత్పన్నమగుటలోని అంసంభావ్యతయే అసంభవము.
"చక్కని మన్మథ సంవత్సరంబున
చుక్కలరాజే సూరియుఁడై
యెక్కువ రాత్రుల యెండగాయునట
యెక్కడిదిఁక బ్రదుకేలాగ" (12-170–1)

'చంద్రుడు' సూర్యుడై వెన్నెలకాయుట అసంభవము కనుక అసంభావాలంకారము.

ఇంతటితో మీరి పోసగింపు యెట్లు?

విరహముచేత నిది యిట్లు సంభవించుచున్నది. ఈ విరహ కారణమున చంద్రుడు సూర్యుడగుట యన్న కార్యోత్పత్తి జరగనిది. చంద్రుడు

సూర్యుడగుట యన్న కార్యోత్పత్తి జరగనిది చంద్రుడు సూర్యుడగుట కార్యమున కదీ కారణముకాలేదు. కనుక 'విభావనాలంకారము' లో 5వ భేదముగా చెప్పవచ్చు.

"విరుద్ధాత్కార్య నిష్పత్తిః దృష్టాకాచి ద్విభావనా
శీతాంశు కిరణాస్తన్వీంహంత సంతాపయంతితామ్"
(చంద్రాలోకము)

విరుద్ధమైన కారణముచేత కార్యము జరిగెనేని విభావన యగును. పై ఉదాహరణము ఇట సరిపడును.

విభావనాలంకారము:—

"విభావనా వినాపి స్యాత్కారణం కార్యజన్మచేత్"
అప్యలాక్షారసాసిక్తం రక్తం త్వచ్చరణద్వయమ్" (చంద్రాలోకము)

అనగా కారణము లేకుండగనే కార్యోత్పత్తి జరుగుటనే విభావనాలంకారము అందురు.

"పండువెన్నెలలు నీపైఁ గాయఁగా నీ
కెండలాయనంటా నేల తిట్టేవే
నిండిన చందురుడు నీకు నాతనికి
కొండుకపాయము రూపు కూడబెట్టెనటవే" (12-209-1)

నాయిక పండు వెన్నెలలో విరహముతో కాగుతున్న సమయమున నిండు చందురుడు వెన్నెల కపించుచుండగా ఆ వెన్నెలలో 'విరహిణి' అయిన నాయిక ఎంతగానో విరహ సంతప్తమైనది. అందుచే కోపముతో పండువెన్నెలని ఎండలుగా దూషించుచున్నది. కావున నిది విభావనాలంకారము.

భ్రాంతి మదాలంకారము:— సాదృశ్యాద్వస్త్వంతర ప్రతీతిరాభ్రాంతి మాన్ (18- )

"స్యాత్ స్మృతి భ్రాన్తి సన్దేహై స్తదఙ్కాలఙ్కృతిత్రయమ్
పఙ్కజం పశ్యతః కాన్తాముఖం మే గాహతే మనః

అని రుయ్యకుడు నిర్వచించెను. అనగా సాదృశ్యము వలన ఒక వస్తువును చూచి మరియొక వస్తువుగా భ్రమించుట భ్రాంతి మదాలంకారము అందురు. మరి చంద్రాలోక సముస్మేషణమున యిట్లు చెప్పబడినది.

(1) "మిథ్యాజ్ఞానము భ్రాంతి. భ్రాంతి వలన ఏర్పడు అలంకారము భ్రాంతి మంతము." అనగా ఉపమానోపమేయము లందలి సాధారణ ధర్మమును బట్టి ఉపమేయమును ఉపమానముగా భ్రమించు నట్లు వర్ణించుట జరుగును.

"ఏమొకో చిగురుటధరమున యెడనెడఁ గస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా" పల్లవి

పడతికి చనుఁగవ మెఱుఁగులు పైపైఁ బయ్యెద వెలుపల
కడుమించిన విధమేమో కనుఁగొనరే చెలులు
ఉడుగని వేడుకతోఁ బ్రియుఁడొత్తిన నఖశశిరేఖలు
వెడలఁగ వేసవికాలపు వెన్నెల గాదు గదా (12—82—1)

ఇందులో నాయకుడైన శ్రీ వేంకటేశ్వరుని శృంగార క్రీడలను దలచుకొని నాయిక పరిపరి విధముల భ్రాంతి చెందుట వర్ణింపబడినది. అందువలననే ప్రియుడు సల్పిన నఖశశిరేఖలు వేసవికాలములోనే వెన్నెల విధముగా భ్రాంతిచెంది నాయిక తన్మయత్వము చెందినది. అందుచే భ్రాంతిమదాలంకారముగా చెప్పవచ్చును. అట్లే నాయక నాయకునకు వ్రాసిన పత్రిక కాదుగదా! అన్నప్పుడుకూడా భ్రాంతి విషయము గలదు.

ప్రతీపాలంకారము:—

"వర్ణ్యేనాన్యస్యోపమాయా అనిష్పత్తిర్వచశ్చ తత్
ముధాపవాదో ముగ్ధాక్షి! త్వన్ముఖాభం కిలామ్బుజమ్"
(చంద్రాలోకము)

ఉపమేయమునకు ఉపమానము సాటికాదనుట భావము.

---

(1) చంద్రాలోక సమున్మేషము— పుట 43

"అతివవదనము వాడ నలరి చందురుడైన
బ్రతుకుఁగా వొకకొంత బయలుమెరసి
సతి యెలుఁగు రాయ విరసపుఁ బికావళియైన
తతిఁ జెలఁగుఁగా నేఁడు తమకెదురులేక (12–12–2)

ఈ కీర్తనలో ముఖ– కంఠాలకు, చంద్రదీపికలు, సాటికావనుట వ్యంగ్యముగా చిత్రింప బడినది.

ఉత్ప్రేక్షాలంకారము:–

సంభావనా స్యాదుత్ప్రేక్షా వస్తుహేతు ఫలాత్మనా
ఉక్తా సుక్తాస్పదాద్యత్ర సిద్ధాసిద్ధాస్పదే పరే (చంద్రలోకము)

అనగా వస్తువునుబట్టి హేతువునుబట్టి ఫలమునుబట్టి ఊహించుట ఉత్ప్రేక్షాలంకారము అందురు. అందు హేతూత్ప్రేక్ష:– హేతువుకానిదానిని హేతువుగా ఊహించిన యెడల హేతూత్ప్రేక్ష అగును. సంపూర్ణముగా (I) (II) కుంతకుని అభిప్రాయము ఇట సరిపడును. అనగా ఉత్ప్రేక్ష అన్య అలంకారముల లావణ్యాతిశయముల సంపదలను అపహరించి ప్రథమోల్లేఖ జీవితముగా విజృంభించు చున్నదని సారము.

మరియు 'వస్తూత్ప్రేక్ష' అనగా ఒక వస్తువునకు వస్త్వంతరము తాత్మ్యము నూహించిన యెడల వస్తూత్ప్రేక్ష అగును.

మొదటగా హేతూత్ప్రేక్ష:–

"కలలోనె యిరుపురము నలిగి వేగ
కలయుచుఁ దెలిసి నిలుఁ గౌఁగిలించితిరా
చందురుడె సూర్యుఁడై జరగ మిగుల
కెందమ్ములవుర వాకెంగేలుదోయి
గందమే తోఁచెనట కస్తూరియనఁగ నా
చందమపుడొకలాగు చందమవునటరా" (12–21–2)

---

(I) అపహృత్యాన్యాలంకార లావణ్యాతిశయ శ్రియః
(వక్రోక్తి సారము– పుట 50)
జమ్మలమడుగు మాధవశర్మ

(II) ఉత్ప్రేక్షా ప్రథమోల్లేఖ జీవితత్వేస జృంభతే (వక్రోక్తి జీవితము)

ఇట హేతువు కాని దానిని హేతువుగా భావించినది నాయిక. నాయికా నాయకులు కలలో యిద్దరు అలిగి, తరువాత 'కల' యని తెలిసి నాయకుని నాయిక కౌగలించుకొన్నట్లుగా చెప్పబడినది. కలలో మేన పూసుకొన్న గంధము కస్తూరి అయినది. ఆ ఛందము అపుడొకరీతిగా కనిపించుట అనగా నాయకుడు పూసుకొన్న గంధము కస్తూరిగా వలె తోచినదట!

గంధము సహజముగా పోగొట్టుచున్న కారణముగా శరీరమున పూసుకొనుట అను హేతువు కాని 'కస్తూరి' పూసుకొనుట కారణముగా చెప్పుటవలన హేతూత్ప్రేక్ష అయినది.

"కన్నె శంకిణి జాతి గాఁబోలు వీఁపునను
సన్నపు మదనాంకములు జడి గొన్నవి
వన్నెలుగ వలరాజు వలపు తలకెక్కించ
పన్నినటువంటి సోపానములో యనఁగా" (12–123–1)

ఇక్కడ హేతువు కాని దానిని హేతువుగా నిరూపించుటయు జరిగినది. నాయిక అయిన కన్నె శంకిణి జాతి స్త్రీ కాబోలునని, అందువలన ఆమె వీపున మదనాంకములు జడిగొన్నవని వర్ణించుట జరిగినది. 'జడిగొన్న మదనాంకములు' కన్నెలకుండుట కారణము. 'శంకిణి జాతి' కాబోలునని కారణము కాని దానిని కారణముగా చెప్పుట జరిగినది. ఇందువలన నాయిక చతుర్విధ నాయికా లక్షణము గలిగియు శృంగార నాయికగా గన్పించుచున్నది. అందువలన 'శంకిణి జాతి' కన్నె లక్షణము. వీపున మదనాంకములు కలిగి ఉండుట అను లక్షణమును నాయికకు అపాదించి నాయికయొక్క దేహసౌందర్యములను వ్యంగముగా చిత్రించినాడు కవి.

వస్తూత్ప్రేక్ష:—

"మృగలోచన చనుఁగవపై మెత్తిన కమ్మని తావుల
మృగ మదమంటిన చోట్లు మెఱుఁగులు వారెడిని
చిగురాకున మరుఁడేసిన చిచ్చరబాణంబులచే
ఎగసిన పొగలై తోఁచి నేమని చెప్పుదునే" (12–79–2)

మృగమదమంటిన చోట్లు 'మరుని' బాణాలచే నెగసిన పొగలై తోచినదట। ధూమస్తోమం తమః శంకే కోకీ విరహ శుష్మణామ్" అన్నట్లు. చీకటి చక్రవాకములు విరహాగ్ని జన్యమైన ధూమమనుట వంటిదే ఈ భావన మును.

కైతవాపహ్నుతి

"కైతవాపహ్నుతి ర్వ్యక్తౌ వ్యాజాద్యైర్నిహ్నుతేః పదైః
నిర్యాన్తి స్మరా నారాచాః కాన్తా దృక్పాతకైతవాత్"

(చంద్రాలోకము)

వ్యాజము, మిష, కైతవము, చలము మొదలైన పదాలచే అపహ్నవ మున్నచో దానిని కైతవాపహ్నుతి అలంకారమందురు.

"కలువరేకులు నీకుఁ గానుక యిచ్చినదట
చెలఁగి నీవెందో విచ్చేయఁగాను
అలమి కన్నులనే నీ వందుకొంటివని యాకె
పిలిచీనంటాఁ బిలిచేరు పోవయ్యా" (12–102–1)

ఇందు విరహముతో వేగుచున్న నాయిక నాయకునికి కలువరేకులు కానుకగా యిచ్చినదట! కలువరేకులు, స్త్రీల చూపులు, కనుక వాని యందు మన్మథ బాణత్వము ఆరోపింపబడినది. కలువరేకులు కానుకగా యిచ్చుట అనగా 'చూచుట' యని యర్థము. ఈ చూచుట అపహ్నవింపబడినది. కావున నిది కైతవాపహ్నుతిగా భావించవచ్చును. కాని కైతవాది శబ్దములు లేవు.

ప్రశ్నోత్తర మాలాలంకారము :—

"ప్రశ్నోత్తరాన్తరాభిన్న ముత్తరమ్ చిత్రముత్తరమ్"

(చంద్రాలోకము)

ప్రశ్నకు అభిన్న ఉత్తరము కలది ప్రశ్నోత్తరము.

"నిక్కమటే ఈ మాట నిజమనేవు
నిక్కముగాక బొంకు నేర్తునా బాలుడా" (పల్లవి 12–105)

ఇందు ప్రశ్నకు అభిన్న ఉత్తరము కలదిగా చెప్పవచ్చును. ఇందు ప్రశ్నోత్తర పూర్వకముగా "నిక్కమటే ఈ మాట నిజమనేవు" అని ఒక నాయిక అడుగగా "నిక్కముగాక బొంకు నేర్తునా" అని గూఢముగా చెప్పటం జరిగినది. ఇందు చిన్ని కృష్ణుని బాల క్రీడలు, అందలి విశేషాలు ప్రశ్నోత్తర పూర్వకముగా వర్ణించుట జరిగినది. చెలి మరొక చెలితో ప్రశ్నోత్తర పూర్వకముగా సంభాషించుట జరిగినది. కావున నిది ప్రశ్నోత్తర మాలాలంకారముగా చెప్పవచ్చు.

పర్యాయోక్తము :—

"పర్యాయోక్తం తు గమ్యస్య వచో భఙ్గ్యన్తరాశ్రయమ్" చంద్రాలోకము "గమ్యార్థమును భంగ్యతరముగా చెప్పుట పర్యాయోక్తము"

"కుముదహితుఁడెండైనఁ గూడునా జక్కవల
కొమరె గుబ్బలమీదఁ గూడెఁగాక
తిమిరంబు తిమిరమునఁ జెమలునా యెండైన
రమణి వేంకటవిభుని రతి మఱపుగాక" (12–110-3)

కుముదహితు డున్నప్పుడు జక్కవలకు కూటమిలేదు. కాని జక్కవల వంటి గుబ్బెల మీద కూడెగాక, మంచుతీగ వాడదు. కాని తీగవంటి మేను వాడినదీ. ఎందుకని? అరిది చెమటలచేత వాడిపోయినదీ. "లోక రీతి" యిక్కడ వ్యత్యస్త మగుట ప్రధానాంశము. లేదా చెప్పవలసిన అర్థమైన విరహ సంగమ సౌందర్యమును భంగ్యంతరముగా చెప్పుట.

ఈ భంగ్యంతర కథనము పర్యాయోక్తము.

వ్యతిరేకాలంకారము :—

"మమ్మటుడు" "వ్యతిరేకమ్ అధిక్యమ్" అన్నాడు.

"భామహుడు" ఉపమేయమునకు ఆధిక్యము కలిగించిన వ్యతిరేకాలంకార మగునని తెలిపెను.

"వ్యతిరేకో విశేషశ్చేదు పమేయోపమానయోః" (చంద్రాలోకము) అనగా ఉపమేయోపమానములలో దేనికో యొకదాని కాధిక్య న్యూనత్వములను చెప్పుట అని భావము.

ఉదా. "గంధము పూసేవేలే కమ్మని మేన యీ
గంధము నీ మేనితావికంటె నెక్కుడా"

(12–2 పల్లవి)

ఇక్కడ శరీరాలంకరణ వ్యర్థమని తాత్పర్యము.

గంధము తావికంటె, మేని తావి యెక్కువయని తాత్పర్యము. మొదటిది ఉపమానము, రెండవది ఉపమేయము. దానికంటె ఇవి యెక్కువయని చెప్పబడుటచే నిది వ్యతిరేకాలంకారము. ఇట్లే మిగిలిన కీర్తనంతయు.

పరికారాలంకారము –

"అలఙ్కారః పరికర స్సాభిప్రాయ విశేషణైః"

(చంద్రాలోకము)

అనగా విశేషణము సాభిప్రాయమైనచో పరికరము అగును.

"ఇన్ని రాసులయునికి యింతి చెలువపురాశి
కన్నె నీరాశికూటమి గలిగినరాశి" (12–143 పల్లవి)

కులుకు కుచకుంభముల కొమ్మకును కుంభరాశి
చెలఁగు హరిమధ్యకును సింహరాశి
చిన్నిమకరాంకవు పయ్యెద చేడెకు మకరరాశి

కొమ్మకు విశేషణము కుచకుంభములు కలది. పయ్యెదకు విశేషణము మకరాంకురములు కలది. ఇందుచేత నామే 'కుంభరాశి' – మకరరాశి కలది. ఇత్యాదిగా చెప్పుటచేత పరికరాలంకార మగుచున్నది.

వ్యాఘాతాలంకారము :–

ఒకదాని కుపయోగించునది మరొకదాని కుపయోగించుట వ్యాఘాతము.

"స్యా ద్వ్యాఘాతో అన్యథాకారి తథాకారి క్రియేత చేత్"

(చంద్రాలోకము)

"కలికి కాఁతాళములు కాఁపులా
లలితంపు పలపులకు లంచములు గాక" పల్లవి

"కిసరు కనుఁగొనల జంకెనలు విరసంబులా
రసములొలికెడి మనోరతులు గాక" (12–126–1)

కాతాళములు, కారింపులుకావు. కనుగొనల జంకెనలు విరసంబులుకావు లోకమున నివి క్రోధసాధకములు. ఇక్కడ ప్రేమసాధకములగుచున్నవి. కనుక నిది వ్యాఘాతము.

ఉదాత్తాలంకారము :–

"ఉదాత్తమృద్ధిశ్చరితం శ్లాఘ్యం వాన్యోపలక్షణమ్"

(చంద్రాలోకము)

అనగా సమృద్ధినిగాని అన్య శ్లాఘమందు లీనమగు నట్లొకదానిని వర్ణించిన దానిని ఉదాత్తము అందురు.

"తలపట్టు వెట్టుకొన్న తరుణీమణి నిన్ను

సలసి వేమరుదూరు నాకెవో యాకె" (12-154 పల్లవి)

"గొప్పలయిన గుబ్బలవేఁగుల నలయు సతులు

కొప్పులు జారఁగఁ దన్నుఁ గొలిచి రాఁగా (12–154–1)

'గొప్పలయిన—అకెవో యాకె' అన్నచోట వర్ణింపబడినది ఇతర స్త్రీలు. ఆ వర్ణనమంతయు నీమేయందు పర్యవసించు చున్నది. గుబ్బల ప్రేగుల సతులచే కొలువబడు నాయిక అంతకంటె కుచకుంభ సౌంద ర్యము కలదన్న అర్థము గమ్యమాన మగుచున్నది.

"పాదపుఁబెండేలు మ్రోయ బడఁతులిరువంకల
సేదలు దేరుచుఁ దనచెంగట రాఁగా
మేదకపు తొలుకరి మెఱుఁగంటా నీ వప్పు
డాదిగొని చూచిన ఆకెవో యాకె (12–154–2)

ఇక్కడ కూడా పాదాంగదములు మ్రోయఁగా నిరువంక చెలులు సేద దీర్చును చెంగటరాగా, విహరించు నామె యామే అన్నచోటను ఆమే వైభవమే ప్రస్తుతమగుచున్నది కనుక ఉదాత్తము అయినది.

లోకోక్తి అలంకారము

"లోకప్రవాదాను కృతి ర్లోకోక్తి దితి కథ్యతే" (చంద్రాలోకము)

అనగా లోక ప్రవాదము ననుసరించి చెప్పుట లోకోక్తి. సామెతలు నాను డులు మొదలగునవి. ప్రతి భాషలోను ఉండును. సంప్రదాయికముగా కొన్ని పలుకుబడులుండును. వాని భావములు ప్రతి పదార్థము వలన సిద్ధించెడి దాని కంటె భిన్నముగా నుండును. అట్లు లోక వ్యవహార మున 'ఱిగిదేరి —రూఢిని సంపాదించుకొన్న పలుకుబడిని అనుసరించుట జరిగినచో అది 'లోకోక్తి' అగును. ఈ 12వ సంపుటమున 'లోకోక్తులు' అనేకముగా గలవు.

"కలగన్న చోటికిని గంపయెత్తిన యట్లు
అలవు మీఱినదెట్లనమ్మా" (12–64 పల్లవి)

అనగా కలలో గనబడిన చోటికి గంపతో సంసారమును ఎత్తుకొని పోవుట అసాధ్యము. ఇలాంటి అసాధ్య విషయము 'లోకోక్తి' రూపములో అన్నమయ్య చిత్రించినాడు. కలలో గనపడు స్థలము సశ్యశ్యామలము కావచ్చును. నిజావస్థలో సుసంపన్నము కాకపోవచ్చును.

"ఊరులేని పొలిమేర పేరు పెంపులేని బ్రతుకు
గారవంబు లేని ప్రియము కదియనేటికే" (పల్లవి 12–55)

ఇది ఆధారములేని వార్త అను అర్థమున 'ఊరులేని పొలిమేర' అని 'అన్నమయ్య' వ్యంగముగా చిత్రించినాడు.

"కొమ్మ చూడవే కొలిమిగూటిలో
నమ్మెడి చూదులె యదె వీడు" (12-124–1)

ఇందు సూదులు తయారగు స్థలములోనే సూదులమ్ముట పనిలేని పని యని భావము.

వివృతోక్తి

"వివృతోక్తి శ్లిష్టగుప్తం కవినావిష్కృతం యది" (చంద్రాలోకము)

అనగా శ్లేషచే గూఢముగా దాచిన దానిని కవిచేత ఆవిష్కరింప బడుట వ్యాజోక్తి, ఆకార గోపనము కాగా దానిని బయటపెట్టుట వివృతోక్తి.

"అప్పటి యెండ చెమటలట్టే వుండీనా
నెప్పు దప్పు బొంకేవు నే నెఱుంగనా" పల్లవి

"అవులఁ గాచిన నాటి యడవికంపల జీర
లాపల నేఁడు మాయక అట్టే వుండీనా
యేవంక నెవ్వతో నిన్ను నెనసి చేసిన చేఁత
నీ వెంత మోఁచఁగిన నే నెఱంగనా" (12–26–1)

నాయకుడు చెమట మేనిపై గాట్లు ఇత్యాదులు, ఎండలో తిరుగుట కంపల తగుల్కొనుట యన్నకారణము వల్ల కలిగినవని చెప్పగా నాయిక, వానిని బయటపెట్టి అన్య కారణము చెప్పినది. కనుక వివృతోక్తి.

స్వభావోక్తి:–

"స్వభావోక్తి స్స్వభావస్య జాత్యాదిస్తస్య వర్ణనమ్" (చంద్రాలోకము)

అనగా జాత్యాదిస్థమైన స్వభావమును వర్ణించినచో అది 'స్వభావోక్తి' అలంకారమగును.

"అలయు సొలయునతివ లోలోనే
చెలిపై నొరగు చెక్కు నొక్కు
పులకించు నించు వొలఁతి చెమట
చిలికించు గోరజిత్తగించు" (12–20–1)

ఇందు నాయిక విరహోత్కంఠిత. నాయిక విరహము వర్ణించుట జరిగినది. నాయికా విరహావస్థ, ఆమే విరహచేష్ట సహజముగా సభావసిద్ధముగా వర్ణింపబడినది. కావున 'స్వభావోక్తి' గా చెప్పవచ్చును.

అట్టిదే ఈ కీర్తన కూడా.

"మట్టపు మలపుల మట్టెల కెలపుల
తట్టెడి నడపుల దాఁటెనదే
పెట్టిన వజ్రపు పెండెపు తళుకులు
అట్టిట్టు చిమ్ముచు సలమేల్ మంగ" (12–24–2)

ఇట నాయిక స్వీయ దివ్య స్వాధీన అయిన అలమేల్ మంగ నాయిక అభినయ నృత్యము చేయుచున్నది. నాట్య సమయములో ఆ యా అంగాలలో ధరించిన అభరణ విశేషాలు, సహజసిద్ధముగా ప్రకాశించుచున్నవి. అందుచే వజ్రపునగల తళకులవంటి ప్రకాశము అట్టిట్టు చిమ్ముచు అనుటలో స్వభావ గుణము వ్యక్తమగుచున్నది. కావున నిది స్వభావోక్తి.

ఈ విధముగా అన్నమాచార్యుడు తన కీర్తనల్లో 'శబ్దాలంకారముల' అర్థాలంకారములను మనోహరముగా, మాధుర్యముగా రచించారు. సంకీర్తనాచార్యుడగు అన్నమాచార్య సముచితముగా సహజసిద్ధముగా అర్థాలంకారములను సాదృశ్యధర్మ స్థంభముల పై నిలిపినాడు. 'వాక్యంగే మేచ మధురం' అన్నట్లు అంత్యప్రాసాదులను నింపినాడు. అట్లే అర్థాలంకారములతో సంకీర్త వాఙ్మయ సరస్వతిని అలంకరించి పూజించి తరించినాడు.

—

# అలంకారాధ్యాయము

## అనుబంధం

## అలంకార నిర్వచనములు

శోభను అతిశయింప జేయునవి అలంకారములు అని "వామనుని" అభిప్రాయము.

"కావ్యశోభాయాః కర్తారో గుణాః తదితిశయ హేతు
వస్త్వలంకారాః పూర్వే నిత్యాః"

అనగా గుణములు కావ్యశోభను గూర్చునవి. అలంకారములు తదతిశయమును గలిగించునవి.

"సౌంధర్య మలంకారః" అలంకారము అనగా సౌంధర్యము అని నిర్వచించి, వేని వలన సౌంధర్యము కావ్యమునఁ గలుగునో యవియు నలంకారములే అని నుడివెను. అనగా కావ్యాలంకార సూత్ర ప్రవృత్తిలో 'రీతి' కావ్యాత్మ యనియు, అలంకారములు కావ్య సౌంధర్యమును పెంపొందింప జేయును అని తెలిపెను.

గుణములు, సంఘటనను, అలంకారము శబ్దార్థము నాశ్రయించి ఉండును అని "విధ్యానాథుని" అభిప్రాయము.

"కావ్య శోభా కరాన్ ధర్మ నలంకారాన్ ప్రచక్షతే" కావ్య శోభాకరములగు ధర్మములు నలంకారములు, అని 'దండి' వచించెను. అనగా కావ్యముయొక్క అంతః సౌంధర్యమును బెంచు ప్రధానాంగములే గుణములనియు, అలంకారములు కావ్య బాహ్య శోభా కారణములనియు భావము.

కావ్యాంగములలో నలంకారమునకు సముచిత స్థానమున్నది. "స్త్రీ పురుషాదులు" శరీర సౌంధర్యము నలంకారములు నగలు పెంపొందించు ననియు, నవియే కావ్యమున ప్రధానము లనియు 'భామహుని' మతము.

'కావ్యాత్మ' ధ్వని యనియు నిరూపించి యది వస్త్వలంకార రస రూపముగా నుండునని వ్యక్తీకరించెను. "ఆనందవర్ధనుడు."

అలంకార వైశిష్ట్యమును అంగీకరించుచు అది 'రస' పర్యవసానము లుగానే యుండవలెనని 'అభినవగుప్తుని' మతము. 'భరతుడు' నాట్య శాస్త్రమున' అలంకారములు రసమునకు 'అంగము' లుగా ప్రయోగింప బడవలయునని నిర్దేశించినాడు.

"ఏవమేతేహ్యలంకారా గుణ దోషాశ్చ కీర్తితాః
ప్రయోగ మేషాంచ పునః వక్ష్యామి రస సంశ్రయమ్ః"
(నాట్యశాస్త్రము)

'రసగంగాధరమునందు' 'వ్యంగస్య రమణీయతా ప్రయోజకాః అలంకారాః' అని గలదు. అనగా అలంకారాలు వ్యంగ్యమునకు రమణీయతను ఘటించు సాధనములని చెప్పెను.

"అంగాశ్రితా స్వలంకారా మంత్యవ్యాః కటకాదివత్" (ధ్వన్యాలోకము) అని ధ్వన్యాలోకమున గలదు. అనగా ఆత్మరసము గుణములే అలంకారములు భూషణములు. భూషణములు రసమును, అర్థమును భూషించినచో నలంకారము అని భావము.

వాదములు.—

'భామహుడు' సర్వాలంకారములకు బీజము 'వక్రోక్తి' అని తెలిపెను 'వామనుడు' ఉపమాలంకారము సర్వాలంకార బీజభూతమని తెలిపెను. కావున ఉపమాలంకారము దాగి ఉండు అలంకారములనే వర్ణించెను. 'కాళిదాసు' మహాకవి ఉపమాలంకారమునే ఉన్నత స్థాయి నొందించెను. అందుకే 'ఉపమా కాళిదాసస్య' అందురు. 'మమ్మటుడు' 'అతిశయోక్తి' యే సర్వాలంకార బీజభూతమని వాదించెను. ఈ అతిశయోక్తి వాదము 'భామహుని' తో ప్రారంభమైనది.

"ఏషా సర్వైవ వక్రోక్తి రనయార్థో విభావ్యతే
యత్నో స్యాం కవినా కార్యః కో లంకారో నయావినా"

'వక్రోక్తి' అనగా మనోహరమైన యుక్తి. ఆ సౌందర్యము అతిశయోక్తి వలనే లభించును. కావున వక్రోక్తి యన నతిశయోక్తి అలంకారమగును. దీని వలన అర్థము ఎక్కువగా భావింపబడును. అస్వాద్యమగును.

'అగ్నిపురాణము' న 'అర్థాలంకార రహితా విధవేవ సరస్వతీ' అని గలదు. అనగా అర్థాలంకారము లేని శబ్ద సౌంధర్యము, మనోహరము గాదు. రహిత అలంకారముగల సరస్వతి 'విధవ' వంటిది అని భావము. 'వామనుని' తరువాత వచ్చిన అలంకారికులు అందరు 'వామనుని' మతమునే అలంకరించిరి.

'అప్పయ్య దీక్షితులు' వారు ఉపమాలంకారమునకే ప్రాధాన్యమునిచ్చిరి.

"ఉపమా శైలూషీ సంప్రాప్త చిత్రభూమి కాభేదాన్
రంజయతి కావ్యరంగే నృత్యంతి తద్విదాచేతః"

అనగా ఉపమాలంకారమే నాట్యకత్తెవలె అనేక చిత్ర భూమికలు ధరించుచు రంగమున నర్తించుచు రసజ్ఞుల నలరించుచున్నదీ-

అలంకారములు ద్వివిధములు. శబ్దాలంకారములని, అర్థాలంకారములని, శబ్దముల నాశ్రయించునవి శబ్దాలంకారములు అర్థము నాశ్రయించునవి అర్థాలంకారములు. 'భోజుడు' 'సరస్వతి కంఠాభరణమున' శబ్దాలంకారములు బాహ్యములని అర్థాలంకారములు అభ్యంతరములని పేర్కొనెను. అంతేగాక జాతి–గతి–రీతి, వృత్తిచ్ఛాయా, ముద్ర శయ్యాదులు కూడా శబ్దాలంకారములే అనియు తెలియజేసెను. ముఖ్యముగా చ్ఛందస్సహిత రచనమే శబ్దాలంకారములని కొందఱి అభిప్రాయము.

పూర్వలాక్షణీకులు కొందరు శబ్దాలంకారములకే ప్రాముఖ్యత నిచ్చినారు. ఏల యనిన మాట వినిన తోడనె హృదయము నాకర్షించునవి శబ్దాలంకారములు. ఆ విధముగనే అర్థమయిన తరువాత అర్థాలంకారములు చిత్తము నాకర్షింపు (భామహాలంకారము ౧–౧౪) అయినను వీరిద్దరి అభిప్రాయమును ఏకీభవించెను.

'రమణీయార్థ ప్రతిపాదిత శబ్దః కావ్యమ్' కనుక కావ్యార్థములు చమత్కారములు. అర్థాలంకారములు గూర్పవలయునన్న కవియొక్క ప్రతిభ బయటపడును.

భావరమణీయత చమత్కారములే అలంకారములకు మూలము. రస ధ్వనులు కుపస్కారములై భావము నుద్దీపింప జేయునపుడే అలంకారము అలంకార నామార్హమగును. లేనిచో కేవలర్థ చిత్రము లనబడును. కొందరు రసముకూడ అలంకారమనిరి కాని ఇది సమంజసము కాదు. రసము ప్రధానమై యితరమును అలంకరించునపుడే అలంకారత్వమును పొందును. అది అలంకార్యమే గాని అలంకారము గాదు.

ఆలంకారిక సంప్రదాయము:— ఆలంకారములలో అలంకార స్వరూపము, విలువను, గురించి వేఱువేఱు అభిప్రాయములు గలవు. శబ్దార్థ వైశిష్ట్య మెట్టిది? అన్న ప్రశ్నకు సమాధాన మిచ్చునపుడు అలంకారికులలో మూడు తెగలు పుట్టినవి. ఆ వైశిష్ట్య ధర్మమును కొందరు వ్యాపార రూపమని, కొందరు వ్యంగ్య రూపమనియు జెప్పిరి. ధర్మరూపము అను వారిలో అలంకారికులకే ప్రాధాన్యత నిచ్చిరి. రెండవ తెగవారు గుణములే ముఖ్యమనిరి. మూడవ తెగవారు వ్యాపార రూపములో ఒక తెగవారు "ఉక్తి వైచిత్రియే ప్రధాన మనిరి. మొదటి వారు, రెండవ తెగవారు భోగకృత్యమే (రస విషయక వ్యంజనా వ్యాపారము) వ్యంగ్యధ్వని వాదులతో గూడి ప్రాచీనాలంకారికులు. ఐదు తెగలున్నారని చెప్పవచ్చును. ఇందు మొదటి తెగ 'భామహోద్భటాదులు' రెండవ తెగవారు 'వామనాదులు' మూడవ తెగవారు 'వక్రోక్తి' జీవితకాదులు నాల్గవ తెగవారు 'భట్టునాయకాదులు' (రససంప్రదాయము) అయిదవ తెగవారు 'ఆనందవర్ధనాదులు' ధ్వని సంప్రదాయము అలంకార సంప్రదాయము వారు" అలంకారములే కావ్యమునకు ప్రధానము అన్నారు. వీరు మిక్కిలి ప్రాచీనాలంకారికులు. "తదేవ మలంకార ఏవకావ్యే ప్రధానమితి ప్రాచ్యానాం మతమ్" (అలంకార సర్వస్వము) అంతేగాదు 'రసము' 'ధ్వని' కూడ అలంకారాంత ర్గతములే యని వీరి తాత్పర్యము. 'దండి' రసములను అలంకారములలో జేర్చినాడు. తన కావ్య ప్రకాశమున కావ్యదర్పనమును (2–225–280–292) 'భామహుడు' గుణములకును, అలంకారములకును భేదము తెలియజేయలేదు. ఇతడు భావికాలంకారములను గుణములలో జేర్చినాడు. 'భామహుని' అలంకారము మీద "ఉద్భటుడు" వివరణము తెలుపుచు

కావ్యము నందలి 'ఓజస్సు' మొదలయిన గుణములకును భేదము కల దని చెప్పెను. చివరగా 'ఓజస్సు' అదికావ్య గుణములను శృంగారాది రసమును, అలంకార విభేదములే. అంతేగాదు అలంకారాంతర్గతమే. వీరి మతమున "ప్రతీయమానార్థము, వ్యంగార్థము. వాచార్థమునకును ఉపస్కారమగుటచే నది అలంకార పక్షమునందు జేరవలసినదే. "ఇహా తావద్ భామహోద్భట ప్రతీయమానార్థం వాచ్యోపస్కారిత మాలంకార పక్షే నిక్షిప్తం మస్యస్తే" అలంకార (సర్వస్వమ్)

"రుద్రటుడు" వస్త్వలంకార రసరూపములయిన మూడు విధము లగు ప్రతీయ మానార్థములను వ్యంగమును అలంకారములే అని వర్ణించు చున్నాడు.

"తద్దితం త్రివిధ మపి ప్రతీయమున మలంకారతయా ప్రఖ్యాతి తమేవ" (అలంకార సర్వస్వము) మరియు ధ్వనియు ఒక అలంకార మని గూడా గల్పించిరి.

ధ్వని సంప్రదాయము:— మమ్మటుని మతము అలంకార సంప్ర దాయము వారి అభిప్రాయము తరువాతి కాలమువారు అంగీకరింపలేదు. అందరి అభిప్రాయములను సమన్వయముజేసుకొని అధునిక అలంకారి కులు ఈవిధముగా తెలిపియున్నారు. 'ధ్వని' ఉత్తమ కావ్యమునకు ప్రాణ మువంటిది. అది లేనిచో ఉత్తమ కావ్యము కానేరదు. కావ్యమున కాత్మ రసము. శబ్దార్థములు శరీరములు. ఓజోమాధుర్యాది గుణములు శౌర్యాది గుణముల వంటివి. అలంకారములు హారముల వంటివి. రసము 'అంగి' శబ్దారములు అంగములు. మాధుర్యాధి గుణము లెప్పుడును రస మునువిడుచునవి కావు. అనగా రసమున్నచోట నవి యుండును. అవి యున్నచోట రసము పుట్టును. అలంకారము లట్టివి కావు. ఇవి అంగ ద్వారమున మాత్రమే ఒకప్పుడు రసమును, అభివృద్ధి చేయును. ఒక ప్పుడు అభివృద్ధి చేయకపోవచ్చును. రసము తక్కర్షింప అలంకారములు కేవలము ఉక్తివైచిత్ర పర్యవసానములుగా నుండును. 'కావ్య ప్రకాశ కర్త' 'మమ్మటుని' అభిప్రాయము. ఈ అభిప్రాయమునే 'ఏకావళి' కారుడు, ప్రతాపరుద్రిందుకారుడు అప్పయ్య దీక్షితులు, పండిత రాజ జగన్నాథుడు మొదలయిన వారందరు ఒప్పుకొనిరి. అలంకారమును

గూర్చి వీరన్నది "అలంకారములు రసములేక రసమును పుట్టింపక యుండవచ్చును. అలంకారములు అవశ్యముగా రసమును పుట్టించు నని లేదు. అలంకారములు అంగద్వారమునఁ శబ్దార్థములగుండా రసము నకు ఉపస్కారకములగును.

"ఈ విధముగా ప్రాచీనాలంకారికుల కీయబడిన గౌరవమంతయు నాధునికులచే తగ్గింపబడినదని కొమర్రాజుగారి (1) అభిప్రాయము.

"అలంకారములుండి రసమును పుట్టింపక పోవచ్చును. అలంకారము లేకపోయినను రసము పుట్టవచ్చును. రస మదివరకే యున్న యెడల నొకప్పుడలంకారములు దానిని నభివృద్ధి చేయవచ్చును" అని తెలిపెను.

(1) ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము– సంపుటము 4 –పుట 421

## అలంకారములు

'భాష' అనగా మన మనోభావములను వ్యక్తము చేయుట అని అర్థము. భాషతోనే అలంకారములు పుట్టినవనవచ్చును. అలంకార యుక్తముగా మాటలాడుట మానవుని స్వభావము. ఎందుకనగా విను టకు రమ్యముగా నుండుటకు భావము సంగ్రహించుటకు క్లుప్తముగా చెప్పుటకు నది యుపయోగించును. కావున వ్యాకరణ శాస్త్రము పుట్టక పూర్వము యెట్లు భాషా ప్రపంచ మభివృద్ధి చెందునో, యట్లే అలంకార శాస్త్రము పుట్టుటకు పూర్వమే చాలా కాలమునకు పూర్వమే భాషలో పామరజన వ్యవహారము నందును అలంకారము లేర్పడును. కావున సామాన్యుని నోటి నుండి అలంకార యుక్తమగు భాష వెలువడును.

అలంకారములు కావ్యాంగములు. వాణీ భూషణములు. సహృ దయులకు 'మనో వినోదము' కూర్పగలదు. ఇట్టి ఉపయోగము అలం కారమువలన గలుగును.

"సౌంధర్యమలంకారః" అని అలంకార వ్యుత్పత్తి. అనగా కావ్య మును అలంకరించు నదలంకారము, మరియు "అలంకరోతిః అలంకారాః" అనగా తనకన్న వేరుగా నున్న దానిని అలంకరింప జేయు నదలంకారము అనియుత్పత్తి. అలంక్రియతే అనేన ఇత్యలంకారః అని కూడా వ్యుత్పత్తి గలదు. అనగా అలంకరింపబడునది అలంకారము అని భావము.

శబ్దాలంకారములు భాహ్యములని, అర్థాలంకారములు అభ్యంతర ములని భోజుడు తెలిపెను. అంతేగాక జాతి, గతి. రీతి, వృత్తి, ఛాయ ముద్ర, శయ్యాదులు మొదలగునవికూడా శబ్దాలంకారము అని తెలిపెను. శబ్దాలంకారములపై అంతటి ప్రేమను తెలిపెను భోజుడు.

ఔచిత్యము ననుసరించి శబ్దాలంకార ఘటనము పాఠకుల ప్రీతి సంపాదించును. వాల్మీకి రామాయణము, కావ్యము, గేయపాఠ్య సుందరమని ప్రసిద్ధి కలుగుటలో శబ్ద విశేష గ్రంథమున 'వాల్మీకి' చూపిన శ్రద్ధయే హేతువు. నన్నయ అక్షర రమ్యత సబ్దాను

సంధానమున సూచించును. అసలు చ్ఛందో యుక్తమైన రచనే శబ్దాలంకారము. ఏ రస భావమునకు, ఏ రకము ఛందస్సు అవసరమో గుర్తించి నిరూపింప వలయును. (1) 'వసుచరిత్ర' లోని కొన్ని పద్యములను వీణపై పలికింప వచ్చును. తాళ లయానుసారముగా వాని గతి, ప్రసారములను గుర్తింప వచ్చును.

"ఇంకను ముఖ్యముగా గేయ ప్రబంధములందు కీర్తనా సారస్వతము లందును శబ్దముల కూర్పు వలన లభించు రమ్యత స్పష్టముగా నున్నది. కావ్యపరముగా సాహిత్యపరముగా శబ్దాలంకార రమ్యత అంధ్ర విశిష్టముగా చెప్పదగిన" 'ఆంధ్ర రీతిలో' వైభవమున్నదని 'జమ్మలమడుగు మాధవరాయశర్మ' వారి అభిప్రాయము.

"అర్థాలంకారములు కావ్యమున ప్రయోగించుటలో కవుల ప్రజ్ఞాతిశయము కన్పించును. చమత్కార జనకమయిన అర్థము మున్ననే కావ్య ధర్మమున్నది. కుతూహలము చమత్కారమునకు మూలము. భావము, రమణీయత, కోమలత, సూక్ష్మత మొదలగు ధర్మములు ఆనందమును ఉద్బోధింప గలవు. ఇట్టుద్బోధకములైన విశేషములు అలంకారములు అయినవి. అలంకారములన్నియు అలంకరించుననియే కావలయును. అందుచేతనే అలంకార్యానుకూలముగా అలంకార ముండుటకు అలంకారికులు శాశించినారు.

కావ్యాంగముగా అలంకారమును గుర్తించుటలో కొంత శ్రద్ధ వహించవలయును. అలంకార 'సమీక్ష' అవశ్యకము. అలంకారములను గూర్చుటలో సహృదయుడైన కవి యత్నింపడు. అయత్నసిద్ధ అలంకారములే కావ్యాంగమున శోభాసిద్ధి కాగలదు.

ఈ అలంకార ప్రయోజన మేమిటని ప్రశ్నించుకొన్నచో ఔచిత్యము లేని అర్థమును సిద్ధింపజేయుటయే దాని ప్రయోజన మనవలయును.

---

(1) విజ్ఞాన సరస్వము– సంపుటము 6 – పుట 146

అలంకారము సాధ్యము. అలంకార్యము వస్తువు దీని నుండి పుట్టు అనుభవ విశేషము రసము పరంపయా అలంకారము రసోపస్కారకము కావున అలంకార విషయమున కవి శ్రద్ధ వహింపక తప్పదు. ఇందుకే 'ఆనందవర్ధనుడు' ధ్వన్యాలోకమున, దీనిని గూర్చి వ్రాయుచు అలంకారము

(II) (1) రసముగా నుండుట
(2) అదే ప్రధానముగా నుండక పోవుట
(3) సముచిత సమయమున స్వీకరించుట
(4) సందర్భానుసారముగా పరిత్యజించుట
(5) తుది దాక నిర్వహింప వలెనన్న పట్టుదల లేకపోవుట
(6) అప్రయత్న సిద్ధత

ఇట్లుండ వలెనని చెప్పెను.

శబ్దాలంకారము అప్రయత్న సిద్ధమైనపుడే రసోపస్కారమగు ననియు, అవి ప్రధానమైనచో రసార్థము భఙింపబడుననియు చెప్పెను.

ఇది ఔచిత్య లేక అర్థదృష్టి. ఈ దృష్ట్యా అలంకార సమీక్ష చేయుట విమర్శ. 'దండి' అనుప్రాస విషయమున చేసిన విమర్శ ఒకటి యున్నది.

'మధురం రసవద్వాచి
వస్తున్య పిరసస్థితః
యేన మాద్యంతి ధీమంతః
మధుమేవ మధువ్రతాః' (దండి)

రసమనగా మాధుర్యము. అది వాక్కునందు వస్తువు నందుండును. సమాన ధ్వనిగల శబ్దములకూర్పు, అక్షరములకూర్పు 'వాగ్రసేము' లనబడును. ఏకపద అక్షరావృతి మిక్కిలి వ్యవధాన ముగా నుండకూడదు. పూర్వానుభవ సంస్కారబోధకు తగినంత దూర మున వాగ్వ్యావృత్తి ఉండవలెను. అనగా పూర్వాక్షతములచే పుట్టిన ధ్వని

(II) విజాన సర్వస్వము – సంపుటము – 6 – పుటలు 146, 147

మాసిపోవునంతలో అవే ధ్వనుల శబ్ద ప్రయోగము సంఘటించుట, వాక్యరచన యందీ లక్షణము ఉన్నప్పుడు అక్కడ వ్యాగ్రసము లేక వాజ్ఞ్ మాధుర్యముండును అని చెప్పెను. కావున శబ్ద మాధుర్య మనునది 'వాగ్గేయకారులు' సంకీర్తనాకారులు ప్రధానముగా పాటించ వల సిన లక్షణమున్నది.

'అప్పకవి' మొదలయిన వారు కూడా దీనిని చర్చించిరి. అంత్య ప్రాసము, ద్వి, త్రి, చతుష్ ప్రాసములు కూడా వాజ్ మాధుర్య హేతు వులే. అని అతని అభిప్రాయము. ఈ అంత్య ప్రాసము నందలి అక్షర మైత్రి ఎట్లుండవలెనన్న ప్రశ్నపై 'ఛదః శిల్పము' అను గ్రంథమున చర్చింపబడి ఉన్నది. (1) అనగా అంత్య ప్రాసాక్షరముల మధ్య యతి మైత్రి ఉన్నదా లేదా అని విషయము.

'అప్పకవి' ప్రాసలు తుల్యాక్షరములైన చాలన్నాడు. అంత్య ప్రాసములందు స్వరసాదృశ్యముండవలెనని చెప్పెను. కాని భారతము నందు సామాన్య ప్రాసము లందంగీకరింప బడిన అక్షరమైత్రి భేదము అన్నియు కన్పించును. అని ఛందః శిల్పమున చెప్పబడినది. ఈ దృష్టితో కూడా సంకీర్తన వాఙ్మయమును పరిశీలించవచ్చును.

(అనుప్రాసాలంకారములకు చూడుము ఛందః శిల్ప గ్రంథము—పుట 152)

ప్రాసము లందేక్షరమైనను ఆ అక్షరముచే పద్యమున పెక్కు డల నిడి చెప్పినచో అనుప్రాసాలంకారము ఏర్పడును. ఇది కేవలము ఛందస్సంబంధి అలంకారము. ఏదో ఒక అక్షరమును పద్యమున పెక్కు డల నిడి చెప్పినచో ఏర్పడు అనుప్రాసము శబ్దాలంకారము అట్టిది గద్యము నందుండవచ్చును అని మాధవశర్మగారి అభిప్రాయము. ఈ సూచించిన విషయము బహు సూక్ష్మముగా నున్నది. దీనిని అను సరించియు తాళ్ళపాక వారి సంకీర్తనలు చూచినచో వాజ్ మాధుర్యము అనుప్రాసరూపమున నుండును.

'అన్నమాచార్య' కీర్తనములందు శబ్దాలంకారములు అనేకములు గలవు. ఆయన సంకీర్తనము లందు అనుప్రాసాలంకారములు మొదలు అంత్య ప్రాసాలంకారము వరకు చక్కని వాజ్ మాధుర్యము కని పించును. ఇక ఛందః సంబంధి విషయమున అన్నమాచార్యులు బహు జాగరుకత వహించినాడు.

(1) చూడుము — ఛందః శిల్పము — పుట 152

## నాయకాధ్యాయము

### నాయకుడుః అవతారమూర్తి

"పావనములు హరిభక్తివి
భావనములు సర్వమంత్రపరమరహస్యో
ద్భావములు గాయకనిక
రావనములు తాళ్ళపాకయన్నయ పదముల్"
(సం. ల. పద్యము 3)

"శృతులై సాస్త్రములై పురాణకథలై సుజ్ఞానసారంబులై
యతిలోకాగమవీధులై వివిధమంత్రాథసంబులై నీతులై
కృతులై వేంకటశైల వల్లభ రతిక్రీడారహస్యంబులై
నుతులై తాళముపాక యన్నయ వచోనూత్నక్రియల్ చెన్నగున్"
(సం. ల. ప. 12)

ఈ కీర్తనములలో వేదవిషయములు, శాస్త్ర పురాణ విషయములను అనేక మంత్రరహస్యాలు, శ్రీ వేంకటేశ్వరుని రతిక్రీడా రహస్యము కలదట. అనగా వేదపురుషుడు, పురాణ పురుషుడు, సర్వాంతర్యామి అయినా సర్వేశ్వరుని అవతార స్వరూపాలు, అతని క్రీడా లక్షణాలు ఈ సంకీర్తన సారమన్నమాట. కాగ నాయకుడు దశావతారమూర్తి – వేదమూర్తి శ్రీ వేంకటేశ్వరమూర్తి.

మఱియు "అన్నమాచార్య చరిత్రమున ఇట్లు గలదు. (1) అన్నమయ్య వరదుడై చెప్పినట్లు, అతని మనుమడు తాళ్ళపాక చిన్నన్న ఇట్లు పేర్కొనినాడు. "మురవైరి కృతయుగమున సర్వజనుల నితర నిజ ధ్యాన నిష్ఠచే మెచ్చు క్రతువులఁ త్రేతాయుగమున నర్చనలఁ బ్రతిలేని యట్టి ద్వాపరమున యలరు. నా మూడు యుగముల ధ్యానాధి విధులు నేమేమి, పరులకు నిచ్చు నన్నియును జలజోదరుఁడు నిజసంకీర్తనమున గలియుగంబున నిచ్చుఁ గావున నీవు ప్రతిలేని వేంకటపతిమీద భక్తి వదలకమనుము".

కృతయుగము, త్రేతాయుగము, ద్వాపరయుగము, ఈ మూడు యుగములందు మునులు, రాజులు, జనులు ధ్యాన నిష్ఠచే యజ్ఞాయాగాదులు

(1) అన్నమాచార్య చరిత్ర పుట 41

# నాయకాధ్యాయము

III ఆలంబన వక్రత-నాయకుడు - దశావతారమూర్తి

,, - శృంగారమూర్తి

,, - క్రీడాసుందరుడు

చేసి, అర్చనలు చేసి వేదమూర్తిలో లీనమయిరి. కాని కలియుగమున శ్రీ వేంకటేశ్వరుని కీర్తించి భజించిన ఆయన నరులను కరుణించును. అనగా ఇది భక్తి విషయముగా కాక ఆయా యుగాల ప్రశంస నాధారముగా ఆయా యుగాలలో దుష్టశిక్షణ, శిష్టరక్షణార్థము శ్రీ మహా విష్ణువు అవతారము లెత్తినాడు. వానిని శృంగార సంకీర్తనలలో రమణీయముగా, మనోజ్ఞముగా, రచించుట అన్నమయ్య ప్రత్యేకత.

పూర్వము అది యుగమున వేదములు. కలియుగమున సంకీర్తనములు. ఈ సంకీర్తనలలో దశావతారములను చెప్పి కలియుగమున వెలసిన శ్రీ వేంకటేశ్వరునితో సమన్వయించుట మరొక విశేషము. ఇట్టి సంకీర్తనలకు ఆధార పురుషుడు, పరమ పురుషుడు శ్రీ వేంకటేశ్వరుడు ఇతడే సర్వేశ్వరుడు. సర్వకర్త జగద్రక్షకుడు అందుచే అన్నమయ్య శృంగార సంకీర్తనలలో స్వామివారి అనంతకళ్యాణ గుణములు, ముగ్ధ మోహన సౌంధర్యములను తనివితీర వర్ణించినాడు.

పంచరూపములు:— దశావతారముల ప్రశంస:—

విశిష్టాద్వైత సంప్రదాయమును అనుసరించి భగవంతుని కరుణా స్వరూపమే పరా, వ్యూహ, విభవము, అర్చ అంతర్యామి అశీరూపములు అను పంచరూపములు ధరించినది. అందు 'వ్యూహ' స్వరూపములు నాల్గువిధాలు. వాసుదేవు అని విరుద్ధ సంకర్షణ ప్రద్యుమ్న రూపాలు. ఇదే దశావతారములకు మూలము. జగదుత్పత్తి స్థితి ప్రళయ అర్థమును ఉపాసకానుగ్రహార్థమును నిజేచ్ఛావశమున గైకొన్న రూపములు. మరియు జీవకోటి ఉద్ధరించుటకు 'పరా' స్వరూపమే వ్యూహ రూపములు పొందినది. అదే అవతారము లెత్తుచున్నది. ఇదే 'విభవమను' పేరు గలది.

విభవము:— సాధు జీవకోటి నుద్ధరించుటకై యుగయుగములందు అవతారమెత్తు సర్వేశ్వరుని కరుణా స్వరూపము. దీనికే 'అవతారము' అని అందురు. కావున అవతార కీర్తన లన్నియు 'విభవ' వర్ణన కలిగి నట్టివే. ఈ 'విభవ' వర్ణనమున, దశావతారములను చిత్రించు కీర్తనలే గాక, శృంగార సంకీర్తనలలోను గలవు.

'అన్నమయ్య' దశావతారములను 'వాచ్య వ్యంగ్యములతోను, సూక్ష్మ చమత్కారములతోను వర్ణించినాడు. ఇట్టి భగవంతుని అవతారములు పంచరూపములలో అంతర్యామి రూపమును కూడా 'అన్నమయ్య' పేర్కొనినాడు. అనగా పరా, వ్యూహ విభేదములనే కాక అంతర్యామి స్వరూపము గూడా శృంగార సంకీర్తనలలో నున్నది. ఇంతేకాక వైష్ణవ మతాధారమైన రూపము. అవతారము అనగా క్షేత్రదైవము. సర్వక్షేత్ర దైవ స్వరూపుడు శ్రీ వేంకటేశ్వరస్వామిగా శ్రీ వైష్ణవ మర్పించి తరించినది. కనుక ఈ అన్నమయ్య కూడా ఈ అర్చావతారమునే ప్రధానముగా నాయకునిగా చేసి యెడనెడ దశావతార 'విభవ' మూర్తినీ వర్ణించినాడు.

దశావతారాత్మక పరతత్త్వమైన శ్రీ వేంకటేశ్వరస్వామి యిందు నాయకుడు.

"శిఖుత నవ్వులవాఁడు శిన్నెకా వీఁడు
వెఱపెఱగడు సూడవే సిన్నెకా" పల్లవి

"పాలసుమేనివాఁడు బోరవీఁపువాఁడు
సెలసు మోరవాఁడు సిన్నెకా
గొలుసుల వంకల కోరలతో బూమి
వెలసినాఁడు సూడవే సిన్నెకా" (12–182)

"పాలసుమేనివాడు అనగా మత్స్యావతారము' బోరవీపువాడు అనగా కూర్మావతారము" సెలసుమోరవాడు అనగా వరహావతారము, వంపు కోరలవాడు అనగా నారసింహావతారము ఈ విధముగా దశావతారములను చిత్రించినాడు అన్నమయ్య. పాలసులు దేరిన శరీరము బోరవీపు సెలసు మోర ఇవన్ని అనాగరికవ్యక్తి లక్షణము. ఇక్కడ నాయిక పల్లీకాంత. ఆమె భాషలో భావనలో నాయకుడు కూడా పల్లీయుడే. అందుచే అన్నమయ్యయొక్క నాయకుడు ఒక విచిత్రమూర్తి.

పై కీర్తనము వంటిదే ఈ కీర్తనము కూడా.

ఇందు 'రామావతార విషయము' గలదు. శివధనుస్సు విరచుట సీతను వివాహము మాడుట శూర్పనఖ అవమాన ఘట్టములను చెప్పుచు

శ్రీ వెంకటేశ్వరునిలో 'రామావతారమును' దర్శించుట గలదు.

"జిగురు వంటి వాఁడె శినకాటి చింత
శిగుతమ్మఁబోసీఁడె శిన కాటి
సేఁతి కుత్తికవాఁడు సెడకుండ దాఁచిన
పాఁతపెద్దవిల్లు బలుపున
నాఁతికొరకు వచ్చి నడిమికి విఱిశిన
శేఁతలాఁడుగదె శినకాటి

రట్టడిశేఁతల రాకాశినాయని
పట్టపుశెలి యలిఁ బడవేశి
కొట్టఁగొనముక్కు గోశివేశినట్టి
శిట్టగీఁడుగదె శినకాటి

నలుపున వెంకటనగమునఁ గోనేటి
నెలవున సొంపుతో నెలకొని
కలిమి పడుసుతోడి కాఁపురమున్నట్టి
శిలుగులాఁడుగదె శినకాటి" (12–367)

లక్ష్మిసమేతుడై వేంకటనగముపై వెలసిన వాడు శ్రీ వేంకటేశ్వరుడు నాయిక నాయకునితో రామావతారము ఆపాదించుట చేసినది.

ఇందు నాయకుని 'దశావతార' విషయములను వ్యాజ్యవ్యంగములతో చెప్పుచున్నది నాయిక ఈ కీర్తనలో.

"సీతక పడుసు దోసిటి పాల మగఁడు
బాతి పడిన నగపడునటె వీఁడు" పల్లవి (12–378)

నాయకుని బాలకృష్ణావతారము.

"కొండలంత సను గుబ్బలరాకాశి
మిండెత గవిశి పై మింగ రాఁగా
గుండె పగులనొక్క కోలనె సరగన
సెండివేసినట్టి సిసు వటె వీఁడు (12–378)

ఇందు 'పూతన' వధతో 'కృష్ణావతారము' సూచింపబడినది.

రామావతారము. "పుడుకు నుదుటివాఁడు పుదుటున దాసిన

బెడిదపు మోతల పెనువిల్లు
తొడికి విరిశివేళ దోమటి నునుఁబాల
కడుపుల తొలి పెండ్లికొడుకటె వీఁడు" (12–378–3)

ఇందు శివధనుర్భంగము, సీతావివాహము సూచింపబడినది. ఇదంతయు మహావతారము.

ఆ విధముగనే 'నరకాసురవధ' గావించి చెంచెత అయిన నాయికను చేగొని శ్రీ వేంకటేశ్వరుడై ఉన్నాడు ఈ చరణములో.

"రవ్వల సేఁతల రాకాశినాయుని
కొవ్విన మదము తెక్కొలుగొని
యివ్వలఁ దిరువేంకటేశుఁడై యున్నాఁడు
గువ్వేక నిను జట్టిగొనెఁగదె వీఁడు" (12–378)

ఇందు నాయకుడు దివ్యత్వము గలిగినవాడు. 'రామునిగా' 'కృష్ణునిగా' చివరకు మానవత్వమున పరిపూర్ణుడై 'చెంచెత' అయిన నాయికను కలిసినాడు. అనగా నాయకుడైన శ్రీ వేంకటేశ్వరుడే 'పరమపురుషుడు' వేదమూర్తి. అతడే అవతార సర్వస్వము. 'దశావతారములకు పట్టము గట్టిన కీర్తనమిది'.

"దశవిధాచరణం తన్నభవతి
దశవిధావస్థార్థం తే తత్ర" పల్లవి (12–374)

ఇందు 11 చరణములు గలవు. ఒక్కొక్క చరణమున భగవంతుని ఒక్కొక్క అవతారమును శృంగార మనోజ్ఞముగా, చమత్కారముగా అన్నమయ్య వర్ణించుచు పదకొండవ చరణమున దశావతారములను శ్రీ వేంకటేశ్వరునిలో సమన్వయించినాడు. దశావతారాత్మక ఏకైక తత్త్వమైన శ్రీ వేంకటేశ్వరస్వామిలో లీనముగావింప బడినది. 11 చరణాలలో 11 అవతారములు వర్ణింపబడినవి.

"స్థాపయిష్యామి వేదానితి వ్యాజేన
దీపితోయం మత్స్యదేహః పురా
వ్యాపారోయమేవం నచ తద్గుణాఖ్యా (1)
రూపజలధౌ కేళిరుచయే తత్ర" మత్స్యావతారము

"ధారయిష్యామి మందరమితి వ్యాజేన
ధారుకచ్ఛాపవిధాచరణం పురా
నీరసేయం తవ మనీషా ప్రియవధూ (2)
భారకుచమందరౌ భర్తుం తత్ర" కూర్మావతారము

"భువముద్ధరిష్యామి పునరితి వ్యాజేన
ధవళకిటి వైభవం ధత్సేపురా
వ్యవహృతిరియం నచ మహామహీకుచతటే (3)
తవ దంతక్షతం దాతుం తత్ర" వరాహావతారము

"దనుజం హరిష్యామి తమితి వ్యాజేన
ఘన నారసింహవిక్రమణం పురా
దనుజహర తవ మహత్త్వం తన్నచ సఖా (4)
ర్జనమిందిరాయా ప్రసర్తుం తత్ర నృసింహావతారము

"అపహరిష్యామి బలిమఖామితి వ్యాజేన
కపటవామనరూపకలనం పురా
నిపుణ ఏవం నఖలు నియతిస్సతీమ తే (5)
కపటాచరణం ఘటయితుం తత్ర" వామనావతారము

"రావణం జేష్యామి రణ ఇతి వ్యాజేన
భూపరత్వే తే భోగః పురా
ఏవం నభవతి మహీసుతా విరహం (7)
సావధానేన ప్రహర్తుం తత్ర" రామావతారము

"సంహరిష్యామి నృపజనమితి వ్యాజేన
బహ్వారుణతోయే ప్రాప్తిః పురా
సింహవిక్రమణతే స్థితిరియం నచ సతీ (6)
విహ్వలత్వం తదావేత్తుం తత్ర" పరశురామావతారము

"కంసం హవిష్యామి ఖలమితి వ్యాజేన
సంసారోయమాచరితః పురా
హింసాదూర నచ హితమిదం వ్రజవధూ (8)
సంసరణలీలాం ప్రసక్తుం తత్ర" శ్రీ కృష్ణావతారము

"పాతయిష్యే ప్రలంబమితి వ్యాజేన
జాతరోపస్య తే జననం పురా
భూతరక్షకతే ప్రభుత్వం తన్నఖలు (9)
భూతలే రేవతీం భోక్తుం తత్ర" బలరామావతారము

"బుద్ధోభవిష్యామి పురహృతివ్యాజేన
బద్ధరోష ఇతి తే ప్రాప్తిః పురా
తద్దితం నహిఖలు తదా వధూహస్త (10)
సిద్ధప్రసారేణ సేవితుం తత్ర" బుద్ధావతారము

"మారయిష్యామి కలిమతమితి వ్యాజేన
క్రూర కల్క్యవతారకోపః పురా
ధీర వేంకటనగాధీశ ఏవం నఖలు (11)
భీరుముర్వీం సంప్రీణయితుమత్ర" కలికి అవతారము

ఇందు దశావతార వర్ణన చాల రమణీయముగా వ్యంగముగా నున్నది.

"ఇన్ని చేతలును జేసెనిందుకొరకే - వీఁడు
కన్నులనె పొద్దుపుచ్చీఁ గదవే నీ కొరకే" పల్లవి

"మీనమాయఁ జెమటల మేను ముంచుకొరకే
తానే కమఠమునాయ దాఁగుకొరకే
అనుకొని కిటియాయ నదలించుకొరకే
మానఁడు కంబముచాటు మారుమోముకొరకే"

"కాలుచాఁచె నేలమీఁద గమనించుకొరకే
జాలిఁబెట్టె చేఁతలనే చంపుకొరకే
లికాయ విరహులనేఁ పెడికొరకే
శైలమెత్తె నీకుచములెత్తే కొరకే.

"కలవెల్ల నిరసించెఁ గదవె నీ కొరకే
కలికియాయెను నీసంగతికొరకే
వలపుల వేంకటేశ్వరుఁడు లోకమున
చెలువముతో మెరసెను నీకొరకే" (12–282)

ఇందు మత్స్యావతారము, కూర్మావతారము, వరాహావతారము, నృసింహావతారము, వామనావతారము, రామావతారము, శ్రీ కృష్ణావతారము, కలికి అవతారము మొదలగునవి. వ్యంగ రూపములో చిత్రించినాడు కవి. ఆయా అవతారములలోని గుణములను చెప్పుచు వ్యంగముగా ఆ పరమాత్ముని మహిమలచే వర్ణించినాడు 'అన్నమయ్య'. ఈ విధముగా దశావతార వర్ణన అనేక శృంగార సంకీర్తనలలో వర్ణించుటము గలదు. దుష్టశిక్షరణ శిష్టరక్షణ పరమాత్ముని ధర్మగుణములు. వేద పురుషుడాతడే సర్వజగద్రక్షకుడు, సర్వాంతర్యామి అతడే. అవతారముల ప్రశంస శృంగార పరముగా ఇందు చిత్రించటము విశేషము.

పంచాయుధములు :

"నీవు దురగముమీఁద నేర్పు మెరయ
వేవేలు రూపములు వెదచల్లితపుడు" పల్లవి

"పదిలముగ నిరువంక పసిఁడిపింజల యంప
పొదుల తరకసములొరపులు సెరపఁగ
గదయు శంఖంబుఁ జక్రము ధనుఃఖడ్గములు
పదివేలు సూర్యబింబములైనపుడు"

"సొరిది శేషుని పెద్దచుట్టు పెనుఁగేవడము
సిరిదొలఁక నొకచేతఁ జిత్తగించి
ధురమునకుఁ దొడవైన ధూమకేతువు చేత
నిరవైన బల్లెమై యేచెనందపుడు"

"కరకజడతో రమాకాంత జయలక్ష్మియై
తొరలి కౌఁగిట నిన్నుఁ దొడికి పట్టి
చెరచె వెను వేంకటస్వామి నిను గెలుపుమని
మెరుఁగు కుచకుంభముల మిసిమితో నపుడు" (12-210)

ఇందు పరమాత్ముని కరుణా స్వరూపమునే కాక జగత్కల్యాణార్థము అతడు దాల్చిన వైష్ణవ సంకేత రూపములనదగు పంచాయుధములను అన్నమాచార్య పై చరణమున వర్ణించినాడు. పంచాయుధములగు గద, చక్రము, శంఖము, ధనస్సు, ఖడ్గములు పదివేల రూపములతో మెరసినవట. శ్రీ మహావిష్ణువుతోపాటు ఆయన ఆయుధములు కూడా ఆరాధ్య దేవతలే. ఇవి జగత్కల్యాణ కారకములు. ఈ పంచాయుధముల స్మరణము విష్ణునామ స్మరణములతో సమానము.

ఈ కీర్తనలో 'కలికి' చేయబోయే అధర్మసంహారకాండ వర్ణింపబడినది. ఇక్కడ భగవంతుడు మహావీరుడుగా చిత్రించబడినాడు. అందుకే పంచాయుధాలు ధరించుట ఆదిశేషుని డాలుగా ధరించుట ధూమకేతువును బల్లెముగా దాల్చుట ఇత్యాదులతో యుద్ధము చేసినాడు. రమాకాంత జయలక్ష్మియై అతని వర్షించినది.

ఈ కీర్తన వీర శృంగార రసాత్మకమైనది. వర్ణన మంతయు 'త్రిపురాసురసంహార' కథవలె గంభీరముగా నడచును.

అవతార కీర్తనములలో 'బాలకృష్ణుని' జీవిత ఘట్టాలు చాల రమ్యముగా వర్ణింపబడ్డవి. బాలుడైన కృష్ణుడు పూతన రాక్షసిని సంహరించుట, గోపాలుడై గోపికలను చేరదీయుట, వేంకటగిరివాసుడై 'లక్ష్మి'తో కలసి ఉండుట ఈ కీర్తనములో స్తుతింపబడుచున్నది.

"సిన్న వాఁడవని నమ్మ సెల్లదు నిన్ను
సిన్నైన యాటదెల్ల సిక్కుసీరై పోయను" పల్లవి

"అపుర బాలకిసునరాయఁడ నీవు సంటిపాలు
సవులంటా నెత్తురెల్ల సప్పరించఁగా
కవకవ నవ్వి కన్నులు దేలగిలఁగ
సఫరన్ని యాటదెల్ల సప్పసారై పోయను"

"రారా గోపాలకిసునరాయ నీవదె గొల్ల
వారి మగువల సూపు వల్లెవేయఁగా
సూరఁబోయె రేపల్లె సొక్కని యా గుబ్బెతల
సేరలంతల కన్నుల సిన్ని సిన్ని సిగ్గులు"

"కిన్నెర వెంకటగిరి కిసునరాయఁడ నీవు
వన్నెలుగ వీది వీది వాయించఁగా
మిన్నుదాఁకి లోకానకు మేఁటియైన లకిమమ్మ
నిన్ను సేరి సరుగన నిలుసుండే సొక్కను" (12–15)

"బాలకృష్ణుని" 'వీర' మూర్తిగా వర్ణించుచు లక్ష్మిదేవి ప్రశంస తెలుపుచు శ్రీ వేంకటేశ్వరునిలో పై విషయమును ఆపాదించుట ఇక్కడ విశేషము. మరియు

"కొలనిదోఁపరికి గొబ్బిళ్ళో యదు
కులము స్వామికిని గొబ్బిళ్ళో" (12-98)

అన్నకీర్తనలో గోవర్ధనోద్ధరణము, శిశుపాల కంస సంహారము వర్ణితమైనది.

"సుతిని నరకునిఁ జంపఁ జూచినాడవు సుమ్మీ
మతి నన్నుఁదలచక మానిన నీకాన" (12-66)

అన్న కీర్తనలో "నరకాసుర వధ, హిరణ్యకశిపుని వధ, కంసుని వధ, శిశుపాల వధ, వర్ణింపబడ్డవి. కృష్ణావతారములో నాయకుడైన శ్రీ వేంకటేశ్వరుడు, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కొరకే అవతారమెత్తి చేసినవి

"కొలని లోన మును గోపికలు
మొలక నవ్వులతో మ్రొక్కిరి నీకు" పల్లవి (12-214)

అన్న కీర్తనలో "గోపికా వస్త్రాపహరణము" ఘట్టము వర్ణింపబడ్డది. ఇది "మధుర" భక్తికి సంబంధించిన విషయము. సర్వాంతర్యామి అయిన భగవంతుని గానక జీవులైన గోపికలు "మానము" దాచుటకై ప్రయత్నించగా వారికి జ్ఞానోదయము కలుగ జేసిన ఘట్టము గోపికా వస్త్రాపహరణ ఘట్టము. ఈ ఘట్టముద్వారా దేహము మానము మీద మమకారము పోగొట్టి వారి ఆత్మలలో చలనము గలిగించి మోక్షము గలిగించిన జగన్మోహనుడు అతడే. అతడే ఈ యుగమున కలియుగమున శ్రీ వేంకటేశ్వరుడు.

ఇందు బాల కృష్ణుని వీర ఘట్టములు వర్ణింపబడ్డవి.
"బండి దొక్కెఁబాము నెక్కెఁ బసులెల్లాఁదక్కె
అండఁ జిక్కె గోపికలందరికి మొక్కె"
పల్లవి (12-48)

అట్లే వేణుగానము, గోపికలతోకూడి యాడుట గొల్లవారితో గలసి అవులను మేపుకొనుట మొదలగు ఘట్టములు శృంగార పరముగా చెప్పుట అన్నమయ్య కృష్ణావతార కీర్తనములలో వర్ణించినాడు. 'భాగవత' చ్ఛాయలుగల కీర్తనలు కోకొల్లలు గలవు.

గోపికలు యశోదమ్మతో బాలకృష్ణుని దూర్తచేష్టలను ఇట్లు చెప్పుచున్నారు.

"చూడవమ్మ యశోదమ్మ
వాడల వాడల వరదలివిగో" పల్లవి

"పొంచి పులివాలుఁబెరుగు
మించు మించు మీఁగడలు
వంచి వారలు వట్టిన
కంచపుటుట్ల కాఁగులివిగో"

"పేరీఁ బేరని నేతులు
చూరల వెన్నల జున్నులును
ఆరగించి యట సగబాళ్ళు
పారవేసిన బానలివిగో"

"తెల్లని కనుఁదీగెల సోగల
చల్లలమ్మేటి జవ్వనుల
చెల్లినట్లనే శ్రీ వేంకటపతి
కొల్లలాడిన గురుతులివిగో" (12–226)

ఇందు "బాలకృష్ణుడు" పాలు వెన్న నెయ్యిని దొంగగా ఆర గించిన విషయమును గోపికలు "యశోదమ్మ" తో తెలుపుచున్నారు. గోపికల యౌవనమును దోచుకున్న గురుతులు శ్రీ వేంకటేశ్వరునిలో చూపటము విశేషము.

"చెంచెత" నాయికగా గల కీర్తనములలో " అహోబిల నృసింహస్వామి అవతారము కన్పించును.

నాయిక చెంచెత ఆమె అంగాంగ అలంకారణ విషయములను "అన్నమయ్య" చక్కగా సహజసుందరముగా చిత్రించినాడు.

"చెంపల యేరు ముంత్ల చెంచువారము నీకు
నింపుగాని మా పొందు లేలయ్యా" పల్లవి

"కమ్మనిమామయి పూఁత గదరుఁబిల్లుల గబ్బి
యెమ్మెల మా పట్టుచీర యేపెనార
సొమ్ములుఁబెంచపుకన్నుఁజూపులయమ్ములనె
వొమ్మదు నీ పొందు నాకు నొల్లమయ్యా (12-121)

గోవిందరాజులు నామ ముద్రగల దీ కీర్తనలో.

"ఒయ్యనె దగ్గరరమ్మ వూడిగాల సతులు
అయ్యో విసరరమ్మ అలశున్నవాడు" పల్లవి

"కరఁగుఁ జెమటలతో గందపుఁ బేంట్లతోడ
ఒరగి పవ్వళించున్నాఁడొత్తగిల్లి
సరసపు మాటలతో చాఁచిన పాదములతో
గురియైన సతులతో గోవిందరాజులు" (12-141)

నాయకుడు బాగుగా అలసినాడు. శరీరము చెమట మయము. గంధపు వాసనలతో ప్రక్కకు ఒరిగి ఉన్నాడు. పాదాలు చాచి ఉన్నాడు. పడతులతో గూడిఉన్నాడు. అనగా దక్షిణా నాయకత్వముతో బాటు నాయకుని అవస్థను కూడ తెలుపుచున్నది. వర్ణన. ఇందులో నాయకుడు గోవిందరాజులు.

"తెల్లని కన్నులతోడ తేనెగారు మోవితోడ
చెల్లుబడిఁ బవ్వళించీఁ శేషుని మీఁద
వెల్లిగొను వూర్పులతో వెన్నెల నవ్వులతోడ
కొల్లవలపులతోడ గోవిందరాజులు" (12-141-2)

మధురమైన మోవితోను, స్వచ్ఛమైన కన్నులతోను, అదిశేషుని తల్పము మీద శయనించి ఉన్నాడు. వెన్నెలలో నవ్వులతో, నిట్టూర్పులతో ప్రేమతో గూడి ఉన్నాడు.

"బొడ్డు పూఁపకొడుకుతో పుక్కిటి తుమ్మలముతో
నొడ్డిన రతులతోడ నోలలాడీని
వెడ్డు వెట్టి కూడెనిదె వేంకటేశుఁడింతులను
గొడ్డువోని వరముల గోవిందరాజులు. (12-141-3)

తాంబూలము సేవించువాడు, భిన్న రతులతో ఓలలాడించు చున్నాడు. నాయకుడైన గోవిందరాజులు వేంకటేశుడు ఇంతులతో కూడి ఉన్నాడు. ఈ విధముగా నాయకుని శృంగార విషయమును గోవిందరాజ ముద్ర చెప్పుచూ, వేంకటేశ్వరునిలో దక్షిణ నాయకత్వము చెప్పుచు ఇద్దరిలో ఏకత్వమూర్తిత్వము నిరూపించినాడు అన్నమయ్య.

## కోనేటివాడు కొండలరాయుడు – కోనేటి తిమ్మడు

అన్నమయ్య నాయక నామభేదములను కొన్ని శృంగార కీర్తనల్లో తెలిపినాడు. కొండలలో అనగా వేంకటాద్రిపై వెలసినవాడు కోనేటిలో వెలసినవాడు శ్రీ వేంకటేశ్వరుడేగదా !

"కొండలెక్కి దాఁటువాఁడు కొండమోచునట్టివాడు
కొండలే నెలవుగాఁ గైకొన్నవాఁడు
కొండుక పాయపువాఁడు గుబురైన తిరుమల
కొండమీఁద నెలకొన్న కోనేటివాఁడు" (12–156)

"కొండవింటివాని గుత్తగొనిన యట్టి
కొండుక పాయపుఁ గూతురు తండ్రి
కొండలరాయఁడు కోనేటి తిమ్మయ్య
కొండ తలనెత్తి గుఱుతైనవాఁడు" (12–235)

ఈ విధముగా నాయక నామభేదములు గలవు.

దశావతార కీర్తనములందు అన్నమయ్య చెప్పిన సారాంశము. తాత్త్విక దృక్పథముతో ముడిబడుచున్నది. భగవంతుని వివిధ రూపాలు చివరకు ఏకైక తత్త్వమున "లీన" మగునవే. దశావతార మూర్తులను వర్ణించి చివరకు వేంకటేశ్వరునిలో సమన్వయము చేయుటలోని రహస్య మిదే. అనాగరిక శరీరుడు, అసంస్కృత చిత్తుడు, అనిర్వచనీయుడు, సర్వాంతర్యామి, సర్వేశ్వరుడు, జగదేకమూర్తి, పరమపురుషుడు, వేద మూర్తి ఆదిపురుషుడు అంతయు దివ్యుడైన భగవంతుడే అట్టివాని అవతారములను శృంగార వీరపరముగా రచించి అత్యంత మనోజ్ఞముగా వర్ణించుటలో "అన్నమయ్య" మహాకవిగా నైనాడు.

# నా య క డు – శృం గా ర మూ ర్తి

## నా య కు డు :

శృంగార సంకీర్తనములని, ఆధ్యాత్మిక సంకీర్తనములని రెండు రకములు. శృంగార సంకీర్తనములలో శృంగారము పోషింపబడినది. ఈ శృంగార రసమునందు నాయకుల రకరకముల శృంగారావస్థలు, చేష్టలు కన్పించును. ఇందు ప్రత్యేకత ఏమనగా నాయకుడు విరహము ననుభవించుట తానె చెలి దగ్గరకు పోవుట మరియు నాయకుని విరహావస్థను చూచి చెలులు దూతికలై నాయికతో చెప్పుట మొదలగునవి కలవు. నాయికా నాయకుల భేద వైవిధ్య నిరూపణ మార్గదర్శి "అన్నమాచార్యుడే". తాళ్ళపాకవారి శృంగార పదములతో తిరువేంగళ నాథుడు నాయకుడు. అలమేలి మంగయే నాయిక. శ్రీ భూనీళాదులు, ఇతర సతులు కవితాను శృంగార సహకారిణి అగుచుండును. ఇది సాధారణ స్థితి. కొన్నియెడల కవియే నాయికై విరహవేదన అనుభవించుచు తీరులు లేకపోలేదు. అలిమేలిమంగ శ్రీ వేంకటనాథులు ఆది దివ్య దంపతులు. వారి దాంపత్య సౌభాగ్యము జగత్కల్యాణకారకము. లోకమున కాదర్శము అని "ఆనందమూర్తి" గారు తెలిపిరి.

శృంగార సంకీర్తనములందు శ్రీ వేంకటేశ్వరుడు నాయకుడుగా, నానా విధ

(i) నాయికలను జోడించి సంయోగ వియోగ భేదములచే కొలది మీరిన శృంగార రీతులతో వర్ణన సాగించినాడు. ఇందలి నాయికా నాయకులను వర్ణించిన తీరు, చమత్కారములను తూచి చూచి నచో క్రొత్త అలంకార శాస్త్రమును సృష్టింపవలసి వుండును. అని గౌరిపెద్దివారి అభిప్రాయము.

(ii) కీర్తిశేషులు రాళ్ళపల్లివారు 'అన్నమాచార్యులు శృంగార పదములను అనుకరించినంత, ఆధ్యాత్మిక పదములను అనుకరింపలేదు" అన్నమాటలు స్మరణీయములే.

(iii) అన్నమయ్య మధురభక్తి ఈ కోవకు చెందినదే. భగవంతుడగు వేంకటేశ్వరస్వామి నాయకుడు. భక్తుడు నాయిక. వేంకటేశ్వరుడు తానొక్కడే పురుషుడు. మానవకోటి స్త్రీ. స్త్రీ పురుషుల అనంత శృంగార లీలయే విశ్వము. అతని శృంగార సంకీర్తనము లందు వేంకటశైల వల్లభ రతి క్రీడా రహస్యములు వెల్లడి అగుచున్నవి.

తాళ్ళపాక చిన్నన్న అనువాదము చేసిన సంకీర్తన లక్షణ గ్రథమున శృంగార పదములను గురించి ఇట్లు కలదు.

"పదములు శృంగార వధూ
మృదుమధుర మనోజ్ఞ వాక్యమిశ్రములైనన్
విదితాఫణ గ్రామ్యోక్తులు
పదిలముగా బొంకమెఱగి పలుకఁగఁజెల్లున్" (సం.ల. 56)

"శృతులై శాస్త్రములై పురాణకథలై సుజ్ఞానుసారంబులై
యతిలోకాగమవీధులై వివిధమంత్రార్థంబులై నీతులై
కృతులై వేంకటశైల వల్లభరతిక్రీడా రహస్యంబులై
నుతులై తాళముపాక యన్నయ వచోనూత్నక్రియల్ చెన్నగుఁ"
(సం. ల. 12)

---

(i) తాళ్ళపాక కవుల పద కవితలు-భాషాప్రయోగ విశేషాలు-పుట 85
(ii) 12వ సంపుటము – పీఠిక
తాళ్ళపాకవారి పాటలు – రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
(iii) భారతి – సెప్టెంబరు 1952 పుట 281, 282–1952 ప్రచురణ.

(I) "అన్నమాచార్యుల శృంగార కీర్తనములలో ఆధ్యాత్మ సంకీర్తనముల అన్నింటిలోను నాయకుడు వివిధ రూపాలలో వెలసిన శ్రీ వేంకటేశ్వరుడు. అలమేలిమంగ అని, గోపిక అని వర్ణించిన ఆ మేలి ముసుగులో దాగి ఉన్నది అన్నమయ్య, అన్నమాచార్యుడే ఒక శృంగార నాయిక. ఒకప్పుడు 'వాసన సజ్జిక'. ఒకప్పుడు ప్రోషిత భర్తృత, ఒకప్పుడు విరహోత్కంఠితగా, ఒకప్పుడు కలహాంతరితగా, ఇలా చిత్ర విచిత్ర భంగిమలతో జగదేకపతి సాంగత్యాన్ని నిత్యము అభిల షిస్తున్న ఏకైక నాయిక 'అన్నమయ్య' అని 'ఎల్లమరాజు శ్రీనివాసారావు' గారి అభిప్రాయము.

(II) శృంగార సంకీర్తనములను గూర్చి 'రాళ్ళపల్లి వారి' అభి ప్రాయము ఈ విధముగా నున్నది. అన్నమయ్యగారి ప్రతిభ అసాధా రణముగా అతని పద కవిత్వములో వెలసినది. అదొక క్షీరసాగర సముద్రము. కావ్యమూల ధర్మమైన భావార్జనలో శైలిలో భావవైవిధ్య ములో అన్నమాచార్యుని రచనకు మించినది ఆంధ్ర వాఙ్మయములో మరొకటిలేదు... భక్తిశృంగారాలలో స్వతంత్రమైన గ్రాంధికమైన రూపాలలో సమ్మేళనముతో రసికుల హృదయములను తాండవ మాడించె భయకారపు రచనలివి."

12వ సంపుటమున అన్నమాచార్యుడు నాయక భేదాలను చక్కగా నిరూపించెను. ఈ కీర్తనములలో వేంకటేశ్వరు డొక్కడే నాయకుడు. అలిమేలిమంగ నాయిక. వీరి దివ్య దాంపత్యము అనన్యము. శృంగార నాయక భేదాలతో వేంకటేశ్వరుడు కన్పించును.

నాయకుడు :- దివ్యుడు:-

ఈ కీర్తనవల్ల నాయకుడు దివ్యుడని స్పష్టమగుచున్నది. నాయక విచార ణకు పునాది. ఈదృష్టితో నాయకుని చిత్తవృత్తివిచారణ చేయవలెను.

"దేవరచిత్తం దివ్యనిధి
దేవనిర్మిత విధీ యవధానం" పల్లవి

---

(I) అన్నమాచార్యుల తత్త్వము-అన్నమాచార్య జయంతుత్సవ సంచిక 1978

(II) వాణి పత్రిక – రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

"అతివలు నాట్యంబాడెదమని ప
న్నతి మెఱయుచు నున్నారిదివో
ప్రతినలతో రంభయు మేనకయును
ధృతి కరుణాంబుధి ధీయవధానం"

"గానవిద్య తమకంబున వినుమని
కానుకలివె సురకాంతలవి
కానుపించుకో గంధర్వ సతులను
ధీనుత పంపు సుధీ యవధానం"

"పరియకంబునఁ బవళించెదవో
సిరుల విభవములఁ జెలఁగెదవో
తిరువేంకటగిరి దేవ యన్నిటా
తిరమందితి విటు ధీయవధానం" (12–19)

దేవకన్యలైన రంభ, మేనకలు, నాట్యము చేయుదుమని వేచి యున్నారు ఓ విష్ణుమూర్తి నీవు అనుజ్ఞ ఇమ్మని వేడుచున్నారు. వారు తమ గాన విద్యలను వినుమని సురకాంతలు వేచియున్నారు. గంధర్వ సతులు వేచియున్నారు. కావున పాన్పున పవళించెదవో, లేక లక్ష్మి దేవితో గలసి ఉండెదవో ఓ వేంకటేశ నీ యిష్టము అని కవి తెలుపు చున్నాడు. ఇందు శృంగార విషయము వ్యక్తము.

దివ్యుడు — మానవుడు

"కొంకక యెవ్వతో కాని కోరి నీ బుజము మీఁద
కంకణాల చేయి వేసి కౌఁగిలించఁ బోలును
వంకలైన వొత్తులెల్ల వడిఁ గానవచ్చె నింక
బొంక నేమిటికిరా నీ బూమెలెల్లఁ గంటిమి

"ఒద్దిక నెవ్వతో గాని వోరి నీపురము మీఁద
నిద్దిరించఁ గంటమాల నీలములొత్తినది
తిద్దిన జాణవుగాన తిరిగి తిరిగి మాతో
బద్దనేఁటికిరా నేఁ బచ్చిసేయఁజాలను

"వేడుక నెవ్వతో తిరువేంకటేశ్వర నిన్ను
కూడిన నీమేనితావి కొల్లవట్టుకొన్నది.
తోడనె నా కౌఁగిటిలో దొరకొంటి వింక నిన్ను
నాడ నేమిటికిరా నాయల పెల్లఁ దీరెను" (12–84)

ఇందులో నాయకుడు సామాన్య మానవుడు. పై కీర్తనలో 18వ కీర్తనలో దివ్యుడు. కావున సమన్వయము చేసుకొన్నచో దైవమే మానవుడై నటించు చున్నాడు. ఈ దివ్యమానవు డిక్కడ నాయకుడు.

నానా భావనామూర్తి: దశావతారములందు

"దశావతారాత్మక ఏకైక తత్త్వమైన శ్రీ వేంకటేశ్వరస్వామి యిందు నాయకుడు. అతడు నానా భావమూర్తి.

"శిఖుత నవ్వులవాఁడు శిన్నెకా పేఁడు
వెఱపెఱఁగడు సూడవే సిన్నెకా" పల్లవి

"పొలసుమేనివాఁడు బోరవీపువాఁడు
సెలసు మోరవాఁడు సిన్నెకా
గొలసుల వంకల కోరలతో బూమి
వెలసినాఁడు సూడవే సిన్నెకా (12–182)

"మేఁటి కుఱుచవాఁడు మెడమీఁది గొడ్డలి
సీటకాలవాఁడు సిన్నెకా (12–182)
ఆఁటదానిఁ బాసి అడవిలో రాకాశి
వేఁటలాడీఁ జూడవే సిన్నెకా

బింకపుమోఁతల పిల్లఁగోవివాఁడు
సింక సూపులవాఁడు సిన్నెకా
కొంకక కలికియై కొసరి కూడె నన్ను
వేంకటేశుఁడు సూడవే సిన్నెకా" (12–182)

నానా భావమూర్తి సర్వసృష్టి తత్స్వరూపమే. కనుక ఈ అలంకారిక నిరూపిత నాయక సర్వస్వుఁడగును. ధీరోదాత్తుడు, ధీర లలితుడు, అనుకూలుఁడే కాదు, పరమశఠుడు, ధూర్తుడు, వంచకుడు ఇది అతని శృంగార రసభావ సంపూర్ణ స్వరూపము. ఇఁటంతయు నాతని క్రీడా ప్రపంచము. అతని కొన లీల–హేల. ఇదే శృంగారము శ్రీ వైష్ణవ మధుర దర్శనము. నాయకుడు జగన్నాయకుడు, దశావ తారమూర్తి అనాగరిక అసంస్కృత చిత్తమైన నాయిక చెలికత్తెతో అను చున్నది. "శిఖుత నవ్వులవాడు శిన్నెకా" అని ఒకే మూర్తికిని అన్వ యింపవచ్చు. దశావతారములకు అన్వయింపవచ్చు.

| | | |
|---|---|---|
| పాలసుమేనివాడు | — | మత్స్యావతారడు |
| జోరవీపువాడు | — | కూర్మావతారడు |
| సెలసు మోరవాడు | — | వరాహుడు |
| వంకల కోరలవాడు | — | నారసింహుడు |
| మేటికుఱచవాడు | — | వామనుడు |
| మెడలోని గొడ్డలివాడు | — | పరశురాముడు |
| అటదాని బాసినవాడు | — | రాముడు |
| పిల్లగోవివాడు | — | కృష్ణుడు |
| సింకసూపులవాడు | — | బలరాముడు |
| కలికి | — | కలికి అవతారము |

అన్నిటికి మూలము శ్రీ వేంకటేశ్వర తత్త్వము.

గొల్లల కాపరి, చెంచెతలతో అడవిలో దిరుగుచు అవులను మేపు కొనుచు

తిరిగెడివాడు. కనక అనాగరిక శరీరుడు అసంస్కృత చిత్తుడు. పొలసులుదేరిన శరీరము, బోరవీపు, సెలసుమోర, ఇవన్నియు ఆవాత్స్యా నకు విశేషణాలై ఒక అనాగరిక మూర్తిని చిత్రించుచున్నవి. ఇక్కడ నాయిక పల్లీ కాంత. ఆమె భాషలో, భావనలో భగవంతుడు నాయకు డిట్టివాడు. అందుచేత అన్నమయ్య నాయకుడు ఒక 'విచిత్రమూర్తి.'

వైకుంఠపతి అట్టి అడవి మనిషి వెంటనే

ఎటువంటి భోగి వీఁడెటువంటి జాణ
వటపత్రమున నున్నవాఁడా వీఁడు

పొదిగొనఁ బూచిన పున్నాగతరులలో
పొదలుఁ బుప్పొళ్ళపైఁ బూఁదేనె సోనలు
గదలుచు జడివానకాలంపుఁ బెదపెద్ద
నదులై పారనున్నతిని
కదలని నడిగడ్డ కల్పభూజంబుల
పదిలమైన నీడ బంగారు చవికెలో
కదిసిన జలరాశి కన్నెకౌఁగిటఁ గూడి
వదలకెప్పుడు నున్నవాఁడా వీఁడు

పైకొన్న సరసపుఁ బలుకులఁ గరఁగించి
యేకాంతమున సౌఖ్యమెల్లఁ జేకొనుచుఁ దా
నీకడఁ దిరువేంకటేశుఁడై యున్నాఁడు
వైకుంఠపతియైన వాఁడా వీఁడు (12–177)

ఈ కీర్తనలో శ్రీ మద్రామానుజుని వలె స్వామిని వైకుంఠపతిగా కీర్తించుచున్నాడు. ఇక్కడ వ్యక్తి జగన్నాయకుడు. జగదీశ్వరుడు. ఇక్కడ భాషవేరు, భావనవేరు. ఇది రామానుజుల వైకుంఠ గద్య వంటిది. అందులో వారు వైకుంఠపతిని దివ్య శృంగార మూర్తిగా

కీర్తించినాడు. ఇక్కడ 'వక్త' అన్నమయ్య కావచ్చు. లేదా వేదాంత వేత్తయైన సంస్కృత చిత్తుడైన 'వ్యక్తి' నాయిక కావచ్చు.

ఇట్లు కవి నాయక తత్త్వమును చిత్రచిత్రముగా వివిధముగా విరుద్ధాంశ సమన్వయతత్త్వముగా నిరూపించినాడు.

దశావతారమూర్తి

"ఇన్ని చేతలును జేసెనిందుకొరకే—వీడు
కన్నులనె పొద్దుపుచ్చెఁ గదవె నీకొరకె" పల్లవి

"మీనమాయెఁ జెమటల మేను ముంచుకొరకే
తానే కమఠమునాయ దాఁగుకొరకే
అనుకొని కిటియాయ నదలించుకొరకే
మానఁడు కంబముచాటు మారుమోముకొరకే

కాలుచాఁచె నేలమీఁద గమనించుకొరకే
జాలిఁబెట్టె చేఁతలనే చంపుకొరకే
యేలికాయ విరహులనేఁచెడికొరకే
శైలమెత్తె నీకుచములెత్తే కొరకే

కలవెల్ల నిరసించెఁ గదవె నీకొరకే
కలికియాయెను నీసంగతికొరకే
వలపుల వేంకటేశ్వరుడు లోకమున
చెలువముతో మెరసెను నీకొరకే" (12–282)

భగవంతుని దశావతారములు మోసుకొనుట తనను తాను దాచుకొనుట కోసమేనని నాయిక శృంగార స్వరూపిణియై నాయక శఠాత్మతను వర్ణించుట ఈ కీర్తనలో వ్యంగ సౌంధర్యము. అనగా దశావతారాలు నిజముగా తనను దాను మరొక రూపములో దాచుకొనుటయే. ఈ దాచుకొనుట లోకపంచన. అది నాయకుని శఠధృష్ట నాయకత్వమని నాయిక ఆక్షేపించుట ఈ విషయమును శృంగార రసాత్మకముగా వర్ణించుట విశేషము.

| | | |
|---|---|---|
| "మీనావతారము | — | చెమటమేను ముంచుకొరకే |
| కమఠమగుట | — | దాగుకొనుటకొరకే |
| కిటి యగుట | — | అచలించుటకే |
| కంభము మాటుని దాగుట | — | మారుమోముకొరకే |
| కాలుచాచుట | — | గమనించుటకొరకే వామన |
| జాలిబెట్టె చేతలు | — | చంపుటచే పరశురాముడు |
| ఏలికయగుట | — | విరహులను బాధించుటకొరకే-రాముడు |
| శైలమెత్తుట | — | కుచశైలాలెత్తుటకే కృష్ణుడు |
| కలవెల్ల నిరసించుట | — | కలికి |

ఇట్లవతార కథనము శృంగార రసోన్ముఖముగా వర్ణించుట 'అన్నమయ్య' చూపిన చాతుర్యము.

అదివ్యనాయకత్వము :—

కొన్ని చోట్ల నాయకుడు సామాన్య మానవుడు పై దానికి పై కీర్తనకు విరుద్ధము.

"చెట్ట వట్టేవేరా నన్నుఁ జెంచుదానిని
పుట్టతేనెలారగించి పోకవుండేవా" పల్లవి

"కుదురు గచలని నా గుబ్బలే చూచితి గాని
గదరుఁ బుఱుఁగు కంపు గానవైతివిగా
చిదిమినా నెఱఁగవు చేరేవు నా పొడగని
గుదికొన్న మరునమ్ము గుండె దాఁకెనా

ఇన్కువ గరఁగి వేంకటేశ నన్నుఁ గూడితివి
వొక్క నిమిషమోతువ నోపవైతిగా" (12–86)

ఇందులో కేవలము మానవ చేష్టలే అభివర్ణింప బడ్డవి. ఇది అదివ్య నాయకత్వం.

ధీరోదాత్తుడు : ధీరోలలితుడు :—

ఇది స్వభావమును బట్టి, రస విషయమును బట్టి శృంగార వీర రస చిత్తవృత్తి గలవాడు. అతడు దక్షిణుడు, కవి నాయకుని బాలునిగా, నిరూపించిన వివిధ ఘట్టములలో బాలచేష్టలు బాల్యమున సాధించిన కార్యములు, దశావతార కీర్తనములందు, వీర, శృంగార మూర్తిగా వర్ణింపబడినాడు.

గతమున బాలుడైన నాయకుడగు శ్రీ కృష్ణుడు పూతన రాక్షసిని సంహరించుట. గోపికలను ప్రేమించుట మొదలగునవి కవి చెప్పుచు, నేటి యుగమున వేంకటగిరి నిలయుడై లక్ష్మితో కూడి ఉన్నాడని వర్ణించుచున్నాడు. అన్నమయ్య వీరశృంగారము లందు నాయకుడు ధీరోదాత్తుడు. సౌంధర్యము గలవాడు. పరాక్రమవంతుడు. శృంగార నాయకుడు కూడా.

"అవుర బాలకిసునరాయఁడ నీవు సంటిపాలు
సవులంటా నెత్తురెల్ల సప్పరించఁగా
కవకవ నవ్వి కన్నులు దేలగిలఁగ
సవరన్ని యాటదెల్ల సప్పసారై పోయను

రారా గోపాలకిసునరాయ నీవదె గొల్ల
వారి మగువల సూపు వల్లెవేయఁగా
సూరఁబోయె రేపల్లె సొక్కని యా గుబ్బెతల
సేరలంతల కన్నుల సిన్ని సిన్ని సిగ్గులు

కిన్నెర వెంకటగిరి కిసునరాయఁడ నీవు
వన్నెలుగ వీది వీది వాయించఁగా
మిన్నుదాఁకి లోకానకు మేఁటియైన లకిమమ్మ
నిన్ను సేరి సరుగన నిలుసుండే సొక్కెను" (12-15)

నాయిక అనుచున్నది నాయకునితో "నీవు చిన్నవాడని నమ్మకూడదు. నీవు బాలుడవైన వీరోచిత కార్యములు చేసితివి. 'పూతన' రాక్షసి యొక్క పాలు త్రాగుచు, రక్తము పీల్చి దానిని హరించితివి. ఇక్కడ వీరుడు. వ్రేపల్లెలో గోపికలలో ప్రేమ బీజము నాటినావు. వారి కన్నులలో సిన్ని సిన్ని సిగ్గులు కలుగుచున్నవి." అనుటలో శృంగార చేష్టలతోపాటు శృంగార రసము పోషింపబడినది. మరియు వేంకటగిరివాసుడైన నాయకుడు, వన్నెకాడై, వీధి వీధిన ప్రేమనుగూర్చి చెప్పగా 'లక్ష్మి' శీఘ్రముగా వచ్చి అయన ప్రక్కనే నిలుచున్నది. కావున ఇక్కడ వీర శృంగారము పోషింపబడినది. కావున నాయకుడు ధీరోదాత్తుడు. ధీరలలితుడు. సామాన్యముగా ఈ కీర్తనలలో ఈ రెండు గుణాలు పెనవేసుకొనియే యుండును.

నాయకుని వీరోచిత కార్యములు బాల్యమునందు 'నరకాసుర వధ, కంసవధ, ఇతరములు చేసి మరల యౌవనమున "లక్ష్మి" ని పెండ్లాడినాడు.

"అరుదుగ మును నరకాసురుఁడు
సిరులతోఁ జెరలు దెచ్చిన సతుల
పరువపు వయసులఁ బదారువేలను
సొరిదిఁ బెండ్లాడిన సుముఖునికి

చెందిన వేడుక శిశుపాలుఁడు
అంది పెండ్లాడఁగ నవగళించి
విందువలెనె తా విచ్చేసి రుకుమిణి
సందడిఁ బెండ్లాడిన సరసునికి

దేవదానవులు ధీరతను
దావతిపడి వార్ధి దరుపఁగను
శ్రీ వనితామణి జెలఁగి పెండ్లాడిన
శ్రీ వేంకటగిరి శ్రీ నిధికి – శోభనమే పల్లవి (12–18)

ఇందులో 'నరకాసురుడు' దేవలోకముపై దండెత్తి సురలను జయించి వారి సిరి, సతులను తెచ్చి బంధీలుగా చేయగా వారిని విడిపించి, పదారువేల స్త్రీలను వివాహమాడి సుముఖుడైనవాడు శ్రీకృష్ణుడు ఇందు వీర, శృంగారములు రెండును పోషింపబడ్డవి.

రుక్మిణి వివాహ ఘట్టమున 'శిశుపాలుని కాదని విందుకు విచ్చేసి, కృష్ణుడు రుక్మిణిని వివాహ మాడినవాడు శ్రీ కృష్ణుడు. ఇందు లోను వీరము శృంగారము సమముగా గలదు. 'క్షీరసాగర మదనమున' శ్రీ వనితామణిని, వివాహము చేసుకొన్న శ్రీ వేంకటేశ్వరుడు ఇట నాయకుడు. కావున నాయకుడు ధీరోదాత్తుడు. పై మూడు ఘట్టములలోను వీర రసము ద్వారా శృంగారము చెప్పటము విశేషము.

—o—

దక్షిణుడు :— దక్షిణ నాయకత్వము గల కీర్తనలు అనేకము. నాయిక ఖండితగా గల కీర్తనములందు నాయకుడు దక్షిణా నాయకుడుగా కన్పించుట విశేషము. అట్లే 'కలహాంతరిత' నాయిక గల కీర్తనలలో నాయకుడు దక్షిణుడుగా కన్పించును. అన్నమయ్య ప్రారంభించిన శృంగార సంకీర్తనలో మొదటి కీర్తనలోనే దక్షిణ నాయకత్వము చెప్పబడినది. కావున అన్నమయ్య 'వేంకటేశ్వరుని' దక్షిణునిగా భావించెను.

నాయిక నాయకుని కొరకై అర్ధరాత్రిదాకా వేచియున్నది నాయకుడు మాత్రము అర్ధరాత్రిదాకా అక్కడక్కడ తిరుగాడుచున్నాడు. మదనతాప తీవ్రతచే తిరుగాడుచున్నావు నీకు ఎంతమంది నాయికలు గలరు అని ఖండించు చున్నది. నాయిక.

అద్దమరాతిరిదాఁకా నందునిందు నుండివచ్చి
వద్దువోరా నీకునింత వలసినొల్లములు
నిద్దుర గంటికి లేక నీకునుండ వారమా
వొద్దిక చాలని వారముండినా నుండితిమి"

"యేఁకట దీర నీకు నెందరు గలరని
వోకల పులుసు కలుపులఁ బుచ్చువలెనా" (12-1)

నాయకుని భోగదృష్టి దక్షిణ నాయకత్వము మరొకచోట గన్పించును. నాయిక అనుచున్నది ఒక నాయికతో గూడి ఉన్నావు. మరి నాతో నేమి పని యనుచు. నీ శృంగార చేష్టలు మానుకోమనుచున్నది.

"అంగన వొకతె నీకు ఆకు మడ చియ్యఁగా
బంగారుతూఁగు మంచముపై నీవుండి
వుంగరాల వేళ్ళతో నువిద మొలనూళ్ళ
చెంగటఁ జాచిన ఆచేత నన్నంటేవు" (12—4)

పాన్పుపై నీ పాదములను ఒక నాయిక ఒత్తుచుండగా నీవు సేద దీర్చు కొనుచు, ఆ పాదములను నాపై జారజాచుచున్నావు. నీ భోగదృష్టి చాలించు అంటున్నది నాయిక.

"పడఁతి వొక్కతె నీకు పాదము లొత్తఁగను
బడలి కప్పురశయ్యపై నీవుండి
కడుఁ దమకమున నెక్కడో మోవఁ జాఁచిన
పడిగప్పఁ బాదాలు నాపైఁ బారఁజాఁచేవు" (12–4)

"ఇచ్చట నొక్కతె గుబ్బలెదురు చూపఁగను"

ఈ విధముగా నాయకుడగు వేంకటేశ్వరుని దక్షిణ నాయకత్వము కన్పించుచున్నది. మరొకచోట వసంతోత్సవ వేడుకలు జరుగుచున్నవి. భిన్న సతులతో నాయకుడు రసికుడై ఆటలాడుచున్నాడు. చక్కని శృంగార చెష్టలు వ్యక్తమగుచున్నవి.

"రాగదే చూతఁడిదె రసికుఁడగు కెలవాడి
కౌఁగిటి రమణితోడ కనకగిరి వాని" పల్లవి

"అదిగదె వసంతంబులాడీఁ గూడి
కదలుఁగనుఁ గవల చక్కని సతులతో
వెదకి పై కుంకుమలు వేసీ రాసి
వుదుటుచనుదోయిపై నొదిగి వొదిగి
అప్పుఁడగు కెలవాడి అదె కనకరాయఁడై
కప్పురము చల్లి చక్కని సతులపైని" (12–14)

"రారా గోపాలకిసునరాయ నీవదె గొల్ల
వారి మగువల సూపు వల్లె వేయఁగా
సూరఁబోయె రేపల్లె సొక్కని యా గుబ్బెతల
సేరలంతల కన్నుల సిన్ని సిన్ని సిగ్గులు" (12–15)

నాయకుడగు కృష్ణుడు గొల్లవారి మగువుల చూపులకు గాలము వేసితివి. ఆ గోపికల కన్నులలో నుసి సిగ్గులు కలవారై వున్నారను చున్నది నాయిక. ఇందు భిన్న నాయికలపై అనురాగము కలిగి ఉన్నాడు. నాయకుడు. కావున నాయకుడు 'దక్షిణుడు'.

భాగవత చ్ఛాయలు గల కీర్తనలలో నాయకుడగు వేంకటేశ్వ రుడు దక్షిణుడు. శోభనము పదాలతో కీర్తన రచించి అందు నాయ కుని 'దక్షిణునిగా' చిత్రించినాడు. అన్నమయ్య. ఇందు గోపికలను రుకిమిణిని క్షీరసాగర మదనమున వెలసిన పనితామణిని అయిన నాయి కను వివాహమాడిన విధము.

"అరుదుగ మును నరకాసురుఁడు
సిరులతోఁ జెరలుదెచ్చిన సతుల
పరువపు వయసులఁ బదారువేలను
సొరిదిఁ బెండ్లాడిన సుముఖునికి" 'శోభనమే'

"చెందిన వేడుక శిశుపాలుఁడు
అంది పెండ్లాడఁగ నవగళించి
విందువలెనె తా విచ్చేసి రుకుమిణి
సందడిఁ బెండ్లాడిన సరసునికి 'శోభనమే'

"దేవదానవులు ధీరతను
దావతిపడి వార్ధి తరువఁగను
శ్రీ పణితామణిఁ జెలఁగి పెండ్లాడిన
శ్రీ వేంకటగిరి శ్రీ నిధికి" 'శోభనమే' (12-18)

ఇందు భిన్న నాయికలగు గోపికలు, రుక్మిణి–లక్ష్మిని, పెండ్లా డుట చెప్పబడినది కనుక నాయకుని దక్షిణత్వము చెప్పక చెప్పినట్లే.

"పొందెఱుఁగుదునందువు భోగినందువు నీ
యందరు సతులకు నేనాకు మడిచిత్తునా" పల్లవి

"ఎవ్వతెకై నాను మన్ననఁ జూచేవు
అవ్వలి యివ్వలి నీ యంగనల వొద్దను
పవ్వళించి వుండఁగా నేఁ బాదములొత్తుదునా" (12–65)

ఇందు నాయకుని దక్షిణ నాయకత్వము వ్యక్తమగుచున్నది.

"ఎందరికి మోహించి యెందువోతివో నీ
యందపుఁ జేఁతలు నాతో నానతియ్యరాదా" పల్లవి

"పాదమున నంటిన పచ్చకప్పురములోన
వేదుగాఁ దులసితావి విసరీని
యేదెసఁ బవ్వళించితి వెవ్వతె పాదములొత్తె
నాదరముతోడ నాతో నానతియ్యరాదా"

"యెలమి నెక్కడకేఁగి యెవ్వతెకు మొక్కితివో
అలవి దేరఁగ నాతో నానతియ్యరాదా" (12–190–1–2)

ఇక్కడ నాయిక నాయకుని నిగ్గదీయుచున్నది. అన్యస్త్రీ సంగమ దూషితుడుగా నాయకుడు వర్ణింపబడినాడు. మరొకచోట నాయకుని దక్షిణా నాయకత్వమును నాయిక ఖండించుచున్నది.

"పన్నీరు చల్లెరా నీపై పలచని దేవ్వతో
అన్నువయలపుతోడ నసలాయఁ జెక్కులు" పల్లవి

"కప్పురము చల్లె నీపై కలికి యదెవ్వతో
యిప్పుడె నీ వురమెల్ల నెత్తి నాయను
చెప్పరాని మురిపెంపు చేఁతలెల్ల నాకును
కప్పినఁ గప్పఁగరాని గతులాయ నిప్పుడు (12–91)

మృగనాభి చల్లె నీపై మెలఁత యదెవ్వతో
తెగువ నీమోమెల్ల తెల్లనాయను
కుంకుమ చల్లెర నీపై కోమలి యదెవ్వతో
సంకె దేరి నీమేనెల్లా చల్లనాయను" (12–91)

ఈ విధముగా నాయిక పన్నీరు చల్లినది. మరొక నాయిక కలియుచున్నది. దక్షిణ నాయకుడగు వేంకటేశ్వరునితో అనేక నాయికల యందు వలపుగలవాడు దక్షిణ నాయకుడు. కావున దక్షిణుడే ఇక్కడ నాయకుడు.

మరొకచోట నాయకుని మాయదారి మాటలు నమ్మి కొంతకాలము వేచి ఉన్నారు నాయికలు. చివరికి విసిగి అనుచున్నారు.

"వద్దువోరా నీవు గడు వచ్చి తడవాయనేరు
నిద్దురపుచ్చేవు నేము నీకొలఁదివారమా పల్లవి (12–149)

భిన్న నాయికలు నాయకునితో శృంగార క్రీడలు జరిపినారు. ఆ సంభోగ చిహ్నములు చూచి నాయిక నాయకునితో అనుచున్నది.

"గయ్యాళి యెవ్వతో కాని కస్తురివాట్లు చూడ
నొయ్యారముగా వేసె నుదుటైన గుబ్బల
కయ్యపుఁ గూటముల నీకౌఁగిలెల్లానంటె నీవు
పుయ్యక పూసిన కమ్మఁబూఁత వింతలాయరా

గొంటెత యెవ్వతోకాని కొదలేని తమకి తా
నంటఁగాక నిన్నుఁగూడె నదిరీ పాటునను" (12–149)

కావున నాయకుడు ఇతర నాయికల సాంగత్యము పొందినాడు.

నాయకుడు బాలకృష్ణుడుగా నున్నాడు. తరువాత యౌవనుడై, గోపికలతో కూడి ఉన్నాడు, శృంగార చేష్టలు చేయుచున్నాడు. అతని చేతలను చెలులు ఇట్లు చెప్పుచున్నారు. ఇందు నాయకుని దక్షిణ నాయకత్వముతో బాటు, ఉన్నత శృంగార భావనలు, భావప్రదర్శన అత్యంత సుందరముగా గలదు.

"చిన్నవాఁడు మద్దులు వంచినవాఁడు తా
నున్నవాఁడే యిపుడు నాయెదయఁడై నేఁడు పల్లవి

గోవులఁ గాచినవాడు గొల్లెతల మేనిగబ్బుఁ
దావుల పెనుభ్రమలఁ దగులువాడు
కోవిదుఁడెట్లనాయఁ గోమలులఁ బదియారు
వేవురను వలపించే వెరవరెట్టాయనే

వెన్నలారగించువాఁడు విడువక వెకలియై
కన్నచోనే తిరిగేటి గద్దరీఁడు
వన్నెకాఁడెట్లానాయ వడి గోపవనితల
నెన్నరాని చేఁతలెల్ల నెట్టు సేసినాఁడే" (12-156)

బడియారువేల గోపికలను వలపించినవాడు శ్రీకృష్ణుడు. అనుకోని విధముగా శృంగార చేష్టలు ఆ చెలులతో చేసినాడు.

ఈ విధముగా నాయకుడగు వేంకటేశ్వరుడు శృంగారనాయకుడగు దక్షిణుడుగా (12వ సంపుటములో) అనేక కీర్తనల్లో కనిపించును. విశేష మేమనగా "ఖండితో – కలహాంతరితో" అయిన కీర్తనములలోను, కవినాయికై కీర్తించు కీర్తనలలోను నాయకుడు దక్షిణుడుగా కన్పించును.

అనుకూలుడు :

నాయకుడు కొన్నిచోట్ల 'అనుకూలుడుగా' కన్పించును. విశేష మేమనగా నాయిక స్వీయ–స్వాధీనపతికగా గల కీర్తనములలో తప్పక నాయకుడు అనుకూలుడై యుండును. అలిమేలిమంగ స్వీయ–దివ్య– ఈమేయే స్వాధీనపతికగా కన్పించును. ఈమె యెడ నాయకుడు అను కూలుడు. అన్నమయ్య రచనలో అలిమేలిమంగ నాయిక ప్రత్యేకత సంతరించుకొన్నది. ఆమెపైగాక వేంకటేశ్వరునిపై భక్తి ప్రపత్తులు సంతరించు కొన్నవాడు అన్నమయ్య, మరియు వైష్ణవ భక్తితత్త్వము

గలవాడు. నాయికా నాయకులైన అలమేలిమంగ, వేంకటేశ్వరులు ఆది దంపతులు. వారి దాంపత్యము అనన్యము. ఈమె యెడ నాయకుడు అనుకూలుడుగా ఉండునట్లు చిత్రించినాడు అన్నమయ్య.

ఇది అలమేలి మంగ అభినయ కీర్తన. ఇందు నాయిక స్వాధీన భర్తృక—స్వీయనాయకుఁడగు శ్రీ వేంకటేశ్వరుడు శృంగార నాయకుడైన అనుకూలుడు.

"అలరులు గురియఁగ నాడెనదే
అలకలఁ గులుకుల నలమేల్ మంగ" పల్లవి

"అరవిరి సొబగుల నతివలు మెచ్చఁగ
అరతెర మరఁగున నాడెనదే
వరుస పూర్వదువాళపు తిరుపుల
హరిఁగరఁగింపుచు నలమేల్ మంగ" (12—24)

'హరి' మనసును కరగించుచు అలమేలిమంగ అభినయించు చున్న స్వీయ—స్వాధీన అయిన శృంగార నాయిక. నాయకుఁడు ఆమెతో నున్నాడు. అందువలన నాయకుఁడు 'అనుకూలుడు' మరియు

"మట్టపు మలపుల మట్టెల కెలపుల
తట్టెడి నడపుల దాఁటె నదే
పెట్టిన వజ్రపు పెండెపు తళుకులు
అట్టిట్టు చిమ్ముచు నలమేల్ మంగ
చిందుల పాటల శిరి పొలయాటల
అందెలఁ మోతల నాడెనదే
కందువ తిరువేంకటపతి మెచ్చఁగ (12—24)
అందపు తిరుపుల నలమేల్ మంగ"

శృంగార భావనతో బాటు, భావ ప్రకటన సౌలభ్యముగల పద లాలిత్యముతో బాటు అభినయానుకూల్యము గల కీర్తనగా నున్నది. హరి

మది కరగించి 'అనుకూలుడగు' నాయకుని కౌగిట అలిమేలి మంగ చేరినది. ఇందు ఇతర నాయికల ప్రశంస లేదు. నాయికా నాయకుల విషయమే ఇందు గలదు.

అట్లే మరొకచోట నాయకుడు అనుకూలుడుగా కన్పించును. నాయిక అయిన అలమేలిమంగ యొక్క అలంకార వర్ణనను ఆమె వేంక టేశ్వరుని కూడిన 'వైనమును' చెలులు అత్యంత రమణీయముగా తెలుపుచున్నారు.

"కులుకక నడవరో కొమ్మలాలా
జలజలన రాలీని జాజులు మా యమ్మకు" పల్లవి (12-73)

నాయిక కేశాలంకరణము చేసుకొని జాజులు ముడిచినది కొప్పున. ఆమెను తీసుకొని వెళుచున్నవారు చెలులు కులుకక నడవండి లేకపోతే జాజులు జడనుండి రాలిపోవును అంటున్నారు. అలంకరణ విశేష ముతో బాటు 'జల-జల' జాజులు రాలుట అన్నమాటల్లో చక్కని భావ ప్రదర్శనము గలదు. ఇది అన్నమయ్య రచనలోని ప్రత్యేకత.

"ఒయ్యనే మేను గదలీ నొప్పుగా నడవరో
గయ్యాళి శ్రీ పాదతాఁకు కాంతలాలా
పయ్యెద చెఱఁగు జారీ భారపు గుబ్బల మీఁద
అయ్యో చెమరించె మా యమ్మకు నెన్నుదురు" (12-73)

"మాయమ్మ" అనుచోట నాయిక స్వీయ స్వాధీనగానే కాక జగజ్జననిగా కన్పించును.

"చల్లెడి గందవొడి మైజారీ నిలువరో
పల్లకి వట్టిన ముద్దుఁ బణఁతులాల
మొల్లమైన కుండనపు ముత్యాల కుచ్చులదర
గల్లనుచుఁ గంకణాలు గదలీ మాయమ్మకు"

"జమళి ముత్యాలతోడి చమ్మాలిగ లిడరో
రమణికి మణుల నారతులెత్తరో
అమరించి కౌఁగిట నలమేలుమంగనిదె
సమకూడె వేంకటేశ్వరుఁడు మాయమ్మకు" (12-73)

నాయిక జాజులు ధరించినది సిగలో. భారపు గుబ్బలపై పయ్యెద చెఱఁగు జారినది. గంధపు పొడి నాయిక శరీరమునుండి రాలు చున్నది. ఆమె 'జడకు' ముత్యాల కుచ్చులు ధరించినది. చేతులకు బంగారు గాజులు ధరించినది. ముత్యాల చీర ధరించినది. మణులతో నాయికకు హారతులిమ్మని చెలులు అంటున్నారు. అంతలోనే నాయిక అగు అలమేలిమంగను అనుకూల నాయకుడైన వేంకటేశ్వరుడు చేరదీసి కౌగిలించినాడు. వీరిద్దరి శృంగారము దివ్యము. వీరి దాంపత్యము నిత్యము.

"అప్పటిని చెక్కు నొక్కేవందుకా యిది
యెప్పుడో కూడితిరి మీరిందుకా యిది" పల్లవి

"కుందనపు బొమ్మవలెఁ గోపగించుకొని రాఁగా
నందలానఁ బెట్టుకొంటివందుకా యిది
జందెపు ముత్తెపుఁబేరు సందులదండల నిట్టే
యిందమంటానింతికిచ్చితిందుకా యిది

"దీకొని కోమలి నిన్నుఁ దిట్టుచు దగ్గరి రాఁగా
ఆకు మడిచియ్యఁ జూచేవందుకా యిది
మీకు మీకే మందటాడి మీరు మీరేమిలోన
యేకమై కూడితిరి మీరిందుకా యిది

ముద్దులమోముల మీ మీ మోవులపై చేఁతలెల్ల
నద్దములో పలెఁ జూచేరందుకా యిది
తిద్దు కొంటిరి రతులు తిరువేంకటేశ మీ
యిద్దరికి నింపులాయ నిందుకా యిది." (12–106)

ఎప్పుడో నాయికా నాయకులు కలసిపోయినారు. కొంతకాలమునకు నాయిక కోపించినదిట్టిన ఆమెను అందలమెక్కించి దగ్గర చేరదీసి తన దరిలో జేర్చుకొన్నాడు నాయకుడైన వేంకటేశ్వరుడు. కావున నాయకుడు అనుకూలుడు. ఇతర నాయికల ప్రశంస లేదు.

ఇందలి శృంగార భావము "నాయికా నాయకుల మోములపై ముద్దుల ముద్రలు గలవు. వాటిని అద్దములో చూచుకొనుచున్నారు. అన్నది. "మీరు లోలోన ఏకమైతిరి" ఈ వాక్యములోనే వారిద్దరి అన్యోన్యానురాగము తెలియును.

అట్లే మరొకచోట నాయిక నోము నోచినది చివరకు నాయకుని కలసినది.

"భామ నోఁచిన నోము ఫలము సఫలముగాను
కామతాపంబునకు కాండవము నోమె" పల్లవి

"కొమ్మ చలిమందులకు గొంతిదామెర నోమె
కమ్మఁదావులకు మును గౌరినోమె"

"ఎలమితోఁ దిరువేంకటేశు కౌఁగిటఁ గూడి
లలితాంగి నిచ్చకల్యాణంబు నోమె" (12–127)

అంత్యాను ప్రాసముతో గల ఈ కీర్తనలో నాయిక భిన్నరకాల నోములు నోచినది. ఆ నోములు సఫలమైనవి. ఇట పదలాలిత్యము గలదు. తీరని ప్రేమచే నాయిక నాయకుని కౌగిటిలో చేరినది. వారి పొందు నిత్య కల్యాణము అయినది. అన్య నాయికల ప్రశంస లేదిచట. కేవలము నాయికా నాయకుల ప్రశంస మాత్రమే గలదు. నాయికను నాయకుడు చేరదీయుట వలన అనుకూలుడు.

ఈ కీర్తనలోను నాయకు డనుకూలుఁడే
"గుట్టునఁ గోరికలెల్లఁ గొల్లవట్టీ నీ
పట్టపుదేవికి నీకుఁ బల్లాండు పల్లాండే పల్లవి

"పచ్చల సందిదండలు సోహుపురులు మెరయ
నెచ్చెలిపై మేను సోఁక నిలుచుండి
పచ్చవిలుకాని తల్లి బంగారు దోసిట నీపై
బచ్చకప్పురము చల్లీఁ బల్లాండు పల్లాండే"

"మంతనపు మాటఁలతో మాటుగా నిన్ను సొలసి
కొంతపు గోళ్ళ నిగ్గు గుమ్మరింపుచు

చెంతలఁ జెంగలువఁబు చెలులు చేనందియ్యఁగ
పంతమున నీపై వేసి పల్లాఁడు పల్లాండే"

"అలరుల మేడలోన అలమేలు మంగ నీ
యతియిక ధీరఁ బ్రేమ నలరఁ జేసి
కలసి వేంకటేశ నీ కౌగిఁలి చేకొని నిదె
పలుమారు మీకు మీకుఁ బల్లాండు పల్లాండే" (12-188)

నాయిక అలమేలిమంగ 'స్వాధీన' అను శృంగార నాయిక. ఈమే స్వీయ దివ్య. ఈమె నాయకుని పట్టపుదేవి. కావున నాయకుడు అను కూలుడు. ఈ కీర్తనము నందు జానపద చ్ఛాయలు కలవు. ఇందు నాయికా నాయకుల అన్యోన్యత ఇక్కడ వ్యక్తమగుచున్నది. 'అల మేలిమంగ' అలుకను తొలగించి ప్రేమతో నాయకుడు ఆదరించినాడు.

"పల్లాండు–పల్లాండు" అనే పదములను వాక్యవాక్యమున పేర్కొని నాయిక శృంగార భావములను వివరించుచున్నారు చెలులు.

"తఱచు సూసకపు ముత్యపుఁ దలఁబాలతో
నెఱుల తుఱుము వంచీనే నెలఁత" పల్లవి
ముచ్చటలేనగవుల ముంగిట ముగ్గులువెట్టి
నిత్యకల్యాణములాడీనే నెలఁత

మరువింటి పేరింటి మంచిలగ్నమునందు
పరువంపుఁ జనుతోయి పరుపుమీఁద
తిరువేంకటగిరిదేవుని కౌఁగిటఁ గూడి
నిరతంపు సిరులందెనే నెలఁత" (12–189)

ఇందును నాయకుడు 'అనుకూలుడుగా' కన్పించును. పెండ్లికుమార్తె అయిన నాయిక వివాహ సమయోచితాలంకరణను ధరించినది. పచ్చని తోరణాలు గల పలుకులింట పచ్చి ముత్యాల్లాంటి 'భాసికము' కట్టి పెద వులపై నగవునుంచి నిత్యకల్యాణము చేసుకొన్నది. నాయిక అయి రాతి పూసుకొన్న పెండ్లి కుమార్తె మంచి శుభ లగ్నమున పాన్పుమీద నాయ కుడైన వేంకటేశ్వరుని కౌగిలిలో ఒదిగి ఉన్నది. కావున నాయిక స్వాధీన నాయకుడు అనుకూలుడు.

## శ ఠు డు

అన్నమాచార్య కీర్తనములలో కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వరుని "శఠునిగా" నిరూపించుట స్వామి శృంగార క్రీడలలోని దివ్యతను చెప్పుట భక్తునకు దేవునకు నడుమ జరుగు దాగుడు మూతలాట 'శఠ' శృంగార ద్వారంగా వ్యక్తీకరింపబడుతున్నది.

"చెల్లునంటా వచ్చి వచ్చి చెట్టవట్టేవు
తొల్లియు నెందరినిట్టె దొమ్ములఁ బెట్టితివో" పల్లవి

"ఆఁపరాని తమకాన నాసచేసేఁగాక యింత
మాఁపు దాఁకా నీ తోడి మాటలేలరా
దాఁపరాని మదనముద్రలు మేననవె నీకు
నేఁపుచు భ్రమలఁబెట్టి యెవ్వతె సేసినవో" (12–29)

నాయిక ఖండిత. ఈమె నాయకుని కపటప్రేమను ఖండించు చున్నది. భోగ చిహ్నములను చూచి "నాకు చెల్లుననుచు వచ్చి నన్ను పట్టుకొన్నావు" పూర్వ మెందరినిట్లు చేసితివో కాని ఆపలేని కోరికలచే, ఆశచే ఇంతరాత్రిదాకా నీతో మాటలాడను అదంత వ్యర్థము". ఏ నాయికతో గూడియుంటివో. అనుచున్నది. నాయిక. అందువలన నాయకుడు ఒక నాయిక యందు మరొక నాయిక యందను రాగము చూపు చున్నాడు. కావున నాయకుడు శఠుడు.

అట్లే మరొక చోట నాయిక అనుచున్నది.

"ఉండలేక నీ వద్దనే పుసుకంటిఁ గాక యింత
బండుబండు నేసిన యీ ప్రాణమేలరా
పుండుగాఁగఁ జిత్తమెల్లఁ బొక్కఁజేసితివి నా
యండనుండే యెవ్వతెకు నమ్మడు వోయితివో (12–29)

ఇట నాయిక అన్నమాటలద్వారా నాయకుడు శఠుడు.

"నా యెడనుండే యెవ్వతెకు నమ్మిడు వోయితివో అనుట వలన కపట్మప్రేమ గల నాయకుని మనస్తత్వము తెలియుచున్నది. అటే ఈ చరణమునందు

"ఘనుఁడ వేంకటరాయ కమ్మని విరులు
మునుపనెవ్వతో నీపై ముడిచి వేసెనవో" (12–29)

ఈ కీర్తనములో నాయకుడు శఠుడై కన్పించును. నాయిక 'ఖండితగా' పై ఈ రీతిగా ఆక్షేపించుచున్నది.

"ఆన వెట్టుదువు నీవప్పటి నానోరణఁచి వోరి
నీ నిజానకు నాతో నేఁడైన మానరా" పల్లవి

"పచ్చడాన జవ్వాది పరిమళమేడదిరా
పచ్చిసేఁతలు చెక్కిళ్ళపై నీకేడవిరా
గచ్చుమోవిమీఁదనున్న కసిగాటులేడవిరా
యిచ్చకుఁడ కనుఁగెంపులేడవి గలిగెరా

ముద్దుల చక్కని నీదు మోముకళలేడవిరా
కొద్దిగాని సందొత్తుగోరేడదిరా
గద్దరీఁడ యీ చిట్టు గంధము నీకేడదిరా
తిద్దెను గస్తూరిబొట్టు దిమ్మరి యెవ్వతెరా

భీతితో నీవాడేటి తబ్బిబ్బుమాటలేడవిరా
రాతిరేడ నుండితి వెరవక చెప్పరా
యేతరీఁడ తిరువేంకటేశ నన్ను నేలితివి
యేతులతో వలపించ నెంత కలికివిరా" (12–222)

ఖండిత అయిన నాయిక నాయకుని అలంకరణ పరిమళ విశేష చిహ్నాలను కనుగొన్నది. మరియు భయపడుచు తబ్బిబ్బుగా మాటలాడుచున్నాడు, నాయకుడు. నాయిక "రాత్రి అంతా ఎక్కడ ఏకాంతతొ గలసి ఉంటివో" చెప్పమనుచున్నది. ఇది నాయకుని కపట ప్రేమను బయటపెట్టటమే. కావున నాయకుడు శఠుడు.

ఇట నాయక 'వద్దన్నా మానవు నీ చేష్టలు. నే నెవ్వతెరా? నీకు నీ నిద్దుర చూపులు నాపై ప్రసరింప జేసేవు. నీ ముద్దు ముద్దు మాటలు చాల ముద్దుగా నుండును. నీ హృదయములో నేసిక నేటికిరా. నీ శృంగార చేష్టల చేత నన్ను అలయించుచున్నావు. నీ క్రింది చూపులు ఏడవిరా, నా కొంగు పట్టుకొన్నావు.

"వద్దన్న మానవు నేనెవ్వతెరా నీకు నీ
నిద్దుర చూపులు నాపై సివాళించేవు"

డెంటములో నేనికనేటికిరా నీకు నీ
యందిపాటుచేతల నన్నలయించేవు
కిందిచూపులేడ దొరకెరా నీకు నీ
చెందమ్మిచేతుల నాచెఱగువట్టేవు

బింకము లెవ్వతె నేరిపెరా నీకు నీ
కుంకుమపూతలే చెరగున గప్పేవు
యింక నిన్నియు నేల యిదె నీకు తిరు
వేంకటేశ నాకౌగిట వేడుక గూడితివి" (12-327)

ఈ బింకాలు ఎవ్వతె నేర్పినది. అనుటలో నాయకుని శఠత్వమే కన్పిస్తున్నది. కుంకుమ పూతలే నా చెరగున గప్పేవు అనుటలో అన్యకాంతా భోగచిహ్నాలు కన్పించుచున్నవి. కావున నాయకుడు శఠుడు.

ఈ క్రింది కీర్తనలు కూడా నట్టివే.

"కాలమెల్లా మోసపోవు కానియ్యరా కల
కాలమెల్లా జరపేవు కానియ్యరా" పల్లవి

"ఎడపుల జవ్వనపుటింతి నొకతె గూడి
కడలనే తిరిగేవు కానియ్యరా
మెడగట్టుకొకతెకు మేలువాడవై నీవు
కడవ బొంకేవు నాతో కానియ్యరా" (12–51)

మరియు

"ఎందరిఁ జెనకేవేరా నీవు
అందపు నీ మేన నలముచు" పల్లవి

"ఏతరుణిఁ దలఁచితొ యేరా నీవు
కాతరాన నన్నుఁ గలయుచు
యేతరి వేంకటేశుఁడ యేరా నీవు
బూతులమాటాడి పొదలేవు" (12–59)

## ధృ ష్టు డు

ఈ కీర్తనలో నాయకుడగు వేంకటేశ్వరుడు ధృష్టుడుగా కన్పించును.

"వద్దు నాతో బొంక నిటువలె నీకు నీ
సుద్దుల కాకల మంట సొదచోచ్చేరా" పల్లవి (12–90)

నాయకుడు నాయికతో అసత్యమాడుచున్నాడు. కావున ధృష్టుడు. ఒక నాయికను మోహించినాడు. మరొక నాయిక కోపముతో అనుచున్న కీర్తన యిది. కావున నాయకుడు ధృష్టుడు.

నాయకుడు "వేశ్యల సమాగమము" కలిగినవాడై గన్పించగా నాయిక "ఖండిత" అయి అతనిని దండించుచున్నది. అతని "రతి" రహస్యములు తెలియునని నాయిక అనుచున్నది. ధృష్ట లక్షణాలు గలిగిన కీర్తన యిది.

"లంజకాఁడవౌదువురా
లంజకాఁడవౌదువు నీ లాగులెల్లఁ గానవచ్చె
ముంజేతఁ బెట్టిన సొమ్ములకద్దమేలరా" పల్లవి

"కొంకక యెవ్వతో కాని కోరి నీ బుజము మీఁద
కంకణాల చేయి వేసి కౌఁగిలించఁ బోలును
వంకలైన వొత్తులెల్లవడిఁ గానవచ్చె నింక
బొంక నేమిటికిరా నీ బూమెలెల్లఁ గంటిమి" (12–84)

భోగచిహ్నాలు చూచి నాయిక నాయకునితో అనుచున్నది. నీ భుజాల మీద గాజులు గలిగిన ఇంకొక నాయిక కౌగిలించినట్లున్నది. ఈ విషయములో అసత్యముండుట దేనికనుచు అతని ధృష్టత్వమును బహిర్గత మొనర్చినది.

"ఒద్దిక నెవ్వతో గాని వోరి నీవుర్రము మీఁద
సిద్దరించెఁ గంటమాల్ల నీల్లము లొత్తినది.
తిద్దిన జాణవుగాన తిరిగి తిరిగి మాతో
బద్దనేఁటికిరా నేఁ బచ్చి సేయఁ జాలను" (12–84)

పై చరణములో నాయకుని "జారత్వము" కన్పించుచున్నది. నాయకుని ఉరము మీద ఇంకొకతి నిద్రించగా ఆ భోగ చిహ్నములు గన్పించుచుండగా "మాతో బొంక" నేమిటికని అనుచున్నారు నాయికలు. నాయకుడు శృంగార విషయము లందు ఆరితేరిన వ్యక్తి ఇట 'ధృష్టుడు,

ఈ కీర్తనలో నాయకుడు ధృష్టుడు.
"సారెసారె విన్నవించఁ జాలమిఁక నీవు
దారిదప్పఁ దిరిగేవు తగవా వోరి" పల్లవి

"చెప్పరాదు కడు వలచిన వానివలె నా
కొప్పులోని సవరము కొంటఁబోయి
అప్పుడె వొక్కతికిచ్చితట వోరి నా
తప్పుగాని నీ వల్లఁ దప్పులేదు వోరి" (12–68)

నాయకుడు నాయిక యొక్క సవరము దొంగలించి ఇంకొక నాయిక కిచ్చినాడు. అనగా నాయకుని ధృష్ట చేష్ట కొంటెతనము చెప్పరానంతగా నున్నది.

"కడలేని మోహంబు గలవానివలెనా
కడితాసు చీర నీవు కాసెవోసి
వడిగా నేఁగేదవు య్యవ్వతికియ్యవలెనో నన్ను
వడ్డిఁబెట్టి యింత సేయవలెనా వోరి (12–168)

ఇట నాయకుడు చీర దొంగలించి ఇంకొక నాయికకు ఇయ్యవలెనని పోవుచున్నాడు.

"ముద్దుల నా వేలనున్న ముద్దుటుంగరము నీవు
వుద్దండానఁ గొంటఁబోతి వోరి
తిద్దలేము నీ గుణాలు తిరువేంకటేశ నీవు
వొద్దికతో నన్నుఁబాయకుండరా వోరి" (12-168)

ఈ విధముగా నాయకుని ధృష్ట లక్షణాలని నాయిక తెలుపు చున్నది. చిన్ని కృష్ణుడు ఏ విధముగా పాలు, నేయి దొంగిలించినాడో అలాగే యౌవన చేష్టలుకూడా వర్ణించుట అందముగా నున్నది.

"కెరలి ఖయుట దాఁగీ వీఁడు తన
వొరపులు చూపుచు నొరగీ వీఁడు" పల్లవి

"కొమ్మ చూడవే కొలిమిగూటిలో
నమ్మెడి సూదులె యదె వీఁడు
ఎమ్మెలు నెరపుచు నెక్కడఁదిరిగో
నమ్మికబొంకుల నను సొలసీని" (12-124)

ఇందు నాయకుడు అల్లరివాడు. అసత్యము లాడువాడుగా చెప్ప బడినాడు గావున ధృష్టుడుగా నాయకుని చెప్పవచ్చును. కొలిమి గూటిలో సూదులమ్ముట అసాధ్యము. అటులనే నాయికతో అసత్యమాడి కలియుట అసాధ్యము. ఈ విషయమును నాయిక చెలితో చెబుతున్నది.

"నాతిరో చూడవే నవ్వుచు మీలకు
నీఁతలు గరపీనిదే వీఁడు
కాఁతాళంబునఁ గనలెడి నాపై
చేఁతలు సేసీఁజెలఁగుచుఁ దాను" (12-124)

చేపలకు ఈత నేర్పుట తెలివి తక్కువతనము. నాయకుడు నవ్వుచు నాయికతో అల్లరి చేష్ట చేయుచున్నాడనుచున్నది.

ఈ పల్లవిలో నాయకుడు బొంకులు నిజములు చేసేవాడుగా చిత్రించబడ్డాడు.

"తక్కులచేతల మాయదారివట బొంకు
నిక్కములు సేయనేమి నేరవా యీ నీవు" (12–151)

ఈ ధృష్టత్వము తాత్త్విక దృష్టితో చూచిన మహాకవి. అన్నమాచార్యులు ఈ కీర్తనలో వర్ణించుచున్నాడు. అతడు ఘటనా ఘటనా సమర్థుడు. భగవంతుని అనంత కళ్యాణ గుణాలలో ఇదొక గుణము. ఇదే కీర్తనలో "మాయదారివట–బొంకు నిక్కములు సేయనేమి నేరవా నీవు" శూన్యము నుండి అనంత సృష్టిని మొలపించుటయే బొంకు నిక్కములు సేయుట. ఇదే శృంగారపరముగా "ధృష్ట–శఠాది" లక్షణముగా నిరూపించినాడు అన్నమయ్య.

ఈ విధముగా అన్నమయ్య శృంగార సంకీర్తనములలో శృంగార నాయకులగు దక్షిణుడు. అనుకూలుడు–శఠుడు–ధృష్టుడులుగా కన్పింతురు. అయినను చతుర్విధ శృంగార నాయక భేదములు గన్పించినను నాయకుడు అగు వేంకటేశ్వరుడు ధీరోధాత్తుడు–దివ్యుడు.

—o—

## నాయకుడు – క్రీడామూర్తి

నాయకుని గుణములు "శోభా విలాసము, గాంభీర్యము, మాధుర్యము, ధైర్యము, తేజస్సులలితము, ఔదార్యములు" అని సాహిత్య దర్పణము చెప్పుచున్నది.

నాయకుని చేష్టలు వర్ణించిన తీరు అత్యంత సహజ సుందరము. నాయిక విరహానుభవమందుచు నాయక చేష్టలను స్మరించును. నాయికా నాయకులు కలిసినపుడు వారిరువురి "లీలా లలిత" శృంగార చేష్టలను మరియు నాయకుడు బాలుడై చిలిపిచేష్టలను చేయుట, నాయికలను గౌగిలిలో చేర్చుకొనుట మొదలగు శృంగార పరమైన చేష్టలు ఇవన్నియు అందముగా గుదిగ్రుచ్చబడ్డవి. విశేషమేమనగా నాయకుని చేష్టలు నాయికా విరహాముఖముగా వర్ణింపబడుట ఉండును. ఒక్కొక్కమారు నాయకుడు విరాహానుభవము పొందటం తద్వారా అతని చేష్టలు వర్ణింపబడుటయు కలదు.

అతిలోక సుందరుడు, జగన్మోహనుడు, జగదేకమూర్తి అయిన నాయకుడు నాయికలైన గోపికలతో, చెంచెతలతో, శృంగార నాయికలతో సంయోగించుటవారి దగ్గర శృంగార "లీలలు" చేయుట వానిని భావాభినేశముతో రసానుభవ సంపన్నముగా "అన్నమయ్య" రచించినాడు.

ఈ కీర్తనలో వర్ణింపబడ్డ చేష్టల్లో "మాధుర్య" గుణమున్నది.

"దంటమాటలనె నన్నుఁదాఁకనాడేవు వోరి
జుంటితేనె తీపులెల్లఁ జూరలాడేవా" పల్లవి

"అత్తయింటికోడల నన్నమ్మమీఁద నేరా నీ
తొత్తుఁ దిట్టినట్టె తిట్ట దొరకొంటివి
మెత్తనైతే దిగఁబడి మేరమీరి యింతలోనె
ఒత్తుక వచ్చేవు చక్కనుండ నేరవా"

"పంతపు మగఁడు గల పడఁతి నన్ను నేరా నీవు
కొంతైనా వెఱపులేక గోరనంటేవు
ఇంతలోనే వేలువెట్టి యిమ్ముగాఁ గైకొని వలపు
దొంతులు వేరిచేవు బదుకనియ్యవా

ఊరివారి యింతి నన్ను వుద్దండపుఁటూరాలఁ
బేరుకుచ్చి సొలయుచుఁ బిసాళించేవు
గారవించి తిరువేంకటరాయ నీవు నన్ను
యేరా నాగుట్టంతయు బాయిట వేసేవా" (12–3)

నాయిక 'పరకీయ' ఖండిత లక్షణములు గలిగి ఉన్నది. నాయకుడు నాయికను తాకుటకు ప్రయత్నించు చున్నాడు. నాయిక మీది మీదికి పోవుచు పరుని భార్య అయిన నాయికను వాంఛించు చున్నాడు. నాయికను ఉద్ధతితో పేరుపెట్టి పిలుచు చున్నాడు. అనగా నాయకుని శృంగార మనోజ్ఞ చేష్టలు ఇందు వ్యక్తమగుచున్నది.

నాయకుడు నాయిక యౌవనమును 'జట్టిగొని' పచ్చిగా చేసినాడు.

"పాయమెల్లా జట్టిగొనె పచ్చిగా నన్నింతసేసె
వోయమ్మ తడవకురో యీరోఁతలు"
"చెప్పకు చెప్పకు నాకు సిగ్గయ్యీనీఁకనేల
నొప్పి సేసె నాఁతడింత నొచ్చితి నేను"
"జాలిఁబెట్టి వేంకటేశ్వరుఁడు నన్నిదె రతి
నోలలాడించెను చూడరో పొందులు" (12-33)

శృంగార చేష్టలలో నాయకుడు రసికుడు. ప్రాయములోనున్న నాయిక యౌవనము దోచుకున్నవాడు. నాయిక విరహానుభవముతో ఉన్నప్పుడు నాయికను చేరదీసినాడు కనుక నాయకుని దయా గుణాని కిది ఉదాహరణము.

ఇందు నాయకుడు 'జాణ' తనము గలవాడు. నాయికను 'రతి' లో ఓలలాడించిన వాడు. ఒక నాయికచే ఏకాంతముగా గడిపిన విషయము ఇంకొక నాయికచే చెప్పుచున్నాడు.

"మెచ్చితి బలిరా వోరి మేటిజాణ నన్నుఁ
ఐచ్చి చేసేదింత నీకుఁ బంతమా లోకానను" పల్లవి

"చక్కఁగా నేఁదీసిన సన్నపు నీపైరేక
యెక్కువ నాకెకే చూపేవేతులకును"

"ఉండలేక చేతనున్న వుంగరమిచ్చినఁ బోయి
వెండియు నాకెకేయిచ్చి విట్టవీఁగేవు
కండగట్టుకొంటివా వేంకటరమణుఁడ దీన
బండు సేసితివి నన్ను బాపురా లోకానను" (12–62)

నాయకుడు నాయికతో ఎట్టి పొందు గలవాడో అతడెట్టివాడో నాయిక చెప్పుచున్నది.

"చిమ్మకువే గోళ్ళంత జీరలయ్యీని
చిమ్ముఁ జెమటల నిన్నుఁ జిక్కించె నతఁడు"
పల్లవి (12–83)

నాయికా నాయకుల చేష్టలు ఇందు వ్యక్తము. ఆమె కులుకుచున్నది నవ్వుచున్నది. 'రతికోవిద' ఆయి నాయకుని పొందులో నున్నది.

"కులికి నవ్వకువే కొప్పు వీడీని బెట్టు
పలుకకువే మోవి బయలయ్యీని
వులికి పడకువే వొళ్ళు నొచ్చీని ని
న్నెలయించి వలపుల నింత సేసె నతఁడు"

"సన్నలఁ దిట్టకువే చలమెక్కీని నిన్ను
మన్ననలచే సిగ్గు మరపించె నతఁడు"

"గట్టిగ శ్రీ తిరువేంకటరాయఁడు నిన్నుఁ
బెట్టని చోట్లఁ బెట్టి పెద్దసేసె నతఁడు (12–83)

ఈ కీర్తన శృంగార రసమునకు పరాకాష్ట. నాయకుడు ఎంతటి "శృంగార కోవిదుడో" ఇందు వ్యక్తమగును. కావున ఇట్టి చేష్టలు గల వాడు నాయకుడు.

మరొకచోట నాయికకు సందేహము వచ్చుచున్నది. ఒక నాయికకు చెక్కునొక్కినాడు. గతమున అది ఇందుకొరకా అనుచున్నది. నాయిక కోపగించుకొని రాగా అందలాన పెట్టుకొన్నాడు నాయకుడు. అనగా నాయకునికి "ఔదార్య గుణము" గలదు. ఇట 'ప్రణయ' కోపము గలది నాయికది.

"అప్పటిని చెక్కు నొక్కేవందుకా యిది
యెప్పుడో కూడితిరి మీరిందుకా యిది" పల్లవి
"దీకొని కోమలి నిన్నుఁ దిట్టుచు దగ్గరి రాఁగా
ఆకు మడిచియ్యఁజూచేవందుకా యిది
మీకు మీకే మందటాడి మీరు మీరేమిలోన
యేకమైకూడితిరి మీరిందుకా యిది"
"ముద్దులమోముల మీ మీ మోవులపై చేఁతలెల్ల
నద్దములోపలఁ జూచేరందుకా యిది" (12–106)

నాయికా నాయకులు శృంగార చేష్టల ఫలితమును అద్దములో చూచుకొను చున్నారు. ఇట్టి శృంగార చేష్టలు కొకొల్లలుగా గలవు.

నాయకుడు "కొయ్య" తనము గలవాడు. అట్టివానిని పట్టుకోవలె నని అని నాయికచెలితో అనుచున్నది.

"అయ్యో వీఁడు నన్నుఁ బెఁకించీనే వీని
కొయ్యతనాలణఁచక కోపమేల తీరునే" పల్లవి (12-147)

అనగా నాయకుని 'జాణ' తనము శృంగార పరముగా చెప్పబడ్డది. మరొకచోట నాయకుని భోగ చిహ్నాలు గాంచి నాయిక ఇట్లనుచున్నది

పచ్చడాన జవ్వాది పరిమళమేడదిరా
పచ్చిసేతఁలు చెక్కిళ్ళపై నీకేడవిరా
గచ్చుమోవిమీఁదనున్న కసిగాటులేడవిరా
యిచ్చకుఁడ కనుఁగెంపులేడవి గలిగెరా

"ముద్దుల చక్కని నీదు మోముకళలేడవిరా
కొద్దిగాని సందొత్తుగోరేడదిరా
గద్దరీఁడ యీ చిట్లు గందము నీకేడదిరా
తిద్దెను గస్తూరిబొట్టు దిమ్మరి యెవ్వతెరా"

"భీతితో నీవాడేటి తబ్బిబ్బు మాటలేడవిరా
రాతిరేడ నుండితి వెరవక చెప్పరా
యేతరీఁడ తిరువేంకటేశ నన్ను నేలితివి
యేతులతో వలపించ నెంత కలికివిరా" (12-222)

ఇందు నాయకుని భోగ చిహ్నములతోబాటు, శృంగార చేష్టలు వ్యంగముగా గోచరించుచున్నవి.

బాలకృష్ణుని చేష్టలు :- కొన్నిచోట్ల బాలకృష్ణుని చేష్టా మాధుర్య మభివర్ణితము.

"చూడవమ్మ యశోదమ్మ
వాడల వాడల వరదలివిగో"

"పాంచిపుల్ వాలుఁ బెరుగు
మించు మించు మీఁగడలు
వంచి వారలువట్టిన
కంచపుటుట్ల కాఁగులివిగో

"పేరీఁ బేరని నేతులు
చూరల వెన్నల జున్నులును
ఆరగించి యట సగఁబాళ్ళు
పారవేసిన బానలివిగో"

"తెల్లని కనుఁదీగెల సోగల
చల్లలమ్మేటి జవ్వనుల
చెల్లినట్లనే శ్రీ వేంకటపతి
కొల్లలాడిన గురుతులివిగో (12-226)

నాయకుని "దూర్త" చేష్టలను గోపికలు "యశోదమ్మ"కు తెలుపుచున్నారు.

నాయకుడు దుండగీడు. పెరుగు, వెన్నలు తిను మాయదారి. దొర–దొంగగా ప్రవర్తించేడివాడు. గోపికలు పవళించు సమయమున తోడుదొంగగా వచ్చువాడు. గొల్లపల్లిలో నాయికల మానము దోచినవాడు కోడెకాడు. అని నాయిక చెప్పుచున్నది. ఇందు నాయకుని దూర్తచేష్టలు–శృంగార చేష్టలు వ్యక్తము.

"బండి విరిచి పిన్నపాపలతో నాడి
దుండగీఁడు వచ్చె దో బూచి" పల్లవి

"గొల్లపల్లెలో యిల్లిల్లూ చొచ్చి
కొల్లలాడిన కోడెకాఁడు"

"పడుచు గుబ్బెత పరపుపై పోక
ముడి గొంగు నిద్రముంపున్నను
పడియుఁ దావద్ద బవళించినట్టి
తొడుకుదొంగ వచ్చె దోబూచి"

"వెరవున్నాఁ దనవిధము దాఁచుకొని
దొరదొంగ వచ్చె దోబూచి" (12–227)

నాయకుడు సింగరాయుని చేష్ట : "చెంచెత" అయిన నాయిక అనుచున్నది నాయకునితో.

"సింగారరాయనిఁ దిట్టేఁ చెంచెత వేలి
వుంగరాలచేత నన్నొత్తకు నీవనుచు" పల్లవి (12–146)

నాయకుడు వుంగరాలు ధరించిన వ్రేళ్ళచే నాయికను ఒత్తుచున్నాడు. నాయకుని శృంగార చేష్ట చాల సహజముగా నున్నది.

ఇక్కడ నాయకుని చేష్ట అనన్యము.

"ఊరకుంటే నన్ను నుండనియ్యవు ఇంత
పేరుకుచ్చి తిట్ట నన్నుఁ బ్రియమా నీకు" పల్లవి

"భుజముపైఁ జేయివేసి బుజ్జగించేవు ఇంత
నిజమా నామీఁద నీకరుణ"(నాయిక నాయకుని కరుణ గుణము)

"భజన మెతయు నన్నుఁ బచ్చి సేసేవు ఇంత
గజరఁజేఁతలకోపగలనా యిఁకను" (నాయకుని శృంగార చేష్ట)

"కాలుమీఁదఁ గాలువేసి కరఁగించేవు యింత
(నాయకుని శృంగారచేష్ట)

"వాలుక చూపుల నాకు వాఁడివెట్టేవు యింత" (శృంగార చేష్ట)

"చక్కఁదనమిది నాది జట్టిసేసేవు నా
చెక్కుల రేకలు వ్రాయఁ జిత్తగించేవు
చక్కని వేంకటగిరిస్వామీ నీవు యిట్టే
డక్కిన నన్నింతసేయఁదగునా యిఁకను" (12-243)

ఇందు నాయకుని మాధుర్య లలిత. శోభ గుణములతో బాటు దయయు గలదు. నాయిక యౌవనమును స్వీకరించడు. ఆమెతో రక రకాల శృంగార చేష్టలు ప్రయోగించినాడు. సఫలుడైనాడు.

ఈ విధముగా నాయకుని శృంగార చేష్టలు గుణములు గలిగిన వాడై ఉన్నాడు. ఒకచోట ఔదార్యము ధైర్యము గలవాడుగాను మరొక చోట శోభ విలాస లీలలు గల వాడుగను మరొకచోట మానవత్వము గలవాడై చెంచెతలతోను, ఇతర నాయికలతోను పొందుగలిగిన వాడై కనిపించుచున్నాడు. అటులనే శృంగార చేష్టలు నాయికలను విరహముతో భాషించుట, వారిని బాధించుట చివరకు వారిని చేరదీయుటయు

ఇదీ నాయకుని చేష్టలు. అతని శృంగార చేష్టలు ఇట్లు అనంతముగా వర్ణింపబడ్డవి. అవి శృంగార నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునికి వన్నె తెచ్చు విధముగా నున్నవి. అన్నమయ్య వైష్ణవభక్తి తత్త్వవేత్త. కావున భాగవత చ్ఛాయలలో బాలకృష్ణుని చేష్టలు గోపికలతో శ్రీ కృష్ణుని చేష్టలను అతి సహజసుందరముగా వర్ణించినాడు. నాయకుని శృంగార చేష్టలు నాయిక విరహములో నున్నప్పుడు నాయకుని చేష్టలు అత్యంత రమణీయముగా వర్ణింపబడుట నిరూపింపబడ్డది.

—o—

## నాయకుని మూర్తి వర్ణనలు

'అన్నమాచార్య' శృంగార సంకీర్తనములలో నాయక మూర్తి వర్ణనముగల కీర్తనలు గలవు. నాయకుని అకార రూప అంగాంగ వర్ణనములు ఆ కీర్తనలలో కన్పించును. బాలకృష్ణుని అకారము, అంగాంగ వర్ణనము శ్రీ కృష్ణుని యొక్క విష్ణువుని యొక్క మూర్తి వర్ణనములు శ్రీ వేంకటేశ్వరుని రూపచిత్రణ కనిపించుచున్నవి. వీని నన్నిటిని అన్నమయ్య చాల రమ్యముగా, అనుభవ పూర్వకముగా భావ సంపూర్ణముగా, శృంగార మనోజ్ఞంగా వర్ణించినాడు. సర్వాంగ సుంద రముగా చిత్రించినాడు. భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరుని మోము అద్దముకన్న అపురూపము అనగా అయన మోము అపురూపమైనది. స్వచ్ఛమైనది. నొసట యందు పెద్దగా కస్తూరి బొట్టు ధరించినవాడు. మదించిన చెక్కులు గలవాడు. వాని ద్వారా నవ్వు గలిగినవాడు. అనగా చాల అందముగా 'బుగ్గలు' గలవాడు. అయన మోము మొలక నగవుతో ప్రకాశించును. వాని కంఠసీమ యందు నలువైన ముత్యాల హారముల పథకాలహారములు ధరించినవాడు. వాని అభరణములు అతి మధురములు. ఆయన వాయించు పిల్లనగ్రోవి గీతికలు అతి మధురములు. వాని చక్కదనము లోకోత్తరమైన అందము. వాని పిలుపు పులకరింపులు గలిగించును. ఆయన చెక్కిళ్ళు యందలి నవ్వులు మకర కుండలములు ప్రకాశమునే వెదచల్లును.

ఆయన కన్నులు తామరల సొగసుకన్న మిన్న. ఆ కన్నులు మూసినచో జగమంతయు చీకటిమయము అనగా ఆయన రెండు కళ్ళే సూర్యచంద్రులు గదా! (విశ్వరూపని దర్శన మిది) ఆయన చూపులు చాలపచ్చిగా ఉండును. తెల్లవి కన్నులు గలవాడు. అనగా తెలుపు 'ప్రసన్నతకు' సూచన గలది. ఆ విధముగనే 'శాంతికి' చిహ్నమే. పాల సముద్రమున శేషశయనుడుగదా. వేంకటేశ్వరుడు జగత్ ప్రకాశకుడు గదా. చూపులతో గూడిన నవ్వులు గలవాడు. ఈ విధముగా కన్ను లకు ప్రత్యేకతను వివరించాడు పదకవితా పితామహుడు.

ఆయన చేతియందు ఒకే చక్రమున్నది. ఆయన బాహువులు పురులు తిరిగి ఉన్నవి. అందుచే శంఖ చక్రములను రెండింటిని రెండు చేతులయందు ధరించినవాడు. ఆయన గొప్పలు 'మాయ' నేర్చినవాడు. ఆయన 'మాయలు' కాంతల దగ్గర 'మన్మథుని' ప్రతిసిధులుగా నుండు నట్లు. చాల తెల్లివైనవాడు. కావున చేతిలో షరము చూపువాడు. శంఖ చక్ర కాంతులతో ఆయన శరీరము మెరయు చున్నది. ఆ చేతి యందలి వేళ్ళు గోర్లు అతివిలువైనవి. ఎందుకనగా ఆయన వ్రేళ్ళలో ఉంగర ములందలి వజ్రముల విలువకన్న గొప్పవి. అందుచే ఆయన చేతి గోళ్ళు విలువైనవి. (శృంగార చేష్టలకు ఆధారములు) అనగా ఆయన స్పర్శ వైకుంఠము గదా! ఆయన కాళ్ళయందు అందెలు ధరించుటవల్ల ఆయన కాళ్ళ చప్పుడు విన్న నాయిక హృదయము ఝల్లన్నవి. అందున 'బ్రహ్మ' కడిగిన పాదములు అవి.

ఆయన 'కేశములు' సహజముగా నల్లగాను, రమ్యముగా నుండును. అందుచే 'నల్లని' కురులు గలవాడు. ఆయనకు కృత్రిమ సవరము అనవసరము. సహజసిద్ధమగు కురుల ముడులచే గల కొప్పు ఎంతో అందము.

ఆయన శరీరము గంధము కన్న సువాసన కలది అనగా సహజసువాసనా పదార్థములకు మించిన సువాసన గల శరీరము, మరియు నిత్య సువాసన గల శరీరుడని అర్థము. ఆయన శరీరము బంగారు కాంతికన్న మిన్న. ఆయన నీలమేఘశ్యాముడు గదా! అందుచే నీలమేఘచ్ఛాయలు నిరతరము శరీరమును కస్తూరి కుంకుమలచే అలం కరించువాడు. పై వివరణ భాగవతము'న దశమస్కంధము నందలి 'నల్లనివాడు—పద్మనయనమ్ములవాడు' అన్న పద్యములో తుల్యముగా నున్నది.

ఆయన 'కౌగిలి' అసాధ్యము. ఎందుకనగా ఆయన పొట్ట యందే పదునాల్గు భువనములు గలిగిన వాడుగదా! అందుచే నాయిక వానిని కౌగలించినది. కాని ఆయన 'జగము' లోపలి 'జగము' కందు నేమో అని వదలినది. అనగా ఆయన కౌగిలి అన్యదుర్లభమైనది. ఆతని మాయలు గొప్పవి. ఆయన మాయలచే గోపికలను మోహముచే

అన్వేషింపచేయునట్లు చేసినాడు. కనుకనే అతని మాయలు మరుని ప్రతినిధులు. చాలా తెలివిగలవాడు. కనుక గోపికలను తాను బాల కృష్ణునిగా చాల ఆట్లాడించినాడు. వెన్న దొంగలించుట తెలియదనుట ఇలాంటి ఉదాహరణములు.

ఆయన "వస్త్రములు" కాంతిగలవి. అనగా "పీతాంభరధారి" గదా! ఆయన ధరించు వస్త్రములు "పసిడి" ఛ్ఛాయలచే ప్రకాశించును.

ఈ విధముగా "అన్నమాచార్యుడు" భగవంతుడగు వేంకటేశ్వ రుని "మూర్తి" చిత్రణముగావించినాడు. ఈ వర్ణనలు అతి సహజము గాను, మిక్కిలి సొగసైనవని చెప్పనక్కరలేదు. "కళ్ళను" తామర కలువలతో వర్ణించుట, ఇందు కొంత నిగూడార్థము గలదు. సూర్యుడు తామరలతో సంబంధి, చంద్రుడు కలువలతో సంబంధించినవాడు. కావున సూర్య చంద్రులు అయన నేత్రములని చెప్పుట ప్రత్యేకత.

ఈ విధముగా సర్వాంగసుందరముగా నాయకుని మూర్తిత్వమును వర్ణించినాడు మహాకవి. అత్యంత సహజ సుందరముగా ఉన్న ఈ మూర్తి నిరూపకవర్ణనగల కీర్తన దానికి ప్రథమోదాహరణములు.

నాయకుడు ఇక్కడే మోమునందు కస్తూరి పెట్టుకొన్నాడు.
"పెద్దగా కస్తూరిబొట్టు పెట్టిన నాతఁడు గోర
తిద్దుట దలఁచి మేను దిగులనెనమ్మా" (12–46)
సహజ సౌందర్యముగా నున్నది పై వర్ణన.

చెలికత్తెలు నాయికా నాయకుల యొక్క అంగాంగ వర్ణన గల దీ కీర్తనములో సాహసము గలవాడు. చక్రధరుడు చక్కదనము గలవాడు. శరీరము నీలమేఘ వర్ణము కలిగినది. ఆయన మహిమలే మన్మథుని ప్రతినిధులు.

"మోహము సేయించుకొని మురిసేవు నీ
సాహసము లెదురా చదురాలికిప్పుడు

"ఒక్క చక్రమె నీకునున్నది గాని, యింతి
రెక్కల చక్రాలె పోరెండు గుబ్బలు
మక్కువ సేయించుకొని మలసేవు నీ
చక్కఁదనమెదురా జవరాలికిపుడు

"నీలమేఘము చాయ నీమేను గాని పెద్ద
నీలమేఘమే పో నెలఁత కొప్పు
జాలిఁ బొరలించేవు సతిని నీవు నీ
తాలిమిలెదురా తరుణికి నిపుడు

"మరుని ప్రతినిధి నీ మహిమ గాని ఆ
మరుని సంపదే పో మగువ నేఁడు
తిరువేంకటేశ పొందితివి గాని నీ
సరసము లెదురా సకియకు నిపుడు." (12–71)

నాయకుని 'మూర్తి' వర్ణనముతో బాటు అలంకార వర్ణనము రమ్యముగా గలదు ఈ క్రింది కీర్తనలో.

"అతఁడేపో చెలియా మాయాతఁడు
చేతనే పరము చూపి చెలువైన యాతఁడు" పల్లవి

"కుప్పలుగాఁ గస్తూరియు కుంకుమయు మయినిండ
నప్పళించుకొని యున్న యాతఁడు
గొప్ప గొప్ప ముత్తేల కుప్పె సవరము పెద్ద
కొప్పుతోఁ జెలఁగీ నదె కో మా యాతఁడు

మలయుఁ జెక్కుల నవ్వు మకర కుండలముల
అలరునిగ్గులతే చల్లే యాతఁడు
బలువైన ముత్యాల పదకాలహారాల
వెలుఁగొందీ నదె చూడవే మా యాతఁడు

సంకుఁ జక్రపుఁ జేతుల సందుల బాహుపురుల
అంకెలఁ బ్రభల మించే యాతఁడు
వేంకట నగము మీఁద విభవంపుఁ గౌఁగిలి నా
కుంకువగా నిచ్చె నదెకో మా యాతఁడు" (12–89)

కలియుగ వైకుంఠమగు తిరుమల క్షేత్రములో వెలసిన శ్రీ వేంకటేశ్వరుని మూర్తి వర్ణన చక్కని చమత్కారముతో గలదు. అరచేతిలోనే వైకుంఠము చూపువాడు. ముత్యాల సవరము, పెద్ద కొప్పు గలిగిన వాడు. చెక్కిళ్ళపై అందమైన నవ్వుగలవాడు. కర్ణముల మకర కుండలములు ధరించినవాడు. బాహు పురులతో చేతులందు శంఖము, చక్రము గలిగిన వాడు. మిక్కిలి ప్రకాశముతో వెలుగొందువాడు. ఆయన అంగాంగ వర్ణనతో మూర్తిత్వమును "అన్నమయ్య" రమ్యముగా వర్ణించినాడు.

మరొకచోట ఈ విధముగనే "బంగారు" పీతాంబరములు ధరించు వాడు నాయకుడయిన భగవంతుడు.

"పచ్చని చాయలఁ బాయని బంగారు
పచ్చడము గట్టి బాగైనవాఁడు" (12–235–1)

"తెల్లని పరపుపైఁ దేలిపొరలు పెట్టు
తెల్లని కన్నుల తెలివైనవాడు" (12–235–2)

నాయకుడు స్వచ్ఛమైన నయనములు గలవాడు. తెల్లని పాన్పుపై నుండువాడు. అనగా క్షీరసాగరమున నివాసు డయినవాడు. ఈ నాయకుడైన వేంకటేశ్వరుడు.

నాయకుని గుణములతో కూడిన "మూర్తి" వర్ణన గల ఈ కీర్తన చాల మనోజ్ఞముగా గలదు.

"కలికి చూపుల మనసు గరఁగకెటువలె నుండు
అలయింతలను దేహ మలయకేలుఁడు
బులుపుఁ బిలుపుల మేను పులకించకేలుండు
మొలకనగవుల యాస మొలవకేలుండు" (12–101–1)

నాయకుని 'నవ్వు' మొలక నవ్వుగా నుండును. వాని వలపు మోహమును కల్గించునది. అతని కంఠ ధ్వనే శరీరమున "పులకలు" కలిగించును.

"భాగవత" చ్ఛాయలు పోలిన ఈ కీర్తనలో నాయకుని తత్త్వముతో బాటు మూర్తిత్వముకూడా గలదు.

"నల్లని మేని నగవుఁజూపులవాఁడు
తెల్లని కన్నుల దేవుఁడు" పల్లవి (12–244)

అనగా సర్వాంతర్యామి జగన్నాయకుడు అయిన భగవంతుడు నల్లని శరీరము గలవాడు. తెల్లని కన్నులు గలవాడు. అనగా నలుపు–తెలుపు వర్ణము. ప్రళయమునకు, సృష్టికి సంకేతము. నాయకుని కళ్యాణ గుణములతోబాటు ముగ్ధ మోహన సౌంధర్యము గలిగి, దివ్య సౌందర్య మూర్తిత్వము గలిగి ఉన్నవాడు అనగా నల్లని మేను తెల్లని కన్నులు గలవాడు కావున నాయకుని చూపు ఇట్లున్నది.

"కడగంటి నీ చూపు కట్టు వదలిన క్రేపు" (12–75–1–3)

"చిఱునవ్వు నీ పలుకు జిగురు చుట్టిన కండె
తెఱవలకు నీ మోవి తెరువు పెసరు" (12-75-2-1–2)

ఈ కీర్తనమున నాయకుని అంగాంగ వర్ణన గలదు. నాయకుని చూపు తాడు వదలిన ఆవుదూడ వంటిది. అనగా స్వేచ్ఛతో కూడిన దృష్టి గలవాడు. ఆ చిరునవ్వు ఆయన పలుకు "జిగురుచుట్టిన కండె"వంటిది. కాంతలకు ఆయన పెదవులు తెరవిపెసరులాంటిది. అనగా అంత మధురాతి మధురమైన పెదవులు గలిగి ఉండి కాంతలతో ఆ పెదవులతో చుంబించుట, మొదలగునవి కావున నాయకుడిట శృంగారుడు అని తెలియుచున్నది. నాయకుడు ఇట్టి మూర్తిత్వము గలవాడు.

నాయకుడిచట సూపులసలమారి, మాయలమారి, శంఖు, చక్రములు చేతులయందు గలవాడు అందమైనవాడు. చూపు జింక చూపు వంటిది. నవ్వుతో రసికత్వము గలవాడు.

సల్లు సూపుల సటమారి యాఁక
సెల్లఁబో నన్ను సెనకఁడుగా " పల్లవి

సంకు సక్రముల సక్కనయ్యకుఁ దన
వుంకువవో నావోళ్ళెల్లా
సంకనున్న తన సదురాలి మొరఁగైన
సింకసూపు నాపై సిమ్మఁడుగా

మాపురేపుసూపు మాయ్యలయ్యకుఁ దన—
దాఁపురమువో నాతలఁపెల్లా
పీఁపురమణికంత వెఱువకయినఁ దన
పూఁపనవ్వు నాపైఁ బుల్యఁడుగా

వుసురఁబడ్డుకమీఁదనొళగిన్న సక్కని —
రసికుఁడు వేంకటరాయఁడు
పసపుశీర నాకుఁ బరపుగాఁ బరపించి
యెసగ నిట్టె సనవియ్యఁడుగా. (12–370)

ఇందు నాయిక చెలితో నాయకుని మాయచారితనాన్ని పవ్వు పాన్పును చూపును తెలుపుచున్నది. నాయకుని మూర్తిత్వము ఇందు చక్కగా చెప్పబడినది. శంఖ, చక్రములు కరభూషలందు ధరించిన వాడు శ్రీ వేంకటేశ్వరుడు. ఇట్టి చక్కనయ్య అమటవలన ముగ్ధమోహన సౌంధర్యము వ్యక్తమయినది.

నాయకుని చూపులు, నాయికకు ఇట మన్మథతాపము గలిగించును

" కాంతుని చూపులఁ జిక్కనకాంత వియోగాగ్నికిఁ దగ
శాంతికిఁ జెంగలువలపైఁ జల్లిరి నెచ్చెలులు " (12–144–1)

" రమణుని మాటలఁ దగిలిన రమణికి నంగజతాపం
బమరఁగ మకరందముపై నలికిరి వెచ్చెలులు
రమణుని తియ్యని మాటలరచనలె కడునగ్గలమై
కమలదళాక్షికిఁ బైపైఁ గట్టినతెఱఁగాయ (12–144–2)

## వీరరసమూర్తి వర్ణన

అన్నమయ్య, నాయకుడైన శ్రీ వేంకటేశ్వరుని వీరరసమూర్తిగా చిత్రించినాడు ఈ కీర్తనలో.

"నీవు దురగముమీఁద మెరయ
వేవేలు రూపములై వెదచల్లి తపుడు" పల్లవి

పదిలముగ నిరువంక పసిఁడిపింజల యంప
పొదుల తరకసములొరపులు నెరపఁగ
గదయు శంఖంబుఁ జక్రము ధనుఃఖడ్గములు
పదివేలు సూర్యబింబములైనవపుడు

సొరిది శేషుని పెద్దచుట్టు పెనుఁగేవడము
సిరిదొలఁక నొకచేతఁ జిత్తగించి
దురమునకుఁ దొడవైన ధూమకేతువు చేత
నిరవైన బల్లెమై యేచెనందపుడు

కరకజడతో రమాకాంత జయలక్ష్మియై
తొరలి కౌఁగిట నిన్నుఁ దొడికి పట్టి
చరచె వెను వెంకటస్వామి నిను గెలువుమని
మెరుఁగు కుచకుంభముల మిసిమితో నపుడు" (12–210)

ఇందు నాయకుడైన శ్రీ వేంకటేశ్వరుని వీర రసమూర్తి వర్ణన గలదు. ఇతడు అనేక రూపములతో దురగము మీద ప్రకాశించు చున్నాడు. చేతులయందు శంఖ చక్ర ధనుః, ఖడ్గములు ధరించి పదివేల సూర్యబింబములవలె నున్నాడు. అనగా శ్రీ మహావిష్ణువు యొక్క విశ్వ రూప మూర్తి వర్ణన గలదు. ఆదిశేషుని చేత చుట్టబడిన తల్పమునందు లక్ష్మిదేవితో కూడి ఉన్నాడు, నాయకుడు. కావున ఇందు వీరరసమూర్తి వర్ణన గలదు.

## శృంగారమూర్తి వర్ణన

"ఏముకొ చిగురుటధరమున యెడనెడఁ గస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా"     పల్లవి

కలికి చకోరాక్షికిఁ గడకన్నులు గెంపై తోఁచిన
చెలువంబిప్పుడిదేమో చింతింపరె చెలులు
నలువునఁ బ్రాణేశ్వరుపై నాఁటిన యాకొన చూపులు
నిలువునఁ బెరుకఁగ నంటిన నెత్తురు గాదు గదా

ముద్దియ చెక్కుల కెలఁకుల ముత్యపు జల్లుల చేర్పుల
వొద్దికలాగు లివేమో వూహింపరె చెలులు
గద్దరి తిరువేంకటపతి కామిని వదనాంబుజమున
అద్దిన సురతపుఁ జెమటల అందము గాదుగదా (12–82)

"కామినా మధురా స్వాదః సురతాదతిరిచ్యతే" అని కామశాస్త్రము చెప్పుచున్నది. పై కీర్తనలో కామశాస్త్ర విషయాదులు గలవు. సూక్ష్మముగా పరిశీలించిన శృంగార భావము చిప్పిల్లుచున్నది. కస్తూరితిలకాంకితయైన ప్రియుని మోమును పలుమార్లు నాయిక ముద్దిడుకొన్నది. అందుచేత పెదవిపై నల్లని గుర్తులు ఏర్పడినవి. ఆ పెదవిని జాబుగా ఉత్ప్రేంచుటకు తగినన్ని కస్తూరి ముద్రలు గలవు. అన్నమయ్య ఈ శృంగార భావమును కడు సమర్థతగా ఉత్ప్రేక్షించినాడు. ఇందు నాయకుని శృంగార, రసాభిజ్ఞత, సౌంధర్యము చక్కగా తెలియుచున్నది. నాయిక ప్రియునిపై నాటిన చూపులు నిలువున పీకుట. దానిచే కన్ను ఎఱ్ఱగా నగుట దానివలన అది ఎఱ్ఱని రక్తపు మరకగా మారినది. ఇంతటి చక్కటి ఊహాభావనలు అన్నమయ్య కడు రమణీయముగా చూపినాడు. పయ్యెదలోని గుబ్బలు చనుకట్టునుంచి బయటికొచ్చి పరుగులెత్తుచున్నవి ఆ గుబ్బలలో గోళ్లగాట్లు మొలకెత్తినవి. అనుటలో శృంగార భావన అనన్యము. కావున నాయకునిచట శృంగారమూర్తిగా చెప్పవచ్చును.

ఇట నాయకుని అలంకరణ రమణీయము.

గంధము పూసేవేలే కమ్మని మేన ఝా
 గంధము నీ మేనితావికంటె నెక్కుడా

అద్దము చూచేవేలే అప్పటప్పటికిని
 అద్దము నీ మోముకంటె నపురూపమా
 ఒద్దిక తామరవిరినొత్తేవు కన్నులు నీ
 గద్దరికన్నులకంటె కమలము ఘనమా (12–2)

శ్రీగంధముకన్న నాయకుని శరీరము సహజసువాసన గలది. అద్దముకన్న నాయకుని మోము అపురూపము. కమలములకన్న నాయకుని కన్నులు గొప్పవి. నాయకుని అంగాంగ వర్ణన గలదు ఈ కీర్తనలో.

ఈ విధముగా నాయకుని మూర్తిత్వముగలదు. నాయకుని మూర్తిత్వము వర్ణించుటలో పద కవితా పితామహుడు చూపిన రచనా చ్ఛమత్కారము అనన్యము.

## నాయకుడు – శృంగారమూర్తి

**అనుబంధము :— నాయకుని లక్షణములు :**

నాయక భేదములు :— " ధీరోదాత్త ప్రముఖులు
ధీరోద్ధత, ధీరశాంత, ధీరలలితులీ
ధారుణి నలువురునాయకు
లారయఁ దల్లక్షణంబు లభివర్ణింతుః"
(కా.ల. 2ఆ.3 పద్యము)

అని కావ్యాలంకార సంగ్రహము తెలుపు చున్నది. ధీరోదాత్తుడు, ధీరోద్ధతుడు ధీరశాంతుడు, ధీరలలితుడు, అని నాయకులు నాలుగు విధములుగా గలరు.

ధీరోధాత్తుడు :— " ధీరశ్చఅసౌ ఉదాత్తః ధీరోదాత్తః " అని విగ్రహము. అనగా ఆత్మశ్లాఘలేనివాఁడు. క్షమావంతుడు. అతిగంభీరుడు, మహాసత్త్వుడు, గూఢాభిమానము గలవాడు, దృఢవ్రతుడగువాడు ధీరోదాత్తుడు. శృంగారవీర రసములందు నాయకుడు. ఉదాహరణమునకు "రాముడు" "ధర్మరాజు" మొదలగువారు.

ధీరోద్ధతుడు :— "ధీరశ్చ అసౌ ఉద్ధతః" అని విగ్రహము. అనగా ధీరత్వము ఉద్ధత్వము గలవాడు. ప్రచండుడు, చాపల్యము, అహంకార దర్పభూయిష్ఠుడు, ఆత్మస్తుతి పరాయణుడు, ఈ నాయకుడు. వీర, రౌద్ర, రసములందు నాయకుడు. ఉదాహరణమునకు 'భీమసేనుడు' మొదలగువారు.

ధీరశాంతుడు :— "ధీరశ్చఅసౌ శాంతః" అని విగ్రహము. ధీరుడు శాంతుడు ప్రసన్నాత్ముడునైన ద్విజాదికుడు, ధీరశాంతుడు, అని ప్రతాపరుద్రీయము చెప్పుచున్నది. సామాన్య నాయక గుణములుగల ద్విజుడు 'ధీరశాంతుడు'. ఉదాహరణమునకు చారుదత్తుడు మొదలీగువారు. సత్యము, దానము మొ. గుణములు కలసి ఉండును.

ధీరలలితుడు :— "ధీరశ్చఅసౌ లలితః" అని విగ్రహము. నిశ్చింతుడు, కళాసక్తుడు, భోగలాలసుడు, సుకుమారుడునగు 'ధీరలలితుడు'

ఉదాహరణమునకు "రత్నావళిలో వత్సరాజు", 'మాళవికాగ్నిమిత్రము' లో "అగ్ని మిత్రుడు" మొదలగువారు.

## శృంగార నాయకులు

శృంగారనాయక భేదములు :— శృంగార రస ప్రధానమైన నాటకమునగాని కావ్యమునగాని శృంగారనాయక భేదములు నాలుగువిధములు.

"మఱియు శృంగారలీలాసమగ్ర యోగ్య
తానిశవిచక్షణులు దక్షిణానుకూల
ధృష్టశఠు లనఁ గాంతు లభీష్టమతులు
గలదు తల్లక్షణంబులు దెలివిపఱతు." (కా.అ.స, 2 పుట 52)

దక్షిణాఖు నాయకుడని, అనుకూలుడని, ధృష్టుడు, శఠుడని శృంగార నాయకులు నాలుగు విధములుగా నుందురు.

దక్షిణుడు :— చెలఁగు బహుప్రియ సదృశీలుఁడు దక్షిణుడు. ఇతని లక్షణములివి. అనేక నాయకులయందు సమానప్రీతిగలవాడు దక్షిణుడు. ఉదాహరణమునకు శ్రీకృష్ణుడు, దుష్యంతుడు, అర్జునుడు మొదలగువారు.

అనుకూలుడు :— ఒకేనాయికయందు విశేషానురక్తి గలవాడు. అనగా ఒక్క కాంతనే వలచిన గుణాభిరాముఁడనుకూలుడు. ఉదాహరణమునకు "శ్రీరాముడు" మొదలగువారు.

ధృష్టుడు :— ఇతని లక్షణము. అపరాధము చేసియు, శంకలేనివాడును, తర్జింతుడయ్యు, లజ్జింపనివాడును, తప్పు కనిపించుచున్నను అసత్యము పలుకువాడు ధృష్టుడు. ఉదాహరణమునకు "రావణుడు" "దుర్యోధనుడు" మొదలగువారు.

శఠుడు :— ఇతనిలక్షణమేమనగా నాయికకు మాత్రమే తెలియునట్లు ప్రియమాచరించువాడు. అనగా ఒకతెయందనురక్తుడై మఱియొకతెయందు అనురాగము నటించువాడు.

పైన వివరించిన ధీరోధాత్తాదులు నల్గురు. ఒక్కొక్కరు దక్షిణాది నాయక భేదములచే నలుగురై మొత్తము పదునాల్గురు అగుదురు. ఈ పదునార్గురు ఉత్తమ, మధ్యమ, అధమ, అను భేదములచే నలుబది యెనమండుగురు అగుదురు.

మరల జాతి భేదములను బట్టి "కామశాస్త్రమున" నాయకులు నాలుగు రకములని చెప్పుచున్నది. వారే దత్తుడు, భద్రుడు, కూచిమారుడు, పాంచాలుడు, ఇందు దత్తుడు పద్మినిజాతి ప్రియుడు. భద్రుడు చిత్రిణీజాతి ప్రియుడు, పాంచాలుడు హస్తినీజాతి ప్రియుడు, కూచిమారుడు శంఖిని జాతి ప్రియుడు.

1 జాతినిబట్టి నాయకులు దివ్యులు, అదివ్యులు, దివ్యాదివ్యులు, అని మూడు రకములు. దివ్యులు శంకరాదులు, అదివ్యులు దుష్యంతాదులు, దివ్యులు కృష్ణాదులు.

1 కావ్యాలంకార సంగ్రహము – పుట 52

## నాయికాధ్యాయము

మోహినీ మూర్తి :— ఈ సంపుటమునగల శృంగార సంకీర్తనములలో నాయకభేదములేగాక శృంగారనాయికా భేదములు గలవు. వానిని అన్నమయ్య చిత్రించిన తీరు చూచిన మరొక అలంకార శాస్త్రమును సృష్టిరచినట్లుండును. ఈ కీర్తనలలో నాయిక "అలిమేలిమంగ". దివ్యస్వీయగా కన్పిరచును. స్వీయ పరకీయ భేదములుతప్ప "సామాన్యకు" ఈ కీర్తనలలో స్థానములేదు. నాయికా స్వరూపము తాళ్ళపాకవారి పదములలో పలుతెఱంగుల గోచరించును. అలంకారికులు నిర్వచించిన స్వీయాధిభేదములతో స్వీయ నాయికాధి భేదములు కుప్పలు తెప్పలుగా వీరి రచనములందున్నవి. (1) తాళ్ళపాకవారి శృంగార పదములలో స్వీయ ప్రధానముగా వర్ణితమై యవాంతర ప్రకారాంతరాది భేదములచేత ననేక విధములనట్లే సాక్షాత్కరించు చుండును...... వీరిపదములలో అవస్థా భేదములచే నాలంకారికుల రచనల్లో అష్టవిధములగు, నవ విధములగును పేర్కొనబడిన నాయికాది భేదముల కొన్నింటికి గూడ లక్ష్యములన దగినవి పదులకొలది నున్నవి.

(2) శృంగార సంకీర్తనములందు శ్రీ వేంకటేశ్వరుడు నాయకుడుగా నానా విధ నాయికలను జోడించి సంయోగ వియోగ భేదములచే కొలది మీరిన శృంగార రీతులతో వర్ణన సాగించినాడు. ఇందలి నాయికలను వర్ణించిన చమత్కారములను చూచినచో క్రొత్త అలంకార శాస్త్రమును సృష్టింపవలసి ఉండును. (చూ. గౌ.రా. 12వ సం. పీఠిక)

(3) "తాళ్ళపాకవారి శృంగార పదములలో నాయకుడు తిరువేంకటనాథుడు. నాయిక అలిమేలిమంగ. శ్రీ భూ. నీళాదులు యితర సతులు కవి తానై శృంగార సహకారిణి యగుచుండును. అలిమేలిమంగ శ్రీవేంకటనాథులు ఆది దంపతులు వారిసౌభాగ్యము జగత్ కళ్యాణ కారకము" అని ఆనందమూర్తిగారు తెలిపిరి.

---

(1) తా.క.ప.భా.ప్ర.వి. సంపుటము 2 పుట 87 (2) 12వ సంపుటము పీఠిక (3) తా.క.ప.భా.ప్ర.వి.సం. 2 పుట 87)

ఈ విధముగా శృంగార సంకీర్తనలలో భిన్న నాయిక అవస్థా భేదములు కన్పించును. నానా విధ నాయికలు గలరు. స్వీయ ఇందలి భేదములు. పరకీయ. ఈ నాయికలు తప్ప శృంగార సంకీర్తనల్లో 'సామాన్య' నాయికకు స్థానములేదు. ఎందుకనగా నాయిక నాయకులు దివ్యులు. వారి శృంగారము దివ్య శృంగారము. కావున శృంగార సంకీర్తనలలో సామాన్య నాయికను అన్నమయ్య చేర్చలేదు. ఇందు ప్రత్యేకత ఏమనగా నాయిక అయిన అలమేలిమంగ దివ్య-స్వీయస్వాధీన పతికగా, ముగ్ధ, మనోహరముగా నుండటము గలదు.

స్వీయ :— అభినయ నృత్యమణి — ప్రౌఢ

అలిమేలిమంగపై గల కీర్తనము నన్నియు'స్వీయ' లక్షణములు గలిగినవి.

ఉదా:- "అలరులు గురియఁగ నాడెనదే
అలకలఁ గులుకుల నలమేల్ మంగ" పల్లవి

అరవిరి సొబగుల నతివలు మెచ్చఁగ
అరతెర మరఁగున నాడెనదే
వరుస పూర్వదువాళపు తిరుపుల
హరిఁగరఁగింపుచు నలమేల్ మంగ

మట్టపు మలపుల మట్టెల కెలపుల
కట్టెడి నడపుల దాఁటెనదే
పెట్టిన వజ్రపు పెండెపు తళుకులు
అట్టిట్టు చిమ్ముచు నలమేల్ మంగ (12–24)

చిందుల పాటల శిరి పాలయాటల
అందెల మోఁతల నాడెనదే
కందువ తిరువేంకటపతి మెచ్చఁగ
అందపు తిరుపుల నలమేల్ మంగ

ఇందు నాయిక అయిన అలిమేలమంగ ప్రత్యక్షముగా నాయకుని కడ నాట్యము చేయుచున్నది.

ఈ నాయిక స్వీయ దివ్య నృత్యకళా నిష్ణాత్తురాలు.

మరొకచోట నాయికలు నాయిక యొక్క విరహమును చెప్పుచు నాయకుడు నాయిక అయిన అలమేలిమంగను కౌగిట చేర్చుకొన్నట్టి విధమును వర్ణించుచున్నాడు. అన్నమయ్య.

"కులకక నడవరో కొమ్మలాలా
జలజలన రాలీని జాజులు మాయమ్మకు" పల్లవి

ఒయ్యనే మేను గదలీ నొప్పుగా నడవరో
గయ్యాళి శ్రీపాదతాఁకు కాంతలాలా
పయ్యెద చెఱఁగు జారీ భారపు గుబ్బల మీఁద
అయ్యో చెమరించె మా యమ్మకు నెన్నుదురు

చల్లెడి గందవొడి మైజారీ నిలువరో
పల్లకి వట్టిన ముద్దుఁ బణఁతులాల
మొల్లమైన కుందనపు ముత్యాల కుచ్చులదర
గల్లనుచుఁ గంకణాలు గదలీ మా యమ్మకు (12–73)

జమళి ముత్యాలతోడి చమ్మాళిగ లిడరో
రమణికి మణుల నారతులెత్తరో
అమరించి కౌఁగిట నలమేలుమంగనిదె
సమకూడె వేంకటేశ్వరుఁడు మాయమ్మకు (12–73)

నాయిక అయిన అలమేలిమంగ, జాజులు ధరించినది అని చెలులు అనుచున్నారు. ఆమె శరీరము కదలకుండ నడవమని చెలులు చెప్పుచున్నారు.

మరొకచోట నాయిక "స్వీయగా" కన్పించును.

"అలమేలుమంగ నీ వభినవరూపము
జలజాక్షు కన్నులకు చవులిచ్చేవమ్మా" పల్లవి

"గరుడాచలాధీశు ఘన వక్షమున నుండి
పరమానందసంభరితవై
నెరతనములు చూపి నిరంతరము నాథుని
హరుషించఁగఁ జేసితి గదమ్మా

శశికిరణములకు చలువల చూపులు
విశదముగా మీఁద వెదచల్లుచు
రసికత పెంపునఁ గడఁగించి యెప్పుడు నీ
వశము చేసుకొంటి వల్లభునోయమ్మా

రట్టడి శ్రీ వేంకటరాయనికి నీవు
పట్టపురాణివై పరఁగుచు
వట్టి మాఁకులిగిరించు వలపుమాటల విభు
జట్టిగొని వురమున సతమైతివమ్మా" (12–160)

నాయకుడైన శ్రీవేంకటేశ్వరుని పట్టపురాణి అయినది. నాయిక ఆయన వక్షస్థలముపై నిలిచి పోయినది. కావున ఇందు నాయికస్వీయ.

స్వీయ – స్వాధీన – ఉత్తమ :–

రుకుమిణిదేవికి రూపయవ్వనికి
సకల విభవముల సౌఖ్యతలు
చికురాంబరమునఁ జెదరిన యలకలు
వికచాబ్జముఖము వెయివేలాయ (12–311)

ఇందు నాయిక అయిన "రుక్మిణిదేవి" స్వీయ దివ్యగా కన్పించును ఆమెరూపమే దివ్య సౌంధర్యము గలది. మరొకచోట 'అలమేలిమంగ' స్వీయగా కన్పించును. మరియు స్వీయ - స్వాధీన - ఉత్తమ.

అనుదినమును నీ యలమేలుమంగ
కనుఁగవ జంకెన గర్వములు

దినదినంబులును తిరువేంకటపతి
చనవుల సొబగుల సంపదలాయ (12–311)

ఇందు నాయిక అలిమేలమంగ నాయకునితో గూడి సౌఖ్యము లనుభవించుచున్నది.

స్వీయ ఉత్తమ దివ్య :—

"ఇదిగాక సౌభాగ్య మిదిగాక తపము మఱి
యిదిగాక వైభవం బిఁక నొకటి కలదా" పల్లవి

అతివ జన్మము సఫలమై పరమయోగివలె
నితర మోహాపేక్షలిన్నియును విడిచె
సతికోరికలు మహాశాంతమై యిదె చూడ
సతత విజ్ఞాన వాసనవోలె నుండె

తరుణి హృదయము కృతార్థతఁ బొంది విభుమీఁది
పరవశానంద సంపదకు నిరవాయ
సరసిజానన మనోజయమంది యింతలో
సరిలేక మనసు నిశ్చల భావమాయ

శ్రీవేంకటేశ్వరునిఁ జింతించి పరతత్వ
భావంబు నిజముగాఁ బట్టెఁ జెలియాత్మ
దేవోత్తముని కృపాధీనురాలై యిపుడు
లావణ్యవతికి నుల్లంబు దిరమాయ" (12–17)

ఇక్కడ నాయిక 'స్వీయ' దివ్య దేవోత్తముని గలసినదిగావున 'దివ్య'. "లావణ్యవతి" గావున సౌంధర్యము చక్కగా నున్నది. ఆమె జన్మము సఫలమైనది. ఆ సతి కోరికలు తీరినవి. పరవశానందము చెందినది. నాయిక "సతి" గావున స్వీయ.

స్వీయ – ప్రగల్భ :—

మదము దొలఁకెడి యట్టి మంచివయసున మనకు
తుదలేని వేడుకలు దొరకుచున్నఁడురా పల్లవి

"ఉదుటుఁ జనుదోయి నీ వురముపైఁ దనివార
నదిమి మోమును నలమి యలమి
వదలైన నీవితో వాలుఁగన్నుల జంకె
లొదవ నీ మీఁద నే నొరగుటెన్నడురా

కలికితనమునఁ నాదు కప్పురపుఁ దమ్ములము
కులికి నీనవమునఁ గుమ్మరించి
పలచనగు గోళ్ళ నీ పగడవాతెర నొక్కి
చెలువమగు నునుగంటి సేయుటెన్నఁడురా" (12–54)

ఇందునాయిక 'ప్రగల్భ' వచనములతో తనమనస్సును వెల్లడించు చున్నది.

అన్నమయ్య రచించిన శృంగార సంకీర్తనలలో స్వీయ నాయికాది భేదములే ఎక్కువగా గలవు.

ముగ్ధ :—

అధిక లజ్జ గలదై 'రతి' యందు ప్రతికూలత కలిగిన నాయికా చిత్రణగలిగిన కీర్తనలు గలవు. ఇదే 'ముగ్ధ' నాయిక.

"పిడికిటి తలఁబాల పెండ్లికూఁతురు కొంత
పెడమరలి నవ్వీనె పెండ్లికూఁతురు" పల్లవి

పేరుకల జవరాలె పెండ్లికూఁతురు పెద్ద
పేరుల ముత్యాలమేడ పెండ్లికూతురు
పేరంటాడ్ల నడిమి పెండ్లికూఁతురు విభుఁ
బేరు కుచ్చ సిగ్గువడీఁ బెండ్లికూతురు

బిరుదు పెండెము వెట్టెఁ బెండ్లికూఁతురు నెర
బిరుదు మగనికంటెఁ బెండ్లికూఁతురు
పిరిదూరినప్పుడె పెండ్లికూఁతురు పతిఁ
బెరరేఁచీ నిదివో పెండ్లికూఁతురు

పెట్టనె పెద్దతురుము పెండ్లికూఁతురు నేఁడె
  పెట్టెఁడు చీరలుగట్టెఁ బెండ్లికూఁతురు
  గట్టిగ వేంకటపతికౌఁగిటను వడి
  వెట్టిన నిధానమైన పెండ్లికూఁతురు (12-185)

(ఇందు 'తెలుగు' వారి ఆచార వ్యవహారములు వ్యక్తము. వివాహ సమయములో నాయిక అయిన పెండ్లి కూతురు చేష్టలు. సిగ్గు మొదలగు విషయములున్నవి.) నాయిక సిగ్గుపడుచున్నది. పెడమరలి నవ్వుచు న్నది. అనగా అధిక లజ్జ, సిగ్గు ఈ నాయికలో గలవు. కావున నీమె 'ముగ్ధ'.

మరొకచోట నాయిక విరహిణి. నాయకుడు నాయికను సమీ పించుటకు రాగా ఆమె ఎదురు పోక దూరముగా నిలుచున్నది. అధిక లజ్జ గలదై నాయకుడు ఉత్సాహముతో నాయిక దగ్గరకురాగా ఆమె 'ముగ్ధ' యై వెనక వేనకకుపోయి సిగ్గుతో నవ్వుచున్నది.

"ఎట్టు వోరిచెనో కాని యింత దడవు — అప్పు
  డట్టు నిట్టుఁ దల్లడించె నతఁడంతలోననే"

అంటఁగాక వున్నదానవని యెఱుఁగక యాతఁ
  డింటికిట్టె రాఁగా నీవు నెదురువోయి
  వొంటకున్నరీతి దవ్వులనున్న నిన్నుఁ జూచి
  అంటఁజేరి చిన్నఁబోయె నతఁడంతలోననే

వేడుక నాతఁడు రాఁగా వెనకవెనకకుఁ బోయి
  తోడనే సిగ్గును నవ్వుఁ దొలకఁగాను" (12-13)

మరొక కీర్తనలో నాయిక 'ముగ్ధ' లక్షణములతో కన్పించుచున్నది నాయిక పెండ్లికుమార్తె, సూసకపు బిళ్ళను, పూవులన్ను 'సిగ'లో ధరించి ముత్యాల తలంబ్రాలతో తలపంచినది. పెదవులపై నవ్వులు చిలికించినది.

"తఱచు సూసకపు ముత్యపుఁ దలఁబాలతో
నెఱుల తుఱుము వంచీనే నెలఁత పల్లవి

పచ్చఁ దోరణముఁ బలుకులింటికిని
పచ్చిముత్యాలనే కట్టె బాసికము
ముచ్చటలేనగవుల ముంగిట ముగ్గులువెట్టి
నిచ్చకల్యాణములాడీనే నెలఁత" (12–189)

నాయిక పచ్చదోరణాలు గల పలుకులింట "ముత్యాలభాసికాలు" గట్టుకొని చూడ ముచ్చటగా నవ్వుచున్నది. కావున పెండ్లికూతురయిన నాయిక యిట 'ముగ్ధ'

ప్రౌఢ .—

కామోద్రేకముచే సిగ్గు విడిచినది ప్రౌఢ. ఉన్నత శృంగార భావన గలది. సంపూర్ణ యౌవన సమస్త రతికోవిద. తక్కువ సిగ్గు గలది ప్రౌఢ నాయిక.

(అనుబంధములో లక్షణములు చెప్పబడినవి.)

"ఇంతే విన్నపమింతేలా నీ
పంతము చేకొంటి పాలించు పల్లవి

అలయు సొలయునతివ లోలోనే
చెలిపైనొరుగు చెక్కు నొక్కు
పులకించు నించు వొలఁతి చెమట
చిలికించు గోరఁజిత్తగించు

చెలుల మొరఁగు చింతచేఁ గరఁగు
పలుకఁ దలఁచు బడలును
పిలుచు నిన్ను నీ పేరుకొనచును
తొలఁకు కన్నీరు దుడుచును

చనుఁగన చూచు సారె నీసేఁతలు
తనలోనే మెచ్చి తనరును
అనయము వేంకటాధీశ యీ యింతిఁ
జెనకి కౌఁగిట జేకొంటివి". (12–20)

ఇందు నాయిక సంపూర్ణ యౌవనము గలిగి రతికోవిదయై అధిక లజ్జగలదై విరహముచే విభిన్న చేష్టలు చేయుచున్నది. నాయిక మన్మథ తాపముచే అలసి, సొమ్మసిల్లి పోవుచున్నది. మరియు చెలి చెక్కును నొక్కుచున్నది. చెలిపై ఒరిగి పోవుచున్నది. చింతచేత, నున్నది. నాయకుని గురించి చెలితో చెప్పుచు కన్నీటిని తుడుచుకొను చున్నది. అనేక చేష్టలతో గలది కనుక ఈమే ప్రౌఢనాయిక.

ఇందు నాయిక 'విరహోత్కంఠిత' అయి ప్రౌఢ లక్షణములు గలదై ఉన్నది.

"వనితభాగ్యంబు దేవరచిత్తముమాకుఁ
బనిగాదు యింక నీ పాదంబులాన" పల్లవి

అడబాలసతి బోనమారగించు మటంచు
బడి బడిని కడు విన్నపము సేయఁగా
ఉడుగాని పరాకుతో నుండి నెచ్చెలి మీఁద
బడలి వొరగినది నీ పాదంబులాన

అడిపంబుసతి వీడెమవధరింపుమటంచు
అదరి కప్పురపుఁ బలుకందీయఁగా
కడకంటఁ జూడదీదె కాఁతాళమో మరపా
పడఁతి యిప్పుడు నీ పాదంబులాన

ఆలవట్టము విసరు అతివలను వలదనదు
పాలిండ్లపై కొంగు పచరించదు
యేలాగవునో వేంకటేశ నీవిపుడిట్టె
పాలించుకున్న నీ పాదంబులాన (12-23)

నాయిక విరహము అనన్యము. ఆమె చేష్టలు రమణీయము. నాయిక శృంగార భావ 'పరవశ'. చెలులు నాయిక యొక్క విరహావస్థను నాయకునితో వివరించు చున్నారు. భోజనము చేయమనిన ఏదో పరాకుతో చెలిపై ఒదిగినది. కనీసము తాంబూలము స్వీకరించమన్న కడకంటితోనైన చూడదు. ఆమె మరపుతో ఉన్నదో,

మన్మధ తాపముతో గలదోతెలియదు. అంటున్నారు చెలులు. అల వట్ట ములచే విసరగా వద్దనదు. పాలిండ్లపై జారిన కొంగును సవరించు కొనదు. ఇట నాయిక యొక్క విరహావస్థలో నాయిక రత్యభిలాషగలదై పాలిండ్లపై కొంగుజారిన కొంగు సవరించుకొనదు" అనగా "అల్ప లజ్జ–సిగ్గు" గలదై ఉన్నది కావున 'ప్రౌఢ' లక్షణముగలగి ఉన్నది.

ఇందు నాయిక అల్ప లజ్జగలదై నాయకుని చేష్టలను శృంగార పరముగా చెప్పుచున్నది.

"మెచ్చితి బళిరా వోరీ మేటిజాణ నన్నుఁ
ఇచ్చి చేసేదింత నీకుఁ బంతమా లోకానను" పల్లవి (12-62)

నాయిక ప్రౌఢయై నాయకునితో అనుచున్నది. అతని జాణత్వ మును 'రతి' విషయమును గూర్చి నాయిక ప్రత్యేకముగా చెప్పుచున్నది. తన్ను బచ్చి చేసినట్లు తెలుపుచున్నది.

"కండగట్టుకొంటివా వేంకటరమణుఁడ దీన
బండుసేసితివి నన్ను బాపురా లోకానను" (12–62–3)

నాయిక యౌవనమును నాయకుడు 'ఫలావస్థకు' తెచ్చినాడు ఆమెను ఆనందముతో ఓలలాడించినాడు. కావున నాయిక యిందు "రతికోవిద" అయినది.

మరొకచోట నాయిక నాయకున కాత్మార్పణ చేసుకొనుచున్నది.

"మచ్చికల మొగసిరి మందులాఁడ నీ
కిచ్చిన దేహమిది యెట్టయినఁ జేయరా" పల్లవి

చింతతో నీ కెదురు చూచితిఁ గాని
యెంతైనాఁ బాయలేను యెట్టయినాఁ జేయరా" (12–76–2)

"వంకలాడి నినుఁ గూడవలెఁగాని
యింక నిన్నుఁ బాయలేను యెట్టయినాఁ జేయరా (12–76–3)

ఇందు నాయిక ప్రౌఢ లక్షణములు గలిగి ఉన్నది.

ఈ విధముగా ప్రౌఢ నాయిక లక్షణములను అన్నమయ్య అతి రమ్యముగా వర్ణించినాడు.

ప్రగల్భ :—

గాఢ యౌవనము గలిగి శృంగార చేష్టాదులు యందు "లజ్జ" ను వదలి ప్రౌఢయై నాయకుని వశపరుచుకొని యుండునది "ప్రగల్భ" (అనుబంధములో లక్షణములు యివ్వబడినవి)

అన్నమాచార్యుని శృంగార సంకీర్తనములలో ప్రగల్భ నాయికా లక్షణములు గలవు. ఇందలి విశేషమేమనగా కేవలము 'ప్రగల్భ' ను మాత్రమే చెప్పక స్వీయ స్వాధీన – విప్రలబ్ధ అభిసారిక మొదలగు నాయికలలో ప్రగల్భ లక్షణములను చెప్పుట గలదు.

స్వాధీన ప్రగల్భకు ఈ కీర్తన ముదాహరణము.

"సతి గర్వమిది నీ తేజము గాదా
అతివఁ బ్రేమముతోడ నాదరించవయ్యా"
కనకపుఁ జమ్మాళిగలు మెట్టియల జ
వ్వని గర్వమున నిట్టె వచ్చి వచ్చి
వెనక వెనకకె పోయీ వెఱచి దేవరఁగని
కనక పందలము గక్కన నంపవయ్యా" (12–93-1)

నాయిక నాయకుని చూచి వెనుక వెనుకకే పోయినది కావున ప్రగల్భ భేదమగు 'లీల' లక్షణము గలదు. నాయిక గర్వముతో నున్నది. అది నాయకుని చలువ అనుటలో నాయిక "ప్రగల్భ" అయినది. సంపూర్ణ యౌవన విషయము చెప్పనక్కరలేదు. ఎందుచేత ననగా శృంగార సంకీర్తనలలో నామెయే నాయిక గనుక.

"అడప తొయ్యాలి తన కాకు మడిచియ్యఁగా
నడపుల మురిపేన నవ్వుచు వచ్చి
అడరి నీ పొడగని అకడె తనకుఁ దానె
మడుచుకొనెడి నీవె మడిచియ్యవయ్యా" (12–93-2)

ఇట నాయిక మురిసే నడకలతో విలాసముతో నవ్వుచున్నది. కాని నాయకుని చూచి తానంతకు తానే అకు ముడుచుకొని తినుచున్నది. అనగా ఇది 'విలాస' చేష్ట.

నడుకలో నొయ్యారము నవ్వుట వలన ఇట నాయిక 'ప్రగల్భ' అయినది.

"పొద్దెక నెన్నఁడు వొదచ్చునో పొయ్యిన చెలి రాధాయును
నిదుర గంటికిఁ దోఁపదు నిమిషంబొకయేఁడు" పల్లవి

"కన్నుల నవ్వేడి నవ్వులు గబ్బితనంబులు మాటలు
నున్నని యొయ్యారంబులు నొచ్చిసచూపులును
విన్నఁదనంబుల మఱపులు వేడుకమీరిన యలపులు
సన్నపుఁజెమటలుఁ దలఁచిన ఝల్లనె నామనసు" (12–138)

ఇచ్చట నాయిక ప్రేమదౌత్యము చెలిద్వారా పంపినది. నాయకుని కొరకై వేచియున్నది. కావున నాయిక 'విప్రలబ్ధ' అయినది. నవ్వులలో గంభీరత కన్నులలో గట్టితనము, మాటలలో నొయ్యారము గలదు. శృంగార చేష్టలు గలవు. సంపూర్ణ యౌవనము గలదై 'రతికోవిద' అయినది నాయిక గావున 'ప్రగల్భ' యని చెప్పవచ్చును.

ఇచట నాయిక 'స్వాధీనపతిక' అయి 'ప్రగల్భ' లక్షణములు గలిగి ఉన్నది.

"అలమేలుమంగ నీ వభినవరూపము
జలజాక్షు కన్నులకు చవులిచ్చేవమ్మా" పల్లవి

గరుడాచలాధీసు ఘన వక్షమున నుండి
పరమానందసంభరితవై
నెరతనములు చూపి నిరంతరము నాథుని
హరుషించఁగఁ జేసి తగదమ్మా
శశికిరణములకు చలువల చూపులు
విశదముగా మీఁద వెదచల్లుచు
రసికత పెంపుఁ గరఁగించి యెప్పుడు నీ
వశము చేసుకొంటి వల్లభునోయమ్మా
రట్టడి శ్రీ వేంకటరాయునికి నీవు
పట్టపురాణివై పరఁగుచు

వట్టిమాఁకులిగిరించు వలపుమాటల విభు
జట్టిగొని పురమున సతమైతివమ్మా" (12-160)

ఇచట నాయిక 'దివ్య' వల్లభుని వశము చేసుకొంటివి చెలి అనుటలో స్వాధీన పతిక నాయిక ప్రగల్భ అయినది. నాయకుని సతియై అయన వక్షస్థలమున నిలిచినది కావున నాయకుడు ఇట అనుకూలుడు. నెరతనములు చూపి నాయకుని ఆకట్టుకొని నాయకుఁడు తనను మెచ్చుకొనునట్లు చేసికొన్నది. పట్టపురాణియైనది. నాయిక గావున స్వాధీనయై ప్రగల్భలక్షణములు గలిగి ఉన్నది.

ఇందు నాయిక స్వీయ అభిసారిక లక్షణములు గలిగి ప్రగల్భగా ప్రవర్తించుచున్నది.

"కామించి నీవరుగఁ గలయు నాయకుఁడు నేఁ
డేమి భాగ్యము సేసెనే తరుణి" పల్లవి

కాఁగిన గుబ్బలమీఁద కమ్మఁ జెమటలఁ దొప్పఁ
దోఁగిన పయ్యెదకొంగు దూలఁగును
వేఁగైన కొప్పున క్రొవ్విరులు దురిమి విఱ్ఱ
వీఁగుచు నీవెటు వోయ్యేవే తరుణి
ఒప్పైన శిరసుమీఁదఁ గుప్పళించిన జవ్వాది
చిప్పిలి చెక్కులవెంటఁ జిందఁగను
అప్పళించిన కస్తూరిలప్పలు రాలఁగ నీ
విప్పుడెక్కడికి నేఁగేవే తరుణి (12-142)

ఇందు నవపూర్ణ యౌవనము గలిగి, లజ్జతేనిదై, పయ్యెదకొంగు జారినను లెక్కచేయక, కొప్పున పూలు ధరించి, శిరస్సుమీద జారినను నాయిక నాయకుని కొరకు సమస్త రతికోవిద అయి వెళ్ళినది. కావున యిట నాయిక స్వీయభిసారిక ప్రగల్భ అయినది.

ఇట నాయిక వాసకసజ్జిక అయి స్వీయా ప్రగల్భ అయి కన్పించుచున్నవి.

"ఎప్పుడు గాని రాఁడో యెంతదడవాయ కాలి
చప్పుడాలకించి మతి జల్లురనెనమ్మా"
ఇద్దరమదరిపాటు యేకాంతన నాడుకొన్నా
సుద్దులు దలఁచి మేను చురుకనెనమ్మా
పెద్దగాఁ గస్తూరిబొట్టు పెట్టిన నాఁతడు గోర
తిద్దుట దలఁచి మేను దీగులనెనమ్మా
పాయక యాతఁడూ నేను బవ్వళించే యింటివంకఁ
బోయి పోయి కడుఁ జిన్నఁబోతి నోయమ్మా
తోయపు గుబ్బల చన్నుదోయి మీఁద వాఁడొత్తిన
పాయపుఁ జంద్రుల జూచి భ్రమసితినమ్మా (12-46)

అని అనుటవలన నాయిక ఇట వాసకసజ్జిక అయి, స్వీయ ప్రగల్భగా గన్పించుచున్నది.

విప్రలంభముతో నాయిక కృశించుచున్నది. నాయిక 'రతికోవిద' అయి అనుచున్నది. నాయకుఁడు తన వక్షస్థలముపై ఒత్తిన నఖశిఖరేఖలను చూచి ఇపుడు భ్రమపడుచున్నాను అనుచున్నది. చెలులతో అనగా నాయిక రత్యభిలాష గలదై పూర్ణ యౌవనము గలిగి లజ్జ లేనిదై చెలితో తన బాధను తెలుపుకొనుచున్నది కావున ఇట నాయక ప్రగల్భ అయినది. ఇతర నాయికల ప్రశంసలేదు గనుక నాయిక స్వీయ లక్షణములతో ఉన్నది. ఎదురు చూచుచున్నది. 'గృహము' వద్ద నాయిక గావున వాసక సజ్జిక అయినది.

పరకీయ :— అన్నమాచార్యుని శృంగార సంకీర్తనములలో స్వీయ నాయికాధి భేదములకే ప్రాధాన్యమున్నది. అలంకార శాస్త్రముననసరించి 'పరకీయ' లక్షణములు ఈ సంపుటములో కొన్ని కీర్తనలు కనిపించుచున్నవి. కాని "ఉజ్వలనీలమణి" కర్త అయిన రూపగోస్వామి, రుద్రభట్టు, భోజుడు, మొదలగు ప్రాచీన అలంకారికులు తెలిపిన, స్వీయ పరకీయ సామాన్య నాయికా భేదములలో స్వీయ-పరకీయ నాయికలను మాత్రమే గ్రహించెను. సామాన్యను గ్రహించలేదు. ఎందుకనగా 'కృష్ణ రతిలో' సామాన్యకు స్థానములేదు. అందుచే 'భక్తి' తో

మైమరచిన అన్నమయ్య శృంగార సంకీర్తనలలో స్వీయ నాయకాధి భేద ములకే గాని సామాన్యకు ప్రవేశమేమివ్వలేదు. కాని క్షేత్రయ్య తన శృంగార పదములందు సామాన్యకు కూడ స్థానము యిచ్చినాడు. కార ణము 'రసదృష్టి' యే ప్రధానము. అందుచే 'శృంగార రసమంజరి' గ్రంథమునకు పీఠిక వ్రాయుచు నిట్లన్నారు.

(I) Love to him, is an emotion which can have only one or object whe there it be that case of SIVA or Parakeeya kulata or Samanya. It is something which havaing come into being for some body produces no desire for anybody else. It can never be for money and yet belove: and such love arises not by reason of any Gunas - Qualities as such, nor even by reason of beauty. Fxperience shows that such love is a blessing that providence give us.'

'రూపగోస్వామి' వాదము ననుసరించి దివ్యశృంగారమున పరకీయ, సామాన్యలకు ప్రవేశము లేదు కాని ఈ సంపుటమున 'పరకీయ' నాయి కలు గలరు. 'పదకవితా పితామహుడు' రసవత్తరముగా భావప్రకాశముగా 'పరకీయ' నాయికను చిత్రించినాడు. పరకీయ అనగా పరుని భార్య గదా! ఇట ఈ కీర్తములలో పరకాంతగా నాయికలు గనిపించుదురు.

ఈ ఉదాహరణమును చూడుము.

"దంటమాటలనె నన్నుఁ దాఁకనాడేవు వోరి
జుంటితేనె తీపులెల్లఁ జూరలాడేవా" పల్లవి

---

(I) Introduction to Sringara Manjari of Saint Ak3ar Sha పుట 90 – డా. రాఘవన్ ప్రచురణ 1951.

అత్తయింటి కోడల నన్నమ్మ మీఁద నేరా నీ
తొత్తుఁ దిట్టినట్టె తిట్ట దొరకొంటివి
మెత్తనైతే దిగఁబడి మేరమీరి యింతలోనే
ఒత్తుక వచ్చేవు చక్కనుండ నేరవా

పంతపు మగఁడు గల పడఁతి నన్ను నేరా నీవు
కొంతైనా వెఱపులేక గోరనంటేవు
ఇంతలోనే వేలుబెట్టి యిమ్ముగైకొని వలపు
దొంతులు వేరిచేవు బదుకనియ్యవా

ఊరివారి యింతి నన్ను వుద్దండప్రౌఢుటా రాలఁ
బేరుకుచ్చి సొలయుచుఁ బిసాళించేవు
గారవించి తిరువేంకటరాయ నీవు నన్ను
యేరా నాగుట్టంతయు బాయిట వేసేవా" (12–3)

ఇందు నాయిక పరకీయ లక్షణములు గలిగి ఉన్నది. అత్త యింటి కోడలు – పంతపు మగడు గల పడతి – ఊరివారి యింతిగా నున్నది కావున 'పరకీయ'. నాయకుని శృంగార చేష్టలను నాయిక ఖండించుచున్నది. మరొకచోట నాయిక నాయకునితో నాయకుని చేష్టలను తెలుపుచూ తాన 'పరకీయ' గా చెప్పుకొన్నది.

"వెరతుమయ్య చూపువేటఁ కాడ
తరితీపువేసి మమ్మింతటనె యేఁచేవు" పల్లవి

ఉంటవింటఁ గప్పురాన నుబ్బి నన్ను నేసేవు
యింటి వారెవ్వరుంటా యెరఁగవు
కంటిమి నీ యుడలింపు కరఁగినే బైకొన్న
వెంటవెంటఁ దిరిగాడి వెతలఁ బెట్టేవు"

పేలరిపై యేడనైనాఁ జేరుకొని పిలిచేవు
యేలిన వారెవ్వరుంటా నెఱఁగవు

తాలిమి మీరగ నీ చిత్తములో మెలగఁగ
కాలూదనియ్యక యింత కాఁకఁల బెట్టేవు

"కొప్పులోని విరులు చెకుల జారఁ జెనకేవు
యెప్పుడైనా నెవ్వరుంటా నెఱఁగవు" (12–52)

ఇందు నాయిక నాయకుని శృంగార చేష్టలను తెలుపుచున్నది. నాయకుని చిలిపి చేష్టలను వ్యక్తమయినవి. నాయిక యిట 'పరకీయ' గా అనుచున్నది. నాయకునితో "ఇంటి వారెవ్వరుండరని తెలుసుకొనలేవు. పిలిన వారెవ్వరుంటారని తెలుసుకొనలేవు. కొప్పులోని పూవులు జార వేస్తున్నావు. కాని ఎప్పుడైన ఎవ్వరో ఒకరు ఉంటారని తెలుసుకొనలేవు. అని నాయకుని దండించుచున్నది. ఇట విశేషము నాయిక పరకీయ, అగుట, నాయకుడు శృంగార చేష్టామూర్తిగా వర్ణింపబడుట.

'పరకీయ' నాయికగా పట్టము కట్టిన కీర్తన యిది. ఇందు భాగవతచ్ఛాయలు గోచరించును. 'వేణుగానము' విన్న గోపికలు అందరిని వదలి శ్రీకృష్ణుని చేరినట్లుగా ఇక్కడ నాయిక గోపిక ఛ్ఛాయలతో కన్పించును.

"కొండలోఁ గోవిల గుయ్యి గుండె పగిలే నీ
యండకు రాఁగాఁ బ్రాణమంతలో బ్రదికెరా" పల్లవి

వలచి నిన్ను వెదకి వడి నే రాఁగాను
పులివలె మగఁడుండెఁ బోనియ్యక
తలఁచి నాకంతలోనే తల నొవ్వఁగాను
చిలుకఁ బులకలెత్తి సిగ్గుమాలె వలపు

ఏమరించి యింటివారి నెడసి నే రాఁగాను
గామైన బిడ్డయేడ్చెఁ గదలనీక
తామసించి యుండలేక తల్లడించఁగాను
చీమలు మైవాఁకినట్టు చిమ్మిరేఁగె వలపు

వుండలేక యిప్పుడు నీ వొద్దికి నే రాఁగాను
కొండవలె మరఁదుండెఁ గోపగించుక" (12–324–3)

ఇందు నాయిక కోయిల పలుకుకే భయపడి, అంతలోనే నాయకుని చేరగానే భయమును విడచినది. నాయకుని వెదకుచు వేగముగా వెళ్ళగా "పులివలె మగడుండె" అనుటలో నాయిక 'పరుని భార్య' అయి పరకీయగా కన్పించుచున్నది. ఇంటి వారిని ఏమరించి నాయిక నాయకుని వద్దకు రాగా బిడ్డ ఏడ్చినది అనుటలో పరకీయ లక్షణము గోచరించు చున్నది మరియు నాయకుని పీడి ఉండలేక నాయకుని వద్దకురాగా నాయిక యొక్క 'మరది' గోపించినారు అనుటలో కూడ 'పరకీయ' లక్షణాలు కన్పించును.

—

## గోపికలు (పరకీయ నాయికులు)

అన్నమాచార్య శృంగార సంకీర్తనములలో 'గోపికలు' నాయికగా గల కీర్తనములు గలవు. 'స్వీయ' నాయికాది భేదములేగాక అష్ట విధ శృంగార నాయికలేగాక 'గోపికలు' గల కీర్తనలు గలవు. వైష్ణవ మతాభి వృద్ధికి 'భాగవతము' ఎంతో దోహదకారి అయినది. అందలి గోపికలు శ్రీకృష్ణునితో గలియుట. దివ్య శృంగారము, భాగవత కథాంశములు, గోపికలు గల కీర్తనములలో కన్పించును.

గొల్లెతలు గల కీర్తనములలో రసపత్ ప్రేమోలంకారములును, బాలకృష్ణునిపై నిందలు మోపుటను, శ్రీకృష్ణునిపై గల ప్రేమ ఈ కీర్త నలలో కన్పించును. ఆ విధముగనే గోపికలు ఒకరినొకరు అనుక రించుచు, అభినయము చూపు కీర్తనలు, భ్రమర గీతములు గలవి, మరియు బాలకృష్ణుని చేష్టలను 'యశోదమ్మతో' చెప్పు విశేషములను గోపికలు, నాయకుడు సంభాషించుకొను కీర్తనములు మొదలగునవి (ఈ 12 వ సంపుటమున గన్పించును.)

ఇట నాయిక అయిన గోపిక 'అంగాంగ' అలంకరణగల కీర్తనమిది.

"గెల్లెతలకేలరా గోవజవ్వాది నీకు
చెల్లుఁగాక యెటువలెఁ జేసినా నన్ను పల్లవి
కట్టినది అంచులతొగరుఁ జీర సందిఁ
బెట్టినది మొలవంక పెద్దగాజు
మెట్టిన కంచుమట్టెల మించుమోఁత చేతఁ
బట్టినది చల్లచాడె పట్టకురా నన్నును
మాసినది తురుము చెమరుకంపు నే
వేసినది వెండికుప్పె వెంట్రుకదండ
వేసికొట్లు గొట్టి కంచుటుంగరాల చేయి
తీసేవు నీ చెల్లెతోడు తియ్యకురా నన్నును
ముంచినవి చెమటలు మోమునిండ కడు
వంచినది చూడరా నావాలుఁజూపు
యెంచనేల నన్నునిట్టె యేలితివి వోరి (12–103)

నాయిక నాయకునితో అనుచున్నది. గోన జవ్వాది పరిమళ విశేషము అక్కరలేదు. అని ఆమె అంచులతో గట్టిన చీర ధరించినది. చేతులందు పెద్దగాజులు, కాలియందు కంచు మట్టెలును, నడుమ చల్ల కుండ ధరించినది. నాయిక అయిన 'గోపిక' వెంట్రుకలు మాసి, వాసన వచ్చుచున్నది. వెంట్రుకలతో వెండికుప్పెదండ దగిలించినది. కంచు టుంగరాలు చేతివ్రేళ్ళలో ధరించినది. వాలు జూపులు గలిగినది. "ఇది గోపిక ఆహార్య వర్ణన".

అట్లే ఈ క్రింది కీర్తనయు.

"ఇంతఁగా జేసితి నన్ను నింతలోననె వేరి
సంతవలపుబేరాల జట్టికాఁడ రారా పల్లవి

గంపంత దురుముతోడి గబ్బిచూపుఁగన్నుల
గుంపెన గుబ్బలది మేకులు సేయఁగా
గుద్దలింపుఁగులుకుల కొనవంపు చూపల
అద్దపుఁ జెక్కులది నిన్నద్దలించఁగా
"మెల్లనె మురిపెము లమ్మెడి లేఁత మాటల
గొల్లెత చిత్తమంతతుఁ గొల్లగొంటిని" (12–145)

గొల్లెత 'శిగ' లో గంపంత పూలు దురుము కొన్నది. గబ్బి చూపులు గలది. గుంపెనగుబ్బలు గలది. గుద్దలింపు కులుకులు గలది. కొనవంపు చూపులును అద్దపు జెక్కులు గలది. మురిపెములనే అమ్ముచున్నదట! లేతమాటలు గలిగినది. ఈ కీర్తనములో గొల్లెత యొక్క అంగాంగ అలంకార విషయములను అన్నమయ్య చక్కగా చిత్రించినాడు.

అట్టిదే మరొక కీర్తన.

"మొలనూలి గొల్లెత మురియుచును
వలంవతఁ దిరిగీని వాడవాడలను పల్లవి

"సంపెంగలతురుముతో చల్లలమ్మినదివో
పంపుమోము గొల్లెత వాడలను"
"నొసలికస్తూరితోఁ గన్నుల నవ్వినదివో
వసివాడు గొల్లెత వాడలను"
"చెలువంపుటుంగరాల చెయి వీచేనిదివో
వలపుల గొల్లెత వాడలను" (12–372)

ఇందులో 'గొల్లెత' ఆభరణముల వర్ణన వారి జాతి కుచితముగా నున్నది. 'మొలనూలు' బైటకు కన్పించునట్లు చీరమీద దాల్చుట నేటికిని తజ్జాతీయులందు కన్పించును. తలలో సంపెంగలు దాల్చినది. 'నొసట' కస్తూరి దిద్దినది. చెలువంపు టుంగరాలు పెట్టినది. ఈ ఆభరణములకు యా యా యంగములలో ఆ యా కార్యములు చేసినట్లు వర్ణన చేయుట రమ్యముగా నున్నది. అన్నిటికంటే నాశ్చర్య మేమనగా అమె చల్లలమ్మ వచ్చినదా? ఆపాసెన కృష్ణుని చూడవచ్చినదా? దీనికే ప్రాధాన్యము.

కసరుచు వారి మీద 'కాకల కోపముతో చెమటగోర యెమ్మెల జిమ్మెదు' నన్న వాక్యము చేత నీది ఊహ్యము. ఆమె కృష్ణునికై వచ్చినది. ఆతడు కన్పించలేదు. అందుకని కాక–కోపము దానితో శ్రమస్వేదము. సాత్త్వికభావమైనది.

వంపు మోము–కసరుట–ఉంగరాల చేయి విచుట ఈ క్రియలు ఆమె నొక నాట్య కత్తెగా చేయుచున్నవి.

'భ్రమర గీతలు' పోలినదియు 'బాగవత' చ్ఛాయలు పోలిన కీర్తన మిది. గోపికలు శ్రీకృష్ణుని వియోగమును భరింపలేక ఉద్ధవునితో తమ వియోగ బాధను తెలుపుకొనుచున్నారు. ఇట వియోగ శృంగారము, పూర్వరాగ విప్రలంభ శృంగారము సంభోగ శృంగారము 'అన్నమయ్య' చిత్రించినాడు.

"ఒద్దేల మొక్కేవో వుద్ధవుఁడా తన
ఉద్దండాలె చెల్లె సుద్ధవుఁడా పల్లవి

ఊరుర వలపులుద్ధవుఁడా నే
మోరుతుమా యిఁక నుద్ధవుఁడా
ఊరడించ వచ్చేవు వుద్ధవుఁడా తప
వూరట చెలుములుద్ధవుడా

ఒప్పులర మావురిసిన పుం
డ్లుప్పులు వెట్టించె నుద్ధవుఁడా
చెప్పకు మమ్మిఁక చెలువుఁడాతఁడే
వొప్పివుంటేఁ జాలు నుద్ధవుఁడా

గోపికల మమ్ముఁ గూరిమిఁజిక్కించె
నోపమింతేసి నేముద్ధవుఁడా
పైపైనే మమ్మింత ప్రాణము నిలుప
నోపెఁగా తానైన నుద్ధవుఁడా

తెగి తన్నుఁ గూడే తెరఁగు దలఁచి
యుగములైనవి ఉద్ధవుఁడా
పగటున మా మా ప్రాణము మాకిఁక
నొగరే తీపాయె నుద్ధవుఁడా

చెల్లించె మాప్రేమ శ్రీవేంకటేశుఁడు
వుల్లమలర నేఁడుద్ధవుఁడా
చల్లని కూటపు జనవిచ్చి మామా
వొళ్లెల్ల జెనకె నుద్ధవుఁడా" (12–56)

ఇందు గోపికలు ఉద్ధవునితో శ్రీకృష్ణుని విడబాసి ఆయనకై ఎదురు చూచుచు గత జ్ఞాపకాలను నెమరు వేసుకొనుచున్నారు. ఉద్ధవుని ఊరడింపును వద్దనుచున్నారు. వారి హృదయాలు ఆయన కొరకు వేచి వుండ్లయినవి. కాని 'వుద్ధవుని' రాకచే వాటిపై ఉప్పు చల్లినట్లయినది. వారితో కలసి జీవించుటే చాలునట. వారిని ప్రేమలో జిక్కించినాడు.

ఆ ప్రేమతో గల వియోగమును ఓపలేకున్నారు. ఆయనను గలువక యుగములైనవి. ఆయన వియోగముచే వారి ప్రాణాలు వారికే తీపి అయినవి. చివరికి శ్రీవేంకటేశ్వరుడు వారి కోర్కెలను తీర్చినాడు. 'వృద్ధవునితో' తమ వియోగ బాధను చెప్పుట ఇక్కడ విశేషము.

ఇట గోపికా నాయకుల సంభాషణ గల కీర్తనిది.

"నిక్కమటే యీ మాట నిజమనేవు
నిక్కముగాక బొంకనేర్తమా బాలుఁడా

కంటివటే వెన్న దియఁగా గొల్లెతా ని
న్నంటిమా మా వెన్న వోయనంటిమి గొక
ఇంటికి నే వచ్చితినటే గొల్లెతా మా
యింటికిఁక నీకు రానేలయ్యా బాలుఁడా

ఏలే మాకుఁ బాలు లేవటే గొల్లెతా నీకు
నేలలేవు మమ్మునిట్టె యేఁచేవుగాక
పాల నేఁబండుట దలంపవే గొల్లెతా ఆ
పాలు నీకు నేల మా పాలేకాక బాలుఁడా

కల్లలాడ దొరకొంటిగా గొల్లెతా యేల
పల్లదాలు వేంకటాద్రిపై బాలుఁడా
చెల్లఁబో నన్నొలవటే చిన్నగొల్లెతా నీకుఁ
జెల్లునిట్టె యేమైనఁ జేయవయ్యా బాలుఁడా (12–105)

ఈ కీర్తనలో శ్రీకృష్ణుని 'నవనీతచోరత్వము' వర్ణింపబడినది. అది గొల్లెత–బాలకృష్ణుల నడుమ సంభాషణగా చిత్రించుటచే నాటకీయముగా నున్నది. కృష్ణుడిందు 'చోరశిఖామణిగా' కన్పించును. 'గొల్లెత' కదియే ఉపాస్యమగుచున్నది. చివర పాదమున నిదే వ్యంగము.

అట్టి సంభాషణ గల కీర్తనము ఇది.

"వచ్చెరా మా యమ్మతోడు వన్నెలుగావు నీ
ముచ్చరములెల్ల మాని మందకేఁగ నియ్యరా పల్లవి

ఓసోసి యెందు వొయ్యేవే వొయ్యారపు గొల్లెతా
దోసము ముమ్మనంటక తొలగఁరటు
మూసేవే గుబ్బలఁ గొంగు మురిపెంపు గొల్లెతా
మాసినది చీరకొంగు మందకేఁగ నియ్యరా"

సోఁ బట్టేవే మాటలే చల్లజంపు గొల్లెతా
నేనేమి బాఁతిరా నీకు నెరజాణా
కానిలే రావైతివిగా గబ్బిచూపు గొల్లెతా
మానమువంకఁ జూడక మంగకేఁగ నియ్యరా" (12–72)

ఇందు "గోపికను" శ్రీకృష్ణుడు "మంద" కేగనియ్యకుండ వారించు చున్నాడు. ఆమె పోవలెనని చెప్పుచున్నది. వారిద్దరి మధ్య సంభాషణ గల కీర్తనిది.

"మానము వంక జాతక మందకేగ నియ్యరా" అనుటలో 'గోపిక' తన 'రతి' భావమునే వ్యక్తము చేయుచున్నది.

గోపికా వస్త్రాపహరణము విషయముగల కీర్తనము యిది.

"కొలనిలోన ముసు గోపికలు
మొలక నవ్వులతో మ్రొక్కిరి నీకు పల్లవి

పిరుఁదులు దాటిన పించెపుటలకల
తురుములు వీడఁగ దొయ్యలులు
అరిదినితంబములందునె దాఁచుక
మురిపెనఁ గరముల మొక్కిరి నీకు

నిద్దపు మానము నెలఁతలు లోఁగుచు
గద్దరి తొడలనె కట్టుచును
ముద్దుటుంగరంబుల కరవములతో
ముద్దులు గునియుచు మొక్కిరి నీకు (12-214)

ఈ కీర్తనములోని భావము రమ్యమైనది. గోపికల సహజ సౌంధ ర్యమే యిందు చిత్రమైనది. గద్దరి తొడలను దగ్గరకు చేర్చుకొని, మాన సంరక్షణార్థము నిలుచున్న భంగిమ దీరు ముద్దుటుంగరాల కరములతో గునియుచు మ్రొక్కుట–ఇక్కడ మ్రొక్కుటకు విశేషణముగా వాడిన గునియు–శబ్దముచే వారి విలాసము, వ్యంగ భూతముగా నగుచున్నది.

"పాలిండ్ల పెనుభారంబుల కర
మూలపు మెఱుఁగులు ముంచఁగను" (12–214)

పాలిండ్ల పెను భారము–కరముల – కాంతులు – ఈ సర్వస్వము ఒకానొక గోపికా సౌందర్యమును మూర్తి కట్టించుచున్నవి.

వేణుగాన విషయము:– ఇదియు భాగవతచ్ఛాయలు గల కీర్తనము. నాయకుడు ఇందు 'మాయదారి' అనుచున్నది. నాయిక అయిన 'గోపిక'.

"తక్కులచేఁతల మాయిదారి వటబొంకు
నిక్కములు సేయనేమి నేరవా యీ నీవు పల్లవి
గుట్టున నూఁదిన పిల్లఁగోవి నీ రవమున
వట్టిమాఁకుల నిగురు వెట్టీనట
పట్టిసఁ గందెడి నామై పైపులకలిగురు
వెట్టఁగా నన్నింత సేయ బెట్ట యీ నీకు (12–151)

నాయకుడు రహస్యముగా పిల్లనగ్రోవి పూదగా ఎండిన చెట్టు యిగురు బెట్టినది. అనగా "శిశుర్వేత్తి – పశుర్వేత్తి గానరస ఫణిః" అన్నట్లు సంగీతమునకు మై మరచిన నాయిక శరీరమున పులకలు రేగుచున్నవి.

ఇట్టి శ్రీకృష్ణుడు నాయకుడు గోపిలను చేర దీసిన విధము ఇది.

"ఒల్లవవఁగానే నన్ను నుద్దండపుఁ దుటారాల
చల్లలమఁగానే పగ చాటేవు గాని
కల్లలాడనేర నీతో కపటాలు నేర నే
గొల్లదాన గొల్లదాన గొల్లదానఁ జుమ్మీ (12–373–2)

ఈ విధముగా 'అన్నమాచార్య' గోపికల – అంగ అలంకరణను శ్రీకృష్ణుని బాలఘట్టములను, చేష్టలను, గోపికా వస్త్రాపహరణమును, వేణుగానమును, భ్రమరగీతలు మొదలగు విషయాదులను అతిసహజముగా వర్ణించినాడు.

## చెంచెత (నాయిక)

శృంగార సంకీర్తనములలో 'చెంచెత' నాయికగా గల కీర్తనములు గలవు. చెంచెత యొక్క అలంకరణ విశేషము నాయకుడు చెంచెతతో కూడుట, లక్ష్మి చెంచెతగా జన్మించుట నాయకుడు 'నృసింహావతార' మెత్తి ఆమెను స్వీకరించుట అను కథాంశములు కీర్తనలందూహ్యములు

చెంచెత నాయకునితో సంభాషించుట, తన ఆహార విశేషాదులను తన అలంకరణ విశేషాదులను తెలుపుట మరియు తన శృంగార భావనను తెలుపుట, నాయకుని చేష్టలను వారించుట, శృంగార పరముగా నాయకునితో చెప్పుట గన్పించును. కాని 'చెంచెత' గల కీర్తనములలో ఆమె నాయకునితో సంభాషించుచు తన స్థితిగతులను తెలుపుట గన్పించును.

"కొంచెము మాకులము గుణము చంచలము
చెంచెతతో నీకు నేల చెప్పవయ్య చలము" పల్లవి

'చెంచెత' చెప్పుకొనుచున్నది. మా కుల గుణమే చంచలము. చలించెడి మనస్సు గలవారితో నీకు పని ఏమి? అనుచు తన అలంకరణ అభరణ ఆహార విశేషాదులను గూర్చి చెప్పుచున్నది.

"గదరుఁ గస్తూరిమన్ను కమ్మని మై పూఁత
చెదరిన పట్టునార చీరపాఁత
పదిలమైన పండు ఫలము మామేఁత
ఇదివో నే మెవ్వరికి నేలయ్య రోఁత
గుబ్బలపై వెడజారు గురుగింజ పేరు
సిబ్బెఁపు జెక్కుల నవ్వు చిక్కుఁ జీరు

మబ్బు మబ్బు నెరుల దిమ్మరి కొప్పుతీరు
గబ్బిచూపు కన్నుల మాకడనేల నోరు
అడవి లేఁతచిగురదివో మా పరవు
వెడవెడ నగవే మావింత వొరపు (12—150)

......

అంత్యాను ప్రాసాలంకారముతో ఈ కీర్తనలో చెంచువారి సహజ సౌందర్య వర్ణన 'అన్నమయ్య' కడు సమర్థవంతముగా చిత్రించినాడు. చెంచెత గుణము చంచలము. చెదరిన పట్టునార చీర అలంకారమగును. పండు ఫలములు ఆహారముగాను, (1) గుబ్బలదాక గురువిందపూసల దండను, గుండ్రని చెక్కులు గలిగియు గబ్బిచూపు కన్నులు గలిగి అడవిలో గల "లేత" చిగురులవంటి "పరుపు" ను గలిగి ఉందుము, అలాంటి అలంకరణ అభరణ విశేషాదులను చూచిన రోఁత గలగక ఉండునా? అని నాయిక చెప్పుచున్నది.

ఆ కాలమునాటి చెంచువారి ఆకార—అలంకరణ విశేషాదులను సహజముగా వర్ణించినాడు 'అన్నమయ్య' శృంగార పరముగా చెప్పుట ఇందలి విశేషము.

అట్టి కీర్తనే మరొకటి.

"చెంపల యేరు ముండ్ల చెంచువారము నీకు
నింపుగాని మా పొందులేలయ్యా" పల్లవి

కమ్మని మాముఖ పూఁత గమురుఁబిల్లుల గబ్బు
యెమ్మెల మాపట్టుచీర యేపెనార
సొమ్ములుఁ బెంచపుకన్నుఁజూపులయమ్ములనె
వొమ్మదు నీ పొందు నాకు నొల్లమయ్యా

కొప్పుగేదఁగులు మాకు కొన నమలీకలు
గొప్ప ముత్యాలివి మాకు గురిగింజలు
కప్పురంబు మాకేటి గడ్డల తెల్లనీ మన్ను
వొప్పదు మాకేల యిచ్చె వొల్లము నేమయ్యా

---

(1) ఇందు అటవిక జీవనము ప్రతిబింబించుచున్నది.

కుంకుమ మా కిపుడు జేగురుఁదొడి నుదుటికి
  బింకపుఁ దిల్లె మా ప్రియములు" (12–121)

చెంచెత పొందు కోరుచున్నాడు నాయకుడు. అయినను చెంచెత నాయకునితో తన ఆకారము, అలంకారము, ఆభరణములను గూర్చి చెప్పుచున్నది. కంఠసీమలో ముండ్లను కూర్చి ధరించువారు శరీరము ఛిల్లుల గబ్బువాసన గలిగి ఉండుట పట్టుచీరల వేపనారతో చేసినటు వంటిదియు, మరియు మా సొమ్ములవి నెమలి ఫించములు సిగలో ధరించెదము. అంచుల పొంది ధరించెదము. వీపున కొప్పులో నెమలీకలు ఉంచుకొందుము గురిగింజలు మాకు హారముగా కంఠమందుండును. 'విభూతి' రాసుకొందుము. చిగురునే నుదిట బొట్టుగా పెట్టుకొనెదము. తిల్లే మాకు ప్రియములు అనుచున్నది నాయిక నాయకునితో.

ఈ కీర్తనములో నాగరికునికి, అనాగరికునికి ఆచార వ్యవహార భేద మును అన్నమయ్య చిత్రించినాడు.

| | | |
|---|---|---|
| నాగరికుడు | — | అనాగరికుడు |
| మైపూత | — | పిల్లులగబ్బు గలిగి ఉండుట |
| పట్టుచీర | — | ఏపెనార |
| కొప్పున గేదంగులు | — | నెమలీకలు |
| ముత్యాలు | — | గురిగింజలు |
| కర్పూరము | — | గడ్డ తెల్లని మన్ను |
| కుంకుమ | — | జిగురు బోడి |

ఈ భేద చిత్రణముచే నాయకుడు నాగరకుడని స్పష్టము. అట్టి వాడయ్యు అనాగరికురాలిని ప్రేమించుట వాని ఔదార్యము.

ఈ కీర్తనమున నాయకుని శృంగార చేష్టలు చెంచెత వ్యక్తము చేయుచున్నది.

"చెట్టు వట్టేవేరా నన్నుఁ జెంచు దానిని
పుట్టతేనెలారగించి పోకవుండేవా" పల్లవి

కుదురు గదలని నా గుబ్బలే చూచితి గాని
గదరుఁ బుణుఁగు కంపు గానవైతివిగా

తోరంపు నా మెఱుఁగుల తొడలే చూచితి గాని
జీరల నా చెమటమై చిత్తగించవా

పిక్కటిల్లు తేనెల నా పెదవే చూచితి గాని
చొక్కపు నా యెంగిలిని చూడవైతిగా" (12–86)

నాయిక యందు నాయకుని కేల ప్రేమ జనించినది? నాయిక దీనికి కారణాలు చెప్పుచున్నది.

కుదురు కదలని గుబ్బలు – తోరంపు మెఱుగుల తొడలు
పిక్కటిల్లు తేనెల పెదవులు (ఆమె నిత్యము పుట్ట తేనె లారగించు నది కాన)

ఈ సహజ సౌందర్యము అటవికుని సొత్తు, నాగరికులందులేనిది. ఇది ప్రేమ కారణము. దీనితో బాటు ఆమె యందొక అనాగరిక యున్నది. గుబ్బలందు పుణుగు కంపు– తొడలపై చెమటతో తడచిన చీర, పెదవిపై యెంగిలి – ఇవి వానికి తోచలేదని నాయిక సగర్వముగా చెప్పుచున్నది. ఇవి యున్నను తన నతడు ప్రేమించు చున్నాడు. ఇది ఆమె అహంకారము. ఇదొక నాయికా అలంకారమని 'సాహిత్య దర్పణము' చెప్పుచున్నది. దాని పేరు 'బిబ్బోకము'.

అతి గర్వము చేత నిష్ట వస్తువు నందనాదరము 'బిబ్బోకము' నాయిక యిందు తనలోని అనాగరిక భావమును చెప్పుటలో తన నాతడంత ప్రేమించుచున్నాడన్న మదము వ్యంగమగుచున్నది.

సింగ–

సిగరాయని చేష్టలకు భాద చెంది 'చెంచెత' తిట్టు చున్నది.

"సింగారాయనిఁ దిట్టీ జెంచెత వేలి
వుంగరాల చేత నన్నొత్తకు నీ వనుచు పల్లవి

గురువింద పొదమరఁగున నుండి బిగిసీని
సిరివరు నెదుటనే చెంచెత
దొరలకే కాక నెత్తురుమన్ను మాకేల
బురదచెమటసామై పొలసుకంపనుచు"    (12–146)

నాయకుడు 'సింగరాయడు' (ఈ తద్భవ రూపము అనాగరక నాయిక దృష్టిలోని మాట– మనసులోని మాట అందుచేత ఔచిత్య వంతమైన ప్రయోగము.)

అతని మేను నెత్తురుమన్ను (కస్తూరికి బదులుగా చెంచెత వాడిన మాట జాత్యుచిత శబ్దము.)

తన మేన బురద చెమట, అతని మేన కదరుఁ బిల్లుల నేలుకంపు పునుగు ఈ నాగరిక–అనాగరిక సంయోగము విలక్షణమని నాయిక మాట. ఇది ఆమెలోని గర్వమును,– స్వచ్ఛ హృదయమును చెప్పుచున్నది. గర్వమేమనగా నాయకుడు దేవుడైనను తనను చేరవద్దనుట.

ఇచట నాయకుని తిరస్కరించుచున్నది చెంచెత.

"వేటకాఁడనంటా నా వెంటఁ బాయవు వోరి
చీటకపు చెంచెత నా చేతిలాగెరఁగవా    పల్లవి
పొదలో నేనేసిన పులి నీవేసితినని
పెద్దపెద్ద యెలుగుఁల బెదరించేవు
కుదురుగుబ్బల నిన్నుఁ గుమ్మదునో వుండేవో మేను
చిదియఁగా మేటి చెంచెత సన్నెఱఁగవా    (12–217)

చెంచెత ఆహార విశేషము.

పెర తేనె – నేయి – ఫలములు మొదలగునవి,
"యీరీతి వెదురుబియ్యమేరనోపేవా
పేరిన తేనెలు తెచ్చి పెట్టనోపెవా    (12–225)
"పదిలమైన పండుఫలము మాపేత"    (12–150)

ఈ విధముగా చెంచెత యొక్క అంగాంగ వర్ణన, ఆభరణ, అలంకరణ, విశేషాదులను సహజ సౌంధర్యముగా వర్ణించినాడు. అన్నమయ్య ఈ విషయములు అనాటి అటవిక జీవనమును బాగుగా జ్ఞప్తికి తెచ్చునట్టివి. శృంగార భావములతో భావ ప్రదర్శనములతో అనుభవ కేశలముత్తో చెంచెతలను చిత్రించినాడు. వారి మనస్సును దాని స్వచ్ఛతను చిత్రించినాడు మహాకవి.

—

కామశాస్త్ర నాయిక:—

ఈ శృంగార సంకీర్తనలలో చతుర్విధనాయికలను కూడా కవి వర్ణించినాడు. అలంకార శాస్త్ర నాయికలతో బాటు 'వాత్స్యాయన కామ శాస్త్రము'లోని నాయికల గూడా వర్ణించుట విశేషము. అందుచే 'ఆనందమూర్తిగారు' తన అభిప్రాయము నిట్లు వ్యక్తము చేసినారు.

(1) తాళ్ళపాక శృంగార పదములందీ పైనీ చెప్పబడిన చేష్టా విశేష భేదముల మూలమున నేర్పడిన నాయిక భేదములను గూర్చి మాత్రమేగాక ఒక్కొక్క రతి రహస్యాది కామశాస్త్ర గ్రంథములందు ప్రవచింపబడిన 'హస్తిన్యాది చతుర్విధ నాయికా భేదములచు గూర్చి కూడ కొంత తెలియనగుచున్నది. ఈ విభేదములు కామశాస్త్ర గ్రంథము లందే కాని ప్రాచీనాలంకారిక గ్రంథములందు కానరాదు. అనుచు శృంగార మంజరీకారుడు' ఒక్కడే ఈ నాయికా భేదములను తొలుత ప్రస్తావించిన అలంకారికుడు. "ప్రాచీనాంధ్ర కర్ణాటక సాహిత్యములందు ఈ భేదములను గూర్చిన ప్రశంస గలదు అని డా. 'రాఘవన్' గారు శృంగార మంజరీ గ్రంథ పీఠికలో తెలిపినారు."

"It is significant that the like the SrIngara Manjari." The two works Sringara Deepika, Rathi Rahasya and the Sivatava Ratnakara which mention this classification are works produced the Deccan and South India under the influence of Telugu and literature."

(See Introduction to Sringara Manjari of Akbar Shah by Dr. Raghavan page 36)

కావున కర్ణాటక ఆంధ్రులైన అలంకారికులే ఈ చతుర్విధ నాయికల భేదములను ప్రచారములోనికి తెచ్చినారు. 'అన్నమయ్య' కూడ చతుర్విధనాయికలను సహజమగు రీతిలో వర్ణించినాడు. ఈ క్రింది కీర్తనములో ఆ నలుగురు నాయికలను గొల్లెతగా గల నాయికై ఆరోపించుచున్నాడు.

(1) తాళ్ళపాక కవుల పద కవితలు— భాషా ప్రయోగ విశేషాలు—పుట 103

"కుందణంపుమై గొల్లెత తా
నెందును బుట్టని యేతరి జాతి　　　　　　　పల్లవి

కప్పులు దేరేటి కస్తురి చంకల
కొప్పెర గుబ్బల గొల్లెత
చప్పుడు మట్టెల చల్లలమ్మేడిని
అప్పని ముందట హస్తిణిజాతి"　　　　　　(12–92–1)

"కాంత హస్తిణిజాతి గాఁబోలు కరమూలము
లంతకంతకు నలుపులై యున్నవి
పంతంపు మరుఁడు తన భండారమిండ్లకును
దొంతిగా నిడిన కస్తురి ముద్రలనఁగా"　　　　(12–123–3)

మొదటి చరణమున నాయిక బంగారు కాంతి గలది. చంకన కస్తూరి సుగంధము రాసుకొన్నది. కాలియందు శబ్దము చేయు మట్టెలు ధరించినది నాయకుని ముందు వెన్న అమ్ముచున్నది. కావున నాయిక అయిన గొల్లెత 'హస్తిణి' జాతి లక్షణములు గలిగి ఉన్నది. ఎందుకనగా నాయిక అయిన గోపిక 'పరకీయ' ఈమె పరపురుషుని యందే రత్యాభిలాషగలదై, చక్కని వక్ష సంపద గలిగినదై అలంకారములచే నాయకుని కడ నున్నది కావున 'హస్తిణి' స్త్రీ వలె నున్నది.

రెండవ చరణమున 'హస్తిణి' జాతి స్త్రీ అంత అందముగా నుండదు. కావున ఇట నాయిక చేతుల మూలములు నలుపుదనము కలిగి ఉన్నవి. 'మన్మథుడు' తన భండారమైన కస్తూరిని పంపుచున్నాడు. అవి 'కస్తూరి' ముద్రలలాగ నాయిక కరమూలములతో కనిపించుచున్నవి. అనగా రత్యానందమున రతిముద్రలు నాయికలో కనిపించుచు, పరపురుషుని సాంగత్యములో నున్నది. కావున నాయిక 'హస్తిణి' జాతి స్త్రీగా చెప్ప వచ్చును.

పద్మినీ జాతి స్త్రీ వర్ణన :—

"గారవమున వేంకటపతి కౌఁగిట
కూరిమిఁబాయని గొల్లెత
సారెకు నతనితో చల్లలమ్మెడిని
భారపుటలపుల పద్మిణిజాతి" (12–92–3)

"ఘనత పద్మిణిజాతి గాఁబోలు నీలలన
తనువెల్ల పద్మగంధంబైనది
మినుకుగా మరుఁడు తామెరలమ్ములనె మేను
కనలించి వడిఁ బువ్వుగట్టెనో యనఁగా" (12–123–3)

పై చరణములలో 'పద్మినీ' జాతి స్త్రీ లక్షణములతో నాయికను వర్ణించుట జరిగినది. గౌరవమున నాయిక వేంకటపతి కౌగిట చేరినది. కావున తన నాయకుని యందే ప్రేమభావము గలిగిన పతివ్రత ఈమె. గావున పద్మిని జాతి స్త్రీగా చెప్పవచ్చును. శృంగార భావనగా నాయిక భారమైన అలసటతో ఉన్నది. కావున "రతిపరవశ" నాయిక తనువు పద్మగంధము గలది. మరియు మన్మథుడు తామర పూ ములుకులచె ఛలింపజేసినాడు. మన్మథ తాపము గలిగించెను. ఇట మన్మథ చేష్ట వ్యంగ చిత్రీకరణగలది. పద్మిని జాతిలోని లక్షణములు పై చరణము లలో నాయిక శరీరము పద్మగంధమైనది. నాయకుని కౌగిట ప్రేమచే గలిసున్నది" అనుటలో గలవు.

చిత్తిణి జాతి స్త్రీ వర్ణన :—

"దుంప వెంట్రుకల దొడ్డతురుముగల
గుంపెన నడవులఁ గొల్లెత
జంపుల నటనలఁజల్లలమ్మెడిని
చెంపల చెమటల చిత్తిణిజాతి" (12–92–2)

"తెలవ దలపోయ చిత్తిణిజాతి గాఁబోలు
నెఱులు విచ్చుచు వీధి నిలుచున్నది
నెఱతనము మరుఁడు తను నిండనేసిన యంప
గరులిన్ని యనుచు లెక్కలు వెట్టుగతిని" (12–123–2)

మొదటి చరణమున నాయిక అయిన చిత్తిణి జాతి స్త్రీ శిరస్సు నందు అధిక కేశములు గలిగి ఎక్కువగా పూలు ధరించి గుంపించు నడక గలదై, నటనలు గలదై, చెంపలయందు చెమటలు గలదై వెన్న అమ్ముచున్నది. గొల్లెతలో చిత్తిణి జాతి స్త్రీ లక్షణమును ఆరోపించటము జరుగుచున్నది.

రెండవ చరణమున నాయిక శృంగార భావములతో తన మనో నాయకుని తలపోయుచున్నది. జాణతనము గల మన్మథుడు వేసిన పూ బాణములు లెక్క పెట్టుచు తలవెంట్రుకలు విరబోసుకొని వీధి గుమ్మమున నిలుచున్నది. పరపురుషుని సాంగత్యము కోరక తన మనో నాయకుని కొరకై మన్మథ తాపముచే వేచియున్నది. కావున చిత్తిని జాతి స్త్రీగా చెప్పవచ్చును. గొల్లెత యందు పై చరణమున చిత్తిని జాతి స్త్రీ లక్షణములను రమ్యముగా చిత్రించినాడు అన్నమయ్య.

శంఖిణి జాతి స్త్రీ వర్ణన –

"వీఁపున నఖములు వెడవెడ నాఁటిన
కోపపుఁ జూపుల గొల్లెత
చాఁపున కట్టిగఁజల్లలమ్మెడిని
చాఁ పేటి యెలుగున శంకిణిజాతి" (12–92–3)

"కన్నె శంకిణిజాతి గాఁబోలు వీఁపునను
సన్నపు మదనాంకములు జడి గొన్నవి
వన్నెలుగ వలరాజు వలపు తలకెక్కించ
పన్నినటువంటి సోపానములో యనఁగా (12–123–1)

పై చరణములో నాయిక రత్యానందము పొందినదై, రతి చిహ్నములతో గన్పించుచున్నది. గావున 'శంఖిణి' జాతి స్త్రీగా కన్పించుచున్నదీ. నాయిక వీపున అక్కడక్కడ నఖములచే గాయపడిన కాట్లు, మదనాంకములు గనిపించుచున్నవి. చూపులలో కోపభావమున్నది. అనగా గౌరవ భావములేనిది. శంఖము వంటి కంఠము గలిగి ఆ గొంతుకలో శబ్దమువచ్చు చున్నది. మన్మథుని ప్రేరేపణలాగా కన్పించుచున్నది. వీపున గల మదనాంకములు 'మన్మథుడు' చేసిన సోపానములాగా ఉన్నవి. అనుటలో నామే మన్మథ భావతీవ్రత కన్పించును.

మోహిని :— అంతేగాక అన్నమయ్య నూతన నాయికను కూడా సృష్టించినాడు. ఆ నాయిక పేరు మోహిని. ఈ నాయిక కామశాస్త్రము లందు గన్పించదు. ఈ నాయిక జాతిగుణాలు శారీరక మానసిక గుణాలను బట్టి విభజించినవే. (1) 'శృగార మంజరి' యందును ఇట్లేగలవు. ఆంధ్రమున 'కుమార సంభవము' తరువాత నీ జాతులను అన్నమయ్య తెలిపినాడు.

మోహినీ నాయికను గూర్చి అన్నమయ్య ఇట్లు వర్ణించినాడు.

"పొద్దు వొద్దుకును వలపుల నేఁచేవు వద్దు
బుద్ధిగాదు నీకు నేఁపభువనమోహినిని" (12–16)

ఇదియు జగదేక మోహిని దానె కాఁబోలు
కదలు కనుఁగవకెంపు గలిగున్నది
వదలకిటు వేంకటేశ్వరుని కుంకుమపూఁత
చెదరి చెలికనుఁగొనలఁ జిందెనోయనఁగా" (12-123-5)

ఇందు నాయికపై చిత్తిని–పద్మిని–శంఖిని–హస్తిని జాతి స్త్రీ భేదముల నారోపించి చివరకు 'పంచమ' భేదముగల నాయికగా కూడా ఆరోపించాడు అన్నమయ్య. ఆ నాయికే జగదేక మోహిని, భువన మోహిని. ఈ నాయిక కన్నులు కెంపులు. ఆ ఎరుపు నాయకుని మోముపై గల కుంకుమ పూత. రతి సమయమున చెదరి నాయిక కనుగవలపై వెల్లివిరిసినది. ఈ నాయిక అన్నమయ్య కావచ్చును. ఇట ఎల్లమరాజు శ్రీనివాసరావు గారి మాటలు స్మరణీయము.

(1) ఈ జాతుల గుణదోషములకు చూడుము శృంగారమంజరి పీఠిక పుట 38–39. డా॥ రాఘవన్.

(1) "అన్నమాచార్య శృంగార సంకీర్తనము లన్నింటిలోను ఆధ్యాత్మిక సంకీర్తనము లన్నింటిలోను నాయకుడు వివిధ రూపాలలో వెలసిన వేంకటేశ్వరుడు. అలమేలి మంగను వర్ణించినను, రాధికను వర్ణించినను గోపికను వర్ణించినను ఆ మేలి ముసుగులో దాగున్నది 'అన్నమయ్య' అని తెలిపినాడు.

ఈ విధముగా అన్నమయ్య తన శృంగార సంకీర్తనములలో చతుర్విధ నాయికాభేదములేకాక ప్రత్యేక నామము గల మోహిని అను నాయికను గూడా సృష్టించాడు. కామశాస్త్ర గ్రంథాలకు అందని నాయికను ఇట వర్ణించటము అతని గొప్పతనమును చాటుచున్నది.

—o—

(1) అన్నమాచార్య జయంతుత్సవ సంచిక–1978

# శృంగారమూర్తి

## అష్టవిధ నాయికలు – (శృంగారమూర్తి)

అవస్థా భేదములను బట్టి నాయికలు ఎనిమిది విధములుఁగా ఉందురు. అవస్థ యనగా మనోదశ—భావస్థితి వారే స్వాధీన పతికాదులు ఈ నాయికాభేదాలు సంకీర్తనలో గుర్తించవచ్చు.

ఖండిత:– ఈ శృంగార సంకీర్తనములలో "ఖండిత" నాయిక గల కీర్తనలు అనేకములుగా నున్నవి. ఇందు అన్నమయ్య చిత్రించిన తీరు అనన్యము. ఈ క్రింది సంకీర్తనమున "ఖండిత" నాయిక లక్షణములు కన్పించుచున్నవి.

"ఏ వూరికేవూరు యెక్కడికి నెక్కడ
నీవు మాకు నిఁక నేల నిజమైనాఁ జెప్పరా పల్లవి
"అద్దమరాతిరిదాఁకా నందునిందు నుండివచ్చి
నిద్దుర గంటికి లేక నీకునుండ వారమా
వొద్దిక చాలని వారముండినా నుండితిమి" (12–1)

నాయకుడు అర్ధరాత్రి దాకా అక్కడక్కడ తిరుగుచున్నాడు. నాయిక వేచి అతడు వచ్చినంతనే అతనిని దండించుచున్నది.

"వేఁకమైన పరితాప వేదనఁ బొరలలేక
కాఁక పుట్టి తిరిగేవు కన్నుగానలేక
యేఁకట దీర నీకు నెందరు గలరని
వేఁకల పులుసు కలుపులఁ బుచ్చవలెనా" (12–1–2)

ఇట నాయిక అర్ధరాత్రి దాక ఇందు "నెందు నుండి వచ్చినావు అనుటలో "అన్యస్త్రీ" సాంగత్యము నాయకునికి గలదని ఆమె భావించు చున్నదని యర్థము. తనవాక్కుల చేత నాయికను ఇట 'ఖండిత' గా చెప్పవచ్చును. అట్లే ఈ కీర్తనమున ఖండిత లక్షణములు గన్పించును.

"ఏఁటికి విచ్చేసితివో యెట్టుదెలుసు మాతో
　　మాటలాడఁగా నీకు మాటవచ్చీఁ జుమ్మీఁ
అప్పన గొంటినో లేదొ అకెచేత నేఁడైనా
　　ఇప్పుడే మాయింటిదాఁకా నేఁగేనంటా
　　ఇప్పటి యీూతమకాన యింతలోని పనికిఁగా
　　చెప్పక వచ్చిన నాకె చేరనీదు సుమ్మీ
అనుచరించితో లేదో అకెనే ముందరనైనా
　　వెనక నాతోడ నవ్వేవుగాని
　　... " (12-7)

ఏ కారణము చేత నా దగ్గరకు వచ్చితివో ఎటుల నాకు తెలియును నాతో నీవు మాటలాడిన నాయిక కోపించునని, నాయిక నాయకునితో అను చున్నది. ఆ నాయికచే ఆహారము తీసుకొన్నాడో, లేదో గాని ఆమే మా యింటిదాక నేగినదని తెలుపుచున్నది. నాయకునితో ఆ నాయికతో చెప్పక ఇంతటి కోరికతో నా దగ్గరకు వచ్చిన ఆమెకు తెలిసిన యెడల రానివ్వదు అనుచు, నాయికను అనుసరించుచు వెనుకకు తిరిగి నవ్వు తున్నావు. ఆమె నీ చేష్టలు చూచినచో కోపగించును అనుచు నాయ కునితో పలుకుచున్నది. నాయకుని దరిజేరి నివ్వకుండ అతనిని తన పలుకుల చేత ఖండించుచున్నది. కావున ఇట నాయిక 'ఖండిత'.

ఈ కీర్తనలో నాయికల చేష్టలచే గల గుర్తులును చూచి నాయ కుని నిందించుచున్నది.

"పన్నీరు చల్లెరా నీపై పలచని దెవ్వతో
　　అన్నువయలపుతోడ నసలాయఁ జెక్కులు　　పల్లవి
కప్పురము చల్లె నీపై కలికి యదెవ్వతో
　　యిప్పుడే నీ పురమెల్ల నెఱ్ఱనాయను

మృగనాభి చల్లె నీపై మెలుఁత యదెవ్వతో
తెగువ నీమోమెల్ల తెల్లనాయను
కుంకుమ చల్లెర నీపై కోమలి యదెవ్వతో
సంకె దేరి నీమేనెల్లా చల్లనాయను (12–91)

నాయకుడు యిచ్చట 'దక్షిణుడు' భిన్న నాయికల చేష్టల ఫలితముగా నాయకుని అవయవాలలో మార్పు కన్పించుచున్నది. అందుచే ఆ అన్య కాంతలు చేసిన చేష్టలను చూచి నాయకుని నాయిక తూలనాడుచున్నది. కావున ఇచట నాయిక 'ఖండిత'.

"ఇంత మమ్మిట్లా నెలయించకురా నీ
పంతములన్నియుఁ బారఁ బట్టింతునోరి
అతిరాజసపు మాటలాడకురా యే
కతమైన నాచేతఁ గడు నొత్తువోరి
ఇతరులవలె నన్ను నెంచకురా నీ
మతి చొచ్చి నీమేను మఱపింతునోరి" (12-10-1)

నాయకుని చేష్టలను ఇట ఖండించుచున్నది. ఇంత మమ్మిట్ల నెలయించకురా అనుటలో భిన్ననాయికలతో నాయకుని సాంగత్యము కలదని తెలియుచున్నది. కావున నాయిక 'ఖండిత' అయినది.

'ఖండిత' నాయికకు పట్టము గట్టిన ఈ కీర్తనము చాల హృద్యముగా నున్నది.

"వేడుక నెవ్వతెరా విడువక నిన్నంటి
వాడుదేరే వలపుల వన్నెలు వెట్టినది పల్లవి
గద్దరి యెవ్వతెరా నీ గారవంపు చెక్కున
నిద్దంపు చంద్రరేఖ నిలిపినది
అద్దిరా దాని గయ్యాళితన మెట్టిదో
ముద్దుఁదనమోము నీ మోమున రాచినది

దిట్టైన యచి యెవ్వతెర నీ యధరమందు
కొట్టఁగొన మరుచిలుకులొత్తినది
గట్టిగఁ జూడర దానిగబ్బితనమెట్టిదో తన
గుట్టెల్ల నీకు నాకున వ్రాసెంపినది
చక్కని దెవ్వతెర నీ సరిలేని మేనఁ దన
మిక్కుటంపు మేనితావి మేళవించినది"  (12-159)

తన నాయకుడు అన్యకాంతలచె క్రీడించి వచ్చినాడు. అందువలన ఆమె సోత్ప్రాసముగా పలుకుచున్నది అందుచే నాయిక ఇట 'ఖండిత' అయినది.

"గద్దరి యెవ్వతెరా నీ గారవంపు చెక్కున
నిద్దంపు చంద్రరేఖ నిలిపినది"  (12–159)

అని నాయకుని అన్యనాయిక సాంగత్యమున గల 'రతి' చిహ్నములు చూచి నాయకునితో సోత్ప్రాసముగా పలుకుచున్నది. చెక్కున (1) చంద్రరేఖ నఖక్షతము కలదు.

"చెల్లునంటా వచ్చి వచ్చి చెట్టవట్టేవు
తొల్లియు నెందరినిట్టే దొమ్ములఁ బెట్టితివో
ఆఁపరాని తమకాన నాసచేసేఁగాక యింత
మాఁపు దాఁకా నీ తోడి మాటలేలరా
దాఁపరాని మదనముద్రలు మేననవె నీకు
నేఁపుచు భ్రమలఁ బెట్టి యెవ్వతె సేసినవో
పుండుగాఁగ జిత్తమెల్లాఁ బొక్కఁజేసితివి నా
యండనుండే యెవ్వతెకు నమ్మడు వోయితివో"
(12–29)

ఇందు నాయకుని నటన ప్రేమ ఖండించుచున్నది. అన్యకాంతతో క్రీడించిన ఆ మదన ముద్రలు శరీరమున చూచినది నాయిక. అందుచే

---

(1) నఖక్షత భేదాలు

దాఁపరాని మదన ముద్రలు మేననే" నీకు సేవుచు భ్రమల బెట్టి యెవ్వతెసేసినవో" అనుచున్నది కావున నాయిక ఇట 'ఖండిత'గా కన్పిలచుచున్నది.

ఇట నాయిక ఖండిత

"కాలమెల్లా మోసపోవు కానియ్యరా కల
కాలమెల్లా జరపేవు కానియ్యరా పల్లవి
ఎడపుల జవ్వనపుటింతి నొకతెఁ గూడి
కడలనే తిరిగేవు కానియ్యరా" (12–51–1)

ఇటులనే ఈ కీర్తన అంతయు నాయకుని దక్షిణా నాయకత్వముతో సాగినది. నాయిక నాయకుని దక్షిణా నాయకత్వమును అన్య నాయికా సాంగత్యమును ఖండించుచున్నది.

"ఎందరిఁ జెనకేవేరా నీవు
అందవు నీ మేన నలముచు
ఏతరుణిఁ దలఁచితొ యేరా నీవు
కాతరాన నన్నుఁ గలయుచు" (12-59)

నాయకుడిట ప్రేమను నటించుచున్నాడు. కావున 'శఠుడు' నాయిక ఖండిత.

ఖండిత నాయికకు నిలువుటద్దము ఈ కీర్తన.

"పచ్చడాన జవ్వాది పరిమళమేడదిరా
పచ్చిసేఁతలు చెక్కిళ్ళపై నీకేడవిరా
గచ్చుమోవిమీఁదనున్న కసిగాటులేడవిరా
యిచ్చకుఁడ కనుఁగెంపులేడవి గలిగెరా
ముద్దుల చక్కని నీదు మోముకళలేదవిరా
కొద్దిగాని నందొత్తుగోరేడదిరా
గద్దరీఁడ యీ చిట్లు గంధము నీకేడదిరా
తిద్దెను గస్తూరిబొట్టు దిమ్మరి యెవ్వతెరా (12–222)

నాయిక నాయకుని అన్యకాంతతో క్రీడించిరాగా అతని రతిచిహ్నములను చూచి అతనిని దండించుచున్నది.

(1) కలహాంతరిత :-

"తన్నుఁబాసి నేనింత దంటనట యీ
వెన్నెఁబాయిట రేయి వేఁగుటింత చాలదా పల్లవి
ఇంటికి రాకుమని నేనంటినట చూడవే
అంటఁగాక వున్నదాన నంటినో యేమో
కంటికి నిద్దురరాక కాఁకలనే పొద్దువోక
వొంటి నేఁబానువున రేయుంటి నింత చాలదా
అప్పటి దగ్గరి నే రానైతినట చూడవే
కొప్పు జారి సిగ్గుతోడఁ గొంకితి నేమో
చిప్పల రెప్పల జంకించితినట చూడవే
చెప్పరాని మాట నీతోఁ జెప్పుటింత చాలదా
ఊరికే మాటాడక నే నుంటినట చూడవే
అరడి పరవశాన నైతినో యేమో
గోరికొనఁ దనుఁ దక్క గొంటినట చూడవే
యేర వేంకటేశ నాతోనింత నీకుఁ జాలదా" (12-38)

నాయిక మన్మథ తాపముచే వెన్నెలలో నాయకుని వియోగముచే నున్నది. "ఇంటికి రాకుమని నే నంటినట చూడవే" అని నాయిక చెలితో చెప్పుట వలన నాయిక కలహాంతరిత అయినది. నాయకునితో కలహించి అతనిని పంపివైచి పిమ్మట తన బాధను చెలితో చెప్పుచున్నది నిదురలేక రాత్రియెల్ల పానుపుపై నాయకుని కొరకై వేచియున్నది కాని అతనను రాకుమని వెడలగొట్టి ఇపుడు మన్మథ జ్వరముచే బాధపొందు చున్నది నాయిక అయిన కలహాంతరిత.

ప్రియుని కోరిక తాను తీర్చలేక పోయినందువల్ల నతడు వెడలి పోగా తాను బాధపడుచున్నది. కనుక కలహాంతరిత. సిగ్గుచేత తానతని కోరిక తీర్చకపోవుట-అతడు వెడలుట – తాను బాధపడుట వర్ణితాంశము కనుక ముగ్ధా కలహాంతరిత'గా గ్రహించవచ్చు.

(1) కోపముచే భర్తను ధూషించి, పోయి పరితాపపడునది వివరముగా అనుబంధములో గలదు.

అతడు వెడలుట—తాను బాధపడుట వర్ణితాంశము కనుక 'ముగ్ధా కలహాంతరిత'గా గ్రహించవచ్చు.

"ఇంతగాఁ జేసితి నన్ను నింతలోననె వోరి
సంతవలపుబేరాల జట్టికాఁడ రారా పల్లవి
గంపంత దురుముతోడి గబ్బిచూపుఁగన్నుల
గుంపెన గుబ్బలది మేకులు సేయఁగా
అంపలేక మాటలాడే వాపె తోడనే వోరి
జంపు వలపుబేరాల జట్టికాఁడ రారా
గుద్దలింపుఁ గులుకుల కొనవంపుచూపుల
అద్దపుఁ జెక్కులది నిన్నద్దలించఁగా
పెద్దరికాలాకెతోడ జెతయించేవా వోరి
చద్దివలపుబేరాల జట్టికాఁడ రారా
మెల్లనె మురిపెములమ్మోడి లేఁత మాటల
గొల్లెతచిత్త మంతయుఁ గొల్లగొంటివి
... (12–145)

ఇందు నాయిక నాయకునియొక్క దక్షిణ నాయకత్వమును చెప్పుచున్నది. భిన్ననాయికల శృంగార చేష్టలను నాయకునితో తెలుపుచున్నది. నాయిక సాంగత్యములో గల ప్రియుడు చక్కని అవయవ సౌష్టవముతో గల గొల్లెత వెన్నంటి పోగా వెంటనే ఆ నాయికకు ప్రియునిపై కోపభావము పూనినది. కాన వంపు చూపులు గల మరొక నాయిక రాగా ఆమెతో పెద్దరికముగా ప్రవర్తించినాడు. గొల్లెతల చిత్తమును కొల్లగొట్టినాడు. కాన నాయిక అతనితో కలహ సంభాషణ ప్రౌఢ రీతిలో సాగించుచున్నది. కావున ఇట నాయిక కలహాంతరిత అనవచ్చును.

ఇట నాయకుని దక్షిణ నాయకత్వమును నాయిక తెలుపుచు అతని తిరస్కరించుచు ఆయనతో కలహ సంభాషణ సాగించుచున్నది.

"అప్పుడే నే నీకు మోహపుటాలనైతినా
కప్పకు నీ చేఁత లంతకంటెఁబో నేను పల్లవి
ఇంచుకంత పనికైన నిల్లుచొరనీక నిన్ను
లంచముండుగను నే లకిమమ్మ నా
వంచనల నీకు నిట్టె వలలఁ జిక్కితిఁ గాక
కంచుఁ బదనునకంత కంటెఁబో నేను
"సొలపు మాటల నిట్టే చూపులనే జంకించి
చలము సాధించ నీ సత్యభామనా"
రేపు మాపు గోరఁ దమ్మి రేకులనే లేఖవ్రాసి
రూపు నీకుఁ జెప్పిపంప రుకిమిణినా" (12–43)

నాయిక అనుచున్నది. నేను నీకు మోహము కలిగించు దానినైతినా? అయినను నీ చేతల కంటె మించిన దానను నేనేమైన లక్ష్మీదేవినా? సత్యభామనా? రుక్మిణినా? అని వారి నాక్షేపించుచు ప్రగల్భముగా కలహించి కలహాంతరిత అయినది. అయన శృంగార చేష్టలను తిరస్కరించుటకు కలహాంతరిత లక్షణము.

"ఎన్నఁడునుఁ గోపగించవిందుముఖి నీవిట్లా
విన్నని వదనమెల్లా వింతలాయ నిపుడు పల్లవి
ఇంతలోని పనికిఁగా నెంత చేసినాఁడవు
కాంత నిన్నటినుండి కనుమూయదాయను
బంతికూటి సతులెల్లాఁ బలుమారు నేఁపగా
చింతతో బళ్ళెముమీఁద జెయి చాఁచదాయెను
"ఏమి సేయఁబోయి నీవుయేమి సేసినాఁడవు
సాముకు విచ్చేయదు జవరాలు నేఁడు" (12–41)
ఎవ్వరిని దూరవచ్చు నెవ్వరున్నారిఁకను
పువ్వు సజ్జమీఁద గాఁగె పొలఁతికి దేహము" (12-41-3)
నాయిక నాయకుని చేష్టలకు కోపించినది. అలుక పూనినది ఎప్పుడేగాని

కోపగించని యిందుముఖి నీవు ఇట్లున్నావని ఆమె వదనము వింతగా తయారయినది. నాయిక కనుమూయదు. ఆహారము భుజింపదు. క్రీడలకు విచ్చేయదు. పువ్వుల పాన్పుపై శరీరము మన్మథ తాపముచే కొలుచున్నదని చెలి, నాయిక దీనావస్థను తెలుపుచున్నది నాయకుని రకరకాల శృంగార చేష్టలకు నాయకుని వెళ్ళగొట్టి తరువాత నాయకుని కొరకై విరహము ననుభవించుచున్నది. కావున ఇట నాయిక కల హాంతరిత. "ఈ భావము దూతీ ముఖమున చిత్రించుట కవి చాతుర్యము."

"ఒయ్యారమున విభుని వొరపు గనుఁగొని రెప్ప
ముయ్యనేరక మహా మ్మురిపెమునను
కయ్యంపుఁ గూటమికిఁ గాలుదువ్వుచు నెంతె
కొయ్యతనమునఁ దెచ్చుకొన్నదీవలపు" (12-74)

నాయిక నాయకుని ఓర్పుచూసి ఒయ్యారముతో రెప్పలార్ప కుండ గొప్ప ప్రేమతో నాయకుని కయ్యముతో గూడిన పొందుకు కాలు దువ్వుచున్నది. నాయిక అందునూ కొయ్యతనము గలిగినది కావున నాయిక యిట కలహాంతరితగా కన్పించును.

ఇందు నాయిక నాయకుని చేతలను 'ప్రగల్భ' రూపముతో, కలహాంతరిత లక్షణములతో నాయకుని శృంగార చేష్టలను తెల్పుచున్నది.

"ఇట్టే నామదిఁ గోపమెచ్చరించేవు
వట్టి వలపే నాపై వారించ వలెనా పల్లవి
మోహపు సంకుటుంగరముల వెలిగోర నా
దేహముపై నునురేక దియ్యఁజూచేవు
సాహసివిరా వోరి వెచ్చపు నీ వలపులోని
దాహమెల్లా నాతోనే యింతటఁ జూపవలెనా
"వలదు వోరి వెచ్చపువలపు నీదెల్లాను
పలుమారునిట్లనాపైఁ బూయవలనా" (12–278)

వట్టివలపు నాపై చూపకుండ ఉండమనుచు నాయిక కోపము పూనినది. కోప లక్షణము 'కలహాంతరితది' శృంగార చేష్టచే అమె దేహముపై నతడు కొనగోర్లతో రేఖలు గీయబోగా ఆమె కోపముచే అనుచు 'రతి ప్రతికూలవతి' అయి ప్రియుని, నీలోని వేడి దాహపు కోర్కెలన్ని నాపై చూపవలెనా అనుచు నాయకునితో కలహించుచున్నది. కావున ఇట నాయిక కలహాంతరిత అయినది.

నాయిక యిట కోపీన — కలహాంతరిత

"కోవిదునిమీఁద నేల కోపగించేవతని కె
మ్మోని కప్పు మరునియమ్ములతాఁకులే
తావుల వింతలకుఁ గాఁతాళించేవతనిపై
భావజువింటి పూవు బారిఁ బడెనమ్మా

నొసలి కస్తూరంటా నొగిలేవాతనిపై
కసటుఁగాఁకల కందుగందము చూచి
యెసగ గందవొడంటా యెఱ్ఱఁబారే వాతనిపై
పసని మదనుదాడి బలుదుమ్ములమ్మా" (12–300)

ప్రియుఁడిట కోవిదుడు. అతనిపై నాయిక కోపించినది. అటు వంటి సమయమున చెలి నాయకతో అనుచున్నది. నాయకుని కెమ్మోవి, మన్మథు, పుష్ప బాణలతలు ఆయన చేష్టలకు తిట్టుచున్నాడు నొసట కస్తూరి గలదని అతనిని నొగిలేవు. అతని చేష్టలు చాల మనోహరము అని తెలుపుచున్నది చెలి. కావున నాయిక యిట కోపన కలహాంతరిత అయినది.

(I) విరహోత్కంఠిత :

ఇట నాయిక స్వీయ, నాయక గుణములను నాయిక (II) 'లీలచే' అనుకరించుచు విరహోత్కంఠితగా గన్పించుచున్నది.

"తగిలిన మునులే యాతనిc గందురంటా
మగువ యెవ్వరితోడ మాటాడదిపుడు
అతుల నిరాహారులతనికిc బ్రియులంటా
అతివ నిన్నటినుండి యారగించదు
తతి నడవుల నుండే తపస్తులే యతనికి
హితులంటా వనములో నెడయదీతరుణి
తలcకొన్న యతనిపై తలcపే పరమ్మంటా
చెలియ చెక్కిటనున్న చెయి దియ్యదు
వలనైన యతcడు దేవతలకొద్దయుcడంటా
కలికి రేయిcబగలు కనుమూయ్యదిపుడు
అడరి జలములోన నతcడుండునంటా
వడియుcజెమట దుడువదు మేనను
కడు మంచి యతcడు వేంకటగిరి విభుcడంటా
పడcతి యాతనినె గుబ్బలనొత్తీనిపుడు." (12-6)

ఇట (II) 'లీల' అలంకారములచే నాయకుని అనుకరించుచు విరహమును అనుభవించుచున్నది. నాయకునికి మునులు యిష్టమని మునుల గుణమైన మౌనమును పాటించుచున్నది. ఈ నిరాహారులు అతనికి ప్రియమని తాను ఆహారము మానినది వనమునగల తాపసులే ప్రియుని కిష్టమని తానును వనమున ఉండినది. అతని తలపే మోక్షమని చెలి తన చెక్కులపై చెయిదియ్యక నిరంతరము అతనిపై తల్ల పుంచుకొన్నది.

---

(I) ప్రియుడు రాక అలసింపగా వగచునట్టి నాయిక విరహోత్కంఠిత సాహిత్య దర్పణము.

II) అవయవముల చేతను, వేషముచేతను, అలంకారముల చేతను ప్రీతిప్రమోజితముల చేత ప్రియుని అలంకరించునది లీల అని తలంతురు. (సా. ద.)

దేవతలకు జడయుదుగాన నాయిక కనుమూయదు. జలమున అత డుండునని తన దేహముపై చెమట తుడుచుకొనదు. ఇది విరహ వర్ణన నాయిక విరహోత్కంఠిత.

"ఎక్కడ నున్నదో చిత్తమేమి దలఁచెనో యింతి
చెక్కులెల్లాఁ జెమరించీఁ జెప్పరమ్మా చెలులు
రాతిరెల్లా నిద్దురెరఁగదు పాదములొత్తి
చేతులెల్లాఁ బొక్కెనేమి సేతమమ్మా చెలులు
నవ్వులు చెక్కులకుఁ గన్నుపుగండిదొంగలాయ
నొవ్వులాయఁ జూపులు కన్నుల మీఁదికి
దవ్వులాయఁ బయ్యెద గందపు గుబ్బల మీఁదికి
యెవ్వరి నొల్లదు యిఁక నేఁటికమ్మా చెలులు
చిత్తమెల్లా దక్కఁగొనె సిగ్గులు ముంగిట వేసె
వత్తి వలె దేహమెల్లా వాడఁబారెను" (12–28)

నాయిక దేహము వత్తివలె వాడబారెను అనుటలో నాయిక ఎంతటి విరహము అనుభవించుచున్నదో తెలియుచున్నది. నాయిక రాత్రంతయు నిదురపోలేదు. చూపులచే అలసిపోయినది. చెక్కిళ్ళపై నవ్వు కరువైనది. మిక్కిలి చింతచే ప్రియుని సమాగమమునకై విరహము అనుభవించుచున్నది.

ఈ కీర్తనములో నాయిక విరహోత్కంఠిత అయినది. విరహ సౌందర్యము ఇక్కడ అనన్యముగా నున్నది. నాయిక యిట విరహకృశాంగి.

ఆఁపరాని వలపాయ నమ్మలాలా – యింతి
యేఁపులకు లోనైతిమిఁక నేమిసేతమే పల్లవి
ఆరగించుమనఁ గదరమ్మలాలా – అయ్యో
నీరు పుక్కలించదిదె నిన్నటనుండి
ఆరినది బోనమెలా నమ్మలాలా – అయ్యో
శ్రీ రమణుఁడింతట విచ్చేయఁడేమి సేతమే

అర్ధమరాతిరి వోయ నమ్మలాలా — అయ్యో
నిద్దుర గంటఁబెట్టదు నిన్నటనుండి
అద్దపుఁ జెక్కులు వాడె నమ్మలాలా — అయ్యో
ఇద్దరికోపము దీరదిఁక నేమిసేతమే

అలయికే ఘనమాయనమ్మలాలా — దీని
నిలుప వశముగాదు నిన్నటనుండి
అలమి వేంకటవిభుఁ డమ్మలాలా — దీని
నెలయించి కూడకున్న నిఁకనేమి సేతమే." (12–32)

చెలులు నాయిక యొక్క విరహము అలుక కోపములను గూర్చి చెప్పుచున్నారు. ఆమెలోని వలపు అపరానటువంటిది భోజనము చేయుమన్న నీరు పుక్కిలించదు. నోటినుండి వేడి భోజనము చల్లారినది. నాయకుడు రాలేదు. అర్ధరాత్రి అయినది. నాయిక కంట నిదుర పెట్టక నాయకుని కొరకు వేచి వున్నది. అద్దమువంటి చెక్కిళ్ళు వాడి పోయినవి. అలుక ఎక్కువైనది. నాయిక యందు నాయకుడు నాయికను కలియకున్న పరిస్థితి విషమించును. కావున నాయిక అర్ధరాత్రి నిద్దుర కంటబెట్టదు అనుటలో నాయిక విరహముచే విరహోత్కంఠిత అయినది.

"ఏమనఁగలదిఁక గాలము యింతయు విపరీతములై
భామిని దేహము పరితాపంబున వేఁగెడిని — పల్లవి

కప్పురమియ్యని వీడెము గైకొనకొల్లని కాంతకు
కప్పురమంటిన చోట్లే కొదుఁగడుఁ దొక్కెడిని
పుప్పొడివెన్నెల ఫాళ్ళు పాలతికి వెన్నెల బాయిలు
నిప్పులఁ దోగినయట్లే నిలువునఁ గాఁగెడిని

పానుపు పువ్వులఁబరవక పవళింపని సతి పూవుల
పానుపు కన్నులఁ జూచినఁ బరవశమందెడిని
తేనగవొదవని మాటలు లేని లతాంగికి నగవులు
కానుకవట్టిన నొల్లక కన్నుల విసిగెడిని

ఇందు వదనకే, దేవుఁడు యింపులఁగడు మన్నించిన
కందువ పొలయలుకఁ దమకము వడి రేఁపెడిని" (12-88)

భామిని దేహము పరితాపముచే కాగుచున్నది. తాంబూలములో కర్పూరము పద్దనుచున్నది. కాని ఆమె దేహముపై కర్పూర మంటినచోట్ల పొక్కుచున్నది. వెన్నెల బాయిట నిప్పులు దోగినట్లు అపాదమస్తకము కాగుచున్నది. విరహముచే పూవుల పాన్పును చూచి ఎనలేని ఆనందము పొందుచున్నది. నగవులకు ఇష్టపడక కన్నులచే విరహమును తెలుపుచున్నది. ఆమెలో అలుకలు కోరికలు ఎక్కువగా గలుగుచున్నవి. ఇందు నాయిక అలుక–విరహము సహజసుందరముగా చిత్రించినాడు అన్నమయ్య. విరహోత్కంఠిత లక్షణములు యిందు చిప్పిల్లుచున్నవి.

"ఎట్టు ధరింపఁగనగు భువినిట్టి వియోగావస్థల
నట్టును నిట్టును విధి దమునారడిఁ బెట్టగను
కాంతుని చూపులఁ జిక్కినకాంత వియోగాగ్నికిఁ దగ
శాంతికిఁ జెంగలువలుపైఁ జల్లిరి నెచ్చెలులు
కాంతుఁడు చూచిన తొల్లిటి కనుచూపులె బహుళములై
కాంత శరీరంబంతయుఁ గప్పిన తెఱఁగాయ
రమణునిమాటలఁ ధగిల్తిన రమణికి నంగజతాపం
బమరఁగ మకరందముపై నలికిరి నెచ్చెలుఁలు
రమణుని తియ్యని మాటలరచనలె కడునగ్గలమై
కమలదళాక్షికిఁ బైపైఁ గట్టిన తెఱఁగాయ" (12-144)

నాయిక వియోగవస్థను అనుభవించుచున్నది. వియోగాగ్నిలో కాలుచున్నది. విరహముచే మిక్కిలి మన్మథ బాధ పొందుచున్నది. పూర్వారాగ విప్రలంభము గలదు. నాయకుని చూపులలో చిక్కి వలపుచే వియోగ్నికి అనుభవించుచుండగా విరహము తగ్గుటకు చెలులు చెంగలువలను చల్లినారు ఆమెపై. నాయకుని చూపులే విరహముగా మారి, నాయిక శరీర మంతయు వ్యాపించినది. నాయకుని మాటలలో చిక్కిన

నాయిక మన్మథ తాపము పొందగా చెలులు మకరందము పూసి అలికిరి. ఈ విధముగా నాయకుని చేతలవలెనే నాయిక విరహోత్కంఠిత అయి విరహము ననుభవించుచున్నది.

"మగువ పూర్పులనైన మసుగా చలిగాలి
నిగుడుగా జగమెల్ల నిండె దనరూపు
అతివవదనము వాడ నలరి చందురుడైన
బ్రతుకుగా వొకకొంత బయలు మెరసి
సతి యెలుగు రాయ విరసపు బికావళియైన
తలె జెలగుగా నేడు తమకెదురు లేక
ఒఱగి యలసతతోడ నువిద కనుమోడ్పుగా
నేఱె గలువలలరుగా నేటిమాపైన
తరుణి దేహము నాటి దర్పకుని శరమైన
పరిమళము నిండుగా బహువిధముగ న"                (12-12)

ఇందు చక్కని ఊహ భావ సౌందర్యము గలదు. నాయిక విరహముచే చంద్రుడు వెన్నెలలో వాడిపోయినాడు. నాయిక విరహముచే అలసటతో చెలులపై నొరిగినది. నాయిక దేహము మన్మథుని బాణమైనది.

అట్టివే ఈ కీర్తనలు కూడా.        12—20

(1) విప్రలబ్ధ:-

"తరుణిపై మరునికి దయలేదు నీవు
మరునినే పోలితి మరియేట్లబదుకు                పల్లవి
ఎదురుచూచి చూచి యింతక యేమౌనో
హృదయము ఝల్లనీ నిటుదలచి
పాదల తీగెలయింటి బొరలి యేమౌనో
మదిరాక్షికొకటైన మరియేట్లబదుకు

---

(1) సంకేతము ప్రకారము ప్రియుడు రానిచో మనో వైకల్యము పొందునది అని సాహిత్య దర్పణము చెప్పుచున్నది.

చెలుల దూరిదూరి సిగ్గునసేమౌనో
తలఁచి తలఁచి గుండె తల్లడించీని
కల నిన్నుఁగని లేచి గక్కన నేమౌనో
మలసి వెన్నెలమంట మరియేఁటి బ్రదుకు

ఇంతిఁ గలయకున్న నిఁక నెంత యౌనో
పంతపు వేంకటరాయ భయమయ్యీని
ఇంత నీ కరుణ నిఁక నెంత యౌనో
మంతనమింత లేకున్న మరియేఁటి బ్రదుకు" (12–60)

నాయకునితో చెలి నాయికావస్థను గూర్చి తెలుపుచున్నది. సంకేత స్థలమగు పొదలమాటున, ఎదురుచూచి చూచుచున్నది. నాయకునే మన్మథునిగా భావించుచున్నది. ఎదురు చూచి చూచి హృదయము ఝుల్లనె, సిటుల దలంచుచున్నది. విరహావస్థతో పొదల తీగల యింట పొరలు చున్నది. చెలులను తిట్టుచు, సిగ్గుతో నాయకుని తలంచు చున్నది. హృదయము తల్లడిల్లు చున్నది. వెన్నెలలో మంటలు రేగు చున్నవి. నాయిక కలలో నిను గని శీఘ్రముగా లేచినది. ఇంతటి విరహమును ననుభవించుచున్నది నాయిక. 'వనాలలో–పొదాల దగ్గర' నాయకునికై ఎదురుచూచు చున్నది నాయిక కావున నాయిక ఇట విప్రలబ్ధ.

ఓడయఁడవు నినుఁబాసి యుండవశమా తరుణి
చిడుముడియలుక చేతి చిలుకఁ బగచేసె

గారవపు జలరాశికన్య నీతోనలిగి
ఆరామములలోన నలయఁగాను
వైరంపుబాణమై వనజమిరుమై గాఁడె
ఈ రీతి నీ యలుక యిల్లు పగఁజేసె

ఎలజవ్వనిటు నీకు నెదురుచూచుచు వెడలి
చెలఁగి వెన్నెలకు విచ్చేయఁగాను
నలువొందఁ జంద్రకిరణములు మయివడిఁబొక్క
బులుపుఁ గోపము తోడఁబుట్టుఁ బగచేసె" (12–161)

చెలి నాయకునితో చెప్పుచున్నది. నాయిక విరహావస్థను గూర్చి నీవు రాకున్న నిను వీడి ఉండు నా నాయిక, అయినను అలిగినది జల రాశికన్య నీతో రత్యానందమై ఆరామములలో అలసి ఉన్నది అనుట వలన ఇందు నాయకుని దక్షిణ నాయకత్వము తెలియుచున్నది. మరొక నాయిక "విప్రలబ్ధ" యై, నిండు జవ్వనము గలిగినదై నాయకుని కొరకు ఎదురుచూచి వెన్నెలలోనికి వచ్చినది అంత ఆమె శరీరముపై చంద్ర కిరణములు సోకి పాకినది దేహము. ఆమెలో పులకరింపు, కోపములు గలసి ఉన్నవి. ఇందు నాయిక 'ఎదురుచూచుట' నాయకాగమనమునకై ఆమె వెన్నెలలోనికి విచ్చేయుట ఆమె సుకుమార దేహము చంద్రకిరణ ములచే కందుట ఆమె విరహమునకు 'వ్యంజక సామగ్రి'.

ఈ కీర్తనములో నాయిక విప్రలబ్ధ అయి సంకేత స్థలమగు అడవిలో నాయకాగమనమునకై వేచిఉన్నది.

"ఉండఁబాసీ నడివిలో నొకతె నేను
ఎండలు నీడలు గాసీ నేమి సేతురా — పల్లవి

చిన్నినానడుము చూచి సింహముదగ్గరెనంటా
ఉన్నతప్పఁ గుచములకొరసెఁ గరి
మున్నిటి పొందులు వైరము‌ను జేసె మృగపతి
యిన్నిటికి నగ్గమైతి నేమి సేతురా

నిండు నా నడపుచూచి నెమలి దగ్గరి వచ్చె
బండు సేసి నారుసూచి పాయదు పాము
రెండుఁ జూచి పగయుఁ గూరిమి దోఁచె నింతలోనే
యుండె వట్టె నిన్నిటికి నేమి సేతురా (12–173)
కోరి నాపలుకు విని కోవిలదగ్గర వచ్చె
చేరీ నామోవికిదె చిలుక నేఁడు (12–173)

నాయిక సంకేత స్థలమగు అడవిలో నాయకుని కొరకే వేచి ఉన్నది

అప్పుడు అడవిలోని జంతువుల తీరు సహజ సుందరముగా వర్ణించినాడు అన్నమయ్య. ఎండలు నీడలు గాచినవి. ఆ అడవిలో నాయిక నడుము చూచి సింహము దగ్గరయినది. కుచములు చూచి ప్రక్కకు గజము. వైరాభావముగల మృగపతి, ఏనుగు, నాయిక విరహము చూచి కలిసి పోయినవి. "ఇన్నిటికి అగ్గమైతిని" అని నాయిక అనుచున్నది. నాయిక నడక చూచి నెమలి దగ్గరకు వచ్చినది. పాము నెమలినిచూచి దగ్గరకు రాలేక పోయినది కాని ఆ రెండు నన్నుచూచి వైరమును మానుకొని ప్రేమతో నున్నవి. నా పలుకులు విని "కోవిలలు" దగ్గరికి వచ్చినవి. "మోవి దగ్గరకు చిలుక" చేరినవి. నాయిక దీనావస్థను చూచి వైరములు గల జంతువులు సైతం మామెతో స్నేహించుచున్నవి. పక్షులు కలసినవి. కాని నాయకుడు రాలేదు. అందుచే నాయిక ఇట "విప్రలబ్ధ".

ప్రియప్రాప్తికై నాయిక కుందుచున్నది ఈ కీర్తనమునందు.

"పొద్దికనెన్నఁడు వొడచునొ పోయిన చెలి రాదాయను
నిదుర గంటికిఁ దోఁపదు నిమిషంబొకయేఁడు పల్లవి
కన్నుల నవ్వొడి నవ్వులు గబ్బితనంబుల మాటలు
నున్నని యొయ్యారంబులు నొచ్చినచూపులును
విన్నఁదనంబుల మఱపులు వేడుకమీరిన యలపులు
సన్నపుఁజెమటలుఁ దలఁచిన ఝల్లనె నామనసు
(12-138)

నాయకుని కడకు చెలిని పంపినది. నాయిక ప్రియ ప్రాప్తికై విసిగి వేసారుచున్నది నాయిక. కాని నాయకుడు రాలేదు. కావున నాయక ప్రాప్తికై నాయిక మన్మథ తాపముచే కుందుచున్నది కావున విప్రలబ్ధ. సంకేత స్థలము—విప్రలబ్ధకు వర్తించునని అలంకారికులు చెప్పినారు. శృంగార మంజరీకారుడు ఈ విషయము త్రోసివేసి నాయిక ఉన్న స్థలమున ప్రియునికొరకు వేచి "రత్యభిలాష" గలదై ఉన్నచో చాలును అని చెప్పినాడు అందుచే శృంగార మంజరి నిర్వచనమిది.

"వంచనా ప్రయుక్త విరహ వేదనావతి విప్రలబ్ధ" అని కలదు.

అనగా స్వీయ–విప్రలబ్ధ నాయికల స్వరూప భేదము మాత్రమే అని తెలియుచున్నది. ఎందుకనగా అన్నమయ్య శృంగార సంకీర్తనలలో నాయిక ఎచ్చట చూచిన స్వీయమే ఆమె దివ్య జగజ్జనని దివ్యశృంగార వర్ణనమున సంకేత స్థల ప్రసక్తి ఉండదు. అందుచే డా. రాఘవన్‌గారు యిట్లు తెలిపిరి.

**(I) The author of 'Sringara Manjari' criticises Bhanudatta's definition is not applicable to a 'Sviya' or (Samanya' who do not go to a try sting place, but are expecting union or meeting at their own residence and are disappointed by the lover's failure to present himself. That Sringara Manjari really enlarges the scope of the 'Vipralabdha' and offers its definition that she is one in one in the 'Pang' of separation consequent on disappointment caused by the Lover'**

కావున నాయిక ఇట "విప్రలబ్ధ".

స్వాధీన పతిక :—

"అన్నమాచార్య" 'శృంగార సంకీర్తనములలో' నాయిక "అలమేలి మంగ". ఈమె 'స్వీయ–స్వాధీనగా' నుండుట సహజముగా కన్పించును. ఈమె "దివ్య". ఈమె శృంగారము దివ్యశృంగారము. ఈ క్రింది కీర్తనలలో 'నాయిక స్వీయ–దివ్య–స్వాధీన'.

"అలమేలుమంగ నీవభినవరూపము
జలజాక్షు కన్నులకు చవులిచ్చేవమ్మా — పల్లవి

**(I) See Introduction of Sringara Manjari of Saint Akbar Shah.**

డా. వి. రాఘవన్ – పుట 79 – ప్రచురణ 1956

"గరుడాచలధీశు ఘనవక్షమున నుండి
పరమానంద సంభరితవై
నెరతనములు చూపి నిరంతరము నాథుని
హరుషించఁగఁ జేసితి గదమ్మా

శశికిరణములకు చలువలచూపులు
విశదముగా మీఁద వెదచల్లుచు
రసికత పెంపునఁ గరఁగించి యెప్పుడు నీ
వశము చేసుకొంటి వల్లభునోయమ్మా

రట్టడి శ్రీ వేంకటరాయనికి నీవు
పట్టపురాణివై పరఁగుచు
వట్టిమాఁకు లిగిరించు వలపుమాటల విభు
జట్టిగొని పురమున సతమైతివమ్మా" (12-160)

'వశము చేసుకొంటి-వల్లభునోయమ్మా' అనుట వలన నాయిక యిట 'స్వాధీన పతిక' అయినది. అందును నాయిక అలిమేలిమంగ. కావున దివ్య భర్తృరాల్లర్యాతిశయము పొందియున్నదేని. నాయిక అభినవ రూపము గలది. ఇతర సతులకు ఆదర్శమై ఉన్నది. నెరతనములు చూపి ఎల్లవేళల తన వశము చేసికొన్నది రసికత్వముతో వల్లభుని హృదయము గరగించి తన వశము చేసుకొన్నది 'శ్రీ వేంకటేశ్వరుని' పట్టపురాణి అయి, అతని వక్షస్థలమున 'సతి' అయి నిలిచినది. కావున నాయిక ఇట స్వాధీన పతిక. (1)

మరొకచోట నాయిక కలగనుచున్నది. కలలో కాంతునితో అలిగినది. కల నుంచి తేరుకొనగానే నాయకుని-కౌగిలించినది.

---

(1) కాంతుడు తనకు వశుడై తన చెంత యుండ సంతసించునది— సాహిత్యదర్పణము.

"కలలోనె యిరువురము నలిగి వేగ
కలయనుచుఁ దెలిసి నినుఁ గౌఁగిలించితిరా పల్లవి

అలుగుదురే బత్తులనఁగా వినఁగ
నలవాటు లేక నే నలుగుచుండుదురా
అలిగితట వురక నీవంత నాతోను మరి
నలుగులౌనట పూవులంతలోపలనే

చందురుడె సూర్యుడై జరగ మిగుల
కెందమ్ములవుర నాకెంగేలుదోయి
గందమే తోఁచెనట కస్తూరియనఁగ నా
చందమపుడొకలాగు చందమవునటరా" (12–21)

నాయిక 'రత్యానందము' పొందినది కలలో నిద్రావస్థలో తన పతిని కౌగిలించినది. కావున నాయిక ఇట 'స్వాధీన పతిక' అందునూ ఇతర నాయికల ప్రశంసలేదు. ఇట నాయిక స్వాధీన ప్రగల్భ అయినది.

ఇందు నాయిక సౌభాగ్యము కలదైన స్వాధీన పతిక.

"చాలదా యీ చనవులు
మేలపు సేఁతల నిన్ను మెచ్చించ గలిగె పల్లవి

ఎంతటిదిరా నిన్ను నిందాఁక రానీక
పంతమాడి గలపించి బాసగొన్నది
ఇంతి నోఁచినట్టి నోము యెటువంటిదో నీ
చెంతఁజేరి నీ మంచి చెక్కు నొక్కఁగలిగె

ఎవ్వతెరా నిన్ను నెలయించి తన నిండు
జవ్వనము విలువిచ్చి జట్టిగొన్నది
అవ్వల దాని భాగ్యమది యెట్టిదో నీవు
పవ్వళించు పరుపుపై పవ్వళించఁ గలిగె

ఎట్టిదిరా సతి నిన్ను యింటిలోన వెళ్ళనీక
పట్టుకొని కౌఁగిటిలోఁ బాయనీనిది" (12–67)

నాయిక చేసుకొన్న సౌభాగ్యము ఇందు వర్ణితము. తన మేలము సేతల నాయకుని మెప్పు పొందినది. చాలాకాలము వరకు రానీయక అతనితో పంతమాడి, అతనిని ప్రేమించి అతనితోనే బాసగొన్నది. ఆమె నోచిన నోము ఫలము వలన అతని చెంత చేరి అతని చెక్కు నొక్కినది. ఆమె నిండు జవ్వనము అతనికిచ్చినది. ఆమె భాగ్యము ఎట్టిదో కాని నాయకుని పాన్పుపై శయనించుచున్నది. ఇట నాయికకు నాయకునికి అన్యోన్యానురాగము గలదు. కావున అతనిని ఇంటిలోనికి వెళ్ళనీయక కౌగిటిలో బంధించినది. అనగా "స్వాధీనపతిక" నాయకుడు అనుకూలుడు గన్పించుచున్నాడు.

ఇందు నాయిక – అలుక – కోపము వహించినది. నాయికా నాయకుల చేష్టలుకూడా వ్యక్తమగుచున్నవి.

"అప్పటిని చెక్కు నొక్కేవందుకా యిది
యెప్పుడో కూడితిరి మీరిందుకా యిది పల్లవి

కుందనపు బొమ్మవలెఁ గోపగించుకొని రాఁగా
నందలానఁ బెట్టుకొంటివందుకా యిది
జందెపు ముత్తెపుఁబేరు సందులదండల నిట్టే
యిందమంటానింతికిచ్చితిందుకా యిది

దీకొని కోమలి నిన్నుఁ దిట్టుచు దగ్గరి రాఁగా
ఆకు మడిచియ్యఁ జూచేవందుకా యిది
మీకు మీకే మందటాడి మీరు మీరేమీలోన
యేకమై కూడితిరి మీరిందుకా యిది

ముద్దుల మోముల మీ మీ మోవులపై చేఁత లెల్ల
నద్దములోపలఁ జూచేరందుకా యిది

తిద్దుకొంటిరి రతులు తిరువేంకటేశ మీ
యిద్దరికి నింపులాయ నిందుకా ఋది." (12-106)

నాయికా నాయకుల చేష్టలు ఇందు చెలిచే వ్యక్తము. నాయకుడు నాయిక చెక్కునొక్కుట. మరి యిద్దరు కూడి పోవుట, ఆమె బంగారు బొమ్మలాగా కోపగించుకొని రాగా ఆమెను అందలాన నాయకుడు పెట్టు కొనుట, ముత్యాల దండ, పేరు దండలు నాయికకు నాయకుడు యిచ్చుట వాళ్ళే ఒకరినొకరు లోలోన ఏకమై కూడుట వారివారి మోము లపై, వారివారి చేతలను అద్దములో చూచుకొనుట చివరగా ఇద్దరు రతులలో సొంపుగా కలసి ఉండుట గలదు. నాయకుడు కాంతాధీనుడు నాయికా నాయకులు ఏకమై కూడుట వలన నాయిక స్వాధీన నాయకుడు అనుకూలుడు అయిరి. ఇట నాయకుని బాసి వుండదు. కావున నాయిక స్వాధీన.

"ఈ యింతికి విభుఁడిచ్చినా చన
వేయెడాఁ బోవదిదిగదే
రాయంచ నడపుల రాజసమ్మున
పాయంపు రమణునిఁ బాయదు" (12-49-1)

ఇందు పాయంపురమణుని నాయకుని విడనాడదు నాయిక అనుటవలన నాయిక స్వాధీన పతిక అయినది.

అట్లే ఈ కీర్తనలు స్వాధీన పతిక లక్షణములు గలవే **12-107-188,** మొదలగునవి.

(1) వాసక సజ్జిక :—

ఈ ఉదాహరణమున నాయిక తన్ను అలంకరించుకొని ప్రియ ప్రాప్తికై ఉన్నది.

"తేఁత మాయలు నీకు నింతేసి
పూఁతసిగ్గులే బూమిలో వారికి
యీఁతపలపు చిత్తములోన నెవ్వరికైనఁ దెలుసునే పల్లవి

---

(1) శయన మందిరమున అలంకరించుకొని ప్రియుని రాకకై ఎదురు చూచునట్టిది. సా. ద.

కొప్పునఁ జిన్ని కొనలు సాగ కురులు దురుమ నేఁటికే
కుప్పలు గాఁగఁ జెక్కులదాఁక కుంకుమ పూయనేఁటికే
ముప్పిరి గొఁనగ రెప్పల తుదల ముద్దులు గునియనేఁటికే
విప్పక సెలవిఁబార నవ్వుచు వింతలు సేఁయనేటికే (12-85)

నాయిక హృదయములో అధికమైన ప్రేమ ఉన్నది. కొప్పులు పూవులు దురుము కొన్నది. చెక్కులదాకా కుంకుమ పూసుకొన్నది. కనురెప్పలదాక ముద్దుగునియుచున్నది. తనివితీర నవ్వుచున్నది. ఇట్లు నాయిక చేష్టలతో తనను అలంకరించుకొన్నది ప్రియప్రాప్తికై. కావున ఇట నాయిక "వాసక సజ్జిక" అయినది.

ఇందు నాయిక సింగారములతో ఉన్నది ప్రియునికొరకై.

మగువ ముత్తియపుఁ గమ్మల వెన్నెలలుఁ జిన్ని
నగవు వెన్నెలలు నున్నుఁటఁ బొలయఁగాను
ముదిత మై సింగారములుఁ జక్కఁదనములును
పదివేలు విధములై పరఁగఁగాను
కదిసి వేంకటవిభుని కమ్మఁగౌఁగిటి రతులఁ
జెదరు నలకల సిరులు చెదర వేమియును" (12—298)

వెన్నెలలో నాయిక ముత్యాల గమ్మలు ఉన్నతితో ప్రకాశించుచున్నవి. ఆమె కుచభారము, మొలనూళ్ళ భారముచే నడుము సన్నగా ఉన్నది. ఇక తన శరీరమును అనేక సింగారములతో, చక్కదనముతో పదివేల విధములుగా మెరయుచున్నది.

"ముదతిమై సింగారములుఁ జక్కఁదనములుఁ" అనుటలో నాయిక అలంకరణ విషయము వ్యక్తము. వెన్నెలలో ప్రకాశించుచున్నది గావున నాయిక వాసకసజ్జిక.

"ఎప్పుడు వచ్చునో యంటా నెదురు చూచీఁ బతికి
దప్పిదేరు మోముతోడ దాఁచలేదు ప్రియము — పల్లవి
వేఁటవోయిన మగఁడు వీధి రాఁగాఁ గిన్నెర
మీఁటుచుండా నిక్కిచూచి మేడపై నుండి

గాఁటపు గుబ్బలకొంగు గప్పదు జారిన నింత
అఁటది వలచెనేని అఁపరాదు ప్రియము"
తేఁకువ మెరసిరాఁగా తిరువేంకటేశుఁజూచి
వేఁకపుఁదురుముతోడ విఱ్ఱవీఁగిని" (12-336)

ఇందు నాయిక గృహమున నున్నది. నాయకుడు ఎప్పుడు వచ్చునో యని ఎదురుచూచుచున్నది. ఎక్కడనోపోయిన మగడు వీధినుండి రాగా నాయిక వీణ మీటుచు మేడపైనుండి చూచినది. పైట సర్దుకొనదు అపరాని ప్రియముతో నాయిక ఎదురుచూచుచున్నది. అంత నాయకుడు విచ్చేసినాడు. కావున నాయిక 'వాసకసజ్జిక'.

ఈ కీర్తనమున నాయిక పడకింట వేచి ఉన్నది.
"ఎప్పుడు గాని రాఁడో యెంతదడవాయ కాలి
చప్పుడాలకించి మతి జల్లురనెనమ్మా పల్లవి
ఇద్దరిమధరిపాటు యేకాంతాననాడు కొన్న
సుద్దులు దలఁచి మేను చురుకనెనమ్మా
పెద్దగాఁ గస్తూరిబొట్టు పెట్టిన నాతఁడు గోర
తిద్దుట దలఁచి మేను దిగులనెనమ్మా
పాయక యాతఁడూ నేనుఁ బవ్వళించే యింటివంకఁ
బోయిపోయి కడుఁ జిన్నఁబోతి నేయమ్మా
తోయపు గుబ్బల చన్నుదోయి మీఁద వాఁడొత్తిన
పాయపుఁ జంద్రుల జూచి భ్రమసితినమ్మా" (12–46)

ఇచట నాయిక ప్రియాగమనమునకై శయన మందిరమున వేచి యుండుటచే 'వాసకసజ్జిక' అయినది. ఇందు విరహము ఉద్దీపనమును విభావన సామగ్రి ఎక్కువగా వర్ణించబడినది. అను భావమువలన చింతా స్మృతులు అనుసంచారులు వ్యంజితము లగుచున్నవి.

ఇట నాయిక ప్రౌఢ అయి రత్యభిలాష గలదై గృహమున నాయకుని కొరకు వేచి ఉండగా నాయకుడు విచ్చేసినాడు.

"ఎంతపొద్దు వోయియైనా యిటునీవు
వింతలేక మా యింటికి విచ్చేయఁగాను
చింతతో నీ కెదురు చూచితిఁ గాని
యెంతైనాఁ బాయలేను యెట్టయినాఁ జేయరా" (12-76-2)

చాలా పొద్దుపోయినంతవరకు నాయిక వేచి వుండగా నాయకుడు వచ్చి నాడు. చింతతో అయన కోసము ఎదురు చూచినది. — శయన మందిర మున కావున నాయిక ఇట 'వాసక సజ్జిక' అయినది. కాని ఈ కీర్తనలో గృహాలంకరణ లేదు. కారణము 'ఈ శృంగారము దివ్యము కనుక, తాత్త్వికము కనుక. శరీరమే గృహము. తదలంకరణచేతనే వాసక సజ్జికా లక్షణములు చెప్పుకోవలెను.

## (I) అభిసారిక :

ఉచిత పద్ధతిలో వేషముతోను, భూషణములతోను ప్రియుని దగ్గరకు పోవునడి. ఈ క్రింది కీర్తనలో నాయిక అభిసారిక లక్షణము కలిగి ఉన్నది.

"కామించి నీవరుగఁ గలయు నాయకుఁడు నేఁ
డేమి భాగ్యము సేసెనే తరుణి — పల్లవి
కాఁగిన గుబ్బలమీఁద కమ్మఁజెమటలఁ దొప్పఁ
దోగిన పయ్యెదకొంగు దూలఁగను
వేఁగైన కొప్పున క్రొవ్విరులు దురిమి విడ్డి
వీఁగుచు నీవెటు వొయ్యేవే తరుణిం
ఒప్పైన శిరసుమీఁదఁ గుప్పళించిన జవ్వాది
చిప్పిలి చెక్కుల వెంటఁ జిందఁగను
అప్పళించిన కస్తూరిలప్పలు రాలఁగ నీ
విప్పుడెక్కడికి నేఁగేవే వోతరుణి" (12—142)

---

(I) కామపీడితమై కాంతుని కడకుబోవునది అభిసారిక —
సాహిత్య దర్పణము

'కామపీడితమై' కాంతుని కడకు పోవునది లేక కాంతుని తన దగ్గరకు రప్పించుకొనునది 'అభిసారిక'. ఇట కాంతుని కడకే నాయిక "అభిసారికయై" పోవుచున్నది. గుబ్బలమీఁద చెమటలు పైట జారిన సర్దుకొనక, కొప్పున పూవులు దురిమి, విఱ్ఱవీగుచు నాయకుని కడకు 'రత్యభిలాష' గలదై పోవుచున్నది. మరియు శిరస్సుమీద జవ్వాది పరిమళ విశేషము ఉండగా, ఆ విశేషము చెక్కులమీద జారినది మన్మథ తాపముచే నాయకుని కడకు పోవుచున్నది. ఇందు సహజమగు వేష భూషణ అలంకారములతో పోవుచున్నది. కావున నాయిక 'అభిసారిక' అయినవి.

ఇట నాయిక 'అభిసారికై' ప్రియునికడకు పోవుచున్నది.

"భావమెఱఁగని పడుచా వోసి
పోవే పోవే పోవే పడుచా పల్లవి
మొఱఁగు మఱఁగు వింత కఱఁగుదేనెల
పరచుమాటల పడుచా
చురుకు మెఱుపు వాలుఁజూపుల కన్నుల
కెరలఁ బొడిచి గిలిగించేవే పడుచా
కెలపు మలపుఁ బఁయిడి గిలుకుల మట్టెల
బలుపుమోఁతల పడుచా
అలపు సొలపు ముద్దులొలుకు నవ్వుల
జలుకువలపు మీఁద జల్లేవే పడుచా
వెదకి వెదకి తిరువేంకటేశ్వరుఁ
బదరి కూడిన పడుచా
కదలు గుబ్బల కలికిఁజేఁతల
పుదుటు నడవులనె వొరగేవే పడుచా" (12–269)

ఇందు తేనె వంటి పలుకులు గల నాయిక చూపులలో చురుకుదనము గలిగి, బంగారు మట్టెలు కాలియందు ధరించి, అవి శబ్దము చేయుచుండగా నాయిక ముద్దు వొలుకు —

నవ్వులతోను నిండైన వలపుతో నాయకుని వెదకి — వెదకి — ఆయన కౌగిలిలో కలసి పోయినది. కావున నాయిక నాయకుని వెదకుచు పోయి నది గనుక నాయిక ఇట అభిసారిక అయినది.

ఇట నాయిక అభిసారిక.

"ఒడయఁడవు నినుఁబాసి యుండవశమా తరుణి
చిడుముడియలుక చేతిచిలుకఁ బగచేసె　　　పల్లవి
ఎలజవ్వనిటు నీకు నెదురుచూచుచు వెడలి
చెలఁగి వెన్నెలకు విచ్చేయఁగాను
నలువొందఁ జంద్రకిరణములు మయివడిఁ బొక్క
బులుపుఁ గోపము తోడఁబుట్టుఁ బగచేసె　　　(12–161)

ఇందు నాయిక సంపూర్ణ యౌవనము గలిగి నాయకుని కొరకు నెదురు చూచి మన్మథ తాపముచే జ్యోత్స్న్యాభిసారిక అయి వెన్నెల లోనికి విచ్చేసినది. అంత చల్లదనముగల వెన్నెలలో మన్మథ జ్వర ముచే ఆమె శరీరము పొక్కినది. కామార్తమై నాయిక నాయకుని కడకు వచ్చినది. (1) ఇట వెన్నెలలోనికి వచ్చు లక్షణము 'జోత్స్న్యాభిసారికకే' గలదు.

"కొండలోఁ గోవిల గుయ్యి గుండె ఫగిలె నీ
యండకు రాఁగాఁ బ్రాణమంతలో బ్రదికెరా　　　పల్లవి
వలచి నిన్ను వెదకి షడి నే రాఁగాను
పులివలె మగఁడుండెఁ బోనియ్యక
ఏమరించి యింటివారినెడసి నే రాఁగాను
గామైన బిడ్డయేడ్చెఁ గదలనీక
వుండలేక యిప్పుడు నీ వొద్దికి నే రాఁగాను
కొండవలె మరఁదుండెఁ గోపగించుక"　　　(12–324)

---

(1) కృష్ణాభిసారిక జోత్స్న్యాభిసారిక యని అభిసారిక రెండు రకాలు వర్షాభిసారికను మృచ్ఛకటికకారుడు ప్రవేశపెట్టినాడు.

నాయిక రత్యభిలాష గలదై ఉన్నది. కొండలో 'కోవిల' కూయుగా నాయిక హృదయము కలత చెందగా వెంటనే నాయకుని కడకు వచ్చినది అంత భయము వీడినది. నాయిక నాయకుని వలచి అతనిని వెదకుచు శీఘ్రముగా వెళ్ళుచున్నది. అంత ఆటంకముగా 'మగడు' అడ్డగించినాడు. అనగా నాయిక ఇట 'పరకీయ' అయినది. కాని సంపూర్ణ యౌవనము గలదై రత్యభిలాషచే నాయకుని వెదకుచు వెళ్ళినదిగాన ఇట నాయిక "అభిసారిక" లక్షణము గలిగినదని చెప్పవచ్చు.

ఇందు నాయిక మన్మథ తాపముచే నిండు వెన్నెలలోనికి వచ్చినది.

"కామిని నీ సౌభాగ్యము గలిగిన ఫలమిది గలిగెను
ఆమని వెన్నెలకేటికి నలయుచు వచ్చేదవే పల్లవి
(12–164)

ఈ జ్యోత్స్నాభిసరణము శ్రీ కృష్ణాభిసరణము. కనుక చీకటిలో పోవుటలేదు. ఇట నాయికా నాయకులు భక్తుడు భగవంతుడు కనుక అంతయు జ్యోత్స్నాభిసరణమే. అంతయు వెన్నెలలోకము. వారి కల యిక సర్వమును 'లీలా' విహారమే. కావుననే యిందు కృష్ణాభిసారిక లేదు.

—o—

మోహినీమూర్తి:

అనుబంధము:

"స్వీయ – అన్య – సామాన్య, అని నాయికలు మూఁడు తెఱఁగులది" ( సా.ద. 97 పుట 41 )

కావున స్వీయ లక్షణములివి.

"ఈ మతమున స్వీయా న్యా
సామాన్య లనంగఁ గలరు సతు; లందుఁ ద్రపా
సామగ్రీ, శ్రీ లార్జవ
కోమలకమనీయ, స్వీయ గుణములఁ జెలఁగున్"

(కా.అ. 17 పుట 59)

అనగా లజ్జా సామగ్రియు, అర్జవము, పాతివ్రత్యము, కోమలత్వము, సౌందర్యము గలిగి, అగ్నిసాక్షిగా పెండ్లిచేసుకొన్న గృహిణి.

పరకీయ :— కన్య—అన్యోఢ లేక పరకీయ అని రెండు విధములు 'కన్య' అనగా వివాహము కానిది. 'పరకీయ' అనగా పరుని భార్య. ఏదో ఒక మిషతో అటు నిటు తిరుగుచుండునదియు, కులటయు, సిగ్గు విడిచినదియును పరకీయ (అన్యోఢ) అందురు.

సామాన్య :— అనగా వేశ్య.

"ధీరా కళా ప్రగల్భా వేశ్యా సామాన్య నాయికా"

(కా.అ. 22 పుట 62)

మరియు "సాహిత్య దర్పణము" యిట్లు తెలుపుచున్నది.

"సామాన్య నాయిక ధీరయు, కళానిపుణయు నగును. నిర్గుణులు నయిన ద్వేషింపదు. గుణవంతుల యందు రాగము మానదు. ధనమును మాత్రము గని అది బయటికి రాగమును చూపును. (సా. ద. పుట 49) మరియు ధీరురాలనగా చతురురాలు. నృత్యములందు నేర్పరి తనము గలది. కళానిపుణత గలది. చక్కని వేషముచే ఆకర్షించునది సామాన్య.

స్వీయ మరల మూడు విధములగును. ఇది యౌవన భేదమును బట్టి ఏర్పడినది. వారే ముగ్ధ, మధ్య. ప్రౌఢ. అందు ముగ్ధ లక్షణములివి.

"ప్రథమావతీర్ణ యౌవన మదన వికారారతావామా
కథితామృదుశ్చమానే సమధిక లజ్జావతీ ముగ్ధా (సా.ద.)

నూతనముగా అంకురించిన యౌవనము గలదై, మదన వికారము గలదై, రతియందు ప్రతికూలత చూపునదియు, మృదువైన ప్రణయ కోపము గలదియు, మిక్కిలి లజ్జ కలిగినటువంటి "స్త్రీ" ని "ముగ్ధ" అందురు.

మధ్య : మధ్యా విచిత్రసురతా ప్రరూఢస్మర యౌవనా
ఈ షత్ప్రగల్భ వచనా మధ్యమ వ్రీడితామతా"
(సా. ద. కా. అ. స. పుట 66)

ప్రరూఢమైన యౌవనమును, మదన వికారము గలదియు, ఇంచుక 'ప్రగల్భ' వాక్కులు గలదియు, సామాన్య లజ్జ కలదియు అగు నాయికను 'మధ్య' అందురు.

ప్రౌఢ : స్మరాంధా గాఢతారుణ్యా సమస్త రతికోవిదా
భావోన్నతా దరవ్రీడా ప్రగల్భాక్రాంతనాయకా"
(సా. ద. & కా. అ. స. పుట 67)

సంపూర్ణ యౌవన సమస్త రతికోవిద, ఉన్నత శృంగార భావము కొంచెము లజ్జగల కాంత ప్రౌఢ.

తరువాత మధ్య, ప్రౌఢ, నాయికలు ఒక్కొక్కటే 'మూడేసి' భేదము లగుదురు. ఆ భేదములే—

" ధీర — అధీర — ధీరాధీర " అయినవి.

1) 'ధీర' అనగా ధీరత్వము గలది.
2) 'అధీర' ధీరత్వము లేనిది.
3) 'ధీరాధీర' అంత ఎక్కువగాని, అంత తక్కువగాని, ధీరత్వము గలది.

మధ్యధీర : భర్త యపరాధము చేయగా అతనిని ఎత్తిపొడుపు మాటలతో పరహసించునది.

మధ్య అధీర : కన్నీటితో పరుష వచనములు పల్కునది.

మధ్య ధీరాధీర : కన్నీటితో కుటిల వచనములు పల్కునది.

మరి ప్రౌఢ భేదములివి :

ప్రౌఢ ధీర : అనగా ప్రియుడు అపరాధము చేసినపుడు ఆకార గోపనము చేసి రాత్రివేళ అలరించునది.

ప్రౌఢ అధీర : అత్యంత వక్రోక్తులతో భేద పరచునది.

ప్రౌఢ ధీరాధీర : ప్రియుని మిక్కిలి మాటలచే భేద పరచునది.

'ముగ్ధ' యందు భేదములు లేవు. ఆరు విధములైన మధ్యా ప్రౌఢలు, జ్యేష్ఠా, కనిష్ఠ, భేదములచే పండ్రెండు విధము లగుదురు. 'ముగ్ధ' కూడ చేరిన పదముగ్గురగుదురు. స్వీయ యందలి పదమూడు భేదములను, పరకీయ యందలి రెండు భేదములను సామాన్యయు కలసి నాయికలు మొత్తము పదునార్గురు.

## అష్ట విధ శృంగార నాయికలు

అవస్థా భేదములను బట్టి నాయికలు ఎనిమిది (8) విధములుగా ఉందురు. వారే స్వాధీనపతిక, ఖండిత, అభిసారిక, కలహాంతరిత, విప్రలబ్ధ, ప్రోషిత భర్తృక, వాసక సజ్జికలు.

స్వాధీన పతిక : (1) కాంతుండు రతిగుణా కృష్టుడై ఎవతె చెంతను బాయడో విచిత్ర విభ్రమాసక్త ఆ నాయిక స్వాధీన పతిక అనంబడును. అని సాహిత్య దర్పణము చెప్పుచున్నది. అనగా వరుడు కైవసమైన వనిత స్వాధీన పతిక. మరియు భర్త తనయందే ఆధీనుడై (ఇతర స్త్రీలను కాంక్షింపక) తనయందే అనురాగము గల్గినవాడై భర్త వున్న యువతిని స్వాధీన పతిక అందురు.

---

(1) సాహిత్య దర్పణము – పుట 49 సూత్రము 003)

వాసక సజ్జిక :— ప్రియుడు వచ్చు వేళకు తన్ను గృహమును అలంకరించుకొని సిద్ధముగా నుండునది 'వాసక సజ్జిక'. (1) ప్రియాగమ వేళ గృహముఁ దనువు సవరించు నింతి 'వాసక సజ్జిక' అని కావ్యాలంకార సంగ్రహము తెలుపుచున్నది.

విరహోత్కంఠిత :— 'పతిరాక తడవుండ నుత్కంఠఁ దాల్చు నింతి విరహోత్క' (కా.అ.సం. P. 77) అనగా పతిచెప్పిన వేళకు రాక ఆలస్యము చేయునపుడు పరితాపము పూనునది విరహోత్కంఠిత.

"సంకేత స్థలం ప్రతిభర్తుర నాగ మనకారణం యాలోచయతి సోత్కా" యని విరహోత్కంఠిత లక్షణమని" రసమంజరి తెలుపుచున్నది.

విప్రలబ్ధ :- ప్రియుడు సంకేత మేర్పరచియు ఎవతె సన్నిధికి రాఁడో మిక్కలి అవమానిత ఆమే విప్రలబ్ధ అని యెఱుఁగ వలసినది. (సా.ద. సూత్రము 119 పుట 51) మరియు 'సంకేత మరసి నాథుఁడు లేమి వెస నార్తయౌకాంత విప్రలబ్ధ' (కా.అ.సం. P. 77) అనగా సంకేత స్థలమున ప్రియుడు రాకుండుటయును గాంచి స్మరార్తి వహించునదే విప్రలబ్ధ.

ఖండిత :— ప్రియుడు అన్యతోడి సంభోగపుఁ జిహ్నములు గలవాడై ఎవతె కడకు వచ్చునో ఈర్ష్యకషాయిత యగు నా నాయికను 'ఖండిత' యని పండితులు పేర్కొందురు. (సా.ద.సూ. 115 పుట 49) మరియు 'విభుఁ డన్యసతిఁ బొంది వేఁకువ రాఁ గుందు నబల ఖండిత' అని ఖండిత నాయిక లక్షణము. (కా.అ.సం. పుట 77)

కలహాంతరిత :— ప్రియోక్తులు పలుకు చున్నను ప్రాణనాథుని ఎవతె కోపముచే తొలగించి పిమ్మట తాపమొందునో అట్టిది 'కలహంతరిత' అనబడును. (సా.ద.సూ. 118 పుట 51) మరియు 'యల్క నధిపుఁ దెగడి అనుశయముఁ జెందు సతి కలహాంతరిత' అని లక్షణము.

(కా.అ.సం. పుట 77)

ప్రోషిత భర్తృక :— 'నిజేశుఁడు విదేశగతుడైన గృశతఁ దాల్చు నతివ ప్రోషితభర్తృక' అని కావ్యాలంకార సంగ్రహము తెలుపుచున్నది (కా.అ.సం పుట 77) మరియు 'ఎవతె పతి నానా కార్య వశమున

---

(1) of Kavyalankara Sangraham - pp. 77

దూరదేశమేగునో. మదనదుఃఖార్త యగు నామె ప్రోషిత భర్తృక అగును. (సా.ద.సూ. 120 పుట 51) అనగా తన ప్రియుడు పరదేశగతుడైనపుడు కృశించునది ప్రోషిత భర్తృక (ప్రవాసస్థుడు పతిగా గలది ప్రోషిత)

అభిసారిక :– 'ఎవతె మదన వశం వదయై కాంతుని తన కడకు రప్పించుకొనునో లేక తానే ఆతని కడకు బోవునో ఆ నాయిక అభిసారిక (సా.ద.సూ. 126) మరియు 'అభిసరతి, అభిసారయతీ త్యభిసారికా' అని చెప్పుదురు. (కా.అ.స. పుట 78) అనగా ప్రియుని వద్దకు తానే స్వయముగా పోవునదియు లేక ప్రియుని తన వద్దకు రప్పించుకొనునది అగు యువతి 'అభిసారిక' అందురు.

మరల ఈ అభిసారిక జ్యోత్స్నాభిసారిక, తమోభిసారిక, దివాభిసారిక అని మూడు విధములు.

ఈ విధముగా పైన పేర్కొనబడిన పదునాల్గురు నాయికలందు ఒక్కొక్కతియు, ఈ అష్ట విధ భేదములను పొంది మొత్తము నాయికల సంఖ్య నూటయిరవై ఎనిమిది అగును.

స్వీయాది నిర్ణయము గృహిణీ భేదము ననుసరించి చేయబడగా, ధీరా - ధీరాధి భేదములు వయో - మనో గుణాదుల ననుసరించి చేయబడినది. అష్ట విధ నాయికా భేదము కేవలము శృంగార రసపరమైనవి. ఇందుచేత ఈ భేదాలు గృహస్థాశ్రమము ననుసరించి (స్వీయ పరకీయ సామాన్య) ధీరా ధీరాది భేదాలు వయః పరిణతులచే సిద్ధించు మనస్థైర్యాదులచే నిర్ధారితము లగుచున్నవి. రతి స్థాయిగా గల స్త్రీ మనస్తత్వ మందలి అష్ట విధ భావాలే భావ సూక్ష్మతలే అష్ట విధ నాయికలు. కనుక ఈ నాయికా భేదాలు ఆశ్రమ వయో మనో గుణాదులపై నాధారపడి యున్నవి.

## కామశాస్త్ర నాయిక (కామినీమూర్తి)

**అనుబంధం,**

'కామశాస్త్రమున' చతుర్విధ నాయికలు గలరు. వారే పద్మిని, చిత్తిని, శంఖిని, హస్తిని, జాతి స్త్రీలు.

అందు 'పద్మిని' జాతి స్త్రీ లక్షణములను గూర్చి 'ఎఱ్ఱయ' కవి ఇలా వివరించినాడు.

ఈ జాతి స్త్రీ అరుంధతీ సమాన పతివ్రత యట.
"తామర మొగ్గ చందమున మెత్తని మేను
జలజగందము గతి జలము దనువు
మాలూరఫలముల మఱపించు పాలిండ్లు
గోలుకిలకింపైన కలికి చూపు
తిలపుష్పముల వన్నె దిలకించు నాసిక
గురు విప్ర పూతనాపరజనియత
చంపక కుల పయుచ్ఛాయలుగల మేను
సజ్జ పత్రముబోలు నతనుగృహము
హంస గమనంబు కడు సన్నమైన నడుము
మంజుభాషిణి శుచిలము మధురభోజ
తెల్లని చీరలపై చాల తేజు గలది
మానవతి పద్మినీ భామ మధురసీమ"

(సతీపతి కుతూహల రహస్యములు పుట 39)

మరియు దేవతా భక్తిగలది. దయగలది. నెరసిగ్గులు గలది. పలుకులో నేర్పరితనము గలది. హంస నడకలు గలది. తెల్లని పూవులు, తెల్లని వస్త్రములు ధరించునది. మిత భోజనము గలది. శరీరమునందు బంగారము ధరించి పసిడి ఛాయలతో మెరియునది. పొడుపు పొట్టిగానట్టి దేహము గలిగి వ్రతములు ఆచరించుచు సాధ్వియై భర్తయందు అధిక ప్రేమ కలిగి ఉండును.

చిత్తిని జాతి స్త్రీ లక్షణములు : సామ్యాయగు శరీర బలమును దీర్ఘ నాసికములు, పద్మలోచనములును, కొంచెము పెద్దదగు ఓష్ఠమును మేనియు మృదువగు శరీరమును కలసి ఉండును. పెద్దల యెడలను తల్లి దండ్రుల యందును ప్రేమ గౌరవము గలిగి ఉండును. పరపురుషుని సేవింప సమ్మతింపదు. అధిక రతిని ఆశించదు. అధికాశకు లోనుగాదు. మధుర గాత్రమై ఉండును. పాపకార్యములు చేయుటకు భయపడును. దైవభక్తిగల వానిని భర్తగా నెంచును.

(స.ప.కు.ర. పుట 39)

శంఖిని జాతి స్త్రీ లక్షణము : పొడవగు శరీరమును, విశాల రక్త నేత్రములును శంఖము వంటి గొంతుకను గార్దబ స్వరమును ఉష్ణ శరీరమును, ఓర చూపులను కలిగి ఉండును. సంభోగేచ్ఛను సర్వదా కలిగి ఉండును. తన పతితోనే గాక ఇతర పురుషులతోను సంభోగేచ్ఛను గలిగి ఉండును. పెద్దలయెడ గౌరవములేనిదగును. పరులకు చెరుపు చేయుట యందే ధ్యానము గలిగియుండును. ఈ స్త్రీ యొక్క చిరునవ్వు పర స్త్రీలకు సంభోగేచ్ఛను గలిగించును. ఎర్రని వస్త్రములను నల్లని వస్త్రములను, ఎర్రని పుష్పములు, నల్లని పుష్పములు, వీనిని ధరించుటయందు మిక్కిలి యాశ గలిగి యుండును.

(స.ప.కు.ర. పుట 40)

హస్తినిజాతి స్త్రీ లక్షణము : ఈ జాతి స్త్రీ మితిలేని దుష్టకార్యముల నాచరించును. వీరు మిక్కిలి రూపవంతులుగా నుండును. వాచాలత ఎక్కువగా నుండును. సంభోగేచ్ఛయందు మునిగి స్త్రీలను సహజముగ నుండదగిన లజ్జ అడకువ మొదలగునవి బొత్తిగా లేకుండును. భర్తతో గూడుట కిచ్ఛగింపక సర్వకాలమును పరపురుషుని మీదనే యాశక్తి కలిగి యుండును. ఎట్టి నీచ కార్యమైనను జేయ వెఱువదు. పురుషులకు వీరలతో కాపురము జేయుట బహుకష్ట కార్యమగును. చెడ్డ తలంపును, కఠిన చిత్తమును గలిగియుండును.

(సతిపతి కుతూహల రహస్యములు - పుటలు 39–41)

# IV శృంగార వక్రత

## శృంగార వక్రత

"ఉభావే తావలం కార్యోతయోః పునరలంకృతిః
వక్రోక్తి రేవ వైదగ్ధ్య భంగీ భణితి రుచ్యతే"

(వక్రోక్తి జీవితము - 1 – 10 కుంతలాచార్యుడు)

కావ్యము శబ్దార్థ సాహిత్యము లేక శబ్దార్థముల యొక్క చక్కని సమ్మేళనము. 'వక్రములు' కనుక కావ్యమందలి శబ్దార్థములను అలంకరించునది 'వక్రత' ఇది 'ప్రసిద్ధి ప్రస్థానమైన లోక వ్యవహారము' నకు విరుద్ధమైనది. అనగా లోకము నందలి శబ్దార్థములకు సంబంధించినది. "ఈ వక్రతా వైదగ్ధ్య భంగి భణితీ" అని పై శ్లోకమున (వక్రోక్తి జీవితము 1–10 కుంతలాచార్యుడు) చెప్పుచున్నాడు. వైదగ్ధ్య మనగా కౌశలము. భంగి అనగా సౌందర్యము.

"వైదగ్ధ్యం విదగ్ధ భావః కవి కర్మ కౌశలమ్ తస్యభంగీ విచ్ఛితిః
తయా భణితిః విచిత్రైవాభిదావక్రోక్తిః ఇతి ఉచ్యతే" అని

వివరించి దాని తాత్పర్య మిట్లు సంగ్రహించు చున్నాడు.

"యఃత్ శబ్దార్థౌ పృథగవస్థితౌన కేనాపి
వ్యతిరిక్తేన అలంకరణేన యోజ్యేతే"

కుంతకుని వక్రోక్తి జీవితము

ఇందు "వక్రతా వైచిత్ర్య యోగిత యాభిదాన మాత్రమేవ నయోర
అలంకారః తస్యైవ శోభాతిశయ క్వారిత్వాత్" అని

విరుద్ధము లయిన శబ్దార్థములు వక్రతా వైచిత్రి చేతనే చక్కగా సమన్వయము పొందుచున్నవని చెప్పుచున్నాడు.

కనుక కావ్యశబ్దము అలంకృతము లేక ఆహార్యకము. లోక శబ్దము అనలంకృతము లేక స్వాభావికము. ఈ లోక శబ్దమును గ్రహించు కవి అలంకరించు చున్నాడు. ఈ అలంకరణము పేరు 'వక్రత'

---

ఈ అధ్యాయము ఆచార్య కోటీశ్వరరావుగారి "భామహుడు—వక్రతా సిద్ధాంతము" (శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య – పత్రికా– ప్రచురణ) అను వ్యాసము ననుసరించి వ్రాయబడినది.

ఈ 'వక్రత' శబ్దము నందును, అర్థము నందును ఉండును. దీనిచేత శబ్దము, అర్థము, రెండును మధురము, రసావహము అగుచున్నవి. ఈ అలంకరణము చేత లోకశబ్దము నందున్న 'గ్రామ్యత' తొలగిపోవుచున్నది. దీనినే 'మాధుర్యమని' 'దండి' అభిప్రాయపడినాడు.

అతని దృష్టి ననుసరించి రసమనగా 'మాధుర్యమే'. అవి రెండు రకములు. ఒకటి 'వాగ్రసము' రెండు వస్తురసము'. మొదటి దానిని గూర్చి సంకీర్తన లందలి శబ్దాలంకారములు వివరించు సందర్భమున చెప్పబడినది. (శబ్దాలంకార అధ్యాయము చూడుము.) వస్తురసమునకు ఈ క్రింది శ్లోకమును ఉదాహరించినాడు.

"కన్యే కామయమానమ్ మామ్
న కింత్వం కామ యసే కథమ్"

అని ఒక అనాగరికుడు ఒక కన్యతో ఇట్లన్నాడు. "అమ్మాయి నేను నిన్ను ప్రేమిస్తున్నాను గదా, నీవు నన్ను ఎందుకు ప్రేమించవు" అని. ఇది 'గ్రామ్య' మట. దీనినే మధురముగా చెప్పుటకు నతడుదాహరించెను.

"వామాక్షికందర్ప చండాలుడు నా యందు నిర్దయుడై
యున్నాడు - అదృష్టవశాత్తు నీయందు సదయుడు"

ఇట్లు చెప్పుట మధురమని వస్తు రసోదాహరణముగా వివరించినాడు.

అన్నమాచార్యుల సంకీర్తనము లందలి అర్థము వస్తువు శృంగారము. ఇందేమాత్రమైనను, వాచ్యమైనను, రస మాధుర్యము గ్రామ్యమని, హేయముగా, జుగుప్సావహముగానై, వ్యావహారిక దశకు దిగజారిపోవును. అనగా 'దండి' చెప్పిన మొదటి ఉదాహరణము వలె తయారగును. కనుక 'వస్తు' రసమైన మాధుర్యమును లేక వక్రతను పరిరక్షించు కొన్నగాని 'అన్నమాచార్యులు' సృష్టించినది దివ్యశృంగారము భగవద్ శృంగారము యొక్క స్థాయి రక్షింపబడదు. ఇందుచేత శృంగార రసము యొక్క లోకస్వరూపము వేరు. కావ్య స్వరూపము వేరు. అనగా లోకమునందు శృంగార రసముండదు. తచ్ఛాయలు ఉండవచ్చు కావ్యము నందు శృంగార రసముండును. దీని కొరకు శబ్దార్థములు

కవి మనో వ్యాపార 'వక్రత' చేత లోకము నుండి వేరుపడి రసావహము లగుచున్నవి. ఈ "వక్రత" "భామహకుంతకుల చేత, మిక్కిలిగా వివరింపబడినది. పదమునందు, వాక్యమునందు అలంకారమునందు, సందర్భమునందు, ప్రబంధము నందు వ్యాపించి యుండును.

లోకశబ్దమును వార్త యనియు, కావ్యశబ్దము "వక్రోక్తి" అనియు "భామహాచార్యుడు" వ్యవహరించెను ఈ "వక్రోక్తి" చేతనే కావ్యమునకు కావ్యత్వము సిద్ధించుచున్నది. ఉదాహరణమునకు

"కీర్తి గుప్పెళ్ళతో వోయదగినదిగా నున్నది"

ఈ వాక్యము "కుంతకుడు" ఉదాహరించినాడు. ఇది "వక్రోక్తి". ఈ విషయమున లోక వ్యవహారము ఇట్లున్నందున, ఈ వాక్యము మనలో ఒక సౌందర్య భావనను కలిగించుచున్నది. అట్లే 'భామహుడు' 'పాణిని' అనుటకు బదులుగా 'శాలాతురీయుడు' అన్నాడు. 'పాణిని, అనుట లోకము నందలి మాట 'శాలాతురీయ డనగా' "తక్షశిల" దగ్గర నున్న 'శిలాతుర' గ్రామమునందు జన్మించిన వాడని అర్థము. ఈ వాక్య శ్రవణము చేత ఆ ప్రదేశము యొక్క పవిత్రత మన మనస్సులలో ఒక విచిత్ర భావనను రేకెత్తించు చున్నది. కనుక ఈ వక్రోక్తి ప్రసిద్ధ ప్రస్థాన వ్యతిరేక మయినది. అనగా కావ్య భాష వేరు, లోక భాషవేరు. ఈ కావ్య భాష ప్రయోగమున "అన్నమాచార్యుడు" తీక్షణమైన ప్రతిభ గలవాడు. అతని భాష–వక్రోక్తి సుందరమైనది. ఏదియును సూటిగా చెప్పడు. ప్రతిమాటని విరిచి వక్రముగనే చెప్పును. ఈ "వైచిత్రి" చేత అతని భాష లోకము నుండి విడువడి పోయి ఒక దివ్య వాతావరణము కల్పించుచున్నది.

"ఇంతిముఖచందురుఁడు నీకుముదబాంధవుడు" (12–36)

ఇందులో ఉపమానోపమేయ భావములైన ముఖచంద్రులకు వైర మున్నదట! ఇన్నాళ్ళును ముఖమే గెలిచినది కాని అమె విరహముచే కృశించిపోవగా చంద్రుడు గెలిచినాడట. ఇది విరహమును చెప్పె వక్రోక్తి. ఇక్కడ వక్రత విరహవర్ణనములకు సాధనమైనది.

"పొదలు నీ సొబగెల్ల పోదేల కొల్ల
తుదలేని నీ మేలు దొరకెఁగా నాకు పల్లవి

ఒడలిపై నీ చెమట వూరువాటెతు చెలమ
జడియు నీ తమకంబు సంత తగరు
కడగంటి నీ చూపు కట్టు వదలిన క్రేపు
వడి నిన్నుఁ గరఁగింప వశమా నాకు (12–75)

చిఱునవ్వు నీ పలుకు జిగురుచుట్టిన కండె
తెఱవలకు నీ మోవి తెరువుపెసరు" (12–75–2)

ఈ కీర్తనలో వాక్యము లన్నియు "వక్రోక్తి" సుందరములే.

నాయకునియొక్క చిరునవ్వు సర్వలోకాకర్షకమైనది. ఇట్లనుటకు బదులుగా 'అన్నమయ్య' "జిగురుచుట్టిన కండె" అన్నాడు. ఇది పక్షులను ఆకర్షించు సాధనము. ఆకర్షింపబడ్డ పక్షి అందులో బంధింపబడును అట్లే భగవంతుని నవ్వు 'జగన్మోహనము'గా నున్నది. అతని "మోవి" తెరువు నందున్న పెసరు చేనట! ఈ వక్రోక్తి 'బామహుడన్న' శాలాతురీయ మన్న శబ్దము వంటిది. దానిలో నున్న పెసరుచేను కాయ బ్రాతకదు. దారిన బోవు ప్రతివాడును త్రుంచుకొనెడి వాడె. దాని తినుచు 'ఏల' పాటలు పాడుకొనుచు పొలము గట్ల వెంట నడచిపోవును. ఇదొక 'దేశీయమైన చిత్రణ'. ఒక పల్లెటూరు, పొలాలు, చేనుగట్లు ఆ పెసరుకాయ తినుచుపోవు వాని "ఉల్లాసము" ఇవి మొదలయిన పల్లీయ నాగరికత అంతయును 'పిసికి' ముద్దగా చేసుకొన్న శబ్దము. భగవంతుని మోవి 'తెరువు పెసరు' వంటిది అన్నవాడు బహుశ 'అన్నమయ్య' ఒకడే.

"దక్కిన నా చూపు కావలి పెట్టింతునా" (12– )

అన్నమాట ఆలోచనా రమణీయముగా నున్నది. మనిషి కావలి గొనును గాని, చూపు కావలాగాయునా? కాని నిజమునకు కావలిగాయునది 'చూపే' కాని మనిషి నుండి చూపును వేరుచేసి ఇట్లనుట వక్రోక్తి.

"కొమ్మలాల మరుకోట కొమ్మలాల వో
యమ్మలాల తొలరె నా యక్కలాల
బోటు లాల జవ్వనపు మేటులాల వో
గాటపు దురుముల చీకటులాల" (12–99)

స్త్రీలు 'మన్మథుని' కోటకొమ్మలవలె నున్నారట! 'జవ్వనపు మేటులు" అనగా జవ్వనమును కుప్పలు కుప్పలుగా పోసినట్లునదట! జవ్వనమన్న అచేతన పదార్థమును చేతన వంతులైన స్త్రీలచే రూపించుట "అలంకార వక్రత".

"అతివ జవ్వనము రాయలకు బెట్టిన కోట
పతి మదన సుఖరాజ్య భారంబు నిలుప" (12–112)

ఆమె యౌవనము "రాయలైన" వేంకటపతికి పెట్టిన కోటవలె నున్నదట కోట దేని కొరకు? రాజ్యభారము సుఖముగా నిర్వహించుట కొరకు. ఈమె యౌవనము పతి యొక్క మదనసౌఖ్య మనెడి రాజ్య సంరక్షణ కొరకు కట్టబడిన కోట. ఈ రూపకము నాటి 'విజయనగర రాజులు" వారి కోటలు, రక్షణ పద్ధతులు మొదలైన వన్నియు చారిత్రి కాంశములనుండి "మహాకవి" ఈ అలంకరణముగా పిండు కొన్నాడు. అంతేగాక నాటి కాలమున కోటలు బహువిశాలమైనవి. నగరము చుట్టును ఆవరించి విశాలమైన గోడలచే బురుజులచే శిలామయములై దుర్భేద్యము లుగా నుండెడివి. ఈమె యౌవనము అట్టి విచిత్రమైన "అలంకారపు వక్రత.

"సొంపుల నీ వదనపు సోమశిల కనుమ
యింపులెల్ల జేకొనగ నిల్లు నీపతికి" పల్లవి (12–115)

ఆమె వదనము 'సోమశిల' అనగా చంద్రకాంతము. అందుచేత అవి ఇంపులకు కట్టిన 'ఇల్లువలె' నున్నది. ఈ కీర్తనమునందును అనాటి 'కడప' మండలమునందున్న ఆయా కనుమలు గ్రహించి ఉపమానము లుగా చేసి నాయికా సౌంధర్య వర్ణనము చేయుట రససిద్ధుడైన కవీశ్వరుని శక్తికి నిదర్శనము.

"కొండుకవయసు కొమ్మగుబ్బలపై ప్రేమపు
ఎండదాఁకి పులకలనెన్ను వెళ్ళఁగా
బెండుపడి కైవాలెఁ బెనుదురుమింకనేమి
పండెఁ గోసుకొందుగాక పసులేఁటికిఁకను" (12-118)

ఆమె యౌవనము ఒక "సస్య" మైనట్లు కవి వర్ణించుట చిత్రముగా నున్నది. ప్రేమపుటెండల చేత ఆమె గుబ్బెలపై పులకల వెన్ను వెళ్ళుట ఏమిటి? లోకము నందిట్టి ప్రయోగముండునా? "కుంతకుడు" ప్రసిద్ధ ప్రస్థాన వ్యతిరేక భంగి భణితి అన్నాడు.

"కలకి కాఁతాళములు కారింపులా
లలితంపు వలపులకు లంచములు గాక" పల్లవి (12-126)

ఒక విచిత్ర "వక్రోక్తి". ఆమె కాతాళములు వలపులకు లంచములట ఈ శబ్దము ఇట్లనవచ్చునని ఈ మహాకవికి ఎట్లు స్ఫురించినదో విచిత్రముగా నున్నది.

"పొగరుఁగెమ్మోవి గిరుపుల నగవులాఁడి నీ
పగడవాతెర దెరచి పలుకవమ్మా" (12-181)

ఇందలి విశేషణ వాచకములు "పదవక్రత"కు నిదర్శనము. కెమ్మోవి పొగరుకొన్నదట! ఈ మాట చేత ఆమె యౌవన "కార్కశ్యము" విచిత్రముగా స్ఫురించుచున్నది.

ఇట్లు అన్నమాచార్యుని వక్రోక్తులు గంపల కొలది ఎత్తికోదగినున్నవి.

## విరహ వక్రత

'అన్నమాచార్యుడు' నిరూపించిన శృంగార రసము ప్రబంధ శృంగారము కాదు. కొన్నిచోట్ల ప్రబంధ శృంగార మున్నను అది "వక్రముగా" నిరూపింప బడుటచేత "మధురముగా" అనుభూతమగు చున్నది. అతడు నిరూపించిన సంయోగాది వియోగ శృంగారము వక్ర సుందరముగానే యుండును. నాయికను పరిచయము చేయుటలో అతడు నాట్య భంగిమను ప్రదర్శించును "నాయిక" నిలుచుండుట – కూర్చుండుట మొదలగువాని నాట్య భంగిమలలో ప్రవర్ణింపబడినవని అర్థము.

"చెదరి తట్టు పుణుఁగు చెక్కులఁ గరగి జార
సుదతి నెచ్చెలి మీఁద సోలగిలినది వో" పల్లవి (12-37)

ఇక్కడ నాయిక చెలికత్తె మీద సోలగిలి రంగప్రవేశము చేయు చున్నది. చెక్కుల యందు పుణుఁగు చెదరి కరగి జారుచున్నది. ఇదొక శృంగార భంగిమ. ఆమె వీపుమీద నాయకుడు 'నిమ్మపండుతో కొట్టి' తాను వెనుదిరిగి ఎవరితోనో మాట లాడుచున్నాడట. అంతలో

"అంతలోనే కళదాఁకి ఆకె మేను జల్లనఁగ
చింతతోనే మోము వంచి సిగ్గువడినదివో" (12-37-1)

ఆమె సిగ్గుపడి 'మోము' వంచనది. ఈ మోము వంచుట ఒక సుందరమైన దృశ్యము. మనసులో 'చింత' యన్న 'వ్యభిచారి' భావము తోచెను. సిగ్గుపడుట మోము వంచుటకు హేతువు. మోము వంచుట అను భావము దీని చేత ఆమె మనసులోనున్న 'రతి' భావము ధ్వనించు చున్నది.

"భారపు నీ గుబ్బల సంపద చూపవలసి
వోరగా నొరగుమీఁద నొరగేవు
తోరపు నీ కన్నుల యేతులె చూపవలసి
సారెకు చూపులఁ బగచాటేవాతనిని"
"తట్టెడి నీ మట్టెల మోఁతలు చూపవలసి
పట్టఁజట్టఁగానె పుప్పొరి గెక్కేవు" (12-248)

నాయకుని చూచినపుడు నాయికలో కలగు సంచలనమను 'నాట్యభంగిమ' అవిష్కారము పొందినది. గుబ్బల సంపద చూపుటకు 'దిండు' పై నొరగుటచేత అమె బోర్లగా పడుకొన్నదనవచ్చు లేక తల క్రింద చేయి బెట్టుకొని ఒక ప్రక్కకు తిరిగి పండుకొనదనవచ్చు. తన మట్టెల మ్రోతలు చూపుటకు ఆమె మిద్దె ఎక్కుచున్నది. ఇదంతయు రంగస్థలమందు నాట్యగత్తె ప్రదర్శించు శృంగార భావమె! ఇది పాఠ కుడు ఊహించుకోవలసినదే. ఇది 'పద' సాహిత్యము గనుక బహుశ

ఆ నాథు నాట్యమునకు ఈ కీర్తనలు అభినయించెడి వారేమో! తెలియదు "కూచిపూడి భాగవతము" నందు క్షేత్రయ పదాలను అభినయించుట నేటికిని జరుగుచునే యున్నది. అట్లే అన్నమయ్య పదాలు అభినయింప బడెడి వేమో! ఇవి ఇదమిత్థమని చెప్పుటకు చారిత్రకాధారములు లేవు. అట్టి అభినయముగల కీర్తన గలదు.

"అలరులు గురియఁగ నాడెనదే
అలకలఁ గులుకుల నలమేల్మంగ" పల్లవి

అరవిరి సొబగుల నతివలు మెచ్చఁగ
అరతెర మరఁగున నాడెనదే
వరుస పూర్వదువాళపు తిరుపుల
హరిఁగరఁగింపుచు నలమేల్ మంగ" (12–24)

ఈ కీర్తనంతయు నిట్లే సాగినది. ఇందు కేవలము నాట్యవర్ణనమే కనుక అన్నమయ్య నాట్యానుకూలముగా ఈ సంకీర్తనలను సృష్టించి నాడనుటకు ఈ కీర్తన ప్రబల సాక్ష్యమిచ్చుచున్నది. ఇట్లనేక స్థలము లందు "నాట్యభంగిమలు" వర్ణింపబడినవి.

"కులుకక నడవరో కొమ్మలాలా
జలజలన రాలీని జాజులు మా యమ్మకు" పల్లవి

ఒయ్యనే మేను గదలీ నొవ్వగా నడవరో
గయ్యాళి శ్రీపాదతాఁకు కాంతలాలా
పయ్యెద చెఱఁగు జారీ భారపు గుబ్బలమీద
అయ్యో చెమరించె మా యమ్మకు నెన్నుదురు

చల్లెడి గందవొడి మైజారీ నిలువరో
పల్లకి వట్టిన ముద్దుఁ బణఁతులాల
మొల్లమైన కుందనపు ముత్యాల కుచ్చులదర
గల్లనుచుఁ గంకణాలు గదలీ మాయమ్మకు (12–73)

ఇందులో నాయిక గమన సౌందర్యము వర్ణింపబడుచున్నది.

"అభిజాత" అయిన సుకుమారి (ఉత్తమకుల సంజాత) అలిమేలి మంగ చెలికత్తెలతో నడచుచున్నది. ఆ చెలికత్తెలను కవి హెచ్చరించుచున్నాడు. మీరు కులుకుచు నడువ వలదు. అట్లు నడచినచో నీతో పాటు అమ్మఅయిన "అలిమేలిమంగయు" నడువవలసి వచ్చును. అప్పుడు ఆమె కొప్పులోని జాజులు రాలిపోవలసి వచ్చును. మీరు మేను కదల్పకుండ ఒప్పుగా నడువుడు. అట్లు నడువకున్నచో ఆమెయు మీతోబాటు శరీరమును కదలించుచు నడచును. అప్పుడు ఆమె భారపు గుబ్బల మీద పయ్యెద జారును. కనుక నెమ్మదిగా నడువుము. చూడుడు. అయ్యో చమరించె మా యమ్మకు నెదురు. ఈ కీర్తన మంతయు "దివ్య" నాయికాగమన సౌందర్య దర్పణమగుచున్నది. ఇందుచేత ఈ సంకీర్తన సాహిత్యము నాట్యము నందు మిక్కిలి అందగించును. "శ్రీ వేంకటేశ్వరస్వామి" వారి దివ్యకళ్యాణగుణోత్సవము నాడు (ఆనాడు) ఇది "ఆడబడచు" పాడబడియుండవచ్చు.

పై కీర్తన మందు నాయిక "సౌకుమార్యము" అద్భుతముగా అనుభవమునకు తగులుచున్నది.

కొన్నిచోట్ల నాయిక విరహమును "కవి" వర్ణించు తీరు మిక్కిలి ప్రౌఢముగా నున్నది.

అంతకంతకు గాలి నణఁగునా యనలంబు
 కాంత నిట్టూర్పులాఁకలి చెరిచెఁగాక పల్లవి

కలువలూరక నీటఁ గందునా యెండైనఁ
 జెలియ కన్నీరిట్లఁ జేసెఁ గాక
 జలజంబుపై వేఁడి చల్లునా రవి యిట్ల
 నలఁచి మదనాగ్ని వదనము నొంచెఁగాక (12–110)

విరులకునుఁ దుమ్మిదలు వెరచునా యెందైన
 మరుబాణముల నెరులు మలఁగెఁగాక
 వరుస మంచునఁ దీగె వాడునా యెండైన
 అరిది చెమటలనె దేహము నొగిలెఁ గాక (12–110–2)

ఇందు 'వియోగము' వర్ణింపబడినది. ఆమె 'నిట్టూర్పు గాలి' మిక్కిలి వేడిగా నున్నది. ఆ వేడి విరహ సంబంధమైనది. అది గాలిచేత అణగారినది. 'అగ్ని' గాలికి ఆరిపోవు టెట్లు? నిట్టూర్పులు పెరిగిన కొలది విరహము పెరిగినది. విరహముతో పాటు నిట్టూర్పులు పెరిగినవి. కలువలు నీటిలో వికసించును గాని కందిపోవు. ఇక్కడ కన్నీరు మాత్రము కన్నుల అందము చెరచినది. 'రవి' తామరపై వేడి చల్లడు కాని మదనాగ్ని ఆమె 'వదనమును' బాధించెను. పూలకు తుమ్మెదలు భయపడవు. కాని ఆమె 'నెరులు' మరుబాణములకు మనగినవి. మంచులో 'తీగ' వాడదు. కాని ఆమె దేహము చెమటలచే వాడిపోయినది. ఇది వియోగ శృంగార వర్ణన. ఇందులో నిట్టూర్పులు–కన్నీరు–చెమట-మొదలయిన సాత్త్విక భావములు చెప్పబడినవి. దీనిని చెప్పుటకు కవి అంత "డొంకతిరుగుడుగా"–వక్రముగా చెప్పుట 'అతిలోక మైన కవితా శక్తి'.

మరియొకచోట చెలికత్తె నాయిక నోదార్చుచు ఇట్లనుచున్నది.

"కూరిములే కదవమ్మ కోపమయ్యీని కడు
భారమైన పోటుగాదా వచ్చిదేరే పలుకు పల్లవి
పున్నమ చందురుని తోఁబుట్టుగైన నీమోము
వెన్నెలతే కదవమ్మ వేఁచఁజొచ్చీనీ
పన్నిన పగల వెలుఁపటివారికంటెను
ఎన్నరాని పగగాదా ఇంటిలోని పోరు" (12–199)

నాయిక వెన్నెల బయట "విరహిణి" అయి సోలియున్నది. ఇది ఈ సంకీర్తనకు నేపథ్యముగా పాఠకుఁడు భావించుకొనవలెను. ఆమె విరహముచే వెన్నెలను దూషించగా చెలికత్తె చెప్పుచున్నది.

పున్నమ చందురుడైన నీ మోము వెన్నెలలో బాధించు చున్నవి తప్ప, ఆకాశమందలి చందురుడు కాడు. ఎక్కడ కూరిమి యుండునో 'కోపమును' అక్కడే ఉండును. అని సమర్థించుచున్నది. నాయికా ముఖము చందురుడగుట చేత ఆమె మాటకు కొంత సంతసించి

వుండవచ్చు. ఇట్లోదార్చుట చెలికత్తె ధర్మము. గనుక తన విధిని తాను నెరవేర్చుచున్నది. ఇచ్చట విరహము "దూతీ" ముఖముగా వర్ణింపబడుట గమనింపదగినది.

కొన్నిచోట్ల ఈ "దూతిక" నాయకుని దగ్గరకు పోయి నాయికా విరహమును వర్ణించుటయు కవి చిత్రించినాడు.

"తరుణిపై మరునికి దయలేదు నీవు
మరునినే పోలితి మరియేఁటిబ్రదుకు          పల్లవి

ఎదురు చూచి చూచి యింతకు యేమౌనో
హృదయము ఝల్లనీ నిటుదలఁచి
పొదల తీగెల యింటఁ బొరలి యేమౌనో
మదిరాక్షికొకసైన మరియేఁటి బ్రదుకు"          (12–60)

ఇచ్చట కూడ నాయకుని తమ్మని "దూతిక" వాచా చెప్పదు. మరి నాయిక విరహ తీవ్రతను మాత్రమే వర్ణించును. ఆమెపై మరునకు దయలేదు. నీవును మరుని వంటి వాడవు అనుటచేత నాయకుడే విషయమును గ్రహించవలయును. విషయము స్పష్టముగా చెప్ప బడదు. ఇంతేగాక ఈ వాక్యమునందు 'నీవు మరుని పోలితి' వనుట బాధించు చున్నావని పైకి తోచెడి అర్థము. కాని ఇతడు సౌందర్యమున "మన్మథుని" వంటి వాడనియు, వరుసలో "మన్మథునికి" తండ్రియనియు అందుచేతనే విరహిణులను బాధించుటలో ఇతడు "మరున" కంటె గొప్పవాడని 'చమత్కారార్థము' స్ఫురించుచున్నది

కొన్నిచోట్ల కవి "ఉపాలంభనముగా" కూడా చిత్రించెను.

చలిగాలి వేఁడేల చల్లనె కప్పురప
మలయజము కానేల మండీనే          పల్లవి

పాపంపు మనసేల పారీనే నలుగడల
చూపేల నలువంకఁ జూచీనే
తామంపు మేనేల తడవీనె పూవింటి
మూపేల చిత్తంబు దూరీనె (12–191)

ఈ కీర్తనలో చిలుకలు–కోయిలలు మొదలయినవి ఉపాలంభింప బడుట కించిత్తుగా చేయబడినదే తప్ప కవి ప్రబంధ మార్గమున పోలేదు. ఇందుచేతనే ఇందలి శృంగారము ప్రబంధ చ్ఛాయలు గలదిగాదు అని చెప్పబడినది.

కొన్నిచోట్ల సంయోగ శృంగారమ్మును, నాయిక చెలికత్తెతో చెప్పి నట్లు స్మరణ రూపమున వర్ణింపబడినది ఈ స్మృతి ప్రస్తుత విరహావస్థకు మిక్కిలి దోహదకారియై నాయికకు బాధా హేతువులగును.

"ఎప్పుడు గానిరాదో యెంత ధడవాయకాలి
చప్పుడాలకించి మతి జల్లురనెనమ్మా పల్లవి

ఇందులో

ఇద్దర మదరిపాటు యేకాంతాన నాడుకొన్న
సుద్దులు దలఁచిమేను చురుకనెనమ్మా
పెద్దగా గస్తూరి బొట్టు పెట్టిన నాతడు గోర
తిద్దుట దలఁచి మేను దిగులనెనమ్మా (12–46)

అని నాయిక గతించిపోయిన సంయోగానందమును, స్మరించుకొను చున్నది. ఇక్కడ స్మృతి రూపమున సంయోగమును ప్రస్తుతానుభవ మున వియోగమును ఒకదాని ప్రక్కనొకటి పెట్టి కవి మిక్కిలి సంఘ ర్షణ కలిగించుచున్నాడు.

కొన్నిచోట్ల 'విరహము' చెలికత్తెల సంభాషణ రూపమున చిత్రింపబడును.

"చక్కఁదనములచేత జవ్వన భారము చేత
యెక్కడౌటాఁ గానదిఁక నేమి సేతమే పల్లవి

ఒయ్యనె బంగారు తూఁగుటుయ్యాల మంచముమీఁద
పయ్యెద చెఱఁగు జారఁ బవ్వళించి
ముయ్యక మూసిన రెప్ప మూయుచుఁ దెరచుఁగాని
నెయ్యమునఁ జూడనేరదేమి సేతమే

ముత్తేల గద్దియమీఁద ముద్దుల కురులు దూల
నొత్తిలి యొకతె మీఁద నొరగుండి
చిత్తగించి చేతనున్న చెంగలువ బంతిఁ జెక్కు
లొత్తుఁగాని మాటలొల్లదేమి సేతమే (12-68-3)

అని నాయిక బంగారు తూగుటుయ్యాల మంచము మీద పవళించినదట! ఆమె ముత్యాలగద్దె మీద కూర్చొని చెలికత్తెపై ఒరిగి చేతిలోనున్న "చెంగలువ బంతి" చేత చెక్కు లొత్తుకొనుచున్నదట! ఇత్యాది వాక్యములచేత "విరహము" ధ్వనించుచున్నదే తప్ప "వాచ్యము" చేయబడలేదు. అనగా 'అన్నమయ్య' ప్రతి భావమును "వక్రముగా" ఆవిష్కరించునేగాని వాచ్యముగా చెప్పడు. దీని కుదాహరణముగా ఏ కీర్తనయైనను గ్రహింపవచ్చు.

"తరుణి నీ యలుకకెంతటిదింతినీ వేళఁ
గరుణించఁగదర వేంకటశైలనాథా పల్లవి

ఒకమారు సంసారమొల్లఁ బొమ్మని తలఁచు
ఒకమారు విధిసేఁతలూహించి పొగడు
ఒకమారు తనుఁజూచి వూరకే తలవూఁచు
నొకమారు హర్షమున నొంది మేమఱచు" (12-70)

'దూతీ' ముఖమున నాయికా విరహమును స్వాత్త్వికభావ ద్వారమున కవి చిత్రించుచున్నాడు. సంసారము వొల్లదు ఇచట! 'విషాదమన్న' వ్యభిచారీ భావము. దీనినుండి పుట్టిన వాచికాభినయము విధి సేవలూహించి పొగడుట - తలయూచుట—విషాదము యొక్క అనుభావము. "హర్షమున" మైమరచుట సంయోగ సంబంధమైనది కాదు. కనుక

"పిచ్చినవ్వు" ఇది ఉన్మాథమన్న స్వాత్త్విక భావము. తనను చూచి తానే నవ్వుకొన్నదట. ఇదియు ఉన్మాదమే. ఈ ఉన్మత్తతను కవి బహు విచిత్రముగా చిత్రించినాడు.

"వదలైన మొలనూలు గదియించు నొకమారు
చెదరిన కురులెల్లఁ జెరుగు నొకమారు" పల్లవి

(12–70–3)

ఇది సంయోగాభినయము. కాని ఇచ్చట "వియోగిని" స్మృతి యందున్న సంయోగమును యథార్థముగా తలపోసి ఆ యా పనులు చేసినట్లు వర్ణింపబడుచున్నది. ఇది ఉన్మాదావస్థ.

ఇట్లు "అన్నమయ్య" 'విరహిణి' అయిన నాయికను అనేక భంగిమలలో చెక్కినాడు.

## సంయోగ పకృతి

"పద కవితా పితామహుడు" సంయోగ శృంగార చిత్రణమును కూడా అద్భుతముగా చేసినాడు. కొన్నిచోట్ల సంస్కృతమున చిత్రించుట జరిగినది.

"అహో సురతవిహారోయం
సహజ పరాజయ శంకానాస్తి పల్లవి

యమునాకూలే సుమలతాగృహే
విమలసైకత వివిధస్థలే
రమణీరమణౌ రమతస్తయోః
ప్రమదస్య పరాత్పరం నాస్తి

రజనీ కావా ప్రాతః కింవా
త్యజనం భజనం తత్కాలంవా
విజయః కోవాజయః కోవా
భుజపరిరంభ స్ఫుటంనాస్తి

చీనాంశుక రంజిత మేఖలావి
  తానే జఘనం తరతి సతి
  మానవికలనే మానినీమణో
  హీనాధిక పరిహృతిం నాస్తి

ఆదిదేవ పీతాంశుక బద్ధా
  స్వేద సురభి కాశ్మీరజలం
  సాదురుంహ్యా లజ్జావివశతయా
  ఖేదేన వచః కించిన్నాస్తి

వరకుచాగ్ర సంవ్యానం కరేణ
  హరౌ పరం పరిహరతి సతి
  సరసలోచనంచల వివశతయా
  తరుణ్యాం చైతన్యం నాస్తి

సురతాంతశ్రమ సుఖం కింవా
  వరలజ్జా సావా కావా
  పరవశతను వైభవం కింవా
  నిరతాం తయోా నిక్ృతిం నాస్తి" (12–78)

ఇందు రాధా మాధవుల సంయోగము వర్ణింపబడినది. ఈ వర్ణన యందొక క్రమవిన్యాసము గోచరమగుచున్నది. వారిద్దరు 'యమునా తటమందలి పొదరింట సమావేశమయినారు. ఇది మొదటి రణభావము తరువాత రెండవ చరణము నందు 'పరిరంభము' కౌగిలింత తరువాత చరణము "చీనాంశుక" పరిత్యాగమును, తరువాత 'మాధవుని' పీతాంశుకము నందు స్వేద సురభి కాశ్మీరజలమును తరువాత హస్తము 'రాధిక' కుచాగ్రమున యందు అగుట, తరువాత "సురతానంతశ్రమ" చేత ఆమె సుఖించుట, లజ్జించుట, తరువాత చందన వాయువులు వీతెంచుట. ఇట్లు సంయోగ శృంగారము సాంగోపాంగముగా వర్ణింపబడినది. అది భాషాబద్ధమే స్పష్టముగా భాసించుట లేదు.

చాల చోట్ల తెలుగునందే 'సంయోగ శృంగారము' వర్ణింపబడుట ఉన్నది.

"తురుము నీవియు జార తొయ్యలి వెరగంద
 సిరుల బరవశము పేసితిగా నీవు

కొమ్మమోవి నీకు బిల్లగోవిగాగ నిడుకొని
 కుమ్మరించుగుత్తుకలో గులుకుచును
 తమ్మలపు రసము చిత్తశిగా గురియుచు
 చిమ్మిరేగ రాగము నించితివిగా నీవు.

పడతి గుబ్బలు నీకు బాంచజన్యములుగా
 కదిపోని మొనలోలి గదియ నొత్తి
 తడయక మదనయుద్ధము గెలిచితినంటా
 వొడలి చెమటలార నూదితిగా నీవు

వెలదివీపిది నీకు వీణె వోళవుగా
 ములువాడి కొనగోళ్ళ మెపి మోపి
 కలసి కౌగిటను వేంకటగిరి విభుడ నీ
 మెలుపుగళల తంత్రి మీటితిగా నీవు (12–116)

ఇందు వర్ణింపబడినది సంయోగమైనప్పటికి ప్రబంధ స్థాయికి దిగజారలేదు. ఎందుచేత? ననగా అతడు నాయికాధరమును 'పిల్లన గ్రోవి' గా చేసికొన్నాడు. పడతి గుబ్బలు అతని చేతిలో "పాంచజన్యము లయినవి". ఆమె "వీపు" అతనికి వీణె అయినదని చెప్పినది. శృంగార మయినప్పటికి, స్థాయి ఉన్నతము పిల్లనగ్రోవి పాంచజన్యాది శబ్దము చేత శృంగారము "దివ్యసీమ" కెగసినది.

"ఏమిటికి జింత యిదె నీకు
 ప్రేమపు బెండ్లి చెరసెగా నీకు పల్లవి
కలికి నీ చూపుల కలువదండలు దెచ్చి
 తలకకాతని మెడ దగుల చేసె

మొలక నగవుల నీ ముత్యపు సేసలు చల్లి
తొలగఁని పెండ్లి దొరకెఁగా నీకు"                (12–120)

ఈ కీర్తనలో నాయికా నాయకులు వివాహము చిత్రముగా వర్ణింపబడినది. ఆమె చూపులే కలువదండలై, అతని కంఠము నలంకరించినది. నగవులే 'ముత్యాలసేసలయినవి' ప్రేమకర గ్రహణము చేసుకొన్నవి. కాకలే కాలుదొక్కినవి. అతని హృదయ మనెడి "తామర" పూవుల సెజ్జపైన పవళించినది. ఇది విచిత్రమైన కీర్తన. వీరి వివాహము సాంఘికము కాదు "భక్తుని" యొక్క అంతరంగము నందు జరిగిన ఒకానొక లోకాతీత విషయము. అందుచేత నాయిక తన మనస్సులో నున్న నాయకుని మెడలో చూపులే పూదండలుగా వేసినవి. ఇట్లే ఈ కీర్తనంతయు అన్వయించుకొన్నచో ఇచట నాయిక భక్తుడైన జీవుడు తప్ప బాహ్యస్త్రీ కాదు కనుక ఇచట శృంగారము బాహ్యము కాక అంతరాత్మ సుఖమగుచున్నది. సర్వత్ర ఇట్లే అన్వయించుకొన వలయును.

కొన్ని చోట్ల చెలికత్తె నాయికకు "సంయోగవిద్య" నుపదేశించును.

"మారుకు మారు సేయ మఱచి నీ వంతలోనె
నేరములెంచుకొనేవు నేఁటిలోనే తప్పెనా

చొక్కపు నీ గుబ్బలపై జాజపు నేఁతలవలె
చిక్కులు జీరలువారఁ జించెనాతఁడు
తెక్కుల నీ పూఁకకుండి తెలిగన్నుల నీళ్ళు
గుక్కేవు నీ చేతులేమి కూరగోయఁ బోయెనా

ముసిముసి నగవుల మోవిమీఁది కెంపులవి
కసిగాటు సేఁతలనే కప్పె నతఁడు
అసురుసురై నీవు అతనిఁ జేయఁగలేక
వుసురనేవప్పుడేమి వూరలేక వుంటివా                (12–171)

కాని ఇందు నీవు పూఁదకుండి తెలిగన్నుల నీళ్ళుగుక్కుచున్నావు తప్పు. నీ "మోవి" మీద నతడు కెంపులు గురిపించినాడు. నీ విపుడ

డసురుసు అనుచున్నావు కాని అతనిని ఏమిచేయలేక పోయితినని నాయిక "చతుర" అయిన దూతిక "సంయోగ విద్య" నుపదేశించు చున్నది. ఇంతవరకు ఇది లౌకిక నాయికా నాయకులకు వర్తించును చివరి చరణమున మహాకవి ఇట్లనుచున్నాడు,

"కూరిమి నీ కౌఁగిటిలోఁ గూడి నీ చిత్తమనెడి
పూరిలోనఁ గాఁపురమైవుండె నాతఁడు
వేరులేని మహిమల వెంకటేశుఁడతనిమై
చూరగొంటి వప్పుడేమి జోడువెట్టుకుండెనా" (12–171)

అనుటలో అభ్యంతర శృంగార రసమగుచున్నది. అది "జీవేశ్వరుల సమైక్య రూపమైన ముక్తి" అయినచో పై రీతిగా లౌకిక నాయికా నాయకుల శృంగారము నేలవర్ణించ వలయునన్నచో, ఇట్లు వర్ణింపకుండిన యెడల శృంగార రసము కాకుండపోయి భక్తిభావము లేదా నీ రసమైన వేదాంత మగును. కనుక ఇందలి శృంగారము ను ఇట్లే చూడవలయును. కాని "అన్నమయ్య" ఎచ్చటను సంభోగము ను పచ్చిగా ఉదాహరించలేదు. ఉదాహరణమునకు ఈ కీర్తనను చూడవచ్చు.

"ఉరకుంటే నన్ను నుండనియ్యావు ఇంత
పేరుకుచ్చి తిట్ట నన్నుఁ బ్రియుమా నీకు పల్లవి

బుజముపైఁజేయి వేసి బుజ్జగించేవు ఇంత
నిజమా నామీఁద నీ కరుణ
భజన మెరయ నన్నుఁ బచ్చి సేపేవు ఇంత
గజరుఁజేఁతలకోపఁగలనా యిఁకను

కాలుమీఁదఁ గాలువేసి కరఁగించేవు యింత
మేలా నాతోడి సమేళములు
వాలుకచూపుల నాకు వాఁడివెట్టేవు యింత
యేలికవై యిటుసేయనేలా యిపుడు

చక్కఁదనమిపి నాది జట్టిసేసేవు నా
చెక్కుల రేకలు వ్రాయఁ జిత్తగించేవు
చక్కని వేంకటగిరిస్వామి నీవు యిట్టే
దక్కిన నన్నింతసేయఁదగునా యిఁకను" (12–243)

అని బుజ్జగించుటయు, బ్రతిమలాడుటయు, చెక్కుల మకరికా పత్రములు వ్రాయుటయు మొదలగు శృంగార క్రీడలే వర్ణింపబడుట గమనింపదగినది. కావున ఇందలి శృంగార రసము "దివ్యము" దీనినే కొందరు "మధురభక్తి" అన్నారు ఒక చోట.

"నేలెవ్వరునేల నీకింక లో
లోనె వలపు లోఁచీఁ బోవయ్యా పల్లవి

"కలువరేకులు నీకుఁ గానుక యిచ్చినదట
చెలఁగి నీవెందో విచ్చేయఁగాను"

"చిగురుఁదేనెలు నీపై చిలకించినదట
నగవు నీ వెందో నగఁగాను"

"మోవిపండు నీకు మోవినిచ్చినదఁట
మావికింద నీవు మలయఁగాను
శ్రీవేంకటేశ యిచ్చితివి కౌఁగిలి నాకు
నీ వెందు వలచినా నేనే పోవయ్యా" (12–102)

ఇందులో "నాయిక" మొదట ఖండితగా కన్పించి చివరి వాక్యమున సర్వనాయికా మూర్తి తానే యన్నట్లు మాట్లాడుచున్నది. నిజమునకంతే. ఇందలి నాయికలు, ఒక వ్యక్తియే. ఆ నాయిక పేరు అన్నమాచార్యుడు లేక వైష్ణవుడు లేక జీవుడు లేక భక్తుడైన జీవుడు. అందుచేత ఈ శృంగారము మధురభక్తి యని వైష్ణవ భక్తులందరు. అందుకే అన్నమాచార్యుడు చాలా చోట్ల ఈ శృంగారమును అంతరము దప్ప బాహ్యము గాదని చెప్పెను.

"ఇదిగాక సౌభాగ్య మిదిగాక తపము మఱి
యిదిగాక వైభవంబిఁక నొకటి కలదా పల్లవి

అతివ జన్మము సఫలమై పరమయోగివలె
నితర మోహాపేక్షలిన్నియును విడిచె
సతికోరికలు మహాశాంతమై యిదె చూడ
సతత విజ్ఞాన వాసనవోలె నుండె

శ్రీ వేంకటేశ్వరుని( జింతించి పరతత్త్వ
భావంబు నిజముగాఁ బట్టెఁ జెలియాత్మ (12-17)

ఈ కీర్తనలో నాయిక మోహాపేక్షలన్నియు విడిచి "పరమయోగి" వలె నయినదనియు తరుణి హృదయము విభునిమీద లగ్నమైనందున ఆనందసంపదకు నెలవైనదనియు మనోజయముచేత ఆమె మనోభావము నిశ్చలమైనదనియు శ్రీ వేంకటేశ్వరుని చింతించుట చేత ఆమె ఆత్మలో పరతత్త్వ భావము ప్రతిబింబించినదనియు చెప్పినది. ఇదియంతయు "జీవేశ్వర సమైక్యతా తత్త్వమును బోధించు విషయమే.

"చాలుఁజాలును భోగసమయమున మైమఱపు
పాలుపడునట యేఁటి బ్రదుకురా వోరి పల్లవి

"ఇందుముఖి నినుఁ గౌఁగిలించి లోపలి జగము
కందునని నీ బిగువుఁ గౌఁగిలే వదలే"

"నెలంత నీ వాలుఁగన్నులు మూసి జగమెల్లఁ
గలయఁ జీఁకటైన గక్కనను వదలె"

"కొమ్మ నీవురముపై గోరు దివియుచు నాత్మ
నిమ్మెన ననుఁదాక నిద్దరినిఁ దాఁకె" (12-45)

అన్న కీర్తనలో కేవలము "ఆధ్యాత్మిక శృంగారము మాత్రమే చెప్పబడినది" దీనికి కేవలము వ్యతిరేకముగా కన్పించు కీర్తనములు అనేకములు.

"కలికితనమునఁ నాదు కప్పురపుఁ దమ్ములము
తులికి నీ వదనమునఁ గుమ్మరించి
పలచనగు గోళ్ళ నీ పగడవాతెర నొక్కి
చెలువమగు నునుగంటి సేయుటెన్నఁడురా" (12–54)

ఇచట కేవలము లౌకిక నాయికా మనస్తత్త్వము వర్ణింపబడినది. ఇందుచేత ఆధ్యాత్మిక శృంగారమే బాహ్యశృంగారముగా, వర్ణింపబడుచున్నదని చెప్పవలయును. ఇందుచేతనే అన్నమయ్య పైరెంటిని సమన్వయించుచు "జీవేశ్వర సంయోగమే" ఇచట శృంగార రసముగా చిత్రింపబడుచున్నదని ఇట్లను చున్నాడు.

"దొరకెఁగా పూజ కందువపూజ నీ
విరహపు తనుతావి విరవాదిపూజ పల్లవి

కలికి నీ కనుచూపు కలువరేకులపూజ
లలన నీ నగవు మొల్లల పూజ
తలపోఁత చింత చిత్తపుఁ గమలపు పూజ
చలివేఁడి పూర్పు నీ సంపంగి పూజ

"ఘనతమైఁ గూడి వేంకటపతి మోము సోఁ
కిన నీదుమోవి మంకెనపూవు పూజ" (12–95)

అని నాయిక సర్వాంగములు నాయకుని పూజా వస్తువులుగా చిత్రించినాడు. దీనిచేత వైష్ణవ శాస్త్రములు చెప్పు "శరణాగతి" ప్రపత్తులే ఇచట "శృంగార రసముఖ మూర్తిని" గ్రహించెను. కనుక "శృంగార రసము" "మధురభక్తి" రెండును ఒకటే. కాని భక్తి—భక్తిగా చిత్రింపబడుట పురాణములందు జరుగు పని దప్ప కావ్యములందు గాదు. కావ్యము లందు భక్తి వక్రముగా చిత్రింపబడి శృంగార రస మాధుర్యమగుచున్నది. అనగా తత్త్వ శాస్త్రము లు చెప్పు భక్తిని "కవి" శృంగార రసముగా పరిణమింపజేయును. ఈ పరిణామము వక్రతా ముఖమున జరుగును. ఈ వక్రత కవి మనో వ్యాపారమని కుంతకు డన్నాడు.

ఇందుచేతనే అన్నమాచార్యుల యందు రెండు వ్యక్తిత్వములు చూడదగి యున్నది. ఒకటి వైష్ణవ భక్తుడు—రెండు "కవి" మొదటివాడు వ్రాసిన ఆధ్యాత్మిక సంకీర్తనలు వ్రాయగా రెండవవాడు "శృంగార సంకీర్తనములు" వ్రాసెను. రెండును ఒకటే. అయినను శృంగార సంకీర్తనల పద్ధతి వేరు.

"ఏమొకొ చిగురుటధరమున యెడనెడఁ గస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా పల్లవి

కలికి చకోరాక్షికిఁ గడకన్నులు గెంపై తోఁచిన
చెలువంబిప్పుడిదేమో చింతింపరె చెలులు
నలువునఁ బ్రాణేశ్వరుపై నాఁటిన యాకొన చూపులు
నిలువునఁ బెరుకఁగ నంటిన నెత్తురు గాదు గదా

పడఁతికి చనుఁగవ మెఱుఁగులు పైపైఁబయ్యెద వెలుపల
కడు మించిన విధమేమో కనుఁగొనరే చెలులు
ఉడుగని వేడుకతోఁ బ్రియుఁ డొత్తిన నఖ శశి రేఖలు
వెడలఁగ వేసవికాలపు వెన్నెల గాదు గదా

ముద్దియ చెక్కుల కెలఁకుల ముత్యపు జల్లుల చేర్పుల
వొద్దిక లాగు లివేమో వూహింపరె చెలులు
గద్దరి తిరువేంకటపతి కామిని వదనాంబుజమున
అద్దిన సురతపుఁ జెమటల అందము గాదు గదా" (12-82)

ఈ కీర్తన "అన్నమాచార్య" వైష్ణవ భక్తి యొక్క శృంగార స్వరూపము. ఇంత పవిత్ర సుందరముగా శృంగార రసమును చిత్రించి నాడు గనుకనే భగవంతుడంత వానితో ఆ మహాకవి ఇట్లన్నాడు.

"దాచుకో నీ పాదాలకుఁ దగ చేసిన పూజలివి
పూచిన కీరితి రూప పుష్పములివి యయ్యా
వొక్క సంకీర్తనే చాలు వొద్దికై మమ్ము రక్షించఁగ
తక్కినవి భండారాన దాచివుండనీ" (29 సంపుటము)

# అనుబంధము

## అన్నమాచార్యుల జీవిత సంగ్రహము

## అన్నమాచార్య జీవిత చరిత్రము

సంకీర్తనాచార్యుడగు అన్నమాచార్యుని జీవిత చరిత్రను అతని మనుమడగు "తాళ్ళపాక చిన్నన్న" "ద్విపద" లో రచించెను.

ఈ గ్రంధమును క్రీ, శ. 1949 వ సంవత్సరములో T. T. D. (టి. టి. డి.) అధ్వర్యమున కీ. శే' వేటూరి ప్రభాకరశాస్త్రిగారు పరిష్కరించి పీఠిక వ్రాసిరి. "అన్నమాచార్య" చరిత్రను గూర్చి చిన్నన్న రచించిన గ్రంథములోనే గాక, అన్నమాచార్యునిచే రచింపబడిన సంకీర్తనలను బట్టి కూడా అతని చరిత్రము మరికొంత విశదమగును. కీ శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు అందు ఎన్నో ఉదాహరణములు పీఠికలో చూపించినారు.

అన్నమాచార్యుని చరిత్రకు మునుపు ఆయన వంశజులను గూర్చి "The Tallapakam Poet Works - 1936 - Vol. III" లో ఒక పట్టిక చూపించినారు. ఆ పట్టికలోని సారాంశమిది.

తాళ్ళపాకవారి వంశము

భరద్వాజఋషి
నారాయణయ్య I
విఠలయ్య I
నారాయణయ్య II
విఠలయ్య II
నారాయణయ్య III

నారాయణసూరి
ఇతని భార్య లక్కమాంబ

వీరి కుమారుడు
అన్నమాచార్యుడు

తాళ్ళపాక అన్నమాచార్యుడు – భార్యలు

తిమ్మక్క
నరసింహకవి – ఈమె కుమారుడు

అక్కాంబ
తనయుడు
పెద తిరుమలా చార్యుడు

అన్నమాచార్యుని మనుమలలో ముఖ్యుడు "తాళ్ళపాక చిన్నన్న" (తాళ్ళపాక చినతిరుమలాచార్యులు)

తాళ్ళపాక అన్నమాచార్యులు, ఇతని భార్యలు తిమ్మక్క మరియు అక్కాంబ. తిమ్మక్క కుమారుడు "నరసింహకవి" ఈయన భార్యలు "నాంచారమ్మ" "అనంతమ్మ". అన్నమాచార్యుని రెండవ భార్య కుమారుడు పెద తిరుమలా చార్యుడు. తిరుమలాంబ తిరుమల కొండమార్యుని భార్య నాంచారమ్మగారి తనయుడు నారాయణయ్య, అనంతయ్య తనయుడు అప్పలార్యుడు. రెండవ కుమారుడు "అన్నమార్యుడు" తిరుమల కొండమార్యుని కుమారుడు రేవణూరి వేంకటాచార్యుడు. పెదతిరుమలయ్య కుమారుడు చినతిరుమలయ్య భార్య పెద మంగమ్మ – వీరి కుమారుడు తిరువేంగళప్ప, అన్నయ అక్కాంబ కుమారుడు పెద తిరువేంగళనాథుడు. చిన్నన్న కోనేటి తిరువేంగళనాథుడు మొదలగునవి వీరి వంశజుల వివరములు-

## తాళ్ళపాక వంశమున ముఖ్యులు

(1) అన్నమాచార్యుడు–భార్యలు–తిమ్మక్క, అక్కాంబ

(2) పెదకుమారుడు నరసింగన్న
రెండవ కుమారుడు పెద తిరుమలాచార్యుడు

(3) పెద తిరుమలయ్యగారి పెద కుమారుడు చిన తిరుమలయ్య

(4) తాళ్ళపాక అన్నయ్య

(5) ఈతని నాల్గవ కుమారుడు "కోనేటి తిరువేంగళనాథయ్య"

(6) తాళ్ళపాక తిరువెంగళప్ప – (ఈతడు చిన తిరుమలాచార్యుని కుమారుడు)

(7) రేవణూరి వేంకటాచార్యుడు (అన్నమాచార్యుని దౌహిపుత్రుడు)
తిరుమలాంబ – తిరుమల కొండమార్యుల కుమారుడు.

అన్నమాచార్యుడు జన్మించిన సంవత్సరము, తాళ్ళపాక వారు లిఖించిన రాగి రేకులలో మన కీ విధముగా కన్పించును.

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు ౧౩౪౬ అగు నేటి క్రోధి సంవత్సర మందు తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించిన పదారు యేండ్లకు తిరువేంగళనాథుండు ప్రత్యక్షమైతేను అది మొదలు గాను శాలివాహన శక వరుషంబులు ౧౪౨౪ అగు నేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౨ నిరుధానకు తిరువేంగళనాథుని మీఁదను అంకితముగాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చెసిన శృంగార సంకీర్తనలు.

పై ఆధారమును బట్టి అన్నమాచార్యులు అవతరించిన సంవత్సరం క్రోధి. అది క్రీ. శ. 1424 వ సంవత్సరము అని పండితులనుచున్నారు.

తాళ్ళపాకవారి స్వస్థలము:—

"తాళ్ళపాక" గ్రామము "పొత్తపినాడు" లో గలదు. తాళ్ళపాక యింటిపేరు కూడ అయినది. ఈ "తాళ్ళపాక" గ్రామము సహజ సుందరముగాను, ప్రకృతి రమణీయకము కలది. కోవెలలతో నిండినది. ఈ తాళ్ళపాక గ్రామము నేడు కడప జిల్లా రాజంపేట తాలూకాలో నున్నది. ఇచ్చటనే అన్నమాచార్యుని బాల్యము గడచినది. ఈ తాళ్ళపాక గ్రామము సర్వదేవతలకు నిలయము.

---

1. 12 వ సంపుటము ప్రారంభమున గల వివరము.
2. అన్నమాచార్య చరిత్ర పుట 3
3. గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారి పీఠిక—12 వ సంపుటము

   మరియు తాళ్ళపాక కవుల కృతులు—వివిధసాహితీ ప్రక్రియలు—

   పుట 95—Dr. V. అనందమూర్తిగారు
4. అఖిల దేవతలకునిది యాటపట్టు

   నిఖిల సన్మానులకు నిజ నివాసంబు (అ.చ.పు 4)
5. చక్కని గ్రహములుచ్చమున మూఁడలర అనుప లగ్నమందు వైశాఖమున విశాఖను జగంబున నుల్లసిల్లె జనియించె నన్నమాచార్యుండు (అ. చ. పు. 9-10)

అన్నమాచార్యుని పుట్టుక:—

"నారాయణసూరి" అక్కమాంబ" లకు శ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహముచే గుడిగంట అంశమున జన్మించెనని ఒక ప్రతీతి. "బిరుదుగజ్జియలు ముప్పిడి కఠారంబగు నందకాంశమున వైశాఖ, విశాఖ నక్షత్రమున చక్కని గ్రహము లుచ్చమున మూఁడలర" అన్నమాచార్య జన్మించినాడు.

మతము:—

తాళ్ళపాక వారు తొలుత నందవరీక నియోగి బ్రాహ్మణులు—ఋగ్వేదులు అశ్వలాయన సూత్రులు, భరద్వాజగోత్రులు, ఘనవిష్ణుఁడును మౌనిచే వైష్ణవమును స్వీకరించి వైష్ణవుడయినాడు అన్నమాచార్యుడు. తదుపరి వారు అంతయు వైష్ణవులుగానే ఉండిపోయిరి. ఈ మత విషయమున గౌరిపెద్ది రామసుబ్బశర్మగారు 12వ సంపుటమున పీఠికలో ఒక ఐతిహ్యమును వ్రాసినారు.

బాల్యము:—

అన్నమాచార్యునికి తల్లిదండ్రులు ఉచిత కాలములోనే జాతకర్మాదులు చేయించిరి. అన్నమాచార్యుని పిన్నతనమున "అన్నప్ప అన్నమార్య, అన్నయ్య" అని ముద్దుగా పలుకుచుండిరి. ఈతడు చిన్నతనముననే బుద్ధిమంతుడై పంచ సమంబులైనంత నియతిియై గురుఁడు పనీతుని గావించి, నయవేది నధ్యయనంబులు సేయించెను. అన్నమాచార్యునికి వెన్నునివరముచే విద్యలన్నియు అమితంబుఁగుచు జిహ్వా రంగ సీమ పైకివచ్చి నాట్యమాడినవి అతడు ఆడిన మాటెల్ల అమృత కావ్యముగా, పాడిన పాటెల్ల బరమ గానముగా నైనది. ఇటువంటి సమయమున భగవద్భక్తి పరాయణుడగు అన్నమయ్యకు తన ఇంటి యందలి పెద్దలు పనులు చెప్పుచుండిరి. ఒక నాడు పశువులను పచ్చిగడ్డి కోయుచుండగా చిటికిన వ్రేలు కొడవలిచె కోసుకొనగా మిక్కిలి

1. చక్కని గ్రహము లుచ్చమున మూఁడలర
అనుపమలగ్నంబునందు వైశాఖ
మున విశాఖను జగంబున నుల్లసిల్ల
జనియించె నన్నమాచార్యుండు (అ.చ.పు. 9, 10)

2. అన్నమాచార్య చరిత్ర పుట 11

బాధపడి "ఛీరోతయని" తలచి "కొడపలి" నేలపై బడవేసి "నెన్నటి చుట్టంబు లిటువంటివారా—లెన్నటిబంధుండనేను వారలకు" అనుచుతల్లి దండ్రి, గురువు. దైవము ఎల్ల సంపదలు శేషాద్రినాథుడే అని భావించి ఆ దారినే "గోవిందా గోవిందా" అను వరుసల వారి వెంట ఒంటరిగా ప్రయాణమై తిరుపతి చేరెను. దిగువ తిరుపతినగల "గంగమ్మ" దేవతను దర్శించెను.

తిరుమల చేరుట:—

తరువాత వేకువ జామున తిరుమలకు ప్రయాణమయ్యెను. మార్గమున గల "అడవరి నరసింగని" పూజించి" తలమేలు గుండుని దర్శించి పెద్దయెక్కుడును. కపురంబు కాలువను దర్శించి మోకాళ్ళ పర్వతమును జేరెను. తెలియక చెప్పులు ధరించిన వాడి, మిక్కిలి ఆకలిచేత శరీరపు బడలిక చేత సమీపమున గల ఒక యెదురు పొద దగ్గర సొమ్మ సిల్లి నిద్రించుచుండెను. అంత అలివేలి మంగ ప్రత్యక్షమై బాలునికి చెప్పుగాలతో కొండను ఎక్కరాదనిజెప్పి దివ్యప్రసాదంబులిచ్చి అకలిదీర్చి "కందర్ప జనకుని గనజేయు మార్గమును సూచించి అదృశ్యమయ్యెను. అంతట ఆ బాలుడు మేలుకొని ఇది కలయా —నిజమా! అని చివరకు నిజమని తలంచి. ఆ అలిమేలి మంగకు" నమస్కరించి మిగుల ఆశ్చర్యము చెంది ఆలిమేలి మంగ తన కేల వరప్రసాద భావమున పరమ సారస్వత పారీణుడగుచు సరసకవిత్వ వాఛా ప్రౌఢి మెరసి అలమేలి మంగకు అనుమార్గమున సులభ రీతిలో ఒక్క శతకంబు చెప్పెను. ఇదియే "మంగాంబికా శతకము".

శ్రీ వేంకటేశ్వరుని దర్శించుట:—

ఆ బాలుడు తిరుమల చేరి స్వామి పుష్కరిణిలో స్నానమాడెను. పెదగోపురమును దర్శించెను. నీడ తరగని చింతచెట్టును చూచి గరుడ స్తంభమునకు సాష్టాంగ నమస్కారము చేసెను. "చంపక" ప్రదక్షిణము నకు వచ్చెను. మరియు దివ్య ప్రసాదము నిచ్చు ప్రదేశములను

I. అన్నమాచార్య చరిత్ర పుట 12

III. "దొడగిన చెప్పుగాలతోడనే మిగుల బడలిక నొకరాతిపై శయినింప నేను" || అ. చ. పు 12 — అ. చ. పు. 15

సది గోపురములను. శ్రీవివాసుల భాష్యకారులను. నరసింహుని. జనార్ధనుని, అలిమేలి మంగను, యాగశాలను, ఆనంద నిలయమును, కళ్యాణమంటపమును. బంగారుగరుడుని, శేషుని. పునుగు చుట్టల కాచి తైలము వడియుగార్చు ప్రదేశమును, స్వామిని స్తుతించు చిలుక. పంజరములను, శ్రీ బండారమును, బంగారు గాదెలను, బంగారు వాకిటిని దర్శించి స్తుతించి లోనికేగి పులకించిన దేహము కలవాడై శ్రీ వైకుంఠనాథుని దివ్యమంగళ విగ్రహమును కనుల కరువేల్ల దీరునట్లు సేవించెను.

"చూచితిని అఖిలాండ కర్తయైన శ్రీనివాసుని చూచితిని. నా తనివి దీర భగవంతుని వేడుకొంటిని" అని ఆ బాలుడు పాడుకొనుచుండగా అచ్చటగల భక్తాదులు అతనికి తీర్థ ప్రసాదములిచ్చుచు దీవించి పోయిరి. ఆ రాత్రి అక్కడే శయనించెను. మరుసటి రోజున "పాపనాశనము" "పాండవదేవనామాది" పుణ్యతీర్థములందు స్నానము చేసి తన బట్టలుతుకుకొని అవి ఆరునంతలో "వితత వృత్తంబుల వేంకటపతి శతకంబు కుతుకంబుగా సమకూరచేసెను. శుచియై ఆ బాలుడు గుడిముందట ఆ శతకమును పఠింపగా తాళము వేసిన తలుపు లూడి తమంతటనే తెరచుకొన్నవి. తన మానమున మరొకసారి ఆ శతకమును పంపగా "పెట్టిన ముత్యాలపేరాయశోద పట్టి పాదములపైఁ బడఁ బ్రసాదించె" అప్పటికే ఆలయపుటర్చకులు బాలుని మహిమను గని ఆశ్చర్యము చెంది యుండిరి. అప్పుడే ఆ బాలునికి వైఖసానార్చకులు పొగడి "శఠగోపముతో" దీవించిరి.

ఆ విధముగా అన్నమయ్య హరినామస్మరణము చేయుచు ఒక చల్లనైన పంచ తిన్నెమీద పరుండెను. అచటికి ఘనవిష్ణుండను మౌని భగవంతుని ఆజ్ఞచే వచ్చెను. అతనికి కలలో శ్రీ వేంకటేశ్వరుడు గన్పించి "నల్లని చిన్నవాడు, నిరంతరము, నన్ను గురించి స్మరణము చేయువాడు ముద్దుగొలిపెడు వాడు వచ్చును. ముద్రాధారణ పంచసంస్కారములు చెయుమని చెప్పెను. కావున భగవంతుడు చెప్పిన గుర్తులుగల

1. అ. చ. పు. 24 2. అ. చ. పు. 26 3. అ. చ. పు. 27

ఆ బాలుని చూచి మిక్కిలి ఆనందించి ఆ బాలునికి వేదమార్గాను సారముగా ముద్రాధారణ గావించి శంఖ-చక్రాంకితుని గావించి పంచ సంస్కృతులు గావించెను. వైష్ణవునిగా మార్చెను. ఆ నాటి నుండి అన్నమయ్య వైష్ణవుడయ్యెను. ఆ వంశమెల్ల వైష్ణవమయ్యెను.

ఆ ముని "శరణాగతి" ధర్మములను గూర్చి అన్నమయ్యకు ఉపదేశించెను. అచట కొంత కాలము గడపెను. అతనిని వెదకుకొనుచు అతని తల్లి కుమారుని చూచి ఇంటికి రమ్మని పిలిచెను. మొదట పోవు టకు యిష్టపడని అన్నమయ్య గురువు నాజ్ఞను కాదనలేక తన తల్లితో గలసి "తాళ్ళపాక" గ్రామమునకు వెళ్ళెను.

## వివాహము:-

నవ యౌవనమున ఉన్నవాడు గనుక అతని తల్లిదండ్రులు అతని వివాహ ప్రయత్నములు బంధువుల ఇండ్లలో జరిపిరి. భగవంతుని అను గ్రహముతో అన్నమాచార్య తిరుమలాంబ అక్కమాంబ అను ఇద్దరు కన్యలను వివాహము చేసికొనెను. మంచి ప్రాయమున నున్నప్పుడే వేంకటేశ్వరునిపై అనేక శృంగార సంకీర్తనలు రచించెను. ఈ విధముగా కొంత కాలము దాంపత్య జీవితము అనుభవించెను.

"అహోబిల నరసింహ" స్వామి గురువై తానె త్రిదండమును, మంతములను అనుగ్రహింపగా "హయగ్రీవుని" అనుగ్రహమును గలిగి సన్యాసియై వేదాంత దేశికుని సంప్రదాయమును అనువర్తించు చున్న "శఠగోప" ముని వద్ద సకల వేదాంత శాస్త్రములను "అన్నమయ్య" అభ్య సించెను. మంచి ప్రాయముననే 1 రామాయణము నంతయు సంకీర్తన రూపములో రచించెను. ఈ రచనా పద్ధతి జగన్మోహనముగా ప్రసిద్ధికెక్కినది.

---

1 చూడుము అన్నమాచార్య చరిత్ర పుట-30

## సాళువ నరసింగరాయలు అన్నమయ్య దగ్గరకు వచ్చుట:—

అన్నమాచార్యుని కీర్తనములలో హరిభక్తిని, సంకీర్తన రచనా నైపుణ్యమును గానరక్తిని. తలపోసి ప్రజలు ఇతడు "నారదుడో—లేక తుంబరుడో" కాక వీరి వలె తిరుగు "గానగంధర్వుడో" అని పొగిడిరి. ఈ విషయములు తెలిసిన "టంగుటూరి" నేలు "సాళువ నరసింహరాయలు" సపరివారముగా అన్నమాచార్యుని వద్దకు వచ్చి గానుకలిచ్చి నమస్కరించి "శ్రీ కృష్ణుని మన్ననఁ గ్రీడి భూచక్ర మేకచక్రంబుగా నేలిన పగిది" నీసహాయమున ఈ సువిశాల సామ్రాజ్యమును పరిపాలించెదనని ప్రార్థించెను. తమకు ఉచిత రీతిలో సలహాలు ఇచ్చి మా పూజలు స్వీకరించి రక్షింపవలసినది అని వినయముగా రాయలు విన్నవించగా "అన్నమయ్య" అంగీకారమును తెలిపెను. అంతరాయలతో కూడి టంగుటూరు చేరి "కేశవమూర్తి"ని దర్శించి ఆ గుడి సమీపమున గల సౌకర్యములు గల ఒక "నగరి" లో నివసించు చుండెను. ఆ రాజు తన సంపద యంతయు "అన్నమయ్య" అని భావించుచు హితునిగా, గురునిగా. అన్నమయ్యనే తలపోయుచుండెను.

## విజయములు —

ఈ విధముగ అన్నమయ్య దీవెనలచే రాజు వర్ధిల్లుచుండెను. రాజు బలిశాలియై శత్రుబలమును అణచి విజయనగర సామ్రాజ్యమును చేజిక్కించు కొనెను. రాజధానిని "పెనుగొండ" నుండి పాలన చేయు చుండెను. అన్నమాచార్యుని అచటికే పిలిపించి తనకు గల్గిన విజయము నకు సూచనగా అతనికి నమస్కరించి "కనకాంబరాలు" "అగ్రహారాదులు" ఇచ్చి సేవించు చుండెను. రాయలు లోక ప్రసిద్ధి కలిగిన కీర్తనములు వినిపింపుమని వేడెను. అన్నమయ్య రసరాగ బావముట్టిపడు నట్లుగా వేంకటపతిపై తాను సవరించిన కీర్తనములను పాడి వినిపింపగా కవులెల్ల జేయెత్తి మ్రొక్కిరి రసరాగముట్టిపడుచున్న సంకీర్తనములు అందాల కుప్పగా జేసిన రీతిగా రంగైన రాగ వర్ణనములు పాడుటచేత రాయలు అన్నమాచార్యుని గొప్పగా మెచ్చు కొన్నారు.

---

1 అ. చ. పు. 31 2. అ. చ. పు. 33

రాయలు పొగడుట:—

"రాయలు" అన్నమాచార్యునిచే రచింపబడిన శృంగార సంకీర్త నములలో గల కవిత్వము, శృంగార భావము, "కాళిదాసాదులైన కవులందు" తప్ప తక్కిన కవులందు కనిపించదు. వినిపించదు, అని పొగడెను. అంతేగాక పచ్చల కడియాలు, కెంబట్టు కుళాయి మొదలగు ఆభరణములు నిచ్చి సత్కరించెను. తన "నగరు" ప్రక్కన ఇంకొక "నగరులో" అన్నమాచార్యునికి నివాసము ఏర్పాటు చేసి అన్నమాచార్యుచే శ్రీ వేంకటేశ్వరునిపై వినుతులు వేడుకలు గల కీర్తనలు పాడించుకొనుచు ఆనందముగా వినుచుండెను. ఈ విధముగా రాజసముతో అధిక వైభవముతో అన్నమాచార్యుడు వెలుగొందెను.

రాజధిక్కారము—చెఱసాలలో సంకెలలు తొలగుట—రాయల క్షమాపణ:—

ఒక రోజు రాయలు శ్రీనివాసునిపై రచించిన కొన్ని శృంగార సంకీర్తనలు పాడుమని విన్నవించెను. అంత అన్నమయ్య పాడెను. పాడునపుడు సభలో విద్వాంసులు, కవులు, గాయకులు, సామంతులు. రాజబంధువులు, మొదలగు వారు ఆసీనులై యుండిరి. అన్నమయ్య పాడిన సంకీర్తన మిది.

"చెలులార వేంకటశిఖరి నాయకుని
కలికికిఁ గడగంటఁ గనుపట్టునెఱుపు
చెలువ మేగతి నుండెఁ జెప్పరే" యనిన—అని పాడెను.

కీ. శే. వేటూరి ప్రభాకర శాస్త్రిగారు అన్నమాచార్య చరిత్ర పీఠికలో పుట 53 లో ఈ క్రింది కీర్తన ఉదాహరణముగా చూపినాడు.

"ఏమొకో చిగురుటధరమున మెడమెడ గస్తూరి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా" (12 Val. 82)

I. అ. చ. పు. 35 II. అ. చ. పు. 36
III అ. చ. పు. 36 IV అ. చ. పు. 36

ఈ శృంగార సంకీర్తనమును అనేక పర్యాయములు పాడించుకొని "ఆహా! ఇది కవిత్వమని పొగడెను" రాయలు, అన్నమాచార్య మహాత్మ్యమంతయు కండ్లార చూచియు. వినియు గర్వాంధుడై శ్రీ వేంకటేశ్వరునిపై చెప్పిన "ఒక్క శృంగార" పదము వంటిది నా పై జెప్పుమని కోరెను. వెంటనే అన్నమాచార్య "హరీ! హరీ!" అని చెవులు మూసుకొని I "హరి ముకుందుని కొనియాడు నా జిహ్వ నినుఁ గొనియాడఁగ నేర" దని తిరస్కరించి, రాయల నీచపు పలుకులను ఖండించి తమ స్వస్థానమునకు తిరుమల పోవుదునని లేచెను. నిండుసభలో గల రాయలు అవమాన భరితుడై ప్రతీకార బుద్ధితో దిగ్గునలేచి భటులతో II "మూరు రాయరగండ" యని పేరుగల సంకెలలు వేయించి చెరసాలలో బెట్టించెను. ప్రహ్లాదుడు ఏ విధముగా హరిని స్తుతించెనో" అ రీతిగా అన్నమయ్య చెరసాలలోనే శ్రీ వేంకటేశ్వరుని ఈ విధముగా స్తుతించెను.

III "సంకెల లిడువేళఁ జంపెడువేళ
నంకిలి ఋణదాత లాఁగెడువేళ"

అని పాడిన వెంటనే సంకెలలూడిపడెను. ఈ విషయమును భటులు రాయలతో తెలిపిరి. వెంటనే రాయలు పగగొన్న బెబ్బులి పగది" అన్నమాచార్యుని చేరి మరల తన ఎదుట సంకెలలు వేయించెను. నీ మాయలు చెల్లవని కోపించెను. మరల అన్నమయ్య తొలుత పాడిన కీర్తనే పాడెను. వెంటనే "కాలి సంకెల చిటికినవ్రేలి పలుము—చీలలు వీడి చెచ్చెర నూడిపడినఁ" వి. అంత అ భూపతి భయము చెంది అన్నమాచార్యుని పాదాలకు సాష్టాంగ నమస్కారములు చేసి కన్నీరు పెట్టుకొనుచు వణుకుచున్న కంఠముచే, దైన్యముతో "అపరాధిని—అపరాధిని" అన్నమాచార్య కృపఁనను నీవు కృప శరణ్య" అని పలికెను. రాయలు పట్టమహిషి అన్నమాచార్యుని పాదములు పన్నీటితో గడిగి పూజించిరి.

---

I అ. చ. పు. 36 | II అ. చ. పు. 37
III అ. చ. పు. 37 | IV అ. చ. పు. 39

అన్నమాచార్యుని పంపునపుడు "పసిడి యనుసుల చతురంతమున యెక్కించి తనమూఁపున పల్లకి కొమ్మబట్టి యెత్తెను" అన్నమాచార్యు డాతని చిన్ననాటి నుండి బనుపడడబంటుగా గొనియాడుట చేత ప్రసన్నుడై అనుగ్రహించెను. తరువాత రాయలతో అన్నమాచార్యుడు ఈ విధముగా పల్కెను. "ఇప్పటినుండి నివు నరహరి సంకీర్తనము చేయు వారి బరసమునులుగా పరికింప గూడదు" అని మందలించెను. మరియు కృతయుగమున ధ్యానమునకును, త్రేతాయుగమున క్రతువులకును ద్వాపర యుగమున అర్చనలకు మెచ్చి పరమాత్ముడిచ్చెడి యీవు లన్నియు కలియుగమున జలజోదరుఁడు (విష్ణువు) నిజసంకీర్తనమున అనుగ్రహించుననియు చెప్పెను. అప్పటి నుండి రాయలు అన్నమాచార్యుని శేషాద్రి విభునిగా ఆత్మలో భావించి కొలుచుచుండెను. భయభక్తులతో మెలగుచుండెను.

## తిరుమల ప్రయాణము:–

తరువాత అన్నమాచార్యులు రాయలను వీడ్కొని తిరుమలను చేరెను. శ్రీ వేంకటేశ్వరునికి అన్నమాచార్యుడు శృంగార మంజరి చ్ఛందస్సుతో కూడిన రచనను భాషనే భావముచే శృంగార సుందరమైన దానిని రచించి అంకిత మిచ్చెను. అంతట స్వామి అనుగ్రహించి అన్నమయ్యతో "శృంగారమంజరిఁ జేసి శేషాద్రి శృంగ వాసునకు నర్పించి యిచ్చుటయు, స్వామి జగతిన శృంగార సంకీర్తనముల కనపడి మంచి ప్రాయపు వాఁడనయితి" అని చెప్పెను. (చూడుము అ. చ. పుట 41) ఆ స్వామి అనుగ్రహముచే జగతిపై సకల వాచాసుద్ధి గలిగి మహి మాన్వితుడై అన్నమాచార్యుడు ప్రసిద్ధి కెక్కెను.

## అన్నమాచార్యుని మహిమలు:–

అన్నమాచార్యుని మహిమలు రెండు గ్రంథస్థమైనవి. (చూడుము అ. చ. పుట 42–43) ముండిగ్రామము–"మరులుంకు" గ్రామమున గల జీడికంపు పుల్లమామిడి పండ్లను స్వామికి నైవేద్యముగా పెట్టి తాను తినగా అన్నమాచార్యునికి బండ్లుపులిసెను.

1 అన్నమాచార్య చరిత్ర–పుట 39

అపచారము చేసితినని I స్వామిని వేడుకొని ఆ చెట్టును తియ్య మామిడి ఫలములుగా చేయమని కోరగా స్వామి అనుగ్రహించగా అ చెట్టునకు గల మామిడి పండ్లు తియ్యదనము కలిగెనట!

రెండవ మహిమ:— II ఒక పేద బ్రాహ్మణుడు పెండ్లి చేసుకొనుటకై "డబ్బు" అనుగ్రహము కల్గింప వలసినదిగా అన్నమయ్యను ప్రార్థించెను. అన్నమయ్య అటులనే నీ కోరిక నెరవేరగలదనెను. తరువాత ఆ బ్రాహ్మణుడు అట వీధిలోనికి పోవునపుడు ఒక రాజు వానిని ప్రేమపూర్వకముగా పిలిచి, ధనమిచ్చి వివాహమునకు ఏర్పాట్లు గావించెను.

పురంధరదాసు—అన్నమాచార్యుని దర్శించుట:—

వృద్ధుడైన అన్నమాచార్యుడు, మహిమాన్వితుడే! సంకీర్తన రచనలో లోక ప్రసిద్ధి గలిగిన ఈతనిని పాండురంగవిఠలుని భక్తుడగు పురంధరదాసు చెలిమిచే దర్శింప వచ్చెను. భూత ప్రేత పిశాచములు అన్నమాచార్యుని కీర్తనములు విన్నంతనే పారిపోవుననియు "పురంధరునికి" తెలిసినది, అందుచే అన్నమాచార్యచే లోక ప్రసిద్ధి గల్గిన సంకీర్తనములు పాడించుకొని III "నీవు నిజముగా శ్రీ వేంకటేశ్వరుని అవతారమే" అని పొగడెను. పురంధర దాసుచే అతని కీర్తనలు పాడించుకొని అన్నమయ్య "పురంధరదాసుని" నీవు నిజముగా పాండురంగ విఠలుని అవతారమే అని పొగడెను.

దివ్యధామమును అలంకరించుట:—

ఈ విధముగా సంగీత సాహిత్యములతో శ్రీ వేంకటేశ్వరుని అలరించిన హరి

---

I అ. చ. పు. 43 "నా చెట్టు ముట్టితి నప్పయ్య దీన—నేచిన దుర్గుణంబెల్లఁ బోఁజేసి మించైన తియ్య మామిడి సేయు మనిన"

II అ. చ.పు. 44 "ఓ తండ్రి నా పెండ్లి కొదవెడు ధనము చేతికి రా దయ సేయవే యనుడు"

III అ. చ. పు. 45 "తాళ్ళపాక శాసనుఁడన్నమయ్య వెన్నునిఁగానె భావించి కీర్తించి సన్నుతిసేయ నాచార్యవర్యుండు నతని విఠ్ఠలునిఁగా ననుమంబు దలఁచి"

కీర్తనాచార్యుడు పద కవితా పితామహుడు అన్నమయ్య. నిరంతర హరినామ స్మరణము చేయుచు, శృంగార సంకీర్తనలచే శేషాద్రి నాథుని మెప్పించి అనుగ్రహము పొందిన మహిమాన్వితుడు. రాజసముగా రాయలాస్థానమున వెలుగొందిన అన్నమయ్య డెబ్బదితొమ్మిదేండ్లు (79) పవిత్ర జీవితమును గడిపి అనేక రచనలు చేసి క్రీ. శ. 1503 సంవత్స రమునకు సరియగు "దుందుభి" సంవత్సరమున ఫాల్గుణ బహుళ ద్వాదశినాడు దివ్యధామము నలంకరించెను.

## అన్నమాచార్యుని కృతులు

తాళ్ళపాక చిన్నన్న "ద్విపదగ" రచించిన అన్నమాచార్య చరిత్రము నాధారముగా 1949 వ సంవత్సరమున తిరుమల తిరుపతి దేవస్థానము వారి ఆధ్వర్యములో కీ. శే. వేటూరి ప్రభాకర శాస్త్రి గారిచే పరిష్కరింప బడి "అన్నమాచార్య చరిత్ర" పీఠిక ననుసరించి గౌరిపెద్దివారి 12 వ సంపుట పీఠిక అనుసరించి డాక్టరు వేటూరి ఆనందమూర్తిగారి సిద్ధాంత వ్యాసము ననుసరించి ఇతర గ్రంథాలలో తాళ్ళపాక వారి రచనా వివ రాలను బట్టి ఈ క్రింది రచనలు అన్నమాచార్యుడే రచించాడు అని చెప్పవచ్చును. ఇందు కొన్ని లభ్యము. మరికొన్ని అలభ్యము.

(1) శృంగార సంకీర్తనములు
అధ్యాత్మిక సంకీర్తనములు కలిసి 32,000 వేల కీర్తనలు

(2) శృంగార మంజరి (ఇది మంజరీ చ్ఛందో మయమైన శృంగార ప్రబంధము)

(3) శతకములు పండ్రెండు (12) గలవు (వీనిలో అలమేలు మంగపై చెప్పబడి వేంకటేశ్వరాయను మకుటముతో ప్రకటించబడినది తక్కిన 11 పదకొండు శతకములు అలభ్యము)

(4) ద్విపద రామాయణము (నవ్యరీతిలో రచన—అలభ్యము)

(5) వేంకటాచల మహాత్యము (సంస్కృత రచనము—ఇది అలభ్యము)

(6) సంకీర్తన లక్షణము (సంస్కృతములో రచింపబడినది—ఇది లభించుటలేదు కాని ఈతని కుమారుడు పెద తిరుమలాచార్యుడు ఈ గ్రంథమునకు ఒక లఘువాఖ్య వ్రాసెను. అదియు అలభ్యము. ఈతని కుమారుడు అయిన చిన తిరుమలాచార్యుడు

పై గ్రంథమును తెనుగున అనువాదము చేసెను. ఇది అలభ్యము.

## అన్నమాచార్యుని జన్మకాలాదులపై చర్చ

ఈతని జన్మకాలాది విషయములు తాళ్ళపాక వారిచె లభించబడిన రాగిరేకులలో గల వాక్య నిర్మాణ వైఖరిని బట్టి మనము తెలుసుకొన వచ్చును.

"స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు ౧౩౪౬ అగు నేఁటి క్రోధి సంవత్సరము తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించిన పదారుయేండ్లకు తిరువేంగళనాథుఁడు ప్రత్యక్షమైతేను అది మొదలుగాను శాలివాహన శక వరుషంబులు ౧౪౨౪ అగునేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౨ నిరుదానకు తిరువేంగళనాథుని మీఁదను అంకితము గాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన శృంగార సంకీర్తనలు మరియు **T. T. D. Epigrphical Report** పుట 28 లో అన్నమాచార్యులు పుట్టిన పదారు సంవత్సరములకు క్రోధి సంవత్సరము నందు తిరువేంగళనాథుడు ప్రత్యక్షమైతేను అని అన్వయించుకొని అన్నమయ్య జననము క్రీ. శ. 1408 అగునని నిర్ధారణ చేసి. 80 ఏండ్లు జీవించి క్రీ. శ. 1503 సంవత్సరములో దివంగతుడయ్యేనని సాధుసుబ్రమణ్య శాస్త్రిగారు తెలిపిరి. కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు "శ్రీ వేంకటేశ్వర వచనములకు" పీఠిక వ్రాయుచు (1945) 12. 13 పుటలలో అన్నమయ్య జన్మించినది క్రీ. శ. 1408 వ సంవత్సరము అని వ్రాసెను మరియు క్రీ. శ. 1949 వ సంవత్సరమున అన్నమాచార్య చరిత్రకు పీఠిక వ్రాయుచు 2. 3 పుటలలో క్రీ. శ. 1424 క్రోధి సంవత్సరము, వైశాఖ, శుద్ధ పూర్ణిమనాడు విశాఖ నక్షత్రమున అన్నమాచార్యుడు జన్మించినట్లు సవరించినాడు మరియు మరణము క్రీ. శ. 1503 వ సంవత్సరము అని వ్రాసినాడు.

ఆంధ్రకవితరంగిణి కర్త కీ. శే. చాగంటి శేషయ్యగారు 8 వ సంపుటమున పుట 123 నందు అన్నమయ్య జననము క్రీ. శ. 1408 సంవత్సరము అని క్రీ. శ. 1503 వ సంవత్సరము మరణము అని తెలిపెను.

సమగ్రాంధ్ర సాహిత్యమున 3 వ సంపుటము నందు పుట 160 లో అన్నమయ్య జననము క్రీ. శ. 1424 సంవత్సరములో జననము. క్రీ. శ. 1503 సంవత్సరము మరణమని తెలిపిరి.

శతక కవుల చరిత్రమున పుట. 375 నందు అన్నమయ్య జీవిత కాలము జననము క్రీ. శ. 1408 వ సంవత్సరము అనియు క్రీ. శ. 1503 మరణమనియు, జీవించిన కాలము 96 ఏండ్లు అని గలదు.

సంగ్రహాంధ్ర విజ్ఞానకోశము సంపుటము ఒకటి (1) లో అన్నమయ్య క్రీ. శ. 1424 సంవత్సరమునకు సరియగు క్రోధి సంవత్సరమున వైశాఖ మాసమున విశాఖ నక్షత్రమున జన్మించెను. భక్తిమయముగా 79 ఏండ్లు జీవించెను. క్రీ. శ. 1503 సంవత్సరములో సరియగు దుంధుభి సంవత్సరమున ఫాల్గుణ బహుళ ద్వాదశినాడు దివ్యధామము అలంకరించెను అని వ్రాయబడినది.

వాగ్గేయకార చరిత్రము పుట 108 లో డాక్టరు బి. రజనీకాంత రావుగారు గూడా అన్నమయ్య జననము క్రీ. శ. 1403 సంవత్సరము అనియు క్రీ. శ. 1503 మరణ మనియు వ్రాసెను.

గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారు 12 వ సంపుటము పీఠికలో వ్రాయుచు అన్నమయ్య జననము క్రీ. శ. 1408 సంవత్సరము అనియు మరణము క్రీ. శ. 1503 వ సంవత్సరము అనియు నిర్ధారించినాడు, (పుట 7 పీఠిక)

డా. వేటూరి ఆనందమూర్తిగారు తమ సిద్ధాంత గ్రంథము పుటలు 60—65 లలో అన్నమాచార్య జననము, మరణము క్రీ. శ. 1424 వ సంవత్సరం to 1503 అని నిర్ధారించినాడు. (చూడుము 60—65 తాళ్ళపాక కవుల కృతులు వివిధ సాహితీ ప్రక్రియలు.)

ఆనందమూర్తిగారు జన్మకాలాది చర్చలపై సుదీర్ఘ వ్యాసము వ్రాశారు తమ సిద్ధాంత గ్రంథము నందు (తాళ్ళపాక కవుల కృతులు— వివిధ సాహితీ ప్రక్రియలు పుట 60—65)

ఇతను సరియైన న్యాయమైన సక్రమమైన ఆధారముల చూపి సర్వులకు ఆమోదకర యోగ్యముగా చెప్పినాడు అందువలన వీరి అభిప్రాయముతో ఏకీభవించ వలసి ఉన్నది. ఆయన నిర్ధారణ చేసిన కాల విషయాదులు సత్యమైనవి. రాగిరేకుల్లో గల లిఖిత నిర్మాణవైఖరిని బట్టి ఇతరుల నిర్ధారణను బట్టి చూచినను అన్నమాచార్యుని జననము క్రీ. శ. 1424 సంవత్సరమనియు. 79 ఏండ్లు జీవించి క్రీ. శ. 1503 వ సంవత్సరమున సరియగు దుంధుభి సంవత్సరమున ఫాల్గుణ బహుళ ద్వాదశినాడు స్వర్గస్తుడైనాడు.

## "ఉపయుక్త గ్రంథ సూచిక"

### తెలుగు


| | | |
|---|---|---|
| 1) | అన్నమాచార్య చరిత్ర | 1949 ముద్రణ |
| 2) | అష్టమహిషీ కళ్యాణము | తాళ్ళపాక చిన్నన్న |
| 3) | అన్నమాచార్య శృంగార సంకీర్తనలు | 12 వ సంపుటము |
| 4) | ఆంధ్ర కవితరంగిణి | చాగంటి శేషయ్య |
| 5) | ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము | కొమర్రాజు లక్షణరావు |
| 6) | ఆంధ్ర సాహిత్య దర్పణము | వేదము తిరువెంగళాచార్యులు |
| 7) | కావ్యాలంకార సంగ్రహ వివరణము | సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రి |
| 8) | కవిజనాశ్రయము | మల్లియరేచన |
| 9) | కావ్యాలంకార చూడామణి | చిత్రకవి పెద్దన |
| 10) | చంధః శిల్పము | డా. పాటిబండ మాధవశర్మ |
| 11) | చంద్రాలోక సమన్వేషణము | స్ఫూర్తిశ్రీ వ్యాఖ్య |
| 12) | తాళ్ళపాక కవుల కృతులు వివిధ సాహితీ ప్రక్రియలు | డాక్టర్ వేటూరి ఆనందమూర్తిగారి సిద్ధాంత వ్యాసము (Vol. 1) |
| 13) | తాళ్ళపాక పద కవితలు భాషా విశేషాలు | డా. వేటూరి అనందమూర్తిగారి సిద్ధాంత వ్యాసము (Vol. 11) |
| 14) | తాళ్ళపాక వారి సాహితీ సేవ | డా. విద్యావతిగారి సిద్ధాంత వ్యాసము |
| 15) | తాళ్ళపాక వారి పలుకుబళ్ళు | ఆరుద్ర రామలక్ష్మి |
| 16) | తెలుగు జానపద గేయ సాహిత్యము | ఆచార్య బి. రామరాజు |
| 17) | సరస భూపాలీయము | వ్యాఖ్యానము |
| 18) | భారతము | |
| 19) | భీమఖండము | శ్రీనాథుడు |
| 20) | బసవ పురాణము | పాల్కురికి సోమనాథుడు |

21) యక్షగాన వాఙ్మయము — డా. యస్. వి. జోగారావు
22) లక్షణసార సంగ్రహము — చిత్రకవి పెద్దన
23) వాగ్గేయకార చరిత్రము — డా. బి. రజనీ కాంతారావు
24) విజ్ఞాన సర్వస్వము — సంపుటము 6
25) సంగ్రహాంధ్ర విజ్ఞానకోశము — సంపుటము 3
26) సంకీర్తన లక్షణము — తాళ్ళపాక చిన్నన్న
27) సమగ్రాంధ్ర సాహిత్యము — శ్రీ ఆరుద్ర
28) సాహిత్య దర్పణము — వేదము వేంకటరాయశాస్త్రి
29) సాహిత్య సౌందర్య దర్పణము — శ్రీ చర్ల గణపతి శాస్త్రి
30) పతీపతీ కుతూహల రహస్యములు — "ఎఱ్ఱయ్యకవి" 1941 ముద్రణ


## సంస్కృతము


1) అగ్నిపురాణము
2) అప్పకవీయము
3) అలంకార సర్వస్వము — రుయ్యకుడు
4) కవిజనాశ్రయము — మల్లియరేచన
5) కావ్యాలంకారము — భామహుడు
6) కావ్యాదర్శనము — దండి మహాకవి
7) కావ్య ప్రకాశము — మమ్మటుడు
8) కావ్యాలంకార సూత్రప్రవృత్తి — వామనుడు
9) కావ్యాలంకార చూడామణి — చిత్రకవి పెద్దన
10) కావ్యాలంకారము — రుద్రకుడు
11) కువలయానందము — అప్పయ్య దీక్షితులు
12) చంద్రాలోకము
13) ఛందోనుశాసనము — జయకీర్తి

| | | |
|---|---|---|
| 14) | చిత్రమీమాంస | అప్పయ్య దీక్షితులు |
| 15) | ధ్వన్యాలోకము | ఆనందవర్ధనుడు |
| 16) | నరభూపాలీయము | |
| 17) | నాట్యశాస్త్రము | భరతముని |
| 18) | ప్రతాపరుద్రీయము | విద్యానాథుడు |
| 19) | రసగంగాధరము | జగన్నాథుడు |
| 20) | లక్షణసార సంగ్రహము | చిత్రకవి పెద్దన |
| 21) | వక్రోక్తి జీవితము | కుంతకుడు |
| 22) | వక్రోక్తి సారనము | |
| 23) | వక్రోక్తి జీవితము | జమ్ములమడుగు మాధవశర్మ |
| 24) | శృంగార మంజరి | |
| 25) | సంజ్ఞాధికారము | కేచన |

## పీ ఠి క లు

| | | |
|---|---|---|
| 1) | శృంగార సంకీర్తనలు | 12 వ సంపుటము గౌరిపెద్ది రామసుబ్బశర్మ |
| 2) | శృంగార సంకీర్తనలు | 29. సంపుటము .. |
| 3) | వేంకటేశ్వర వచనములు | పీఠిక—వేటూరి ప్రభాకర శాస్త్రి |
| 4) | ఉత్తర హరివంశ పీఠిక | వేటూరి ప్రభాకరశాస్త్రి |
| 5) | అన్నమాచార్య చరిత్ర పీఠిక | వేటూరి ప్రభాకరశాస్త్రి |
| 6) | సంచికలు | అన్నమాచార్య జయంత్యుత్సవ సంచిక 1978 |
| 7) | అన్నమాచార్య తత్త్వము | పల్లమరాజు శ్రీనివాసారావు |
| 8) | తాళ్ళపాక వారి పాటలు | రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ |
| 9) | పరిశోధన | ఆగష్టు—సెప్టెంబరు సంచిక—1954 |

## పత్రికలు

1) భారతి—సెప్టెంబరు—1952 ప్రచురణ

2) వాణి పత్రిక—ఏ. ఐ. ఆర్. సంపుటము 7—1955

3) వాణి పత్రిక ,, 1956

4) తాళ్ళపాకవారి సాహిత్యసేవ— ఏ, ఐ. ఆర్. పత్రిక 1960

5) ఆంధ్రపత్రిక—11—6—1944

6) ఆంధ్రపత్రిక—8—11—1964

7) "భామహుడు—వక్రతాసిద్ధాంతము" డా. టి. కోటీశ్వరరావు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పత్రిక ప్రచురణ

## ఆంగ్లము (English)

1) Srinagara Manjari Dr. B. Raghavan

2) Tallapakam Works Vol. III

3) T.T.D. Epigraphical Reports S. Subramanyam Sastry

4) The coinage of 'Vijayanagara Empire' By R. Pancha Mukhi పంచముఖి

# గ్రంథ సంకేత నామము

## సంస్కృత గ్రంథ సంకేత నామములు

| | |
|---|---|
| అ. పు. | అగ్నిపురాణము |
| అ. వి. క. | అప్పకవీయము |
| అ. స. | అలంకార సర్వస్వము |
| క. జ. | కవిజనాశ్రయము |
| కా. అ. | కావ్యాలంకారము |
| కా. ద. | కావ్యాదర్శనము |
| కా. ప్ర. | కావ్యప్రకాశము |
| కా. అ. సూ. | కావ్యాలంకార సూత్రప్రవృత్తి |
| కా. అ. చు. | కావ్యాలంకార చూడామణి |
| కు. అ. | కువలయానందము |
| చ. లో. | చంద్రాలోకము |
| చి. మి. | చిత్రమిమాంస |
| ధ్వ. లో. | ధ్వన్యాలోకము |
| న. భూ. | నరస-భూపాలీయము |
| నా. శా. | నాట్యశాస్త్రము |
| ప్ర. రు. | ప్రతాపరుద్రీయము |
| ర. గం. | రసగంగాధరము |
| ల. సం. | లక్షణసార సంగ్రహము |
| వ. జీ. | వక్రోక్తి జీవితము |
| వ. సా. | వక్రోక్తి సారము |
| శృ. మ. | శృంగార మంజరి |
| సం. కా. | సంజ్ఞాధికారము |

| | |
|---|---|
| సం. అ. వి. కో. | సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశము |
| సం. ల. | సంకీర్తన లక్షణములు |
| స. సా. | సమగ్రాంధ్ర సాహిత్యము |
| సా. ద. | సాహిత్య దర్పణము |
| ఆ. సా. ద. | ఆంధ్ర సాహిత్య దర్పణము |
| సా. సౌ. ద. | సాహిత్య సౌంధర్య దర్పణము |

## పీఠికల సంకేత నామముల సూచిక

| | |
|---|---|
| శృ. సం. పీ. | శృంగార సంకీర్తనల పీఠిక |
| శ్రీ. వే. వ. పీ. | శ్రీ వేంకటేశ్వర వచనముల పీఠిక |
| ఉ. హ. పీ. | ఉత్తర హరి వంశ పీఠిక |
| అ. చ. పీ. | అన్నమాచార్య చరిత్ర పీఠిక |

## సంచిక సంకేత నామములు

| | |
|---|---|
| అ. జ. సం: | అన్నమాచార్య జయంతుత్సవ సంచిక |
| ప. ఆ. సె. సం. | పరిశోధన—ఆగష్టు. సెప్టెంబరు సంచిక |

## పత్రిక సంకేత నామములు

| | |
|---|---|
| ఆ. ప. | ఆంధ్రపత్రిక |
| వా. ప. | వాణి పత్రిక |
| భా. ప. | భారతి పత్రిక |
| అ. త. | అన్నమాచార్య తత్త్వము |
| తా. పా. | తాళ్ళపాకవారి పాటలు |
| తా. వా. సా. | తాళ్ళపాకవారి సాహిత్య సేవ |

## తెలుగు గ్రంథ సంకేత నామములు

| | |
|---|---|
| అ. చ. | అన్నమాచార్య చరిత్ర |
| అ. మ. క. | అష్టమహిషి కళ్యాణము |
| అ. శృ. సం. | అన్నమాచార్య శృంగార సంకీర్తనలు |
| ఆ. క. | ఆంధ్ర కవితరంగిణి |
| ఆ. వి. స. | ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము |
| అ. సా. ద. | అంధ్ర సాహిత్య దర్పణము |
| కా. ల. సం. | కావ్యాలంకార సంగ్రహము |
| క. జ. | కవిజనాశ్రయము |
| కా. అ. చూ. | కావ్యాలంకార చూడామణి |
| చ, శి. | ఛందః శిల్పము |
| చ. లో. స. | చంద్రాలోక సముద్వేషణము |
| తా.క.కృ.వి.సా. | తాళ్ళపాక కవుల కృతులు—వివిధ సాహితీ ప్రక్రియలు |
| తా. ప. భా. వి. | తాళ్ళపాక పద కవితలు—భాషా విశేషాలు |
| తా. సా. సే. | తాళ్ళపాకవారి సాహితి సేవ |
| తా. ప. | తాళ్ళపాకవారి పలుకుబళ్ళు |
| తె. జా. గే. సా. | తెలుగు జానపదగేయ సాహిత్యము |
| భా. త. | భారతము |
| భీ. ఖ. | భీమఖండము |
| బ. పు. | బసవ పురాణము |
| య. వా. | యక్షగాన వాఙ్మయము |
| ల. సా. సం. | లక్షణసార సంగ్రహము |
| వా. చ. | వాగ్గేయకార చరిత్రము |
| వి. స. | విజ్ఞాన సర్వస్వము |